సమావేశము - V
వాల్యూం - I
నెం. 9

వెల : రూ. 140-00
25 మార్చి, 2025
మంగళవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

I. **సభా సమక్షంలో ఉంచే పత్రం** ... 1

II. **2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) ః**

2025-26 సంవత్సరానికిగాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై **మూడవ రోజు** ఓటింగుః

1. పాఠశాల విద్య
2. ఉన్నత విద్య
3. సాంకేతిక విద్య
4. వాణిజ్య పన్నుల నిర్వహణ
5. క్రీడలు మరియు యువజన సేవలు
6. రోడ్లు మరియు భవనాలు
7. ఆబ్కారీ నిర్వహణ
8. పర్యాటక, కళలు మరియు సాంస్కృతికం
9. అడవులు, శాస్త్ర, సాంకేతిక మరియు పర్యావరణం
10. మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ

III. **వాయిదా ప్రతిపాదనలు** ... 100

IV. **2024 25 సంవత్సరానికి గాను వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణః** ... 100

ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన) శ్రీ భట్టి విక్రమార్క మల్లు, 2024 25 సంవత్సరానికి గాను వ్యయపు అనుబంధ అంచనాలు సమర్పిస్తారు.

V. **2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) ః** ... 101

2025-26 సంవత్సరానికిగాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై **మూడవ రోజు** ఓటింగు కొనసాగింపు.

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం - తొమ్మిదవ రోజు)

మంగళవారం, మార్చి 25, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR.SPEAKER:- All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE :

A copy of the 7th Annual Report of the Telangana Film Development Corporation Limited, for the Year, 2023-24, as required under Section 394 (2) of the Companies Act, 2013.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2025-26 :

MR.SPEAKER:- I request the Minister for Health, Medical and Family Welfare on behalf of the Chief Minister to move Demand No.XII (12) School Education, Demand No.XIII (13) – Higher Education and Demand No.XIV (14) - Technical Education,

SRI C. DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE & SCIENCE & TECHNOLOGY):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.19341,23,34,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.3061,17,31,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.582,29,75,000/- under Demand No.XIV (14) – Technical Education."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move Demand No.VII (7) - Commercial Taxes Administration."

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.368,55,34,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Minister for Prohibition & Excise, Tourism & Culture and Archaeology to move Demand No.VI (6) – Excise Administration and Demand No.XXXVII (37) Tourism, Art and Culture."

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZED MINISTER FOR PROHIBITON AND EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Hon'ble Speaker Sir, on behalf of the Prohibition & Excise, Tourism & Culture and Archaeology I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.471,23,89,000/- under Demand No.VI (6) – Excise Administration."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Prohibition & Excise, Tourism & Culture and Archaeology to move Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZED MINISTER FOR PROHIBITON AND EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Hon'ble Speaker Sir, on behalf of the Minister for Prohibition & Excise, Tourism & Culture and Archaeology I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.873,97,45,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Demand No.XV (15) – Sports and Youth Services."

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.536,83,20,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Minister for Environment & Forests, Endowments to move Demand No.XXIV (29) – Forest, Science, Technology and Environments and also Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZED MINISTER FOR ENVIRONMENT & FORESTS, ENDOWMENTS) :- Hon'ble Speaker Sir, on behalf of the Environment & Forests, Endowment, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1022,83,91,000/- under Demand No. XXIX (24) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 241,06,25,000/- under Demand No.XXVI (26) – Administration and Religious Endowments."

MR.SPEAKER:- I request the Minister for Roads & Buildings, Cinematography to move Demand No.XI (11) – Forest, Science, Technology and Environment and also Demand No.XXVI (26) – Roads & Buildings.

SRI KOMATI REDDY VENKAT REDDY, (MINISTER FOR ROADS & BUILDINGS, CHINEMATOGRAPHY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5903,95,38,000/- under Demand No.XI (11) – Roads and Buildings."

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

48. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

Siddipet నియోజకవర్గంలో గత 15 నెలలుగా వివిధ R&B రోడ్ల పనులకు నిధులు విడుదల కాకపోవడం పనులు పూర్తిగా నిలిచిపోవడం గురించి.

49 . Sri Prashanth Rddy Vemula :- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం నిర్మాణం కోసం, భూసేకరణ కోసం నిధులు చెల్లించకపోవడం.

50 . Sri Kunameni Sambasiva Rao :- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

హైదరాబాదు నగరంలోని మణికొండ నందు సినీ కార్మికుల ఇండ్ల నిర్మాణార్థము ఏర్పాటు చేయబడిన చిత్రపురి కాలనీలో అన్యుల ప్రవేశం, అర్హులైన వారికి ఇండ్లను కేటాయించకపోవడం, సంస్థలోని బయటి ప్రతినిధుల అవకతవకలు, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

51. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

MOMB School Bills చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోవడం.

52. Sri Kalvakuntla Sanjay :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

మెట్ పల్లి ఉర్దూ మీడియం స్కూల్ పనులలో జాప్యం.

53. Sri Kalvakuntla Sanjay :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

మెట్ పల్లి ప్రభుత్వ హై స్కూల్ శిథిలావస్థలో ఉన్నందున.

54. Dr. Palvai Harish Babu :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

Construction of 58 young India integrated residential schools will need Rs. 11,600 crores whereas only Rs. 2,900 crores are allocated.

55. Sri Kunamneni Sambasiva Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, బాలబాలికలకు విడివిడిగా మూత్రశాలలు ఏర్పాటు చేయకపోవడం, గ్రంథాలయాలు, లైబ్రరీ సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

56. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వనందుకు.

57. Smt. Vakiti Sunitha laxma Reddy: Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

నర్సాపూర్‌లో PG College building మంజూరు చేయకపోవడం వల్ల private buildings లో నడుస్తున్నందుకు.

58. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల, విద్యార్థులకు సక్రమంగా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనందుకు నిరసనగా.

59. To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, కాంట్రాక్టు, మినిమం టైం స్కేలు శాలరి లెక్చరర్లకు కనీస వేతన చట్టం అమలుపరిచి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.

60. To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

బకాయిలతో సహా, వన్ టైం ఫీజు రీయింబర్సమెంట్ మొత్తాన్ని చెల్లించనందులకు నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICALEDUCATION

61. Smt. Patlolla Sabtiha Indra Reddy : Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 582,29,75000/- for Technical Education by Rs. 100/-

Maheshwaram నియోజకవర్గంలో మంజూరైన Poly-technic Building పనులు మొదలు పెట్టకపోవడం గురించి.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

62. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్రంలో కల్లు Depots మీద excise అధికారుల దాడులు, వేధింపులు, గౌడన్నల Arrest లకు నిరసనగా.

63. Dr. Palvai Harish Babu:- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

Belt Shop లు మూయకుండా, Budget లో Rs. 12,000 కోట్లు అదనపు ఆదాయం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ.

64. To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

బెల్టుషాపులు మూసివేస్తామన్న మాట నిలుపుకోనందుకు మరియు బడ్జెట్‌లో ఎక్సైజ్ శాఖలో Rs. 12,000 కోట్ల అదనపు ఆదాయం కోసం ప్రతిపాదించడం.

65. To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

The Excise receipts of Rs. 27,623 crores shows that the state govt is extremely dependent on Excise sales which is deterimental for public health at large.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

66. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 873,97,45,000/- for Tourism, Art and Culture by Rs. 100/-

Siddipetలో నిర్మిస్తున్న మంజూరైన Shilparamam పనులు ఆగిపోవడం పై.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

67. Dr. Palvai Harish Babu :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 1022,83,91,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

The allocation of Rs.1023 crores is lesser than last year's allocation of Rs. 1064 crores. This needs to be corrected.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

68. Dr. Palvai Harish Babu :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 241,06,25,000/- for Administration of religious Endowments by Rs. 100/-

The alloyæbation of Rs.190 crores is insufficient for administration of religious endowments and needs to be increased approximately.

69. Sri Kunamneni Sambasiva Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 241,06,25,000/- for Administration of religious Endowments by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలో ధూప దీప నైవేద్యాలకు ఇస్తున్న మొత్తాన్ని పెంచడం, అర్చకులకు కనీస వేతనాలు కల్పించడం లాంటి చర్యలు చేపట్టనందులకు.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

70. Smt. Patlolla Sabtta Indra Reddy :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 536,83,20,000/- for Sports and Youth Services by Rs. 100/-

Maheshwaram లోని Tukkuguda Municipality లో SDF లో మంజూరైన playground పనులు మొదలు పెట్టనందుకు.

MR. SPEAKER:- The cut Motion Nos. 48 to 70 are moved.

MR.SPEAKER:- Demands are Moved. Cut Motion Nos. 48 to 70 are deemed to have been moved. Now, discussion on Demands for Grants. శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డిగారు మాట్లాడండి.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి:- అధ్యక్షా, మీరు మా సభాపతి అధ్యక్షా. మరి ఇక్కడున్న సభ్యుల యొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత మీ పైన ఉంది. అయితే నిన్న మీరు

అన్నటువంటి మాటలు ఏవైతే ఉన్నాయో, నేను మాట్లాడుతున్నటువంటి సందర్భంలో, నేను సబ్జెక్టుని ఎక్కడా కూడా డీవియేట్ కాలేదు అధ్యక్షా. నేను Women and Child Welfare, SC,ST,BC, Minority and Rural Development మీద మాట్లాడుతానని ఫస్ట్ చెప్పడం జరిగింది అధ్యక్షా. మార్నింగ్ నుండి ఈవినింగ్ దాకా నేను వెయిట్ చేశాను అధ్యక్షా. రాత్రి 8 గంటలకు నాకు టైం ఇచ్చినా కూడా ఓపికతో ఉండి, మాట్లాడుతున్న సందర్భంలో తొందరగా కంప్లీట్ చెయ్యాలని మీరు చెప్పి, మైక్ కట్ చేసినప్పుడు, మేమందరం కూడా ఒక రెండు నిమిషాలు ఇవ్వండని అంటే, మీరు మాట్లాడినటువంటి మాటలు ఏవైతే ఉన్నాయో, నాకే వినబడట్లేదు, నాకే వినబుద్ధవట్లేదు, వీళ్లందరు ఎట్ల వింటున్నారో అని చెప్పేసి అనడం నిజంగా కూడా చాలా బాధేసింది అధ్యక్షా. ఎందుకంటే మా ప్రొటోకాల్స్‌కి సంబంధించినటువంటి ఇష్యూలో మీరు ఇన్‌వాల్వ్ అయి, జిల్లా కలెక్టర్లని పిలిచి మాట్లాడినటువంటి మీరే, ఒక మహిళగా నేను మాట్లాడుతున్నప్పుడు, ఒక సీనియర్ శాసన సభ్యురాలిని, మంత్రిగా పనిచేసినాను. నేను ఎక్కడా కూడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు అని సభలో చాలా మంది సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రులు వీళ్లందరూ మాట్లాడినా కూడా, ఇక్కడ ఈ శాసన సభలో నేను చెబుతా ఉంటాను, ఈ విధంగా మాట్లాడాలి, జీరో అవర్‌లో ఒకటే అంశం మాట్లాడాలి అని చెప్పేటటువంటి స్టేజిలో ఉన్న నన్ను మీరు నిన్న ఏదైతే మాట్లాడారో నాకు చాలా బాధనిపించింది అధ్యక్షా. ఎందుకంటే నేను only సబ్జెక్టే మాట్లాడాను. సబ్జెక్టుని మించి నేను ఒక్క విషయం కూడా బయటకు జరగలేదు. మరి అటువంటి సమయంలో మీరు మాట్లాడినటువంటి మాటలు నిజంగా చాలా చాలా బాధనిపించింది. నేను ఇక్కడున్నప్పుడు నాకు వినపడలేదు అధ్యక్షా ఎందుకంటే ఇక్కడా, అక్కడా అల్లరి చేస్తున్నారు. మాకు వినపడలేదు. మేము వాకౌట్ చేసి, బయటకు వెళ్లిన తరువాత అక్కడ ఉన్నటువంటి మా సభ్యులు చెప్పి, మిమ్మల్ని ఇట్లా స్పీకర్‌గారు అన్నారని చెప్పి, నాకు వీడియోలు చూపిస్తే, నాకు చాలా బాధనిపించింది అధ్యక్షా, ఎందుకంటే నేను ఎప్పుడూ కూడా ఎవరితో ఒక మాట పడలేదు. ఎవరితో వేలెత్తి చూపించుకున్నటువంటి వ్యక్తిని కాదు. నేను డిసిప్లిన్‌గా, క్రమశిక్షణతో మరి ఎక్కడున్నా కూడా లాయల్‌గా ఉండడం నాకు అలవాటు అధ్యక్షా. కాని నేను తప్పేం మాట్లాడాను అధ్యక్షా? మరి మీకు ఎందుకు వినబుద్ధి కాలేదో నాకు అర్థం కాలేదు. ఇక్కడ నేను ఉన్నది నా నియోజక వర్గ ప్రజలు, నా పార్టీ అవకాశం ఇస్తే, గెలిచి ఇక్కడికి వచ్చాను. నేను ఇక్కడ మాట్లాడేది నా నియోజకవర్గ ప్రజలకి సంబంధించిన సమస్యలు, అక్కడున్నటువంటి ఇష్యూస్ ఏవైతే ఉన్నయో, వాటిని ఎత్తి చూపిస్తూ, ఇవి చెయ్యండి అని ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేటటువంటి అపోజిషన్ పార్టీలో ఉన్నాను అధ్యక్షా. అదే విషయం నిన్న నేను మాట్లాడినాను తప్ప, మరి ఎక్కడా నేను డీవియేట్ అయి, మాట్లాడలేదు, అన్ పార్లమెంటరీ మాటలు మాట్లాడలేదు. అయినప్పటికి కూడా మీరు నన్ను ఉద్దేశించి ఒక మహిళగా నన్ను ఉద్దేశించి మాట్లాడిన మాటలు నిజంగా నాకు చాలా చాలా బాధనిపించింది. అది మీకు మంచి అనిపిస్తే రికార్డులో ఉంచండి అధ్యక్షా, లేదు అంటే విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే సభాపతిగా మా హక్కులను కాపాడవలసిన బాధ్యత మీది.

10.10 ఉ. ఒకవేళ మేము మాట్లాడుతుంటే.., ఎందుకంటే ప్రజల మెప్పు కోసం, ప్రజల సమస్యల గురించి మాట్లాడుతాము. నేను మాట్లాడేది అధికారపక్షం వారికి నచ్చకపోతే వారు చెప్పాలి. ఈ సభ మనందరిది. మేము మాట్లాడడానికి మీరు మాకు అవకాశం ఇస్తారు. అవకాశం ఇచ్చినప్పుడు మేము మాట్లాడుతున్న సమయంలో మీరు అట్ల.., ఎందుకంటే మహిళలను పట్టుకొని అన్‌పార్లమెంటరీ భాషలో ముఖ్యమంత్రిగారు మరియు మరికొంతమంది సభ్యులు మమ్మల్ని మాట్లాడడం జరిగినప్పటికీ, మేము సైలెంట్‌గా నిలబడి నిరసన వ్యక్తం చేశాము తప్ప, ఎప్పుడూ కూడా పరిధి దాటిపోలేదు. నిజంగా చాలా, చాలా బాధ అనిపిస్తుంది, ఆ విషయాన్ని మీకే వదిలేస్తున్నాను అధ్యక్షా. ఇటువంటివి ముందు, ముందు జరగకూదని, ఇది సభకు మంచి సంప్రదాయం కాదని చెప్పి నా విచారాన్ని వ్యక్తం చేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సునీతా లక్ష్మారెడ్డిగారంటే మాకు ఎనలేని గౌరవం. రన్నింగ్ కామెంట్రీతోనే వచ్చింది. ఎవరు

మాట్లాడుతున్నారు? అక్కడ కాదు సార్. మీ దిక్కే మాట్లాడుతున్నారు. మహిళలంటే నాకు ఎనలేని గౌరవం. నేను మహిళలను ఎక్కువగా గౌరవిస్తాను. నాకు 8 మంది అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ఈ సీటు మీద ఉండి నేను మిమ్మల్ని అన్నానని మీరు అనుకోవడం పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు రన్నింగ్ కామెంట్రీ ఇక్కడ నుండి అక్కడి నుండి వినిపిస్తుంది. వారు మాట్లాడేది వినపడడం లేదు. నాకే వినపడడం లేదు, మీకు వినపడుతుందా అని అన్నాను. .., వినబుద్ధికావడం లేదు మాట్లాడింది అని చెప్పాను గానీ, వారిని ఉద్దేశించి చెప్పింది కాదు. మీరు తప్పుగా భావించి ఉండవచ్చు. మీ మనసు కష్టపడితే విత్‌డ్రా చేసుకుంటున్నాను.

శ్రీ కోరం కనకయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా, పోడు భూములకు సంబంధించిన సమస్య ఇది. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో ప్రభుత్వం 2006 అటవీ హక్కుల చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1975కి ముందు భూములను సాగుచేసుకుంటున్న గిరిజన రైతులకు 2008,2011,2021 సంవత్సరాల్లో భూమి పట్టాలను ఇవ్వడం జరిగింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములను సాగుచేసుకుంటున్న వారికి పట్టాలను ఇస్తామని చెప్పి మోసం చేసింది. రాష్ట్రంలో 6 లక్షల 96 వేల మంది రైతులు దరఖాస్తు చేసుకోగా ఈ నియోజక వర్గంలో బీఆర్ఎస్ వారు 10 వేల మందికి 48 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చింది కానీ, అందరికీ ఇవ్వలేకపోయింది.

ఇల్లెందు నియోజకవర్గంలో దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో 11,466 మంది గిరిజనులకు 40,913 ఎకరాలకు ROF పట్టాలను ఇవ్వడం జరిగింది. మా నియోజక వర్గంలో 26,500 మంది గిరిజన రైతులకు 89,877 ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. కానీ, పోడు భూములకు, సాగు భూములకు వసతి లేక గిరిజనులు వర్షాధారంతో సాగుచేస్తూ, బోర్లు వేసుకోవడానికి ఐటిడిఏ అధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ, ఫారెస్ట్ అధికారులు బోర్ల త్రవ్వకాలను అడ్డుకుంటున్నారు.

తమ సొంత ఖర్చుతో విద్యుత్తు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకొని బోర్లు వేసుకున్న రైతులను ఫారెస్ట్ అధికారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నందున, వారికి సొంత ఖర్చులతో విద్యుత్ సౌకర్యం కల్పనకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నిజంగా చనిపోయిన గిరిజనేతరులకు చెందిన భూములకు వారసత్వ హక్కులను కల్పించి ROFR పట్టాలను జారీ చేయాలని కోరుతున్నాను. పోడు పట్టాలకు సంబంధించిన అనేక సమస్యలను గిరిజనులు ఎదుర్కొంటున్నారు. ROFR పట్టాలలో దొర్లిన తప్పులను సరిచేయాలని విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):-పద్దులపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. తమరికి ముందుగా ఒక విషయాన్ని మనవి చేయాలనుకుంటున్నాను. కేసీఆర్ గారి దయవల్ల, బాల్కొండ నియోజకవర్గ ప్రజల దయవల్ల మూడుసార్లు వరుసగా ఎన్నికై ఈ శాసనసభకు వస్తున్నాను. కేసీఆర్‌గారు నన్ను 4 సంత్సరాలు మిషన్ భగీరథ కార్యక్రమానికి వైస్ ఛైర్మన్‌గా, 5 సంత్సరాలు మంత్రిగా చేసే అవకాశమిచ్చారు. ఆ దేవుడిచ్చిన శక్తి మేరకు వారి మార్గనిర్దేశకత్వంలో ఆ రెండు బాధ్యతలతో ఈ రాష్ట్రానికి సేవ చేసుకున్నాను. నేను చనిపోతే నా పార్థీవశవం మీద జాతీయ జెండా కప్పి, గన్ సెల్యూట్ చేస్తారు. ఈ విధంగా ఈ రాష్ట్రంలోని కొద్దిమందికి మాత్రమే అటువంటి గౌరవం దక్కుతుంది. ఆ కొద్దిమందిలో నేను ఒకడిని. కాబట్టి, ఈ శాసనసభలో మాట్లాడే సందర్భంలో తమరు అవకాశం ఇస్తే బాధ్యతగా ఎవరినీ కించపరచకుండా సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా మాట్లాడే ప్రయత్నం చేస్తాను. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టి నాకు అంతరాయం కలుగకుండా, నేను మాట్లాడిన తరువాత..,

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు తెలియజేసేదేమనగా, నిన్న సాయంకాలం ఈ విధమైన అంతరాయాలు మాకు నచ్చడం లేదని, మీకు ఎట్లా నచ్చుతుందని కొంత మందిని అనడంతో ఒక మిస్‌కమ్యూనికేషన్ జరిగి, మాట్లాడడం నచ్చడం లేదనే విధంగా ఒక సభ్యురాలు అనుకోవడం జరిగింది. కాబట్టి, ఆ విధంగా చేయకుండా ఎవరైతే గౌరవ సభ్యులు మాట్లాడుతా అన్నారో దాని తదుపరి మేము కూడా ట్రెజరీ బెంచ్‌ల నుండి సమాధానాలు చెప్పేటప్పుడు మీరు కూడా అదే విధంగా సహకరించాలని దయచేసి కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి**:- అధ్యక్షా, మధ్యలో ఇంటర్షన్స్ లేకుండా చూడాలని తమరికి నా విజ్ఞప్తి. మొన్న మంత్రి

గారు ఈ రోడ్ల విషయానికి సంబంధించి మాట్లాడుతూ, టీఆర్ఎస్ ప్రభుత్వం తొమిదన్నర సంవత్సరాల కాలంలో కేవలం రూ. 8,112 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, దీనిలో రూ. 4,167 కోట్లు అప్పు తెచ్చి మరీ ఖర్చు చేసిందని వారు మాట్లాడిన మాటలు అవాస్తవం. అంటే అంకెలు సరిగ్గానే ఉన్నాయి కానీ, డిపార్ట్‌మెంట్‌లో నలుగురు, ఐదుగురు సీఈలు ఉంటారు. ఒక్కొక్క విభాగమును ఒక్కొక్క సీఈ చూసుకుంటారు. ఒక్క సీఈ ఇచ్చిన దానినే బహుశా వారు చూసి ఉండవచ్చు. దీనిలో స్టేట్ రోడ్స్ అండ్ సీఆర్ఎస్ అనే ఒక విభాగంలో ప్లాన్, నాన్‌ప్లాన్ అని రెండు ఉంటాయి. ప్లాన్ వర్క్స్ అంటే ఏమిటంటే, సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడం, కొత్త రోడ్లు వేయడం లేదా ఫోర్‌వే రోడ్లు వేయడాన్ని ప్లాన్ వర్క్స్ అంటారు. నాన్‌ప్లాన్ వర్క్ అంటే, రెన్యూవల్స్, రిపేర్స్, చిన్న చిన్న కల్వర్టులు కట్టడాన్ని నాన్ ప్లాన్ వర్క్ అంటారు. స్టేట్ రోడ్స్ ప్లాన్‌లో 2014-2024 వరకు ఈ 10 సంవత్సరాల కాలంలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి ఖర్చు చేసి రిలీజ్ అయిన డబ్బు రూ. 8,821 కోట్లు. ఆర్డీసీ నుండి లోన్ తీసుకొని రూ. 4,100 కోట్లు ఈ ప్లాన్‌లోనే ఖర్చు పెట్టడం జరిగింది. ఈ నిధులు సపరేట్‌గా ఖర్చు పెట్టాము. కానీ, దానిలోనివే ఖర్చు పెట్టారని మంత్రి గారు ఒక మాట అన్నారు. ప్లాన్‌లో ఈ రెండు కలిపితే రూ. 12,988 కోట్లు 10 సంవత్సరాల కాలంలో రీలిజ్ అయ్యాయి. నా దగ్గర సంవత్సరాల వారీగా ఉన్న వివరాలను తమరికి పంపిస్తాను.

అదేవిధంగా, 10 సంవత్సరాల కాలంలో నాన్‌ప్లాన్‌లో రిపేర్స్, రెన్యూవల్స్, కల్వర్ట్ కోసం రూ. 3,375 కోట్లు డైరెక్ట్ బడ్జెట్ నుండి, డిఎంఏపి నుండి రూ. 257 కోట్లు ఈ రెండు కలిపితే, రూ. 3,632 కోట్లు విడుదలయ్యాయి. అంటే, స్టేట్ రోడ్స్ అండ్ సీఆర్ఎస్‌లో ఒక్క విభాగం నుండి రూ. 16,621 కోట్లు రీలిజ్ అయ్యాయి. తరువాత రూరల్ రోడ్స్ అనే విభాగం ఉంటుంది. దీనిలో ఎస్టీఎస్‌డీఎఫ్‌లో సింగిల్ లెన్స్‌ను డబుల్ లెన్స్ చేయడానికి కావచ్చు లేకపోతే సింగిల్ లైన్ కొత్తవి వేయడానికి కావచ్చు రూ. 1,022 కోట్లు విడుదలయ్యాయి.

అలాగే, కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తున్న సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ క్రింద రూ. 2,519 కోట్లు విడుదలయ్యాయి. ఈ విధంగా రోడ్లు, బ్రిడ్జిలు, రెన్యూవల్స్ కలిపితే, 10 సంవత్సరాల కాలంలో అక్షరాల రూ. 22,180 కోట్లు రిలీజ్ అయ్యాయి. వాటి పూర్తి వివరాలు నేను పంపిస్తాను. వారు రూ. 8,112 కోట్లు రిలీజ్ చేశారన్నారు. కానీ, మేము రూ. 22,180 కోట్లు రిలీజ్ చేశాము. వారు అన్నదానికంటే 3 రెట్లు ఎక్కువే ఇచ్చాము. ఆర్డీసీ రూ. 4,100 కూడా దీనిలోనే అని అన్నారు. అందులో కాదు, అది సపరేట్. మొత్తం కలుపుకుంటే రూ.22,180 కోట్లు రిలీజ్ చేశాము.

అలాగే, బిల్డింగ్స్ విషయానికి వస్తే, ఆ పది సంవత్సరాల కాలంలో మేము చేసిన ఖర్చు రూ. 2,652 కోట్లు అధ్యక్షా. ఇంతకుముందు చెప్పిన అమౌంట్, ఇది రెండు కలిపి మొత్తంగా రూ. 24,832 కోట్లు రోడ్లు మరియు బిల్డింగుల పనుల కోసం 10 సంవత్సరాల కాలంలో నాకంటే ముందు తుమ్మల గారు, నేను మా కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో ఈ రాష్ట్రంలో ఖర్చు చేశాము. మేము అప్పులు చేసి ఖర్చు చేశామన్నారు. రూ. 24,832 కోట్లలో రూ. 4,167 కోట్లు మాత్రమే అప్పు తెచ్చాము. రూ. 20,665 బడ్జెట్ నుండే ఖర్చు పెట్టామని తమరి ద్వారా ప్రజలకు, గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీనికి ఇంకా యాడ్ చేస్తే నేషనల్ హైవేలు కూడా ఉన్నాయి. నేషనల్ హైవేస్‌లో దాదాపు రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారు. వాళ్ళ ఖర్చు చేసిన దానిని ఎందుకు చెబుతున్నానంటే, ఈ తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మీద, బ్రిడ్జిల మీద, బిల్డింగుల మీద మొత్తంగా రూ. 32,832 కోట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ గారి ప్రభుత్వ హయాంలో ఖర్చు చేయబడిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

లెంథ్‌వెజ్ కూడా వారు ఒక మాట అన్నారు. 10 సంవత్సరాల కాలంలో మీరు గుంత కూడా పూడ్చలేదు, కేవలం 6,668 కిలోమీటర్ల రోడ్లు రిపేర్లు చేశారన్న మాట మాట్లాడారు. గతంలో 60 ఏండ్ల క్రితం డబుల్ రోడ్లు 6,093 కిలోమీటర్లు ఉంటే, తుమ్మల గారి హయాంలో, నా హయాంలో, కేసీఆర్ గారి హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 8,439 కిలోమీటర్లు కొత్తవి సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్‌కు మార్చాము. అవి రిపేర్లు కావు. 10 సంవత్సరాల కాలంలో 60 ఏండ్లలో చేసిన దానికంటే, గొప్పగా చేశాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఫోర్‌లైన్లలో 669 కిలోమీటర్లు ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 488 కిలోమీటర్లు కొత్తగా ఫోర్‌లైన్లు వేశాము. అంటే, 60 ఏండ్లలో ఉన్న దానికంటే 80 శాతం కొత్తవి వేశాము. నేషనల్ హైవేల గురించి పట్టించుకోలేదు, మీరు అడగలేదు,

ఏమి చేయలేదని అన్నారు. తుమ్మల గారు ఉన్నప్పుడు కావచ్చు, నేను కావచ్చు, స్వయంగా కేసీఆర్ గారు కావచ్చు, నేషనల్ హైవేస్ విషయంలో రిపీటెడ్‌గా గడ్కరీ గారిని, ప్రధానమంత్రి గారిని కలిసి పర్స్యూ చేస్తే, 60 ఏండ్ల కంటే మొదలు రాష్ట్రంలో నేషనల్ హైవేలు 2,511 కిలోమీటర్లు ఉంటే, 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2,472 కిలోమీటర్లు యాడ్ అయ్యాయి. దాదాపు అప్పుడు ఎంత ఉండేదో ఈ 10 సంవత్సరాల కాలంలో అంత యాడ్ చేశాము అధ్యక్షా.

అదేవిధంగా, బిల్డింగ్ విషయంలో మొన్న ఒక సభ్యురాలు మాట్లాడుతూ, మీరు కట్టుకుంటే మేము ఇండ్లలో పెట్టుకుంటామా అని మాట్లాడం జరిగింది. ఇండ్లలో పట్టవు అధ్యక్షా. ఇండ్లలో బిల్డింగులు పట్టవు, రోడ్లు పట్టవు. అన్ని కనిపిస్తూనే ఉంటాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 60 ఏండ్లలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ శాఖ ద్వారా వారు 30 లక్షల స్క్వేర్‌ఫీట్స్ బిల్డింగులు కట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో కోటి ముప్పై రెండు లక్షల స్క్వేర్‌ఫీట్స్ ఉంటే, కోటి స్క్వేర్‌ఫీట్స్‌ల కొత్త బిల్డింగులు కట్టించిన విషయం అందరికీ తెలిసిందే అధ్యక్షా. వాటి గురించి నేను డీటెయిల్డ్‌గా చెప్పనవసరం లేదు. ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ కలెక్టరేట్ ఆఫీస్ 30 జిల్లాలకు గానూ 25 పూర్తి అయ్యాయి. 94 ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి మకుటంలా ఉన్న బ్రహ్మాండమైన సెక్రటేరియట్‌ను నిర్మించడమే కాకుండా అమరులను గౌరవించేందుకు స్మారక చిహ్నాలను కట్టడం జరిగింది. ఈ ప్రపంచంలో కృష్ణశిలతో గొప్పగా కట్టిన ఒకే ఒక ఆలయం యాదగిరిగుట్ట ఆలయం అధ్యక్షా, దానిపై చర్చ జరిగింది. అనీసుల్ గుర్బా అనాథ శరణాలయం, జామియా నిజామియాలో మంచి ఆడిటోరియం, న్యాక్ బిల్డింగ్‌లు, గెస్ట్‌హౌజ్‌లను వీటన్నింటిని ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ నిధులతో కట్టడం జరిగింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- (మైక్ లేకుండా) అధ్యక్షా, వారు డిమాండ్స్‌పై మాట్లాడుతున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అయిపోయింది సార్, అయిపోయింది. వారు అన్నదానికి చెబుతున్నాను. అయ్యా! భట్టి గారూ, మేము వేరే బిల్డింగులు చేస్తూ, వేరే డిపార్ట్‌మెంట్ డబ్బులతో, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ద్వారా చేసినవి చాలా ఉన్నాయి. అవి కమాండ్ కంట్రోల్, 7, 8 మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్ భవన నిర్మాణాలు పూర్తైకొనసాగుతున్నాయి. అలాగే కోర్టు బిల్డింగులు, 125 ఫీట్ల అంబేడ్కర్ గారి విగ్రహంతో పాటు వరంగల్‌లో అతిపెద్ద హాస్పిటల్ కట్టించాము. సెంటర్ ఫర్ స్టడీ బిల్డింగులు కట్టాము. హైదరాబాద్‌లో స్టీమ్స్, ఫెస్ట్ అకాడమీ బిల్డింగులు కట్టాము. ఈ విధంగా చెప్పుకుంటే పోతే చాలా ఉన్నాయి. దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే, మా మీద కోపం ఉంటే ఉండనివ్వండి. అంబేడ్కర్ గారి విగ్రహ సముదాయాన్ని, అమరుల స్మారక చిహ్నాలను ప్రజలకు అందుబాటులో పెట్టాలని కోరుతున్నాను.

సీఆర్ఎఫ్‌లో 2018 నుండి మీరు ఒక్క పైసా కూడా తేలేదు, ఒక్క రూపాయి తేలేదన్న మాట మాట్లాడారు. ప్రతి సంవత్సరం 2014-15లో రూ51 కోట్లు, 2015-16లో 135 కోట్లు, 2016లో రూ. 280 కోట్లు, 2017లో రూ. 249 కోట్లు, 2018లో 279 కోట్లు, 2019-20లో 234 కోట్లు, 2020-21లో 253 కోట్లు, 2021-22లో 261 కోట్లు, 2022-23లో రూ. 275 కోట్లు, 2023-24లో రూ. 349 కోట్లు ఈ విధంగా మొత్తంగా రూ. 2,369 కోట్లు సీఆర్ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చాము. ఇక్కడ కూడా రూ. 2,519 కోట్లు ఖర్చు పెట్టాము. వారు ఇచ్చిన దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టాము. వీరు వచ్చిన తరువాత తెచ్చిన డబ్బు రూ.283 కోట్లు. రూ.256 కోట్లు ఖర్చు పెట్టారు.

10.30 ఉ. అలాగే ఉప్పల్ ఫ్లైఓవర్‌కు సంబంధించి కూడా నేను పద్దులప్పుడు మాట్లాడుతానని చెప్పాను. ఇది నేషనల్ హైవే ప్రాజెక్టు. రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ ఎక్విజేషన్ చేసి ఇవ్వాలి. వాళ్ళే కాంట్రాక్టర్లను పెడతారు, వాళ్ళే కట్టించుకుంటారు, అందులో మన రోల్ తక్కువ ఉంటుంది. అయితే 2017వ సంవత్సరం నుంచి పట్టించుకోలేదనే మాట మాట్లాడారు. అసలు దీనికి సంబంధించిన గెజిటే 2017లో వచ్చింది. 2017లో గెజిట్ వస్తే, 2018లో మొదలై ఒక రెండుమూడు సంవత్సరాలు పని నడిచింది.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు సమాధానం చెప్పడానికి లేచి నిలబడగా శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు అన్సర్‌లో చెప్పమని అన్నారు)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- ఒకటేసారి సమాధానం చెప్తాను. గౌరవ సీనియర్ శాసన సభ్యులు, వారు ఆర్ అండ్ బి శాఖను కూడా నిర్వహించారు. ఇప్పుడు కూడా సభను, ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మేము వచ్చిన తరువాత సిఆర్ఎఫ్ నుండి 850 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయించి వర్క్సు అన్ని కూడా 50% పూర్తి చేశాము. అది వాస్తవం, రికార్డులో ఉన్నది. స్పీకర్ సార్, వాస్తవాలను మాట్లాడవల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. నేనే 850 కోట్ల రూపాయలకు శాంక్షన్ తీసుకువచ్చి, టెండర్లు వేయించి, 50% వర్క్సు అయినప్పుడు 290 కోట్లని చెప్పడం తప్పు. మీరు దాన్ని విత్‌డ్రా చేసుకోండి, లేదా ఎన్ని శాంక్షన్ అయ్యాయని రికార్డ్సులో చూసుకోండి. ఆఫీసర్లు కూడా వాళ్ళే ఉంటారు, నేను ఇప్పుడేమి మాట్లాడను. చివరికి అన్ని చెప్తాను, 32వేల కోట్లా, 4వేల కోట్లు పెట్టారా అనే లెక్కలన్నీ నా దగ్గర ఉన్నాయి. నిధులైతే మేమే తీసుకొచ్చాము. దీన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, నేను అవాస్తవమేమి మాట్లాడలేదు. నేను ఎక్స్‌పెండీచర్ గురించి మాట్లాడాను, వారు శాంక్షన్స్ గురించి మాట్లాడారు. శాంక్షన్స్ నాకు తెలియదు కదా అధ్యక్షా. 2024-25కి ఎక్స్‌పెండీచర్‌కు సిఆర్ఐఎఫ్ నుంచి వచ్చిన డబ్బు 283 కోట్ల రూపాయలు అని మాత్రమే నేను చెప్పడం జరిగింది. వారు నిన్న 850 కోట్లు తెచ్చామని చెప్పారు. ఈ రోజు శాంక్షన్ అని అంటున్నారు. శాంక్షన్ చేస్తే మంచిదే సార్, నాకేమి అభ్యంతరం లేదు.

అలాగే, 2018లో ఈ ఉప్పల్ ఫ్లైఓవర్ మొదలై రెండు మూడు సంవత్సరాలు నడిచింది. స్లోగా నడుస్తుంది ఎందుకని వాళ్ళని పిలిచి మాట్లాడితే, కాంట్రాక్టర్ తక్కువ రేట్‌లో వేశాడు, ఇంట్రస్ట్ లేదు, ఇక్కడ వచ్చిన డబ్బులు వేరే దగ్గరకు తీసుకొని పోతున్నాడంటే అప్పుడు నేను మా అధికారులతో దీన్ని ఏవిధంగా చేయాలని అడిగాను. ఏమి చేద్దామనేది కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదామన్నారు. అప్పుడు ఒక Escrow Account ఓపెన్ చేశాము. అందులో మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్సల్టెంట్, కాంట్రాక్టర్ ముగ్గురికి కలిపి Escrow Account ఓపెన్ చేస్తే ఆ డబ్బు సక్రమంగా వినియోగించబడుతుందంటే నేను 28.04.2022లో Escrow Account ఓపెన్ చేసిన డాక్యుమెంట్ ఇది. (ఈ సమయంలో సభకు ఒక పేపర్ చూపించడం జరిగింది) దీన్ని తమరి పరిశీలనకు పంపిస్తాను. నిన్న మంత్రిగారు Escrow Account ఓపెన్ చేయలేదన్నారు. నేను ఒకటి రెండుసార్లు చేశామని చెప్పాను. చేయలేదనే మాట మాట్లాడారు, చేశారనడానికి ప్రూఫ్ ఉంది. Escrow Account ఓపెన్ అయింది, దాదాపు 40% పని అయింది, అయినా సరే అది ముందుకు పోవడం లేదు. మరి పదిహేను నెలలైంది, మళ్ళీ ఆ పని ఇప్పటికైనా మొదలైందా అధ్యక్షా. వీరు వచ్చి పదిహేను నెలలైంది కదా. కాబట్టి ప్రజలు గమనించాలని నేను కోరుతున్నాను.

నల్గొండ నియోజకవర్గంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదనే మాట మాట్లాడారు. నల్గొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాల్లో నేను ఒక ఐదు సంవత్సరాలు, తుమ్మల గారు ఒక ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గానికి మొత్తం 279.5 కోట్ల రూపాయల పనులు మంజూరు అయ్యాయి. దానిలో 166 కోట్ల రూపాయల పనులు వంద శాతం పూర్తయ్యాయి. 113 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. తిప్పర్తి నుండి నకిరేకల్ వరకు రోడ్డు వెడల్పు పనులకు 18 కోట్లు, నల్లొండ నుండి మునుగోడు వరకు రోడ్డు వెడల్పు పనులకు 30 కోట్లు, కనగల్ నుండి చందూర్ వరకు రోడ్డు వెడల్పు పనులకు 17 కోట్లు, కనగల్ నుండి మారేపల్లి వరకు రోడ్డు వెడల్పు పనులకు 12.4 కోట్లు కేటాయిస్తే ఇవన్నీ పూర్తై దాదాపు ఐదారు సంవత్సరాలైంది. ఈ పనులకు గాను 78 కోట్లు ఖర్చయ్యాయి.

మర్రిగూడ బైపాస్ రోడ్ నుండి వివేకానంద విగ్రహం వరకు, ఇవన్నీ కూడా నేను కేటీఆర్ గారు వెళ్ళి శంకుస్థాపన చేశాము. ఎస్ఎల్ఎమ్ కాలనీ నుండి మునుగోడు బైపాస్ వరకు, విద్యాభారతి స్కూల్ నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు, బైపాస్ రోడ్, పెద్దబండ నుండి కలెక్టరేట్ వరకు వీటన్నింటికీ 30.6 కోట్ల రూపాయలతో రెండుమూడు సంవత్సరాల క్రితమే పూర్తయ్యాయి.

అలాగే, కేతిరాజ్ పల్లి నుండి అనుశెట్టి దుప్పపల్లి వరకు నాలుగు లేన్ల రోడ్డు కోసం 12 కోట్ల రూపాయలతో అది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయింది. స్వామి

వివేకానంద విగ్రహం నుండి పెద్దబండ వరకు రెండు ఫెజుల్లో తీసుకున్నారు. ఒక సారి 46కోట్లు తీసుకున్నారు, అది పూర్తయింది. ఇంకొకసారి 14 కోట్లు తీసుకున్నారు అది ఇంకా నడుస్తోంది, ఇంకా పూర్తి కాలేదు.

అలాగే, డిఈఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు నాలుగు లైన్ల రోడ్డు, కలెక్టరేట్ నుండి కేతిరాజుపల్లి వరకు మీడియం సెంటర్ లైటింగ్, సాగర్ జంక్షన్ నుండి కతాలగూడెం నాలుగు లైన్ల రోడ్డు, ఇది 38కోట్ల రూపాయలతో మంజూరు అయింది. మా హయాంలో సగం పూర్తైంది, ఇంకా సగం పూర్తి కాలేదు, పనులు జరుగుతున్నాయి.

అలాగే, హైదరాబాద్ రోడ్డు రైల్వే బ్రిడ్జ్ వెడల్పు పనులకు మూడున్నర కోట్ల కేటాయించాము. అది కూడా యాభై శాతం పూర్తైంది, యాభై శాతం పని నడుస్తున్నది. అలాగే మర్రిగూడ బైపాస్ రోడ్డు ఫ్లై ఓవర్ నిర్మాణం 46 కోట్ల రూపాయలతో మంజూరైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 శాతం పనులు పూర్తయ్యాయి, 20 శాతం పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో అయ్యాయి, ఇంకా పని నడస్తున్నది.

ఆర్ అండ్ బి అతిథిగృహం విషయానికి వస్తే, దానికి కూడా 6.25 కోట్లు, ఆర్ అండ్ బి జిల్లా కార్యాలయానికి 6 కోట్లు కేటాయిస్తే అవి కూడా పనులు నడుస్తున్నాయి. ఇవి నల్గొండ నియోజకవర్గానికి సంబంధించిన విషయాలు అధ్యక్షా. తమరు అనుమతిస్తే (సభకు కొన్ని రోడ్ల ఫోటోలు చూపిస్తూ), రోడ్ల ఫోటోలు, జంక్షన్ల ఫోటోలన్నీ తమరికి పంపిస్తాను. జంక్షన్లు డెవలప్ చేసినవి అన్ని ఉన్నాయి. ఇవన్నీ నేను తమరికి పంపిస్తాను అధ్యక్షా.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ప్రశాంత్ రెడ్డి గారు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగా కూడా చేశారు. మాకు వారంటే చాలా గౌరవం కూడా ఉన్నది. డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంది. ఇప్పుడు ఈ డిమాండ్స్ మీద ఏమి చేస్తే బాగుంటుంది, ఏమి కావాలని అగడాల్సింది పోయి పది సంవత్సరాలు ఆర్ అండ్ బిలో ఏమి చేశారో చెప్పడం కోసం డిమాండ్స్ పద్దును వాడుకుంటే ఎట్లా అధ్యక్షా? దయచేసి డిమాండ్స్ మీద మాట్లాడాలని నేను వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. పాతది ఏమైనా ఉంటే మనం జనరల్ డిస్కషన్‌లో మాట్లాడుకోవచ్చు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- సార్, అప్పుడు భట్టి గారు సభలో లేరు. మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో ఇట్లానే వస్తే స్పీకర్ గారు పద్దులప్పుడు చెప్పమని ఒక మాట చెప్పారు. దాని గురించే వారిని నేను టైం అడిగాను, వారు టైం ఇస్తే మాట్లాడుతున్నాను. అయిపోయింది కంక్లూడ్ చేస్తున్నాను. దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి అప్పుడు శాసన సభ్యులు బాలూ నాయక్ గారు ఒక మాటన్నారు. మా నియోజకవర్గంలో ఏ మండలం నుండి కూడా జిల్లా హెడ్‌క్వార్టర్‌కు డబుల్ రోడ్డు లేదని ఒక మాట మాట్లాడారు. అది అవాస్తవం. వారి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలు ఉన్నాయి. ఆ ఎనిమిది మండలాల్లో రెండు మండలాలు ఏమో నేషనల్ హైవే మీదనే ఉన్నాయి. మిగతా ఆరు మండలాలకు మా పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్లు చేశాము. (కొన్ని ఫోటోలు చూపిస్తూ) ఇది నేరేడుకొమ్మ నుండి నల్గొండ వయా దేవరకొండ, దిండి నుండి నల్గొండ వయా దేవరకొండ, గుడిపల్లి నుండి నల్గొండ, పి.ఎ.పల్లి నుండి నల్గొండ కొత్త మండలం అయినా కూడా డబుల్ రోడ్డు అయింది, చందంపేట నుండి నల్గొండ వయా దేవరకొండ, దేవరకొండ నుండి నల్గొండ ఇవన్నీ కూడా డబుల్ రోడ్లు అయ్యాయి. వారు ఒకటి కూడా కాలేదనే మాట చెప్పారు, అది అవాస్తవం. రికార్డులు సెట్ చేయాలని చెప్పి తమరిని నేను కోరుతున్నాను.

చివరిగా, RRR మీద కూడా వారు అన్నారు...,

SRI D.SRIDHAR BABU:- I just want to set the records sir. డబుల్ రోడ్లు అయ్యాయి, ఎప్పుడైనవి అని కూడా చెప్పడం లేదు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు, మా కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు కూడా అయ్యాయి, రామగుండం వరకు అయింది, రోడ్లు అయ్యాయి, మేము కాదనడంలేదు. ప్రశాంత్ రెడ్డి గారు చెప్పింది కాదనడంలేదు. కానీ ఇవన్నీ మేము ఉన్నప్పుడు కూడా చేయడం జరిగిందని ప్రత్యేకమైన ప్రస్తావన కూడా చేస్తున్నాము.

10.40 ఉ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి** : అధ్యక్షా, మాకంటే ముందు ప్రభుత్వాలు అభివృద్ధి చేయలేదని నేను అనడం లేదు. వాళ్లు చేసింది వాళ్లు చేశారు, నా ప్రస్తావన ఏందంటే దేవరకొండ నియోజకవర్గంలోని ఒక మండలం నుంచి జిల్లాకు డబుల్ రోడ్డు లేదని దాని గురించి చెప్పాను. ఎనిమిది

మండలాలకు సంబంధించి మండలం నుండి జిల్లాకు అది మాత్రమే చెప్పాను. RRR విషయంలో మీరు పట్టించుకోలేదు మీరు కేంద్రాన్ని అడుగలేదు అన్నారు. అసలు RRR ప్రాజెక్టుకు సృష్టికర్త, అంకురార్పణ దాన్ని ఆలోచన చేసిందే కేసీఆర్ గారు. అప్పుడు తుమ్మల గారు కూడా ఈ విషయంలో చాలా సార్లు కేసీఆర్ గారితోబాటు ఢిల్లీకి వెళ్లారు. 2015 నుండి పర్స్యూ చేస్తున్న సందర్భంలో అప్పుడు ఫస్ట్ టైమ్ చరిత్రలోనే భూసేకరణకు సంబంధించి స్టేట్ గవర్నమెంట్ డబ్బులిస్తదని ఎవరూ మాట ఇవ్వలేదు. అప్పుడు ఆ ప్రభుత్వం మాట ఇస్తే 2015 నుంచి తిరగంగ తిరగంగ 2017లో ఉత్తర భాగ RRR కు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అసలు స్టార్ట్ అయ్యిందే 2017లో. కానీ వారు ఏమన్నారంటే 2017లోనే ఆగిపోయిందని అన్నారు. 2021 మార్చి, 5నాడు భారత్‌మాల ప్రాజెక్టులో పెట్టారు.వాళ్లు నాలుగు సంవత్సరాలు తీసుకున్నారు మేము తిరిగాం ఏం చేస్తాం తిరగలేదని కాదు చాలా సార్లు వెళ్లాము. (ఈ దశలో ఛాయా చిత్రాలను గౌరవ సభాపతి గారికి చూపించసాగారు) నేను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిశాము, కేసీఆర్ గారు గడ్కరీ గారిని కలిశారు, తుమ్మల గారు కలిసిన ఫోటో లేదు సార్, తరువాత నేను, కేసీఆర్ గారు గడ్కరీ గారిని కలిశాము. ఈ విధంగా పలు దఫాలుగా ఢిల్లీకి వెళ్లడం జరిగింది. 2021 మార్చి, 5 నాడు భారత్ మాల ప్రాజెక్టులో చేర్చారు. ఆ తరువాత మళ్లీ పర్స్యూ చేస్తే 2021 డిసెంబర్, 6 నాడు అలైన్‌మెంట్ అప్రూవల్ చేశారు. మేము 2018లోనే అలైన్‌మెంట్‌కు పంపించాము. 2021డిసెంబర్, 6 నాడు అప్రూవల్ చేశారు. 2017 స్టార్ట్ అయి 2017లో సూత్రప్రాయ అంగీకారం తెలిపి, 2021లో భారత్‌మాలలో చేర్చి డిసెంబర్‌లో అలైన్‌మెంట్ ఇచ్చారు అంటే అంతా మా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే జరిగింది. ఆ తరువాత కేంద్రం పేచి పెట్టింది. మీరు ల్యాండ్ 50 శాతం ఇస్తామన్నారు కదా ల్యాండ్‌కు రెండు వేల కోట్ల రూపాయలు డిపాజిట్ చేయమని అన్నారు. 2 వేల కోట్ల రూపాయలు మేము ఎందుకు డిపాజిట్ చేస్తాము, మీరు ల్యాండ్ ఎట్లా అప్లై చేస్తే అట్లా మీరు ఇవ్వండి అని పర్స్యూ చేయడానికి సంవత్సరం పట్టింది. మేము వందకోట్ల రూపాయల డిపాజిట్ కూడా చేశాము. సెప్టెంబర్ 21 నుండి సెప్టెంబర్ 23 వరకు వన్ ఇయర్‌లో నాలుగు జిల్లాలకు నలుగురు చొప్పున భూసేకరణకు సంబంధించిన అధికారులను నియమించి ....ఆ భూసేకరణకు ఒక ప్రాసెస్ ఉంటుంది. త్రీ స్మాల్-ఎ త్రీ బిగ్ ఎ అని ఉంటుంది. సర్వే నంబర్‌లు, ఏరియాలు, ఎకరాల విస్తీర్ణం అంతా ఫైనల్ చేసి 80 శాతం భూములకు త్రీడీ నోటిఫికేషన్ కూడా మేము ఉన్నప్పుడు ఇచ్చాము. ఆ తరువాత జనరల్ ఎలక్షన్స్ వచ్చాయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదిహేను మాసాలైంది. ఈ పదిహేను నెలల్లో ఒక్క ఎకరం కూడా భూసేకరణ జరుగలేదు, ఒక్క రైతుకు ఒక్క రూపాయి ఇవ్వలేదు, 80 శాతం భూములకు మేము ఉన్నప్పుడే ఇచ్చాము. తరువాత ఎలక్షన్‌లు వచ్చాయి. మధ్యలో వారు డిసెంబర్ 28 నాడు టెండర్‌కు పిలిచారు. 45 రోజుల టైమ్ ఇచ్చి ఫిబ్రవరి 17 నాడు టెండర్ ఓపెన్ అవుతుంది. డిసెంబర్, 28 నాడు మంత్రిగారు ప్రెస్‌మీట్ పెట్టి మేము ఫిబ్రవరిలో RRR వర్క్స్ స్టార్ట్ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికి టెండరు ఓపెన్ కాలేదు, మళ్లీ రెండవసారి కూడా పోస్ట్‌పోన్ చేశారు. ఇంకా గమ్మత్తు ఏందంటే దీనికి ఇంకా ఏ నంబర్ రాలేదు. NH నంబర్ రాకపోతే భూసేకరణ యాక్ట్ ప్రకారం చేయాలి. NH నంబర్ రానప్పుడు భూసేకరణ అప్లికబుల్ కాదు.అలాగే దీనికి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ లేదు, ఇది లేకపోతే పనులే మొదలు కావు అంటే ఇప్పుడు టెండరు కావడానికి వీల్లేదు, పనులు ప్రారంభించడానికి వీల్లేదు అంటే గడచిన పదిహేను నెలల కాలంలో ఏం చేశారో మంత్రిగారి సమాధానంలో చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. మాప్రభుత్వం ఉన్నప్పుడు ఇన్ ప్రిన్సిపుల్ అగ్రీ అయినాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మేము ఇద్దరం కలిసి అలైన్‌మెంట్ ఫైనల్ చేసి వాళ్లకు పంపించాము. ఆ అలైన్‌మెంట్ వారి దగ్గర ఉంది మళ్లీ ఈ ప్రభుత్వం అలైన్‌మెంట్ మారుస్తుంది. ఎందుకు అలైన్‌మెంట్ మారుస్తున్నారో దీనికి కూడా సమాధానం చెప్పాలి. ఈ అలైన్‌మెంట్ మార్చడం వల్ల వారు టేకప్ చేస్తారో లేదో అనేది ఒక అనుమానం. ఒకవేళ NH వాళ్లు టేకప్ చేయకపోతే ఈ ప్రభుత్వం మీద ప్రజల మీద 15 వేల కోట్ల రుపాయల భారం పడబోతుందని గౌరవ శాసనసభ్యులకు, ప్రజలకు తెలియజేస్తున్నాను.

నిన్న గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ మేము హ్యామ్ ద్వారా రోడ్లు డెవలప్ చేస్తామని చెప్పారు. వారు బడ్జెట్ బుక్‌లో

17 వేల కిలోమీటర్లు, 28 వేల కోట్ల రూపాయలు పెట్టి 2028లోపు అంటే మూడేండ్ల లోపు రోడ్లన్ని డెవలప్ చేస్తామని చెప్పారు, చాలా సంతోషం. బడ్జెట్ ప్రసంగంలో ఒకటి వచ్చింది ఈరోజు పద్దులలో ఒకటి వచ్చింది. గౌరవ మంత్రి గారు సెట్‌రైట్ చేసుకోండి. బడ్జెట్ ప్రసంగంలో 17 వేల కిలోమీటర్లు 28 వేల కోట్ల రూపాయలు అని ఇచ్చారు, మళ్లీ ఈరోజు ఆర్ అండ్ బి పద్దుల్లోనేమో 12 వేల కిలోమీటర్లు అని ఇచ్చారు. Okay, let us take 12,000 kms. హ్యామ్ మోడల్‌లో వాళ్లు చెప్పిందేమంటే 40శాతం స్టేట్ బడ్జెట్ నుండి ఇస్తాము, మిగతా 60 శాతం ప్రైవేట్ పెట్టుబడి అన్నారు. ఈ ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ అంటే బ్యాంకరా లేక పెట్టుబడిదారులా లేక కంట్రాక్టరా అనే విషయం మంత్రిగారు క్లారిఫై చేయాలి. ఇప్పుడు 40 శాతం అంటే 12 వేల కిలో మీటర్లకు 19,700 కోట్ల రూపాయలు అవుతుంది సుమారుగా, 40 శాతం అంటే 7,904 కోట్ల రూపాయలు వీరు బడ్జెట్ నుండి ఇవ్వాలి. మొదటి సంవత్సరం 4,600 కిలో మీటర్లు, రెండవ సంవత్సరం 4,600 కిలోమీటర్లు మూడవ సంవత్సరం 2,800 కిలోమీటర్లు అని చెప్పారు. అంటే వీళ్లు బడ్జెట్‌లో చెప్పిన ప్రకారం మొదటి సంవత్సరానికి పెట్టాల్సింది 3,029 కోట్ల రూపాయలు. కానీ మీరు పెట్టింది కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారు. మొదటి సంవత్సరమే మీరు హ్యామ్ మోడల్‌లో డెవలప్ చేస్తామనుకుంటే 40శాతం బడ్జెట్ నుండి పెట్టేదాంట్లో మీరు 3,029 కోట్ల రూపాయలు పెట్టాల్సిన దగ్గర 500 కోట్ల రూపాయలు పెట్టి 2,029 షార్ట్ చేస్తే మొదటి సంవత్సరమే కేటాయింపులు లేకపోతే మీరనుకున్న టార్గెట్ ఎలా చేరుకుంటారు. మీరు ఎట్లా ముందుకు పోతారు, ఎవరికోసం ఇది, మిమ్మల్ని ఏ విధంగా నమ్మాలి ఇవన్నీ కూడా ప్రశ్నలు వస్తున్నాయి.

ఇప్పుడు ఇంకొకటి అడుగదల్చుకున్నాను మంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలి. ప్రైవేట్ ఇన్వెస్టర్ల నుండి పెట్టారు. ఇప్పుడు నా కన్‌సర్న్ ఏందంటే ఒక డబుల్ రోడ్డు వేద్దామనుకుంటే ఈ రోజు కిలోమీటరుకు కోటిన్నర ఖర్చు అవుతుంది ఇప్పుడు నడుస్తున్న లెక్క ప్రకారం. ఈ హ్యామ్ మోడల్‌లో ప్రైవేట్ ఇన్వెస్టర్లతో పెట్టించి చేస్తే ఆ కిలో మీటరుకు అయ్యే ఖర్చు పెరుగుతుందా? పెరిగితే ఎంత పెరుగుతుంది? ఇప్పుడు మేము ఆర్టీసీ లోన్ తీసుకున్నాము, దాని ఎస్టిమేషన్ నార్మల్‌గానే ఉంటుంది, లోన్ తీసుకున్న డబ్బులతో కంట్రాక్టర్లకు ఇస్తాము గవర్నమెంట్ బడ్జెట్ నుండి కట్టుకుంటది. ఇక్కడ నా సూటి ప్రశ్న ఏందంటే ఇప్పుడు కిలోమీటరుకు ఖర్చు ఎంతైతే అయితదో అంతలోనే అయితదా లేక ఎక్కువ అవుతుందా? ఒకవేళ పెరిగితే ఈ హ్యామ్ మోడల్‌ను మేము వ్యతిరేకిస్తాము. ఎందుకంటే అయ్యే ఖర్చు కంటే ఎక్కువ ఖర్చు అయి కంట్రాక్టర్ల లాభం కోసం ఈ హ్యామ్ మోడల్‌కి పోయి ప్రజల మీద, జనరేషన్‌ల మీద భారం పడేసే విధానాన్ని మా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తుంది. కచ్చితంగా దీని మీద మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

రెండవది.. నేను పద్దుల బుక్‌లో చూశాను. రెన్యూవల్స్ కూడా ఈ హ్యామ్ మోడల్‌లో తీసుకుంటామని అంటున్నారు. జనరల్‌గా హ్యామ్ మోడల్‌లో నేషనల్ హైవే ప్రాజెక్టు చేసేవాళ్లు ఎట్లా ఉంటది అంటే వాళ్లు పెద్ద పెద్ద రోడ్లు హ్యామ్ మోడల్‌లో చేస్తారు. ఈ రెన్యూవల్స్ చేయడం కరెక్టు కాదు కాని వాళ్లు డెసిషన్ తీసుకున్నారు. ఇప్పుడు ఏం చేయలేము. నా సూచన ఏందంటే.. పాత రోడ్లు ఉంటే మేము అప్పటికే ఆరేండ్లకొకసారి రెన్యువల్ చేస్తూనే ఉన్నాము, ఇప్పుడు ఈ హ్యామ్ మోడల్‌లో రెన్యువల్ చేసేది పాత రోడ్లకు మినిమమ్ గ్యాప్ ఆరు సంవత్సరాలు పెట్టండి...... ఎందుకంటే ప్రజల మీద భారం పడుతుంది. మేము కావచ్చు మీరు కావచ్చు సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్‌కు మార్చిన రోడ్లకు పది సంవత్సరాల వరకు హ్యామ్ మోడల్‌లో రెన్యువల్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కొత్తగా రీకన్‌స్ట్రక్ట్ అయిన రోడ్లు కాబట్టి ప్రజల మీద భారం పడకూడదనే ఆలోచనతో ఈ సూచన నేను మంత్రిగారికి ఇస్తున్నాను.

10.50 ఉ. అట్లనే ఈ ఆర్ అండ్ బి పద్దులో పోయిన సంవత్సరం రూ. 5,790కోట్లు పెట్టారు. దాంట్లో సాలరీస్ అమౌంట్ రూ. 953 కోట్లు తీసివేస్తే, రూ. 4,837 కోట్లు వర్క్స్ కోసం. నాకున్న సమాచారం ప్రకారం లాస్ట్ బడ్జెట్‌లో రూ. 4,837కోట్లు వర్క్స్ కోసం బడ్జెట్‌లో పెడితే ప్రభుత్వం విడుదల చేసింది సుమారు రూ. 1,000 కోట్లు. If I am wrong, మంత్రి గారు వారి సమాధానంలో నన్ను కరెక్ట్ చేయమనండి. కరెక్ట్‌గా ఎంత రిలీజ్ చేశారో చెప్పమనండి.

రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో కూడా లాస్ట్ బడ్జెట్‌లో రూ. 1,525 కోట్లు కేటాయించారు. ఇంతకుముందు చెప్పినట్లు దాంట్లో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. మళ్లీ ఈ బడ్జెట్‌లో కూడా రూ. 1,525 కోట్లు కేటాయించారు. నార్త్ రీజనల్ రింగ్ రోడ్డుకి land acquisitionకి దాదాపు రూ. 3,000 కోట్లు కావాలి. మొత్తం రూ. 5,800 కోట్లు గానీ, రూ. 5,700 కోట్లు ఉంది. దాంట్లో సగం తీసుకుంటే దాదాపు రూ. 3,000 కోట్లు కావాలి. మీరు పెట్టిందేమో రూ. 1,525 కోట్లు. సగమే పెట్టినారు. అంటే, ఈ సంవత్సరం కూడా land acquisition కాదన్నట్టే కదా లెక్క, దీని ప్రకారం. మంత్రి గారు దీనికి సమాధానం చెప్పాలి. ఫిబ్రవరిలోనే ఆర్ఆర్ఆర్‌కి మేము పనులు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరం ల్యాండ్ అక్విజిషన్ చేయలేదు, ఒక్క రూపాయి రైతుకి ఇవ్వలేదు. మళ్లీ ఈ బడ్జెట్‌లో కూడా రూ. 3,000 కోట్లు అవసరముంటే కేవలం రూ. 1,525 కోట్లే పెట్టినారు. అంటే, ఈ సంవత్సరమైనా ల్యాండ్ అక్విజిషన్ అయితదా? కాదా. మీరు పెట్టిన డబ్బులతోని అయితే కాదు.

మళ్లీ ఆర్.ఆర్.ఆర్. దక్షిణం కూడా తీసుకున్నారు. దానిమీద కూడా మళ్లీ వాళ్లు శాంక్షన్ చేస్తే దానికో రూ. 3,000కోట్లు కావాలి. దానికైతే సున్నా, జీరో. అంటే, ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి కేంద్రం శాంక్షన్ చేసినా మీరు ల్యాండ్ అక్విజిషన్ చేయడానికి బడ్జెట్‌లో డబ్బులు పెట్టలేదు. దీనికి కూడా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అట్లనే ఈ బడ్జెట్‌లో రూ.5,907కోట్లు పెట్టినారు. దీంట్లో జీతాల ఖర్చు రూ. 972 కోట్లు పోనూ, రూ. 4,935 కోట్లు వర్క్స్ మీద పెట్టినారు. ఇప్పుడు వీళ్లు పెట్టింది రూ. 4,935కోట్లు. పాత ప్రభుత్వం ఉన్నప్పుడు శాంక్షన్ చేసిన ఆన్‌గోయింగ్ వర్క్స్ ఉన్నాయి. అవి పూర్తి కావాలంటే దాదాపుగా ఐదారు వేల కోట్లు కావాలి. అట్లనే ఈ 15 నెలల కాలంలో ఈ ప్రభుత్వం మంజూరు చేసినవి, నా దృష్టికి వచ్చినవి నేను చెబుతున్నాను. ఇంకా వేరేవి కూడా ఉండవచ్చు. బడ్జెట్ బుక్‌లో చెప్పిన దాని ప్రకారం నేను చెబుతున్నాను. రోడ్స్‌కి రూ.3,725కోట్లు, కోర్టు బిల్డింగ్‌లకి రూ. 972 కోట్లు, ట్రిపుల్ ఆర్ ల్యాండ్ అక్విజిషన్‌కి రూ. 1,525 కోట్లు, అట్లనే హైకోర్టుకు రూ. 2,500 కోట్లు శాంక్షన్ చేసుకున్నారు. అట్లా రూ. 8,722 కోట్లు ఇప్పుడు ఈ ప్రభుత్వం మంజూరు చేసిన వాటికే కావాలి. పాత ప్రభుత్వంలో చేసిన ఆన్‌గోయింగ్ వర్క్స్‌కి రూ. 5,000 కోట్లు. ఈ రెండు కలిపితే రూ. 13,722 కోట్లు కావాలి.

అట్లనే వీళ్లు హ్యాం మోడల్‌లో డెవలప్ చేయడానికి పోతే, దానికి కావాల్సిన 40 శాతం బడ్జెట్ నుండి ఇవ్వాల్సిన డబ్బు రూ. 3,029 కోట్లల్లో వీళ్లు రూ. 500 కోట్లు ఇచ్చారు. కాబట్టి, ఆ డిఫరెన్స్ అమౌంట్ రూ. 2,529 కోట్లు కావాలి. అంటే, మొత్తంగా కావాల్సింది రూ. 16,251 కోట్లు, వీళ్లు బడ్జెట్‌లో కేటాయించింది రూ. 4,935 కోట్లు. అంటే, deficient రూ. 11,316 కోట్లు ఉన్నది. ఇంకా వీళ్లకి రెండే బడ్జెట్‌లు పెట్టేది ఉంది. అంటే, ఆ రెండు బడ్జెట్‌లల్లో రూ. 5,000 కోట్లు, రూ. 5,000 కోట్లు పెట్టినా కూడా ఇప్పుడు deficient గా ఉన్న రూ11,316 కోట్లుకే పోతాయి. ఆ రెండు బడ్జెట్‌ల పైసలు కూడా దీనికే పోతాయి. ఇంకా కొత్తవి ఎక్కడ కూడా రోడ్లు తీసుకునే అవకాశం లేకుండా ఉందని నేను ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. మొత్తం మూడు సంవత్సరాలు దీనితోనే పోతది.

ఈ ongoing works ఏవైతే ఉన్నాయో, అవి మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు మంజూరు చేసినవి. వాటి పురోగతి మందగించింది. నేను నిన్న కూడా చెప్పాను, పనులు ఆగిపోయాయని. కొన్ని మెల్లగా నడుస్తున్నాయి. ఎందుకంటే, కాంట్రాక్టర్స్ మాకు డబ్బులు ఇవ్వలేదండి, మేము ఎక్కడినుండి తేవాలని అంటున్నారు. కాబట్టి, ఈ ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆన్‌గోయింగ్ వర్క్స్ పెండింగ్ బిల్స్ మీరు ఇవ్వండి. ఇచ్చి ఆ పాత వర్క్స్‌ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అట్లనే, కాంట్రాక్టర్లు సెక్రటరియేట్‌లో ధర్నా చేసే పరిస్థితి రానివ్వద్దని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మేము మంజూరు చేసిన కొన్ని పనులను వీళ్లు, ఈ ప్రభుత్వం వచ్చినాక క్యాన్సల్ చేసినారు. ఎందుకంటే, ప్రజలకు చెప్పాము, శంఖుస్థాపనలు అయినాయి, కొబ్బరికాయలు కొట్టినాము. కాబట్టి, ప్రజలు ఆశతో ఉన్నారు. వెంటనే కాకున్నా, ఈ మూడు సంవత్సరాల ప్లాన్ ఏదైతే ఉన్నాదో, ఆ ప్లాన్‌లోనైనా ఆ వర్క్స్ అన్నీ ఇన్‌క్లూడ్ చేయండి. ప్రజలు ఆశతో ఉన్నారని, ప్రజల వైపు నుండే అడుగుతున్నాను. ఇందులో నా స్వార్థం ఏమీ లేదు.

అట్లనే, నా నియోజకవర్గంలో నేను శాంక్షన్ చేసినవి క్యాన్సిల్ చేసినారు. ప్రత్యేకంగా నా బాల్కొండ నియోజకవర్గంలో, ఉత్తర తెలంగాణలో, ఆ మూడు జిల్లాల్లో చాలామంది గల్ఫ్ దేశాలకు బ్రతకడానికి పోతారు. అక్కడికి లేబర్‌గా పోతే తక్కువ పైసలు వస్తాయి. Electrician, Plumber, Painter లాంటి పనులు ఏవైనా నేర్చుకొని పోతే రెండు రూపాయలు ఎక్కువ వస్తాయి. ఆ ఉద్దేశ్యంతో నా నియోజకవర్గంలోని మోర్తాడ్‌లో ఒక న్యాక్ సెంటర్ ఏర్పాటుకి మంజూరు చేయడం జరిగింది. దానికి రూ.5కోట్లు మంజూరు చేయడం జరిగింది. దానికి టెండర్ కూడా అయిపోయింది, కొబ్బరికాయ కొట్టాం. మంత్రిగారు నామీద కోపంతోనో, మరేందో గానీ దానిని క్యాన్సిల్ చేయడం జరిగింది. అధ్యక్షా, ఇది నిరుద్యోగ యువతకు సంబంధించి నటువంటి విషయం. దయచేసి దానిని పునరుద్ధరించాలని రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. దాంతో నిరుద్యోగ యువతకు ఎంతో లాభం జరుగుతుందని నేను కోరుతున్నాను. అట్లా మూడు ప్రాంతాల్లో చేయడం జరిగింది. 1. మోర్తాడ్, 2. సిరిసిల్ల మరియు 3. సూర్యాపేటలో. ఈ మూడు కూడా చేయాలని కోరుతున్నాను. అవి మంచివి. వాటికి దాదాపు రూ. 5 కోట్లు, రూ. 5 కోట్లు, రూ. 10 కోట్లు ఉంటుంది.

వాళ్లు చెప్పినవి, అవాస్తవాలని నేను చెప్పాను. ఈ పేపర్లు అన్ని కూడా మీకు(సభాపతి గారికి పంపించడం జరిగింది) పంపిస్తాను. మంత్రిగారు దయచేసి ఎక్కడికెక్కడికో వెళ్లవద్దని కోరుతున్నాను. సూటిగా subject చెప్పమనండి. నాకు అర్థం అయితే ఓకె. లేకపోతే క్లారిఫికేషన్‌లో నాకు అడిగే అవకాశం ఇవ్వండి. ఇంకొక రెండు నిమిషాలు సార్. డిమాండ్స్ కలెక్టివ్‌గా తీసుకున్నారు కదా. సమాధానంలో చెప్పినప్పుడు చెప్పమనండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులకు నా రెక్వెస్ట్ ఏమిటంటే. చిన్న చిన్న విషయాలపై నా సమాధానంలో చెబుతాను. ముఖ్యంగా RRRకి సంబంధించిన విషయంలో వారన్నీ అవాస్తవాలు చెబుతూ, ప్రభుత్వంతోపాటు ప్రజలను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు. 2017లో ఈ RRR అనౌన్స్ చేసి, దానికి 161AAగా నెంబర్ ఇవ్వడం జరిగింది. నేను జాతీయ రహదారుల మినిస్టర్ గారిని ఏడు సార్లు కలిశాను. మీరు ఉన్నప్పుడు ల్యాండ్ అక్విజిషన్ 11 శాతమే అయింది. మా ప్రభుత్వం వచ్చినాక 88శాతం ల్యాండ్ అక్విజిషన్‌కు కన్సెంట్ తీసుకొని, ఆర్‌టిసి ద్వారా మీరున్నప్పుడు తీసుకున్న లోన్ కూడా రెడీగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్ ఉంది. అక్కడ క్లియరెన్స్ వచ్చిన తరువాత వెంటనే 88 శాతం ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేస్తాము. ల్యాండ్ అక్విజిషన్ ఫార్మర్స్ కూడా ఒప్పుకున్నారు. ఎందుకంటే, సభ్యులతోపాటు ప్రజలకు కూడా తెలియాలి. కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్ ఉన్నప్పుడు ల్యాండ్ అక్విజిషన్‌కి పే చేయలేము. అక్కడ క్లియరెన్స్ కోసం మొన్న 11th రోజు మా అధికారులు, మా ఎం.పి.లతో కలసి మళ్లా గౌరవ గడ్కరీ గారిని కలవడం జరిగింది. రెండు నెలల లోపు అన్ని క్లియరెన్స్‌లు వస్తాయని వారు చెప్పడం జరిగింది. దానిని భట్టే చెప్పాం తప్ప, 88 శాతం ల్యాండ్ అక్విజిషన్ గురించి మీకు ఇప్పటిదాక తెలియదు, తెలుసుకోండి. కానీ, ఏదైనా వాస్తవాలు మాట్లాడితే మంచిది. బడ్జెట్‌లో దీనికోసం గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు RRRకి సంబంధించి రూ. 1,500 కోట్లు కేటాయించడం జరిగింది. రూ. 2,000 కోట్ల ఆర్‌టిసి లోన్ రెడీగా ఉంది. అక్కడ ఎప్పుడైతే అప్రూవల్ వస్తుందో వెంటనే పే చేసి పనులు ప్రారంభిస్తాము.

11.00 ఉ. ఇక రెండవ విషయం. ప్రశాంత్ రెడ్డిగారికి సంబంధించి, ఓఆర్‌ఆర్‌ను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వం. మీ ప్రభుత్వ హయాములో ఎలక్షన్ల ముందు అమ్ముకున్నారు. మీకు ట్రిబుల్ ఆర్ గురించి మాట్లాడే ఛాన్స్ ఎక్కడుంది? ఇవాళ ఎలక్షన్లకి ముందు రోడ్లు అమ్ముకునే పరిస్థితికి తీసుకొచ్చి, మీరు ట్రిబులార్ గురించి మాట్లాడితే, రోడ్లు మేమేసినం అని మాట్లాడితే...., 2014-15లో మీరేసిన రోడ్లకు ఈరోజు మా డిప్యూటీ సీఎం గారి దగ్గరకు పేమెంట్లకోసం వస్తే, మేము అప్పుడిన్ని అప్పుడిన్ని పేమెంట్లు ఇస్తున్నాం. అందుకే, ఓఆర్‌ఆర్‌ను అమ్ముకున్న మీరు ఎక్కువగా ట్రిబులార్ గురించి మాట్లాడితే, ప్రజలు కూడా దీన్ని టాలరేట్ చేయలేరు. కాబట్టి, దయచేసి మీరు వాస్తవాలను మాట్లాడితే మంచిదని నా సలహా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, నేను చెప్పిన దాంట్లో ఒక్క మాట కూడా అబద్ధం లేదు. I stand for it. ఈరోజు దాకా ఒక్క ఎకరం కూడా భూసేకరణ జరగలేదు, ఒక్క రూపాయి కూడా రైతులకివ్వలేదనే ఒక్కమాట చెప్పిన, దానిమీద నిలబడిన, నేను. ఇంకోమాట, ఇప్పటికీ కూడా ట్రిబులార్ రోడ్డుకు నేషనల్

హైవే నంబరు రాలేదు..., దానిమీదే నిలబడున్న నేను. నేషనల్ హైవే నంబరు రాలేదు కాబట్టే, ల్యాండ్ ఎక్విజిషన్ చేయలేరు, డబ్బులియ్యలేరు వాళ్ళకు. నేషనల్ హైవే నంబరు రాలేదు కాబట్టే, ల్యాండ్ ఎక్విజిషన్‌కు వాళ్ళు డబ్బులియ్యలేరు. దానికోసం ప్రయత్నం చేయండి. పదిహేను నెలల్నుంచి ఏం చేసిన్రు? అని అడుగుతున్నా నేను.

ఇకపోతే, త్రీడీ నోటిఫికేషన్ అనేది ఉంటుంది. త్రీడీ నోటిఫికేషన్ మేము 80 శాతం చేసినం. త్రీడీ నోటిఫికేషన్ అంటే ఆ రోడ్డుపోయే భూములను ప్రభుత్వాధీనంలోకి తీసుకోవడం. అది 80% మేము చేసినం. మీరు తరువాత చేయాల్సింది, అవార్డులివ్వాలి. అవార్డులిచ్చి, డబ్బులియ్యాలి. ఈ 15 నెలల్లో మీరు అవార్డులు మాత్రం ఇచ్చినారు. కొత్తగా మీరు ఏమీ చేయలేదు. మేము త్రీడీ నోటిఫికేషన్ ఇచ్చినదానికి మీరు అవార్డు చేసినారు. మీరు అవార్డు చేసిన్రు గానీ, పైసలివ్వలేదు. ఇదే నేను చెప్పింది. నేను దానిమీదే నిలబడుతున్నాను. వారి నల్గొండలో పనులు చేసినం అన్నా. దానికి నిలబడుతున్నా. కావాలంటే, నల్గొండకు పోదాం. నల్గొండ ప్రజలు చూస్తున్నారు, దీన్ని. నల్గొండకు పోదాం, మేము చేసిన పనులను చూపిస్తా నేను. సార్, సమాధానం చెప్పనున్నాం. కానీ, ఇట్లా మధ్యలో లేచి నన్ను బుల్‌డోజ్ చేసేస్తే ఎట్లా సార్?

సార్, టూరిజం. ఈ టూరిజంకు 2025-26లో రూ. 800 కోట్లు పెట్టారు. ఇదే 2024-25లో రూ. 620 కోట్లు పెట్టారు. నేను ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను, మీరు పెట్టిన రూ. 620 కోట్లలో ఎన్ని రిలీజ్ చేసినారు? ఎన్ని ఖర్చు పెట్టినారు? వాస్తవ రూపంలో మీరు పెట్టిన డబ్బు రావడం లేదు. ఇది ఆచరణలో లేదు అని ఈ ప్రభుత్వానికి నేను చెప్తున్నా.

టూరిజంకు చాలా స్కోప్ ఉన్న రాష్ట్రం మనది. ఎంత ఎక్కువ చేస్తే, అంత మంచిది. ఈమధ్యకాలంలో టూరిజం అనగానే మహబూబ్‌నగర్ జిల్లానే కనిపిస్తున్నది. వేరే జిల్లాను పట్టించుకుంటలేరు.

(గౌరవ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి నుండి అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

అమ్మా, ఇది పద్దు గురించే. నేను పద్దుగురించే మాట్లాడుతున్నాను అమ్మా. వాళ్ళ ములుగు కూడా టూరిజంలో చేసుకుంటున్నారు. ఈ టూరిజంలో ఉన్న హోటళ్ళను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. ఆ అడుగులు కూడా పడ్డాయట. అయితే, ఇది మంచిది కాదు. దీన్ని ప్రభుత్వ టూరిజం డిపార్ట్‌మెంట్ నుండి నడిపిస్తే, ప్రభుత్వాదాయాన్ని పెంచుకునేందుకు అవకాశముంది. తద్వారా ఇంకా టూరిజాన్ని విస్తరించుకోవచ్చు. అది వదిలేసి, ప్రైవేటువాళ్ళకు అప్పజెప్పడం మంచిది కాదు. మరి దాని వెనకాల ఏం మతలబున్నది? ఎందుకు ప్రైవేటు వాళ్ళకు అప్పజెప్తున్నారో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరమున్నది. అట్లానే ప్రైవేటువాళ్ళకు అప్పజెప్తే, దానిలో పనిచేస్తున్నటువంటి చాలామంది ఉద్యోగులు..., ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుంటారు...., పాపం వాళ్ళ గతేమి కావాలి? ఇవన్నీ కూడా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వానికి నష్టం జరగనీయకుండా, ఉద్యోగులకు భద్రత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను.

అట్లనే, మహబూబ్‌నగరు, ములుగే కాకుండా.... మంత్రిగారిని మావైపు కూడా చూడాలని నేను కోరుతున్నాను. మా నియోజకవర్గంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు ఉంటది. అది నిజామాబాద్ జిల్లా మొత్తం కూడా ఉంటది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు బ్యాక్‌షోర్‌లో బ్రహ్మాండమైన ఐలాండ్స్ ఉన్నాయి. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు అవన్నీ కూడా ప్రాసెస్ చేసి, అక్కడొక మంచి టూరిజం ప్రాజెక్టును డెవలప్ చేయాలని, ఆ ల్యాండ్స్ అన్నింటినీ కూడా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి టూరిజం వాళ్ళకి ట్రాన్స్‌ఫర్ కూడా చేయడం జరిగింది. ఆ ప్రపోజల్ ఇప్పుడు ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉంది. మొన్న, జూపల్లి కృష్ణారావు గారు వచ్చినప్పుడు, వారికి కూడా మేము రిప్రజెంట్ చేసినం. నా బాల్కొండ నియోజకవర్గంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు బ్యాక్‌షోర్‌లో భూమి ఆల్‌రెడీ ఇచ్చి ఉన్నాం, ప్రభుత్వం దగ్గర ప్రపోజల్ పెండింగులో ఉంది కాబట్టి, అది వెంటనే త్రూ చేయాలి, వెంటనే శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, బాసర సరస్వతీ ఆలయం గురించి తమరికీ తెలుసు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నేషనల్ హైవే మీద ఉంటుంది. ఈ ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి బాసరకు లింక్ ఉంటది, అక్కడ ఎప్పుడూ కూడా నీళ్ళుంటాయి. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి టూరిజం ప్రాజెక్టుని డెవలప్ చేస్తూ, అక్కడి నుంచి ఒక బోట్ సౌకర్యాన్ని పెడితే, టూరిస్టులు పెరిగి... ఎస్సారెస్పీ ప్రాజెక్టును, బాసరను ఇంటిగ్రేటెడ్‌గా డెవలప్ చేయవచ్చు కాబట్టి, ఆ బోట్

విషయంలో కూడా ఆలోచనచేసి, క్లియర్ చేయాలని నేను కోరుతున్నాను.

అట్లనే, ఎండోమెంట్‌లో 2025-26లో రూ. 241 కోట్లు పెట్టారు. ఇదే 2024-25లో రూ. 237 కోట్లు పెట్టారు. కానీ, ఎండోమెంట్‌లో రిలీజెస్ అంతగా లేవు. ఇది ప్రజల నమ్మకానికి సంబంధించినటువంటి అంశం. సమాజంలో ఆధ్యాత్మికతను పెంచవలసిన అవసరమున్నది. ధార్మికంగా సమాజాన్ని మేల్కొపవలసిన అవసరమున్నది. హిందూ దేవాలయాల అభివృద్ధికి కూడా కృషిచేయవలసిన డిపార్ట్‌మెంట్ ఇది కాబట్టి, దీనికి వెంటవెంటనే ఫండ్స్ రిలీజ్ చేయాలి. మీకు తెలుసు, కేసీఆర్ గారు బడ్జెట్ నుంచే...., యాదగిరి గుట్ట..., బ్రహ్మాండంగా రూ. 2000 కోట్లతో యాదగిరిగుట్ట గుడి ప్లస్ కాంప్లెక్స్... అంతా కలిపి తీసుకున్నారు. అట్లానే, బాసర సరస్వతీ దేవాలయం, భద్రాద్రి రాములవారి దేవాలయం, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, ఇలా అన్నింటికీ కూడా బడ్జెట్ నుంచే నిధులు పోయినయి. మరి గ్రామాలలోని చాలా దేవాలయాలు అటు స్టేట్ బడ్జెట్ నుంచి ఇటు సీజీఎఫ్ నుంచి కూడా డెవలప్ కావడం జరిగింది. కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధిని కూడా రూ. 600 కోట్లతో ప్లాన్ చేసినం. చేయలేకపోయినం. దాన్ని ఇప్పటి ఈ ప్రభుత్వం టేకప్ చేయాలని నేను కోరుతున్నాను.

అట్లనే, బ్రాహ్మణ పరిషత్తుని రూ. 200 కోట్లతో ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం వందకోట్లిచ్చి, బ్రాహ్మణుల సంక్షేమానికి కేసీఆర్‌గారు పాటుపడ్డారు. మరి, ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి బ్రాహ్మణ పరిషత్తుకి ఫండ్స్ ఏమీ రిలీజ్ కాలేదు. విదేశీవిద్య స్కాలర్‌షిప్ క్రింద 300ల మంది బ్రాహ్మణ పిల్లలకు ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఆల్‌రెడీ వచ్చి ఉన్నది. రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు, పాపం, విదేశాల్లో ఉన్నారు వాళ్ళు. అది ఒక రూ.30 కోట్లుంది. దాన్ని ఇమ్మీడియట్‌గా రిలీజ్ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లనే, 344 మంది కొత్త వాళ్ళు కూడా ఈ విదేశీవిద్య స్కాలర్‌షిప్ కోసం వెయిట్ చేస్తున్నారు. వాళ్ళను కూడా త్రూ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేవాలయాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని, చాలా..., అంటే ఇప్పుడెట్ల ఉన్నదంటే అధ్యక్షా, ఉదాహరణకు..., ఇప్పుడు మా నియోజకవర్గంలో...., స్టేట్‌వైజ్ ఎగ్జాంపుల్ కూడా ఇట్లనే ఉంటది. ఉదాహరణకు, మా నియోజకవర్గంలో 35 దేవాలయాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మేము గత పదేళ్ళలో ఆల్‌రెడీ 50 దేవాలయాలు కట్టాము. ఇంకా 35 దేవాలయాలు వివిధ దశల్లో ఉన్నాయి. అవన్నీ చిన్నచిన్నవి. వీకర్‌సెక్షన్ టెంపుల్స్. రూ. 10 లక్షలు, రూ. 15 లక్షలు... ఆ టైప్ టెంపుల్స్ ఎక్కువుంటాయి. వీటిలో కొన్ని ఏ స్టేజ్‌లలో ఉన్నాయంటే, కొన్నింటికి పనులు నడుస్తున్నాయి, కానీ కొద్దిగా డబ్బులకు ఇబ్బందై, బిల్లులు రాక ఆగిపోయివున్నాయి. నా నియోజకవర్గంలో పూర్తికావలసిన 35 దేవాలయాల్లో అట్లా, ఆ 8 దేవాలయాలు ఉన్నాయి. టెండరు ప్రాసెస్ అయ్యి, ఇంకా అగ్రిమెంట్ చేయని స్టేజ్‌లో ఇంకొక 9 దేవాలయాలున్నాయి. ఇంకా టెండర్లు పిలవాల్సిన స్టేజ్‌లో 17 దేవాలయాలున్నాయి. అంటే, శాంక్షన్ అయ్యిందిగానీ, టెండర్ ఇన్వైట్ చేయాలి. ఇట్లా, వివిధ దశల్లో ఈ 35 గుడుల నిర్మాణం ఆగిపోయి ఉన్నది. రాష్ట్రం మొత్తం కూడా అట్లనే ఉంది. అవికూడా తొందరగా క్లియర్ చేయాలనీ, నా నియోజకవర్గంలో కూడా క్లియర్ చేయాలని, శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

అట్లనే, స్పోర్ట్స్. స్పోర్ట్స్ విషయంలో ముఖ్యమంత్రి గారికి ఇంట్రెస్ట్ ఉన్నదని చెప్తున్నారు. చాలా మంచిది. మంచి పరిణామం. దానికి రూ.536 కోట్ల అలోకేషన్ ఇచ్చారు. ఈ స్పోర్ట్స్‌లో..., ముఖ్యంగా గ్రామీణ క్రీడాకారులకు సపోర్టుగా, వాళ్ళని ప్రోత్సహించే విధంగా స్పోర్ట్స్ పాలసీలు ఉండాలని ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

11.10 ఉ. Olympics పెడ్తామని ముఖ్యమంత్రిగారన్నారు, నిజంగా పెడితే అందరికీ సంతోషం. సీయం గారు మాటిమాటికి Olympics పెడ్తామని అంటున్నారు, Olympics పెట్టాలని మేము కూడా కోరుకుంటున్నాం.

నా బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లిలో రెండున్నర కోట్లతో స్టేడియం కట్టి ఉన్నది దానికి కాంపౌండ్ వాల్ లేక అది మిస్‌యూజ్ అవుతా ఉన్నది, కాబట్టి, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

ఫారెస్ట్ పద్దు.. ఫారెస్టులో ఈ అలొకేషన్స్ చూస్తే, ఇది చాలా important subject. అందరికీ తెలుసు, 2023లో అలొకేట్ చేసింది రూ. 1471 కోట్లు. 2024 వచ్చే సరికి రూ. 1064 కోట్లు, అంటే దాదాపు రూ. 400 కోట్లు తగ్గింది. మళ్ళీ ఇప్పుడు ఇంకొక రూ. 40 కోట్లు తక్కువ చేశారు. 2025లో రూ.1023 కోట్లు వచ్చింది, అంటే రూ. 1471 కోట్ల నుంచి రూ. 1023 కోట్లకు వచ్చింది. రూ. 450 కోట్లు తక్కువ చేస్తా వచ్చినారు. ఇది మంచి పరిణామం కాదు. ఎందుకంటే, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సొసైటీ కావచ్చు, దేశం కావచ్చు, చాలా ప్రధానంగా తీసుకుంటున్నారు. పర్యావరణ సమతుల్యం కావచ్చు, గ్రీన్ కవరేజ్ పెంచడం కావచ్చు, మానవాళి మనుగడకే ఉనికి వస్తున్న సందర్భంలో అడవులు, గ్రీన్ కవరేజ్ పెంచడం అనేది చాలా important. దీనికి తక్కువ తక్కువ చేసుకుంటూ అలాట్ చేయడం మంచిది కాదని నా అభిప్రాయం. ఈ విషయంలో ఈ సమాజానికి అవగాహన కూడా కల్పించాలి. గ్రీన్ కవరేజ్ ఎందుకు అవసరం? అని చెప్పి అవగాహన కల్పించాలి. ఒక స్టడీ ఏమిటంటే 33 శాతం పచ్చదనం ఉంటే ఈ భూమీ మీద 33 శాతం చెట్లుంటే వాతావరణ సమతుల్యం ఉంటుంది. లేకపోతే ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. వర్షాలు రావు. వాతావరణ సమతుల్యం పోతుంటది. Environment అంతా చెడిపోతా ఉంటుంది కాబట్టి, ఆరోజు కేసీఆర్‌గారు దీనిని అర్థం చేసుకొని హరిత హారం అనే పెద్ద కార్యక్రమం తీసుకొని బ్రహ్మాండంగా ఒక ఉద్యమంగా తీసుకుపోయారు. అది మనందరికీ తెలుసు. ఆ పది సంవత్సరాల కాలంలో రూ. 10,822 కోట్లు ఖర్చు చేసి 273 కోట్ల మొక్కలు నాటడం జరిగింది... 273 కోట్ల మొక్కలు నాటడం జరిగింది. దీని వల్ల.. ప్రతి గ్రామంలో నర్సరీ పెట్టాము. ప్రతి ఇంటికి 5 చెట్లు ఇచ్చినాం. అడవుల పునరుద్దరణ చేశాం. ఇలా చాలా..ప్రకృతి వనాలు ఏర్పాటు చేశినాం. ఇవన్నీ చేయడం మూలంగా 7 శాతం గ్రీన్ కవరేజ్ పెరిగింది. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలా జరగదు. కేసీఆర్ తీసుకున్న హరిత హారం కార్యక్రమం వల్ల 7 శాతం గ్రీన్ కవరేజ్ పెరిగింది. కానీ, దురదృష్టవశాత్తు మళ్లీ 15 నెలల కాలం నుంచి అడవులు కొడుతున్నారు. నేను నా నియోజకవర్గంలో కూడా చూస్తున్నాను. ఇది మంచి పరిణామం కాదు, దీని మీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఇంకొక్క రెండు, మూడు శాతం గ్రీన్ కవరేజ్ పెంచితే, 33 శాతానికి చేరుతాం. ఇది అందరి కోసం. మనం ఉంటాం, మన పిల్లలు, మన తరువాత తరాలకు పనికి వచ్చే విషయం కాబట్టి నేనీ ప్రభుత్వానికి సూచిస్తున్నాను, CAMPA Funds ఉంటాయి, కేంద్ర ప్రభుత్వం నుండి వస్తాయి, ఫారెస్టు పునరుద్ధరణ కోసం, చెట్లు పెంచడానికి CAMPA Funds effectiveగా వాడుకోండి. అవకాశముంటే నిధులు తక్కువ చేయకుండా ఈ విభాగంలో పెంచాలని చెప్పి నేనీ ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

Excise పద్దు.. Excise లో చాలా బాధాకరం. గత సంవత్సరం రూ. 38 వేల కోట్ల ఆదాయం టార్గెట్ ఉండేది, 2024-2025. ఈ సంవత్సరం రూ. 50 వేల కోట్లు ఆదాయం టార్గెట్ పెట్టుకున్నారు. అంటే, రూ. 18 వేల కోట్ల ఆదాయాన్ని పెంచాలని చెప్పి ఈ ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకున్నది. మ్యానిఫెస్టోలో నేమో మేము బెల్ట్‌షాపులు తీసేస్తామన్నారు. మరిప్పుడు ఆదాయం పెరగాలంటే ఎక్కువ మందు అమ్మాలి. ఎక్కువ మందు అమ్మాలంటే ఎక్కువ షాపులు కావాలి. అంటే బెల్ట్ షాపులు encourage చేస్తున్నట్లేనని చెప్పి నేనీ సందర్భంగా తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి చెబుతా ఉన్నాను.. అట్లానే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టినట్లు బెల్ట్ షాపులు తీసేయడానికి ప్రయత్నం చేయండి, తీసేయండని నేను ఈ ప్రభుత్వానికి డిమాండ్ చెస్తున్నా. రేట్లు పెంచుతున్నామన్నారు. కొత్త బ్రాండు, కొత్త బీర్లు, కొత్త బార్లు మరిన్ని బెల్ట్ షాపులు. ఇవేనా ఈ కాంగ్రెస్ పార్టీ యొక్క పాలసీ, ప్రభుత్వం యొక్క పాలసీ అని నేను అడుగుతున్నాను.

(పలువురు అధికారపార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ ఆదాయం పెంచే మార్గం పట్టుకోవడమనేది మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, దీనిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రూ. 12 వేల కోట్ల ఆదాయం పెంచడానికి పెట్టుకున్నారు. ఇది చెలా ఎక్కువ. ఒకటేసారి మొత్తం మీ ఆదాయం కోసం కుటుంబాలని చిద్రం చేస్తారా అని నేనీ ప్రభుత్వాన్ని అడగదలచు కున్నాను. కాబట్టి, ఈ విషయంలో పునరాలోచించుకోవాలి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- చాలా సంతోషం. ఇప్పటికైనా బెల్ట్‌షాపులు తీసుకువచ్చినాము, మేమే ప్రోత్సాహం చేసినామని

చెప్పిన ప్రశాంత్ రెడ్డిగారు, బీఆర్ఎస్ పార్టీ ఒప్పుకున్నారు సంతోషం. బెల్ట్ షాపులకు సంబంధించి స్పష్టంగా మా వైఖరి ఏమిటంటే బెల్ట్ షాపులను ఎంకరేజ్ చేయం. దానికి సంబంధించి ఏ విధంగా ఆదాయం పెంచాలని ఈరోజు వారు చెబుతా ఉన్నారు. ఆదాయం పెంచడానికి కేవలం రేట్లు పెంచడమో, బెల్ట్ షాపులు పెంచడం కాదు, లీకేజెస్ ఏదైనా డిపార్ట్‌మెంట్‌లో ఉంటే దాన్ని అరికట్టే కార్యక్రమం చేస్తామని చేపట్టడానికి మేము ఆదాయం పెంచుతామని చెప్పాం. ఆ విధమైన లీకేజెస్ వారి ప్రభుత్వంలో ఉండేది. ఆ లీకేజెస్‌ని అరికట్టే కార్యక్రమం, కార్యాచరణ తీసుకుంటున్నాం కనుకనే మాకు నమ్మకం ఉంది, అన్నీ వారే చేశారు. బెల్ట్ షాపులు తెరిచారు, అడ్డగోలుగా, ఇష్టారాజ్యంగా ఈరోజు బ్రీవరేజ్ కంపెనీకి సంబంధించి ఏ విధంగా చెప్పారో, ఆ విధంగా చెప్పారు, కానీ.. ఈరోజు చౌకధరలకు సంబంధించిన షాపులలో కూడా అమ్ముకునే అవకాశం వారిచ్చారు. అనేక సందర్భాల్లో వారు పట్టుపట్టారు. వారు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్లున్నాయి. ఏంది అధ్యక్షా ఇది? మేమేమి చెప్పినాం? లీకేజెస్‌ని అరెస్ట్ చేస్తాం. Administrative reforms తీసుకువస్తాం. దానివల్ల ఈవిధంగా మాకు రెవెన్యూ పెంచే అవకాశముంటుందని చెప్పినాం. దాని తీసుకుపోయి.. అయనకున్న అనుభవంతో అటు ఎటో తీసుకుపోయి మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. చాలా సమయం వారికిచ్చారు. ప్రశాంత్ రెడ్డిగారు కన్‌క్లూడ్ చేయడం జరిగిందని వారు చెప్పారు. దయచేసి ఇప్పుడు మా సభ్యులకు అవకాశమివ్వమని కోరుతా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను కూడా intervene అవుతాను. ఈ హరిత హారం పది సంవత్సరాల నుంచి 200 చిల్లర కోట్ల మొక్కలు నాటినామని చెప్పారు. నా దృష్టికి వచ్చినది కోనాకార్పస్ అని ఒక చెట్టుంటది. దానికి నీళ్ళు అవసరం లేదు, ఏడ పెడితే ఆడ పెరుగుతది. అది ఆక్సీజన్ తీసుకుంటది, కార్బన్ డయాక్సైడ్ వదులుతది. పిట్ట కూడా దాని మీద కూర్చోదు. అట్లాంటి చెట్టు మీరు తెలంగాణ రాష్ట్రం మొత్తం పెట్టారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఒక్క నిముషం. ఈ కోనాకార్పస్ చెట్లు ఎక్కడైతే ఉన్నాయో, వాటినన్నింటిని తీసివేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- 270 కోట్ల మొక్కల్లో అనేక రకాల మొక్కలున్నాయి. దాంట్లో మీరు చెప్పింది ఉంటే వెరిఫై కూడా చేయించండి సార్. వెరిఫై చేయిపించండి..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు ఏ రోడ్డు చూడండి, ఏ ఊరు చూడండి..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అదే చెబుతున్నాను..7 శాతం గ్రీన్ కవరేజ్ పెరిగిందని చెప్పినాం కదా, అది లెక్కల్లో ఉన్నది. ఈ 7 శాతం గ్రీన్ కవరేజ్ పెరిగిన దాంట్లో ఎవెన్యూ ప్లాంటేషన్ అంటే రోడ్ల మీద పెట్టే మొక్కలవి 1 శాతం కూడా ఉండదు. 5 శాతం ఫారెస్ట్ రెజువినేషన్ ఏదైతే చేశామో, సీడ్లు పోసి ఫారెస్ట్ ఏదైతే పెంచారో అటువంటివన్నీ కూడా 6 శాతం అవే ఉంటాయి. ఇవన్నీ ఒక 1,2 శాతమే ఉంటది, 5 శాతం ఫారెస్ట్ దాంట్లోదే ఉంటది. అనేక అవార్డులు వచ్చినాయి హరిత హారం కార్యక్రమానికి. సరే, మీరు చెప్పినది అది ఏమైనా ఉంటే ప్రభుత్వానితో చేయిపీయండి.

రెండవది, శ్రీధర్ బాబు గారు చాలా చిలుకపలుకులు పలికారు. నేనేమంటున్నానంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మీరు మ్యానిఫెస్టోలో పెట్టినట్లు బెల్ట్ షాపులను తీసేయండి. ప్రభుత్వం మీదే ఉన్నది. మీరు మ్యానిఫెస్టోలో చెప్పినట్లు బెల్ట్ షాపులు తీసేయాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను. బెల్ట్ షాపులు తీసేయాలి. అట్లనే ఆదాయం రూ. 12 వేల కోట్లు, రూ. 12 వేల కోట్లంటే మామూలు మాట కాదు రూ. 12 వేల కోట్లు పెంచాలని అంటే ఎన్ని రేట్లు పెంచుతారు, ఏం చేస్తారు? ఏ prilferage ఉంటది? ఇదంతా కూడా...రూ. 12 వేల కోట్లు పెంచడం చాలా అన్యాయం. అయితే ప్రజలకు మందెక్కువ తాగిపివ్వడం, లేకపోతే ప్రజల మీద భారం మోపడం ఈ రెండు విషయాలను టార్గెట్‌గా పెట్టుకున్నారు. దయచేసి దీనిపై పునరాలోచించాలి. బెల్ట్ షాపులు ఎత్తేయాలి. రూ. 12 వేల కోట్ల ఆదాయం పెంచాలనే దాన్ని వాపసు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11.20 ఉ. **శ్రీ జూపల్లి కృష్ణారావు** :- అధ్యక్షా, గౌరవ ప్రశాంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఎక్సైజ్ ఆదాయాన్ని ఎట్లా పెంచుతారని అడగడం జరిగింది. ఆ విషయానికి వస్తే అసలు ఎక్సైజ్ ఆదాయాన్ని పెంచింది ఎవరు? 2014వ సంవత్సరం

జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో, తెలంగాణ రాష్ట్రం ఎక్సైజ్ శాఖకి వస్తున్న ఆదాయం ఆనాడు సుమారు తొమ్మిది వేల కోట్లు. అదే 2023వ సంవత్సరం డిసెంబరు 6వ తేదీ బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి మొత్తం ఆదాయం 34 వేల కోట్లు అధ్యక్షా. అంటే తొమ్మిదివేల నుంచి 34 వేల కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వస్తుందంటే.. అధ్యక్షా వాస్తవాలు వినాలి. అంటే 25 వేల కోట్ల రూపాయల ఆదాయం పెంచింది ఎవరు? ఇది నెం.1.

రెండవది ఏదైతే 12 వేల కోట్ల రూపాయలు ఎట్లా పెంచుతాము అన్నారో వారు దిగిపోయేనాటికి, వారు ప్రపోజ్ చేసినటువంటిది 39 వేల కోట్ల రూపాయలు వాళ్ళు చేశారు. దానిపైన మూడు శాతం, నాలుగు శాతం యాడ్ చేయడం జరిగింది. అంటే నాలుగువేల కోట్లు. అంటే మీరే ప్రపోజ్ చేశారు. 12 వేల కోట్ల రూపాయలల్లో 34 వేల కోట్ల ఆదాయం రాంగా మళ్ళొక తొమ్మిదివేల కోట్లు పెంచుతామని మీరు ప్రపోజ్ చేసిన బడ్జెట్ ఎస్టిమేషన్లో ఉంది. ఇవన్నీ ఎట్లా పెరిగినాయి? ఎందుకు పెంచారు? ఎవరు రాష్ట్రాన్ని ఈ స్థాయికి తీసుకువచ్చింది? ఎవరు ఇటువంటి అలవాట్లు నేర్పింది?

రెండవది అధ్యక్షా, మీరు పన్నులు పెంచుతూ పెంచుతూ ఆదాయం పెంచారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14, 15 నెలలలో ఒక్క శాతం కూడా పన్ను టాక్స్ పెంచలేదు. మీరు చెప్పిన లెక్క ప్రకారం చూస్తే పది సంవత్సరాల కాలంలో 9 వేల కోట్లలో 34 వేల కోట్లు పోతే 25 వేల కోట్లు. అంటే దగ్గరదగ్గర 400 శాతం subject to correction. పది సంవత్సరాలలో 400 శాతం అంటే, సంవత్సరానికి ఎంత అధ్యక్షా? 40 శాతం. మీరు చూయించినటువంటి 34 వేల కోట్లలో, మీలెక్క ప్రకారం ఈ ప్రభుత్వం పెంచాలంటే 34 వేల కోట్లల్లో 40 శాతం అంటే దాదాపు 15 వేల కోట్ల రూపాయలు. అంటే 34 ప్లస్ 15 అంటే 55 వేల కోట్లు కావాలి. ఆ ఆదాయం యాక్చువల్‌గా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెంచలేదు, పెరగలేదు ఇంకా కొద్దిగా తగ్గింది.

ఆదాయం ఎట్లా తీసుకురావాలి అంటే ఒక్క శాతం కూడా టాక్స్ పెంచకుండా ఆదాయం పెంచే మార్గాలంటే... ఇతర రాష్ట్రాల నుంచి పన్ను కట్టకుండా వచ్చే ఆదాయం కావచ్చు, ఫామ్ హౌస్‌లల్లో టాక్స్ కట్టకుండా అంటే అక్రమంగా సప్లై చేసేది కావచ్చు, బ్రేవరేజెస్ కార్పోరేషన్ కావచ్చు ఏదైతే లిక్కర్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీలు ఉంటాయో అక్కడ సిసి కెమెరాలు పెట్టాము. ఆ సిసి కెమెరాలను పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశాము. దానితోపాటూ ఎనర్జీ అంటే ఎంత పవర్ కన్జ్యూమ్ అయింది? ఫాక్టరీ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్చువల్ కెపాసిటీ ఎంత? అక్రమాలు జరిగాయా? అలాగే చెక్‌పోస్టులను బలోపేతం చేయడం ఇవన్నీ చేయకుండా ఒక్క రూపాయి పెంచకుండా ఫిల్‌ఫరేజ్ ఆదాయాన్ని అరికట్టేదానిలో భాగంగా ప్రభుత్వంలో ఆదాయం పెంచవచ్చు. కానీ మీలాగ ప్రభుత్వ ఆదాయం పెంచడం కోసం 400 శాతం టాక్స్‌లు పెంచారు. మాట్లాడితే అర్థం ఉండాలి కదా అధ్యక్షా! ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా, దొంగలే దొంగ దొంగ అని అరిచినట్లుగా మాట్లాడితే ఏమన్నా న్యాయం ఉందా అధ్యక్షా.? ఇదే కాదు ఏ అంశంలో కూడా వాస్తవాలు ఒకటి ఉంటే ప్రచారాలు ఇంకొకటి చేస్తారు. ఇది దుర్మార్గమైనటువంటిది. అధ్యక్షా, ఇంకొక మాట. నేను దీనిపైన రిప్లై ఇచ్చేటప్పుడు సభ్యులడిగిన ప్రతి దానికీ కూడా I will give fitting reply. అప్పుడు మీ మొహం ఎక్కడ పెట్టుకుంటారు..

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- సార్, గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి గారు అధికారం పోయి సంవత్సరం అయిందో లేదో, ఇప్పుడు కొత్తగా ఎం.ఎల్.ఏ అయినట్టు., పదేళ్ళు అధికారంలో ఉండి ప్రశాంత్ రెడ్డిగారు మాట్లాడిన మాటలు చూస్తుంటే కొత్తగా ఎం.ఎల్.ఎ అయి, మొదటిసారి సభకు వచ్చినట్లు ఆయన మాట్లాడడం నిజంగా బాధేస్తుంది. పదేళ్ళు అధికారంలో ఉన్నది వాళ్ళే. ఈరోజు మా శ్రీధర్‌బాబు గారు ఎలాంటి వ్యక్తో గౌరవ మంత్రులందరికీ తెలుసు. ఆయన్ని పట్టుకుని చిలకపలుకులు అంటున్నారు. ఎవరు మాట్లాడారు చిలకపలుకులు. 2014లో మీ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేయకుంటే ఏమి చేసుకుంటా అన్నారు మీరు. మీ చిలక పలుకులు అవి. మా శ్రీధర్‌బాబు గారివి కాదు.

అధ్యక్షా, నేను సబ్జెక్టులోకి వెళుతున్నాను. సబ్జెక్టులోకి పోతున్నాను. ఇంతకు ముందు ఏంటంటే, చిలకపలుకులు అన్నారు అది తప్పు. మంత్రిగారిని ఆ విధంగా సంబోధించడం

తప్పు. ఆ చిలకపలుకులు నన్ను చెప్పమంటే నేను గంట చెపుతాను. సార్ మీరు కొద్దిగా సమయం ఇవ్వండి. ఏదో మొత్తం 15 నెలల్లోనే అన్నీ చేసేశాము అంటే మాకు అసలు ఈరోజు పనే ఉండదు. 6,600 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి 15 నెలల్లో సగం పనులు గ్రౌండు అయ్యాయి. సగం అగ్రిమెంటు స్టేజీలో ఉన్నాయి. వాళ్ళు పది ఏళ్ళల్లో చేసినవి, మేము ఒక్క 15 నెలల్లోనే చేసి చూపించాము. వాటికి శాంక్షన్లు ఇచ్చాము. రికార్డుల్లో ఉన్నాయి. తెప్పించుకోమని చెప్పండి.

రెండవది, మా కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ. ఏదో అధికారం ఉందని మాట్లాడము మేము. మా జవహర్‌లాల్ నెహ్రూగారు ఆనకట్టలే అద్భుత దేవాలయాలు అని ఆరోజు జవహర్‌లాల్ నెహ్రూగారు నాగార్జున సాగర్ ఫౌండేషన్‌కు వచ్చినపుడు చెప్పిన మాట. భాక్రానంగల్ నుంచి మొదలుపెడితే శ్రీశైలం కానీ నాగార్జున సాగర్ కానీ ఏ డ్యాములు కట్టినా, ఏది వేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముందు చూపుతో చేసింది.

ఆనకట్టలే కాదు రోడ్లు కూడా దేవాలయాల లాంటివే అని మా కాంగ్రెస్ పార్టీ నమ్ముతది. ఎందుకంటే అంబులెన్సు ఆగకుండా వెళ్ళే రహదారులు ఉంటే ఒకరి ప్రాణం నిలబడుతుంది. ఒక మనిషిప్రాణం పోతే ఆ ప్రాణాన్ని డాక్టర్లు, డబ్బు, మందులు తీసుకురాలేవు. అలాగే ప్రయాణికులు.. మా దివంగత షీలాదీక్షిత్ గారు ఢిల్లీలో ప్రయాణికులు ట్రాఫిక్ సిగ్నళ్లు చూడకుండా ప్రయాణించే ఫ్లైవర్లు నిర్మిస్తామని వారు ఒక సమావేశంలో చెప్పి వరల్డ్ క్లాస్ మెట్రోని ఢిల్లీలో పూర్తి చేయించింది, సిగ్నల్ ఫ్రీ రోడ్లుగా చేసింది మొదటిసారి ఢిల్లీలోనే అధ్యక్షా.

ఈరోజు హైవేల మీద కానీ రోడ్ల మీద కానీ ఒక్క రూపాయి పెట్టుబడి పెడితే తిరిగి మనకు మూడు రూపాయలు వస్తది. ఎట్లా వస్తది? ఆ గ్రామాలల్లో రోడ్లు ఉంటే పరిశ్రమలు రావడం, లోకల్‌గా ఎంప్లాయిమెంట్ రావడం., ఈరోజు నల్గొండ నుంచి హైద్రాబాదు రావాలంటే రెండు గంటలు పడుతున్నది. ఆరు లైన్ల రోడ్లు కొరకు మేము ఒత్తిడి చేసి, టెండర్లు వేసి తీసుకొచ్చాము. వాళ్ళు ఎప్పుడూ ఆరులైన్ల రోడ్ల గురించి మాట్లాడలేదు. మేము జి.ఎం.ఆర్‌ని తీసేపించి కొత్త డిపిఆర్ చేపించి టెండర్లకు పిలుస్తున్నాము. నలభై యాభై నిమిషాలలో అవుటర్ రింగ్ రోడ్డు ఎక్కుతాము, పని చూసుకుని మళ్ళీ నల్గొండకు వెళ్ళిపోతాము. ఈరోజు అందరూ హైద్రాబాదు, సికింద్రాబాదు, సైబరాబాదుతోపాటూ... మీకు రోడ్డు ఫెసిలిటీ మంచిగా ఉంటే పని చూసుకుని మళ్ళీ కరీంనగర్‌కో, నిజామాబాద్‌కో వెళ్ళిపోతారు. ఆ విధంగా ఆలోచించి, ముందుచూపుతో.. ఒక్కొక్క ఎం.ఎల్.ఏ వచ్చి నాకు ఈరోడ్డు కావాలి, ఆ రోడ్డు కావాలి అని కాదు. ఈరోజు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లలో ఎన్ని రోడ్లు వేసుకున్నారో తర్వాత స్పీచ్ నేను చెప్తాను. ఫాంహౌస్ రోడ్లకు ఎన్ని కోట్లు అయ్యాయో వివరంగా మీకు వర్క్ వైజ్ చెప్తాను. నేను చెప్పేది ఏంటంటే, వారు గంట పది నిమిషాలు సభతోపాటూ, ప్రజలను కూడా త్రప్పుద్రోవ పట్టించారు కాబట్టి ఈ విషయాలన్నీ చెప్తున్నాను. నల్గొండలో చేపట్టిన పనులన్నీ మునిసిపల్, పబ్లిక్ హెల్త్ వాళ్ళు చేపట్టిన రోడ్లు అవి. నల్గొండ టు దేవరకొండ, డిండి డబుల్ రోడ్లు వేశారు. నేను నిన్న కూడా ఆ ఏరియాకి వెళ్ళి వచ్చాను. ఒక నెల క్రింద దాన్ని డబుల్ రోడ్డుగా వేయించాము. ఇంకా వాళ్లకు బిల్లు కూడా ఇవ్వలేదు.

11.30 ఉ. అధ్యక్షా, ఐదేళ్లు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా చేసి, ఈవిధంగా వారు మాట్లాడ్డం నాకు బాధ అనిపించింది. ఇవ్వాళ త్రిబుల్ ఆర్ గురించి ఒక విషయంచెప్పాలి. అసలు ఈ అంశం మీద వాళ్లకు మాట్లాడే హక్కు లేదు. కాని చెప్పవలసిన బాధ్యత నాకున్నది. ఈ త్రిబుల్ ఆర్‌కి సంబంధించి వీళ్లు చేసింది ఆరోజు only paper advertisement ఇచ్చి, 3A వాళ్లటైంలో ఇచ్చారు. 2017లో డిక్లేర్ చేశారు. నేను ఇంతకుముందు చెప్పాను, మళ్లీ చెబుతున్నా. కావాలంటే దిల్లీ పోదాం, లేదా ఆఫీసర్లని పిలిపించమంటే ఇక్కడికే పిలిపిస్తా. 161 AA నెంబర్ ఇచ్చారా లేదా? అప్పుడే ఇచ్చారు, కాని ఎందుకు అప్రూవల్ కాలేదు? ఎందుకు కాలేదు అంటే ప్యాకేజి. ఐదేళ్లు నువ్వు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా చేశావు. మేము అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. అందులో 3 నెలలు పార్లమెంట్ ఎలక్షన్ల కోడ్ వలన పోయింది. ఈ 12 నెలల్లో ఎన్ని వందల కోట్ల పనులు చేయించాము? ఎన్ని గ్రౌండ్ అయినయ్? నువ్వు పోయి, తెలంగాణ తిరిగి రా. అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరుగా, ప్రతిపక్షంలోకి రాగానే మరో తీరుగా మాట్లాడితే ఎలా? ప్రాజెక్టు అలైన్‌మెంట్ అండ్ అప్రూవల్ టెక్నికల్ కమిటి దగ్గర పెండింగ్‌లో ఉన్నది.

అక్కడ అప్రూవ్ అయితే తప్ప, మేము రైతులకు పే చేయలేము. 88 పర్సెంట్ జనవరి 2025 వరకు రైతుల దగ్గర consent తీసుకున్నాము. మేము మొన్న 11వ తారీఖున గడ్కరీగారిని కలిసినప్పుడు వారేం చెప్పారంటే రెండు నెలల్లో తప్పకుండా కేబినెట్ మీటింగ్‌లో అప్రూవ్ కావాలి, నేను చేయిస్తాను అని వారు చెప్పారు. అప్పుడు మన పార్లమెంట్ సభ్యులున్నారు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారున్నారు. రెవ్యూ మీటింగ్‌లో వారు ఈ విషయం చెప్పారు. నేను అడుగుతున్నా, 2017లో మీరు రీజినల్ రింగ్ రోడ్ అనౌన్స్ చేసినప్పుడు మీరు తరువాత దాదాపు ఆరేళ్లు అధికారంలో ఉన్నారు కదా. ఎందుకు రీజినల్ రింగ్ రోడ్ only 3A వరకే మీరు అనౌన్స్ చేసి, Land acquisition గురించి గాని, ఒక్కసారి ఆ రోడ్డు గురించి గాని ఎందుకు మాట్లాడలేదు? ఇవ్వాళ మేము బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు పెట్టాము. ఇవ్వాళ ఎంత స్పీడప్ ఉన్నా, కేంద్ర కేబినెట్ అప్రూవల్ ఇవ్వాలి, మొన్న పోయినప్పుడు క్లియర్‌గా డిస్కస్ చేసినం. అలాగే మీరు దక్షిణ భాగం గురించి అడిగారు. కన్సల్టెంట్ ద్వారా అలైన్‌మెంట్ ఫిక్స్ చేసి, త్వరలో కేంద్రానికి పంపిస్తున్నాము. రెండవది అధ్యక్షా, గౌరవ సభ్యులు అడుగుతున్నట్టు స్టేట్‌కి సంబంధించిన రోడ్లకి సంబంధించి, కల్వకుర్తి-శ్రీశైలం elevated corridor కి ప్రతిపాదనలు పంపించాము. దానికి గడ్కరీగారు డిపిఆర్ తయారుచేయమని చెప్పారు. అది రూ. 7 వేల కోట్ల ప్రాజెక్టు. అలాగే హైదరాబాద్-విజయవాడ రోడ్డు విస్తరణకు టెండర్లు పిలిచాము. జిఎంఆర్ వాళ్లు కోర్టుకి పోతే, మేము వాళ్లతో చర్చించి, వాళ్లని ఒప్పించాము. ఆ రహదారిని Six-Lane చేయబోతున్నాం. రోడ్లు ఎందుకు ఇంపార్టెంట్ అంటే చెబుతున్నాను. మేము టెంపరరీగా ఆలోచన చెయ్యము. గడ్కరీ గారితో మేము అనేక సందర్భాలలో చర్చిస్తున్నప్పుడు వారు చెప్పేవారు America is great అని ఎందుకంటారు అధ్యక్షా? Because American roads are good. అమెరికాలో రోడ్లు బాగున్నాయి కాబట్టి, అమెరికా ఆ విధంగా డెవలప్ అయిందని ఎప్పుడో జాన్ ఎఫ్. కెనెడీగారు చెప్పిన మాట అది. రాజీవ్ గాంధీగారు ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా రోడ్లు వేసినా, డ్యాంలు కట్టినా ఇది ప్రజల కోసం తప్ప, కాంట్రాక్టర్ల కోసం కాదని చెప్పారు. గత పదేళ్లలో ఇక్కడ జరిగింది ఏమిటి?ఎన్ని లక్షల కోట్లు అప్పు చేసి, ఎక్కడికి పోయింది? Detail గా,District-wise వివరాలు నా స్పీచ్‌లో చెబుతాను కాని అధికారం పోగానే, 15 నెలల్లో మొత్తం మేము ఏం చేయలే అంటే ఎలా? అసలు భారతదేశంలో డ్యాంలుగాని, ORR లు కట్టినా

(అంతరాయం)

మీ సభ్యులు గంటన్నర మాట్లాడారు. మినిస్టర్‌గా నాకు బాధ్యత ఉందా, లేదా అధ్యక్షా? అరె, మీరు సీనియర్ సభ్యులు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల ఈ మూడు ప్రాంతాల్లో రోడ్లు వేసుకుంటే అయిపోతుందా? పక్కకున్న దుబ్బాకను మరిచిపోయినావు, హుస్నాబాద్‌ని మరిచిపోయినావు, అక్కడ మంథని అడవుల్లో బ్రిడ్జీలు లేవు. పెద్దపల్లిలో బైపాస్ రోడ్ వేయాలని లేదు. మీ ముగ్గురు చల్లగుంటే సరిపోతుందా? మీకు గజ్వేల్, సిరిసిల్ల, సిద్ధిపేటకు ఏం కావాలో చెప్పండి, అవి కూడా శాంక్షన్ చేస్తాం, మా హయాంలో. హ్యామ్‌లో టేకప్ చేసేవి పార్టీలకు అతీతంగా, తెలంగాణలో best roads వేయబోతున్నాం, దానికి సంబంధించిన వివరాలు నా స్పీచ్‌లో చెబుతాను.

(ఈ దశలో కొంత వివరణ ఇవ్వడానికి మైకు కావాలని గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు కోరడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- మీ పేరు ప్రస్తావనకు రాలేదు, మిమ్మల్ని ఏమీ అనలేదు. మీకు అవకాశం ఇస్తాను కాని, ఇప్పుడు ఇవ్వను.

శ్రీ వేడిపల్లి సత్యం(చొప్పదండి):- ధన్యవాదాలు అధ్యక్షా. విద్యాశాఖ పైన నేను మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. విశ్వవిద్యాలయ గోడ మీద ఇలా రాసి ఉంది. "Destroying any nation does not require the use of atomic bombs or the use of long range missiles. It only requires lowering the quality of education and allowing cheating in the examinations by the students."

Patients die at the hands of such doctors.

Buildings collapse at the hands of such engineers.

Money is lost in the hands of such economists & accountants.

Humanity dies at the hands of such religious scholars.

Justice is lost at the hands of such judges...

"The collapse of education is the collapse of a nation."

పైన చెప్పిన కొటేషన్లు విద్యా వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతున్నాయి అధ్యక్షా. ఎన్నో ఆశలతోటి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఒక విద్యార్థిగా, విద్యార్థి నాయకుడిగా నేను ఈ రోజు సభలో విద్యా వ్యవస్థ గురించి మీ అనుమతితో కొన్ని అంశాలు చెప్పదలచుకున్నాను అధ్యక్షా. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో నేనొక విద్యార్థి నాయకుడిని. ఎన్నో ఆశలతో నిర్మించుకున్న ఈ తెలంగాణను విద్యాపరంగా ముందంజలో ఉంచాలి, మన పిల్లల్ని ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చి దిద్దాలి, ఆ విధమైనటువంటి విద్యా వ్యవస్థను మనం నిర్మించుకోవాలి, ఉద్యమంలో భాగంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఆ నాటి ప్రొఫెసర్లు , మేథావుల ఉపన్యాసాలకు నేను ప్రత్యక్ష సాక్షిని అధ్యక్షా. కేజీ టు పీజి ఉచిత విద్యను ప్రవేశపెడతా కార్పొరేట్ విద్యను అందిస్తా, కులం, పేదరికం అనే తారతమ్యం లేకుండా, అందరూ కలిసి ఒకే చోట చదవాలి అనేటటువంటి కల్లబొల్లి మాటలు చెప్పి,అధికారంలోకి వచ్చిన కేసీఆర్ గత పది సంవత్సరాల కాలంలో విద్యా విధ్వంసానికి పాల్పడ్డాడు. ఆ విధ్వంసం ఏ స్థాయిలో జరిగిందంటే విద్యా రంగంలో తెలంగాణ ఒక రెండు దశాబ్దాలు వెనక్కు వెళ్లింది.

మళ్లీ ఈ మధ్యలో The Annual status of Education Report, 2024 అనే ఒక రిపోర్టు రిలీజ్ చేయబడింది. ఇది చాలా ప్రామాణికమైనటువంటి రిపోర్టు. కేంద్ర విద్యా శాఖ కూడా దీనిని ఒక ప్రామాణికమైన రిపోర్టుగా తీసుకుని అనేకమైన పాలసీలు రూపొందించుకోవడానికి ఈ రిపోర్టుని ఉపయోగించుకుంటుంది. ఈ రిపోర్టు ప్రకారం ప్రస్తుతం 3వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న 82 శాతం మంది విద్యార్థులకు కనీసం 2వ తరగతి పుస్తకాన్ని చదవడానికి వస్తలేదు. అలాగే 8వ తరగతి చదువుతున్న 65 శాతం మంది పిల్లలకు బేసిక్ మేథమేటిక్స్ మీద అవగాహన లేదు. అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే ఈ రిపోర్టులో తెలంగాణ రాష్ట్రం బీహార్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల కంటే కూడా అథమ స్థానంలో ఉందని చెప్పడానికి చాలా బాధేస్తుంది అధ్యక్షా. జాతీయ స్థాయిలో నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వేలో ఒక పరీక్ష జరుపుతారు. ఇందులో 3,5,8 మరియు 10వ తరగతి వాళ్లకు పరీక్షలు జరిపి, ఏ ఏ రాష్ట్రాల విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారనేది పోల్చి చెప్పడం జరిగింది. దేశంలో 36 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. Top5 worst performance లో మన రాష్ట్రం ఒకటి అని చెబితే గుండె తరుక్కుపోతుంది అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 2017-18 నుంచి రాష్ట్రాల విద్యా వ్యవస్థలకు performance grading index అనే సూచికను ప్రవేశపెట్టి, విద్యా వ్యవస్థల పనితీరు ఆధారంగా ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది.

11.40 ఉ. ఈ ఇండెక్స్‌లో తెలంగాణ మొత్తం దక్షిణ భారతదేశంలోనే కాదు అత్యంత వెనుకబడిన రాష్ట్రాల సరసన చేరి ప్రతి సంవత్సరం తన ర్యాంకును దిగజార్చుకుంటూ వస్తుంది.

మరో ముఖ్యమైన సూచిక అధ్యక్ష... ASER & 2022 రిపోర్టు ప్రకారం సెకండరీ విద్య పూర్తైన తరువాత డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల సంఖ్యలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. జాతీయ స్థాయి సగటు 13.2 శాతం ఉండగా మన రాష్ట్రంలో ఇది 22.1 శాతంగా ఉంది. ఈ విధంగా లెక్కలన్నీ చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వంలో ఏ విధంగా విద్యా వ్యవస్థ విధ్వంసానికి గురైందో ఊహకు కూడా అందనంతగా ఉంటుంది.

పైన చెప్పినటువంటి గణాంకాలన్నింటిని కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థకు సంబంధించినటువంటివి దాదాపుగా, ఈ విధంగా ప్రభుత్వ విద్య ఎందుకు నిర్లక్ష్యం చేయబడింది అని ఆలోచిస్తే గత ప్రభుత్వం కార్పొరేట్ విద్యకు పెద్దపీట వేసి ప్రభుత్వ విద్యాలయాలలో చదివేటటువంటి విద్యార్థుల జీవితాలను ఆగం చేసింది. బడా బడా కార్పొరేట్ వ్యక్తులతో ఆనాటి ప్రభుత్వ పెద్దలు కుమ్మక్కై నారాయణ, చైతన్య విద్యాలయాలను ప్రోత్సహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నడూ లేనంతగా విద్య కోసం అధికంగా నిధులు కేటాయించడం జరుగుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ బడ్జెట్‌లో విద్యాశాఖకి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు స్వయంగా మానిటర్ చేస్తున్నారు. ఈ శాఖకు రూ.23,108 కోట్లు ప్రతిపాదించిన ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. ప్రభుత్వం విద్యకు నిధులు కేటాయిస్తే దాని యొక్క ఫలితం పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు అని గ్రహించలేనటువంటి మొద్దు నిద్రలో ఆనాటి ప్రభుత్వం ఉంది అధ్యక్షా.

గత ప్రభుత్వం టీచర్ల నియామకాల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వారి ప్రమోషన్ల విషయంలో, బదిలీల విషయంలో మళ్లీ మన ప్రభుత్వం వచ్చి సరిదిద్దేంతవరకు వారిని ఆదుకున్న నాథుడు లేడు. వారు 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించి కేవలం రూ.8 వేలకు పెచిలుకు మాత్రమే టీచర్లను భర్తీ చేసారు. అంటే యావరేజ్‌న సంవత్సరానికి 1000 మంది టీచర్లను మాత్రమే భర్తీ చేసినట్లుగా అర్థం అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు మన ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం సంవత్సర కాలంలోనే 11000లకు పైగా టీచర్ల ఖాళీలను భర్తీ చేసుకోవడం జరిగింది. రెండు దశాబ్దాలుగా వారికి బదిలీలు లేవు. వాటిని చేశాము. ప్రమోషన్లు కూడా కల్పించిన చరిత్ర ప్రభుత్వానికి ఉంది. అంతేకాదు పాఠశాలలపైన పర్యవేక్షణ కూడా కరువైంది. పర్యవేక్షణ అధికారులైన డిఈఓ గాని, డెప్యూటి డిఈఓ , ఎంఈ ఓ పోస్టులను గత ప్రభుత్వం నియమించలేదు. ఎన్నో ఆశలు పెట్టి కేజీ నుండి పీజీ పేరుతో వెయ్యికి పైగా సంక్షేమ పాఠశాలల ఏర్పాటు గురించి ప్రకటించారు. ఆనాడు సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలు. పక్కా భవనాలు వసతులను కల్పించిన వాటిని కేవలం వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఈ పాఠశాలలకు తగినటువంటి టీచర్లు, కావలసిన వసతులు కల్పించకుండా కేవలం బీఆర్ఎస్ నాయకుల జేబులు నింపడానికి వారికి ఉన్నటువంటి కోళ్ల ఫారాలను అద్దె భవనాలుగా వినియోగించుకొని పిల్లల జీవితాలను పణంగా పెట్టి వారి కనుసన్నల్లో, వారి ఆధీనంలో ఉన్నాయి. అవి నడవడం లేదని ధర్నా చేస్తే మొన్న దసరా పండుగ సమయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు, ఉపముఖ్యమంత్రి భట్టిగారు, పొన్నం ప్రభాకర్‌గారు ఆరోజు గ్రీన్ ఛానల్ ద్వారా వాటికి రెంట్ పే చేస్తున్నందన వాటిని తక్షణమే తెరవాలని లేదంటే మీ మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని చెబితే వారు తెరవడం జరిగింది. విద్యా రంగంపై వారు ఎంతటి క్రూరానికి పాల్పడ్డారు. ఏ విధమైన ప్రణాళిక లేకుండా శాస్త్రీయ గణాంకాలు చూడకుండా నెలకొల్పిన ఈ పాఠశాల దెబ్బకు జిల్లా పరిషత్తు పాఠశాలలు, మండల పరిషత్తు పాఠశాలలు మూత పడిపోవడం లేకపోతే సరైన విద్యార్థుల సంఖ్య లేక అవసాన దశకు చేరుకోవడం జరిగింది. కొండ నాలుకకు మందు వేసే ఉన్న నాలుక ఊడినట్లు ఆ విధంగా సంక్షేమ హాస్టల్స్ దెబ్బకు మంచిగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం మూతపడే దశకు చేరుకున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి కులం, మతం, ఆర్థిక పరిస్థితులకు అతీతంగా 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పాలని సంకల్పించడం నిజంగా సమసమాజ నిర్మాణం వైపుగా చేసిన ఒక చారిత్రాత్మక నిర్ణయంగా దేశ చరిత్రలోనే నిలిచిపోయే విషయం.

అంబేద్కర్ ఆశించినట్లుగా నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యం. ఆ విద్య ఫ్యూచర్ జాబ్ రెడీగా ఉండాలి. డబ్బులు ఉన్న పిల్లలకు మాత్రమే ఐఐటి/నీట్ అనే పరిస్థితి పోవాలి. ఆ దిశగా ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఒక గొప్ప ముందడుగు.

ఇక కేజీబీబీ, సర్వశిక్షా అభియాన్, అంగన్వాడీలలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల బాధలు చెప్పడం కాదు, వారికి జీతాలు, సర్వీస్ కండీషన్లు ఏమాత్రం మానవతా దృక్పథంతో పరిగణించినటువంటి దాఖలు లేవు. ధర్నాలు చేసి ఉద్యమాలు చేసి ఏ మాత్రం కనికరం చూపబడినటువంటి జీవితాలు వారివి.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా వ్యవహరించారు అధ్యక్షా. వారికి సర్వీస్ కండిషన్స్ ప్రమోషన్ల విషయంలో ఏ విధమైనటువంటి క్లారిటీ లేకపోవడం వలన ఎన్నోసార్లు వారు రోడ్ ఎక్కడం చూసాము. ఒకానొక సమయంలో ప్రతి జిల్లాలో ఒక డైట్ కళాశాల ఉండి, ఆ జిల్లాలోని ఉపాధ్యాయులు కావాలనుకున్నటువంటి విద్యార్థులకు ఎంతో నాణ్యమైనటువంటి విద్యను అందించేవి. ప్రస్తుతం ఆ కళాశాలలో చూద్దామన్నా శాశ్వతమైనటువంటి లెక్చరర్లు లేరు. ఇంతటి విధ్వంసానికి గత ప్రభుత్వం పాల్పడడం చాలా బాధాకరం.

మధ్యాహ్న భోజన పథకం క్రింద పిల్లలకి పుష్టికరమైనటువంటి ఆహారాన్ని అందించాలి. నిబంధనల ప్రకారం ప్రతిరోజు 12 గ్రాముల ప్రోటీన్ ఒక విద్యార్థికి అందించాలి. ఆ ప్రకారం ప్రతి విద్యార్థికి గుడ్డు గానీ అరటి పండు గాని ఇవ్వాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వం సరైన సమయంలో బిల్లులు చెల్లించకపోవడం వలన నీళ్లచారు అన్నాన్ని

వడ్డించడం వలన ఏ ఒక విద్యార్థికి కూడా పరిపుష్టికరమైనటువంటి భోజనం దొరకలేదు. ఇది అన్ని రకాల పాఠశాలలో ఇదే పరిస్థితి మనం గతంలో చూశాము. మనం ఈ పరిస్థితి మార్చాలని సంకల్పించడం రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా పాఠశాలలో డైట్ ఛార్జీలు 200 శాతం పెంచడం, కామన్ డైట్ పథకం ప్రారంభించడం పేద విద్యార్థుల పట్ల మన కమిట్‌మెంట్‌ను, మన ప్రభుత్వ కమిట్‌మెంట్‌ను తెలియజేస్తుంది.

ఎయిడెడ్ స్కూల్స్ కథ మరొకటి. ఉపాధ్యాయులు రిటైర్అవుతున్నా గాని ఖాళీలు నింపకపోవడం వలన ఎయిడెడ్ స్కూల్స్ పైన ప్రభుత్వ ఆధిపత్యం కోల్పోయాయి. ఇది ప్రభుత్వం మరియు ఆ పాఠశాల నిర్వాహకులు కలిసి ఆడిన వింత నాటకం. ఫలితంగా ఎయిడెడ్ స్కూల్ భూములను, భవనాలను ఆయా యాజమాన్యాలు ఏమైనా చేసుకునేటటువంటి అవకాశం వారికి దక్కింది. తద్వారా అవి ప్రైవేటుపరమయ్యాయి. ఇలా ఉన్నత విద్య గురించి ఒకరోజంతా చెప్పినా సమయం సరిపోదు.

నేను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో నాకు సన్మానం చేస్తామని మిత్రులు పిలిస్తే వెళ్లాను. ఒకప్పుడు నేను చూసిన ఉస్మానియా యునివర్సిటీ వేరు. అప్పుడు వైబ్రంటుగా, ఎక్కడ చూసినా ప్రొఫెసర్లు, లెక్చరర్లతో, వారి ఉపన్యాసాలతో ఉల్లాసభరితమైన టువంటి వాతావరణంతో, అకడమిక్ డిస్కషన్‌తో జ్ఞానగనిగా నాడు మాకు కనిపించేది. కానీ నేను మొన్న చూసినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ వేరు, నాడు మాకు చదువులు చెప్పిన గురువులందరు రిటైర్ అయ్యారు. గురువులు లేక చాలా డిపార్ట్‌మెంట్లు మూతపడ్డాయి. సైకాలజీ, ఫిలాసఫీ, హిస్టరీ, ఆర్కియాలజీ, లింగ్విస్టిక్స్, కన్నడ, అరబిక్ వంటి డిపార్ట్‌మెంట్లు మూతపడడం లేకపోతే మూతపడే దశలో ఉన్నాయి. రాష్ట్రవిద్యా వ్యవస్థకే తలమానికమైనటువంటి ఉస్మానియా యూనివర్సిటీ యొక్క పరిస్థితి ఈ విధంగా ఉంటే కాకతీయ, తెలంగాణ పాలమూరు, మహాత్మాగాంధీ, కరీంనగర్‌లో ఉన్న శాతవాహన యూనివర్సిటీ పరిస్థితి ఏ విధంగా ఉంటుదో దయచేసి ఒక్కసారి అర్థం చేసుకోవచ్చు. కాకతీయ యూనివర్సిటీలో మొత్తంలో ఉన్న ప్రొఫెసర్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యా వ్యవస్థకు ఒక కొత్త దశను తీసుకురావడానికి కొన్ని కొత్త యూనివర్సిటీలను ఆనాటి వైఎస్ ప్రభుత్వం నెలకొల్పింది. వాటిని దశలుగా అభివృద్ధి పరుస్తూ సరైనటువంటి వసతులు సమకూరుస్తూ వాటిలో తగినటువంటి ప్రొఫెసర్లను నియమిస్తూ పోతూ ఉంటే, ఈనాడు దేశంలోనే విశ్వవిద్యాలయాలకు నిలయముగా తెలంగాణ నిలిచేది. కానీ, ఏనాడు కూడా ఈ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చెందేలా చూడాలనే తాపత్రయం గత ప్రభుత్వానికి లేకపోయింది.

మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 75 శాతం పోస్టులు యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్నాయంటే ఏ విధమైనటువంటి విద్య విశ్వవిద్యాలయాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలకి అందించబడుతుందో మనము ఊహించవచ్చు. ఈ విశ్వవిద్యాలయాల భవిష్యత్తు బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు అని చెప్పవచ్చు. పైసలు ఉన్నోళ్లు ఎక్కడికైనా వెళ్లి చదువుకుంటారు. వారికి ప్రైవేటు విశ్వవిద్యాలయాలు రెడ్ కార్పెట్ పరిచి విద్యను అందిస్తాయి. కానీ పేద పిల్లల భవిత మార్చాలి అని అంటే ప్రభుత్వ హయాంలోనే విశ్వవిద్యాలయాలు బాగుపడాలి.

ఆనాడు తెలంగాణ ఉద్యమం విశ్వవిద్యాలయ కేంద్రంగా నడిచింది. కేసీఆర్‌గారికి విశ్వవిద్యాలయాలు అంటే కోపం ఉండడానికి తెలంగాణ ఉద్యమం.. ఒక స్వతంత్రంగా యూనివర్సిటీలో జరిగింది. ఆయన కనుసన్నల్లో జరగలేదన్న కోపంతో అన్ని యూనివర్సిటీలను కూడా నిర్వీర్యం చేశారు.

11.50 ఉ. విశ్వవిద్యాలయాలలో జరుగుతున్నటువంటి ఉద్యమం ఏనాడు కేసీఆర్ గారి కనుసన్నల్లో జరగలేదు. ఆ యూనివర్సిటీలపై కోపం ఏర్పడి వాటిని నిర్వీర్యం చేశారు. మరో కోణం ఏమిటంటే, 2014 ఎన్నికల సమయంలో హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారం జరుగుతున్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ ఎ-గ్రౌండులో కేసీఆర్ గారు హెలికాప్టర్‌లో దిగే సమయంలో యూనివర్సిటీ విద్యార్థులందరూ కేసీఆర్ గారి మీద తెగపడ్డారు. అది మనుసులో ఉంచుకొని ఏనాటికైనా యూనివర్సిటీలు బాగుంటే కంటి క్రింద నలుసులాగా తయారవుతాయని ఈ రెండు కారణాల వల్ల యూనివర్సిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన నాయకులు వారని తెలుపుతున్నాను.

విశ్వవిద్యాలయాలకు సరైన సమయంలో వైస్ ఛాన్స్‌లర్లను నియమించలేదు. దాదాపు 3 సంవత్సరాలపాటు ఈ రాష్ట్రంలో ఉన్న 10కి పైగా యూనివర్సిటీలలో ఒక టర్మ్ మొత్తం ఖాళీగా ఉన్న చరిత్ర గత ప్రభుత్వానిదని తెలుపుతున్నాను. ఐఏఎస్ ఆఫీసర్ల ద్వారా విశ్వవిద్యాలయాలను నియంత్రణలో ఉంచుకునేటువంటి ప్రయత్నం చేశారు. వాటిలో ఖాళీలను భర్తీ చేసే ప్రయత్నం చేయలేదు. కమిటీలని చెప్పి కాలయాపన చేశాడు. ఉద్యమ సమయంలో ప్రొఫెసర్లతో పాఠాలు చెప్పించుకున్న కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత ఏ ఒక్క ప్రొఫెసర్‌కు కనీసం కూడా అపాయింటుమెంట్ ఇవ్వకుండా వారిని అవమానపరిచాడు. గత దశాబ్ద కాలము నుండి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ స్కీమ్ నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి వారిని మార్చమని అడుగుతున్నారు. నిజంగా ప్రభుత్వం తలచుకుంటే ఇది చాలా చిన్న అంశం అధ్యక్షా. ఇది కేవలం ఒక విధాన నిర్ణయం ద్వారా ఆచరణలోకి వచ్చేటువంటి విషయం. కానీ ప్రొఫెసర్లు అంటేనే కోప్పడేటువంటి కేసీఆర్ వారి సమస్యను ఏనాడు వినేటువంటి ప్రయత్నం చేయలేదు. వారి వయసును పెంచేటువంటి సమస్య కూడా ఈ విధంగానే నిర్లక్ష్యం చేయబడింది. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు అధ్యక్షా. ఇది సరైన సమయంలో గనక నిర్ణయం తీసుకుంటే వందల మంది ప్రొఫెసర్లకు లబ్ధి చేకూరేది. మన ప్రభుత్వం వచ్చాక దీనికి సంబంధించి నిర్ణయం తీసుకోవడం వల్ల మనకు ఒక బ్రీతింగ్ టైం దొరికింది. యూనివర్సిటీలు కొనసాగాలంటే వాటికి ఇచ్చేటువంటి బ్లాక్ గ్రాంట్స్ చాలా ముఖ్యం. గతంలో రోజురోజుకి వాటికి కేటాయించేటువంటి బడ్జెట్‌ని తగ్గించి కనీసం జీతభత్యాలు ఇవ్వడానికి కూడా చేతులు చాచేటువంటి పరిస్థితిని యూనివర్సిటీలకు కల్పించాడు.

గతానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు పడుతున్నవి. ఉన్న యూనివర్సిటీలను బలోపేతం చేసే ప్రయత్నాలు చేయడమే కాకుండా ఇటీవలి కాలంలో స్కిల్స్ యూనివర్సిటీ ప్రారంభించాము. ఈనాటి సమాజంలో స్కిల్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. స్కిల్స్ లేనటువంటి విద్యార్థి ఉద్యోగ ప్రయత్నంలో విఫలమై చదువుకున్న నిరుద్యోగిగా మిగిలిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి, స్కిల్స్ యూనివర్సిటీలు చదువుకునే విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయనే విషయాన్ని ఎన్నో నివేదికలు చెబుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఆలోచించని విధంగా యువతలో నైపుణ్యాలు పెంపొందించే ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీ రాబోయే కాలంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది. అంతేకాదు చదువుకున్న యువతకు అందరికీ ఉద్యోగాలు రావడం సాధ్యం కాదు.

ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని అసెంబ్లీ ఆవరణలోనే ప్రారంభించడం గొప్ప విషయం. అదేవిధంగా రాబోయే కాలం మొత్తం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యుగంగా మారబోతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించబోయే ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాలలో ఏఐ సిటీ నెలకొలపాలని అనుకోవడం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫ్యూచర్ విజన్‌ను తెలియజేస్తుంది.

తెలంగాణలో నారీ శక్తిని గౌరవిస్తూ, కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నిలువుటద్దంగా నిలబడుతోంది. నోటిఫికేషన్ల విషయానికి వస్తే, నేను యూనివర్సిటీలో ఉన్నప్పుడు కాంపిటేటివ్ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యాను. ఉదయం 9 గంటలకే లైబ్రరీల దగ్గర క్యూ కట్టే పరిస్థితి ఉంటుంది. త్వరగా వెళ్ళి చైర్‌ను ఆక్యుపై చేసుకోవాలనే తాపత్రయం ప్రతి విద్యార్థికి ఉండేది. ఆ సీటు కోసం పడిగాపులు కాసేవాళ్ళం. ఒక్క నిమిషం ఆలస్యమైన ఎక్కడ సీటు దొరకదేమోనని విద్యార్థులంతా టెన్షన్‌కి గురయ్యే అవకాశం ఉంటుంది. ఆ విధంగా సంవత్సరాల తరబడి వారు సీటుకు అతుక్కొనిపోయి చదువుకునేవారు. అంతటి కష్టాన్ని వారు పడుతున్నప్పుడు ఎప్పటికప్పుడు పారదర్శకతతో ఉద్యోగ నియామకాలు జరపడం ద్వారా ప్రభుత్వం వారికి తోడ్పడాలి. కానీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన నియామకాలు నిరుద్యోగుల పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. తెలంగాణ ఉద్యమం నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ప్రాతిపదికన జరిగింది. వారి ఇంట్లో అందరికీ నియామకాలు జరిగినవి కానీ, తెలంగాణ నిరుద్యోగులకు మిగిలింది శూన్యం. నింపిన అరకొర ఉద్యోగాలు.., పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. పరీక్ష జరిపే సమయానికి లీకేజీలు ఏర్పడి ఎంతో మంది నిరుద్యోగులు మానసిక సంక్షోభానికి బీఆర్ఎస్ పాలన

గురిచేసింది. అందుకే నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 55 వేలకు పైగ ఉద్యోగ నియామకాలు చేసిన చరిత్ర మన ప్రభుత్వానికే ఉంది.

అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల గురించి ఈ అసెంబ్లీలో ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గత ప్రభుత్వ ఉద్యోగాలు నింపలేని అసమర్థత కోచింగ్ సెంటర్ల పాలిట వరంగా మారింది. ఒక పక్క వాయిదాల మీద వాయిదాలు, లీకుల మీద లీకులతో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రికార్డులు కొడుతుంటే కోచింగ్ సెంటర్ల పంట పండింది. అడ్డగోలు ఫీజులు, నియంత్ర లేకుండా నిరుద్యోగుల మీద పడి పీక్కు తిన్నాయి. ఇవన్నీ భరించలేకుండా వందల మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి ముగింపు పలకడానికి 119 నియోజకవర్గాలలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అనుకోవడం నిజంగా నిరుద్యోగుల పాలిట ఒక వరం. దశాబ్ద కాలపు టీఆర్ఎస్ పాలనలో ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ మీద ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థపై లేకపోవడం చాలా బాధాకరమని తెలుపుతున్నాను. మనమందరం అర్థం చేసుకోవాల్సింది, ఏ సమాజమైన బాగుపడాలంటే విద్యా వ్యవస్థ ఒక ప్రధానమైనటువంటి పిల్లర్. ఫ్యూడలిస్టిక్ మెంటాలిటీ ఉన్నటువంటి ఏ పాలకుడు కూడా తన రాజ్యంలో జనాలకు విద్యను అందించేటువంటి ప్రయత్నం జరగలేదు, జరగదు. విద్యా ద్వారా ప్రజలు చైతన్యవంతం అయితే అది తన మనుగడకే ముప్పు అని ఆ పాలకులు భావిస్తారు. ప్రజల పోరాటాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భావం జరిగినప్పుడు కేసీఆర్ ప్రజలను విద్యకు దూరం చేయడం ద్వారా తెలంగాణ సమాజం మొత్తాన్ని తన గుప్పిట్లో తన కుంటుంబం గుప్పిట్లో బంధించాలని పన్నినటువంటి వ్యూహంలో భాగంగానే తెలంగాణ విద్య వ్యవస్థ పూర్తిగా విధ్వంశానికి గురైంది. ఇది గ్రహించిన మన ప్రజా ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారం చేపట్టిన తరువాత తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగ ప్రక్షాళన చేయాలని ఒక విద్యా కమిషన్ సీనియర్ ఐఏఎస్ రిటైర్డ్ అధికారి ఆకునూరి మురళీ గారు, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర రావు గారి లాంటి మేధావులతో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు. ముందు ముందు తెలంగాణ విద్యా వ్యవస్థ భారత దేశంలోనే అన్ని రాష్ట్రాలకు మోడల్ స్టేట్‌గా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మాట్లాడేందుకు ఇంత చక్కటి అవకాశం కల్పించిన తమరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ (నిజామాబాద్-**అర్బన్**):- అధ్యక్షా, డిమాండ్స్‌పై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు మరియు నా నియోజకవర్గ ప్రజలకు, బీజేపీ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముందుగా ఎండోమెంట్ విషయంపై మాట్లాడతాను. తెలంగాణలో దేవాలయాల భూముల ఆక్రమణ తీవ్రమైన సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 87,235 ఎకరాల దేవాదాయ భూములుండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 20,124 ఎకరాల దేవాదాయ భూములు కబ్జాకు గురైతే, కేవలం 1146 ఎకరాల కేసులు నమోదయ్యాయి. కబ్జాకు గురైన భూముల వివరాలు మీ వద్ద ఉన్నాయా? ఉంటే దానిపై ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నదో సమాధానం చెప్పాలి. దేవాలయాల నుండి వేలాది కోట్ల రూపాయల ఆదాయం వస్తుంటే, వాటి నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. కేవలం బడ్జెట్ రూ. 190 కోట్లు కేటాయించి వాటి అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో ప్రభుత్వం సమాధానమివ్వాలి.

12.00 మ. ఎందుకంటే గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు వందకు పైగా హిందూ దేవాలయాల పైన దాడుల జరిగితే ప్రభుత్వం అసలు ఎందుకు స్పందించలేదో చెప్పాలి. ఇటీవల సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో దుర్గామాత విగ్రహం ధ్వంసం చేయబడింది. ఇది భక్తుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. అలాగే శంషాబాద్‌లోని ఎయిర్‌పోర్టు కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాలు ధ్వంసం చేయడం జరిగింది. ఇది స్థానికుల్లో ఉద్రిక్తతను సృష్టించింది. ఈ సంఘటనలు భక్తుల భద్రతపై ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. ఇటీవల దాడుల్లో విగ్రహాలు ధ్వంసం అయిన ప్రతి గుడికి పునప్రతిష్టకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

తెలంగాణ ప్రభుత్వం హిందూ పుణ్య క్షేత్రాల యాత్ర పథకం తీసుకురావాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హజ్ యాత్ర తరహాలో ప్రతి నియోజకవర్గం నుండి కనీసం ఐదు వందల మంది భక్తులను ప్రతి సంవత్సరం చార్‌ధామ్ యాత్రకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎండోమెంట్ బడ్జెట్‌ను వెయ్యి కోట్లకు పెంచండి. కేరళ ట్రావెన్కోర్ దేవస్థానం మాదిరిగా తెలంగాణలో కూడా తెలంగాణ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఆలయాల నుండి వచ్చే ఆదాయాన్ని పారదర్శకంగా స్థానిక అభివృద్ధికి వినియోగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

టూరిజం ఆర్ట్ అండ్ కల్చర్‌కు సంబంధించి ఈ బడ్జెట్‌లో 14 వందల 11 కోట్ల రూపాయలను కేటాయించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన సాంస్కృతిక కళలు, సాంప్రదాయాలు మరియు పురాతన నిర్మాణాల అభివృద్ధి కోసం మరియు పరిరక్షణ కోసం టూరిజం ప్రాజెక్టుకు 720 కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో ఇది 0.46% మాత్రమే అధ్యక్షా. ఈ బడ్జెట్ చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని పరిహాసం రంగంగా మార్చినట్లు కనిపిస్తుంది.

దేశంలో బీజేపి పాలిత అనేక రాష్ట్రాల్లో పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించి కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారు. ప్రత్యక్షంగా వందలాది కుటుంబాలకు, పరోక్షంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నారు. ఉదాహరణకు గుజరాత్ రాష్ట్రంలో Statue of Unity, Rann of Kutch ప్రాజెక్టులతో ఆదాయం పెంచుకుంటున్నారు.

పర్యాటక రంగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను చూస్తుంటే, అసలు ఈ ప్రభుత్వానికి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఎంతమేరకు ఉందో ఇట్టే అర్థమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు మంత్రులు హెలికాప్టర్‌లో టూర్లు వేసిన శ్రద్ధ రాష్ట్రటూరిజం అభివృద్ధిపై పెట్టాలి. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన India Tourism Data Compendium 2024 ప్రకారం దేశీయ పర్యాటకుల, సందర్శకుల సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా పడిపోతుంది. దాదాపు రెండు కోట్ల దేశీయ పర్యాటకులు, లక్షన్నర విదేశీ పర్యాటకులు వస్తున్నప్పటికీ వారికి సరైన వసతులు లేకపోవడం వల్ల వాళ్ళు త్వరగా వెళ్ళిపోతున్నారు. అదే రెండు మూడు రోజులు ఉండడానికి వసతులు కల్పించినట్లైతే పర్యాటక రంగం ఇంకా అభివృద్ధి చెందుతుంది.

అధ్యక్షా, ఉదాహరణకు కుంతాల వాటర్ ఫాల్స్ సౌకర్యం లేక పర్యాటకులు వచ్చి అదే రోజు రిటర్న్ వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టూరిజం పాలసీ లేకపోవడం చాలా బాధకరం. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన టూరిజం పాలసీని స్వాగతిస్తున్నాం. కానీ దాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నాను. నేను టూరిజం 2025-30 పాలసీని చదవడం జరిగింది.

అధ్యక్ష్యా, రాష్ట్రంలో ముఖ్యంగా ఇరవైఏడు పర్యాటక ప్రాంతాలను గుర్తించారు మరియు వాటిని అభివృద్ధి చేస్తామంటున్నారు కానీ, కేవలం 725 కోట్ల బడ్జెట్‌తో ఇరవైఏడు ప్రాంతాల అభివృద్ధి సాధ్యమా అని నేను అడుగుతున్నాను. పాలసీలో పేర్కొన్న విధంగా వచ్చే ఐదు సంవత్సరాల్లో 15 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తామని అంటే ప్రతి ఏటా 300 కోట్లు.., ఒక వేళ నిర్దిష్ట సమయంలో పెట్టుబడులు ఆకర్షించకపోతే ప్రభుత్వం దగ్గరున్న ప్రత్యామ్నాయం ఏంటి? మరి ప్రభుత్వమే ఆ నిధులు సమకూరుస్తుందా అని తమరి ద్వారా ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పాలసీలో కేవలం ప్రాంతాల పేర్లు, స్థలాల పేర్లు చెప్పారు కానీ వాటిని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో సరైన డీపీఆర్ లేదు. అలాగే ప్రభుత్వం పాలసీలో పేర్కొన్న ఇరవైఏడు ప్రాంతాలతోబాటు మా ఇందురూ అర్బన్‌లో ఉన్న కిల్లా రామాలయాన్ని కూడా అందులో చేర్చి అభివృద్ధి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గుజరాత్ లాగా ఇక్కడ కూడా తెలంగాణ టూరిజం అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటక రంగంలో మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆర్ట్స్ అండ్ కల్చర్ విషయానికి వస్తే, తెలంగాణ సాంస్కృతిక కళలు నిరాధరణకు గురవుతున్నాయి. అధ్యక్షా, నిజానికి తెలంగాణలో ఒకప్పుడు నూటా ఇరవైకి పైగా జానపద

కళారూపాలు ఉండేవి. అందులో చాలా వరకు అంతరించి పోతున్నాయి. వాటిని కాపాడే బాధ్యత తెలంగాణ ప్రజా ప్రతినిధులుగా మనందరి మీద ఉంది. దీనికి సంబంధించిన నూతన సాంస్కృతిక పాలసీని ప్రభుత్వం తీసుకురావాలని నేను కోరుతున్నాను. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి లాగా కళా ప్రదర్శనకు ప్రతి జిల్లాలో ఒక వేదిక ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో ఒక స్టేడియం, లేదా మిని స్టేడియం నిర్మించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా ఇటీవల జరిగిన ఒక సంఘటన నన్ను తీవ్ర నిరాశకు గురి చేసింది. స్టేషన్ ఘనపూర్ మండలంలోని శివునిపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సభలో తెలంగాణ ఉద్యమ కళాకారులు నిరసన తెలుపగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు వారి వద్ద ఉన్న ఫ్లెక్సీలు చింపేశారు. ముఖ్యమంత్రి గారి ప్రసంగం అనంతరం వారు ముఖ్యమంత్రి గారిని కలవడానికి ప్రయత్నిస్తే వారిని ఆ మహిళా పోలీసులు కలవనివ్వకుండా నెట్టేశారు. సభా వేదిక నుండి వారిని మహిళా పోలీసులు బలవంతంగా లాక్కెళ్ళారు. కావాలంటే ఒక సారి తెలుసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రం కోసం పాటలు, ధూంధాంలతో ఉద్యమించిన అందరి కళాకారులకు ఉద్యోగ, ఉపాధి పింఛన్ కల్పించాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, గతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు అర్హులైన కళాకారులందరికీ, దివ్యాంగులకు రూ. 6,000 చొప్పున పింఛన్ ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి గారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దాన్ని ఎప్పటి వరకు వర్తింపజేస్తారో తెలియజేయవల్సిందిగా కోరుతున్నాను. దానికి సంబంధించి బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారో కూడా చెప్పాలని నేను కోరుతున్నాను.

'దేశం మనదే తేజం మనదే, ఎగురుతున్న జెండా మనదే' పాట పాడిన జై సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నేరేడు కొమ్మా శ్రీనివాస్ తెలుగు వారి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన బతుకమ్మ పాటను హాలీవుడ్ చిత్రం 'ది ఇండియన్ పోస్ట్‌మ్యాన్'లో పాడిన అమర గాయకుడు జై శ్రీనివాస్‌గారు పాడారు. వారు కరోనాతో మరణిస్తే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ రోజు వారి కుటుంబం రోడ్డున పడింది. అలాంటి కళాకారులెందరో తెలంగాణలో ఉన్నారు. వారి కుటుంబాలను, వారిని ఆదుకోవాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ విషయానికి వస్తే, గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్‌కు 100 కోట్ల బడ్జెట్ పెంచారు. దాన్ని మేము స్వాగతిస్తున్నాము. కానీ ఆ నిధులు సరిపోవు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం 'ఖేలో ఇండియా'ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దేశంలోని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియాను సాధించాలనే లక్ష్యంతో ముందుకుపోతున్న క్రమంలో మన తెలంగాణ రాష్ట్రం స్పోర్ట్స్‌లో వెనకబడిపోతుంది.

హైదరాబాద్‌లోని హకీంపేట్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మిస్తామని అంటున్నారు, బాగుంది. అదే విధంగా, ప్రతి జిల్లా కేంద్రంలో ఒక స్టేడియంను కూడా నిర్మిస్తే బాగుంటుంది. అలాగే, హైదరాబాద్‌కు చెందిన బ్యాట్‌మెంటన్ స్టార్ పుల్లెల గోపీచంద్, పి.వి సింధు షూటింగ్‌లో ఇషా సింగ్, క్రికెట్‌లో మహ్మద్ సిరాజ్ వంటి వారు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు.

12.10 మ. ఇంత ప్రతిభ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై దృష్టిపెట్టడం లేదు. రాష్ట్రం 2025-26 బడ్జెట్‌లో క్రీడల అభివృద్ధికి 500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించారు. జాతీయ అంతర్జాతీయ అవార్డులతోబాటు అర్జున అవార్డులు, బంగారు పతకాలు అందుకున్న మా జిల్లాకు చెందిన ఎండల సౌందర్య, ఉసాముద్దీన్ మహ్మద్, నికెట్‌జైన్, కె.ఆనంద్ వంటి అనేక క్రీడాకారులు మా జిల్లాకు చెందినవారు. నాది ఒక చిన్న విన్నపం ఇందూర్ నగరంలో ఆరు ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్న పాత కలెక్టరేట్ గ్రౌండ్ మరియు దానికి ఆనుకొని ఉన్న గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా పాత ఇరిగేషన్ గ్రౌండ్ రెండు ఎకరాల స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని, అదేవిధంగా ముప్పై సంవత్సరాల క్రితం పదిహేను ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది దాని పేరు అప్పటి కాంగ్రెస్ నాయకుడు రాజారాం గారి పేరు పెట్టడం జరిగింది. .కానీ అప్పటి నుండి ఇప్పటిదాకా ముప్పై సంవత్సరాల నుండి ఆ గ్రౌండ్‌కు ఎటువంటి సౌకర్యాలు లేవు. ఆ గ్రౌండ్‌ను క్రికెట్

గ్రౌండ్‌గా నిర్మించాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశానికి, రాష్ట్రానికి గొప్పపేరు తెచ్చేందుకు మా ఇందూరు బిడ్డలు సిద్ధంగా ఉన్నారు. కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం సరియైన వసతులు లేక ఇప్పటివరకు అనేక సంవత్సరాల నుండి ఫుల్‌టైమ్ కోచ్ కూడా లేడు. ప్రభుత్వంనుండి ఫుల్ టైమ్ కోచ్ లేకున్నాగానీ మా ఇందూరు నుండిజాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగడానికి వారికి వారే అక్కడున్న వాళ్లతో కోచింగ్ తీసుకొని గొప్ప క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. వారికి సంబంధించిన వినతి పత్రాలు గతంలోనే నేను గౌరవ మంత్రిగారికి అందించడం జరిగింది. దయచేసి ఈ బడ్జెట్‌లో క్రీడలకు సంబంధించి నిధులు కేటాయించాలని మీద్వారా నేను డిమాండు చేస్తున్నాను. అదేవిధంగా ముందుగా కాంగ్రెస్‌ప్రభుత్వం తమ లక్ష్యం ఏమిటనేది స్పష్టంగా చెప్పాలి. ప్రజల సంక్షేమమా, లేక ఖజానా ఆదాయమా? ప్రజల సంక్షేమం ముఖ్యమా? ప్రభుత్వ ఖజానా నింపడం ముఖ్యమా? వాణిజ్యం సేల్స్ టాక్స్ ద్వారా 37,463 కోట్ల రూపాయలు అంచనా వేసిన ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా మరో 27,623కోట్ల రూపాయలను సేకరించాలని నిర్ణయించినట్లు బడ్జెట్ పద్దులో ప్రతిపాదించారు. రాష్ట్రబడ్జెట్‌లో 16శాతం ఎక్సైజ్ రాబడి ద్వారా సమకూరే విధంగా అంచనాలు వేశారు. ఈ రకమైన అంచనాలు చూశాక నాకు ఒక సందేహం వచ్చింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించడానికి వచ్చిందా లేక రాష్ట్రాన్ని మత్తులో ముంచడానికి వచ్చిందా? తెలియజేయాలి? తెలంగాణ రాష్ట్రం మత్తు పదార్థాల అడ్డాగా మారింది. కాచిగూడలో ఒక విదేశీయుడు మత్తు పదార్థాలతో పట్టు పడ్డాడు. ఇలాంటికేసులు రోజుకు 60 నుండి 70 నమోదు అవుతున్నాయి. ఇది నా మాట కాదు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎక్సైజ్ చట్టం అమలు పేజీ నెంబర్ 6 ప్రకారం చెబుతున్నాను. తెలంగాణ రైజింగ్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వమని చెప్పారు. నిజంగా రైజింగ్ అవుతుంది ఎందులో అంటే మద్యం అమ్మకాలలో రైజింగ్, డ్రగ్స్ విక్రయాలలో తెలంగాణ రైజింగ్, కొకైన్ అమ్మకాలలో తెలంగాణ రైజింగ్, ఎక్సైజ్ పూర్తిగా చేతులెత్తేసింది. గత పదేండ్లలో మద్యం షాపులు రెట్టింపు అయ్యాయి. పోలీసులు పట్టుకొనే క్వాంటిటి కన్నా ఎక్కువగా మార్కెట్లోకి వస్తున్నాయి. ప్రతినెల గంజాయి దొరికే పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తు ఏందనేది మీరు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. మద్యం ఆదాయ అంచనాల విషయానికొస్తే 2022-23లో 18,070కోట్ల రూపాయలు, 2023-24లో 20,298కోట్ల రూపాయలు, 2024-25లో 25,017 కోట్లరూపాయలు, 2025-26లో 27,623 కోట్ల రూపాయలు ప్రతిసంవత్సరం మద్యం ఆదాయాన్ని పెంచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు మార్కెట్‌గా మారేస్తున్నారు.

ఆ ప్రభుత్వం గానీ, ఇప్పటి ఈ ప్రజా ప్రభుత్వం గానీ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. గుడికి బడికి 500 మీటర్ల దూరంలో మద్యం షాప్‌లు ఉండకూడదని నిబంధన ఉంది కాని ఎక్కడా కూడ దీన్ని పాటించడం లేదు. కల్తీ కల్లు వల్ల గౌడల జీవితం నాశనం అవుతుంది. ప్రభుత్వం దీని పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మద్యం తాగి వాహనం నడుపడం నేరం. కాని మద్యం అమ్మి ప్రభుత్వం నడపడం నేరం కాదా? అని నేను అడుగుతున్నాను. చివరగా ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రభుత్వం రెవెన్యూ పెంచుకోవాలని ప్రభుత్వ విధానాన్ని భారతీయ జనతాపార్టీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. దేవుళ్ల పేర్లతో వైన్‌షాప్‌లకు, బార్‌లకు పెట్టకుండా చట్టం తీసుకురావాలని నేను సూచిస్తున్నాను. ఎడ్యుకేషన్ విషయంలో సోదరుడు రాకేష్‌రెడ్డి గారు పూర్తి స్థాయిలో మాటాడుతారు. అన్ని స్థాయిలలో ప్రైమరీ నుండి హైస్కూల్ గానీ కాలేజీలు గానీ యూనివర్సిటీలు గానీ పోస్టులు భర్తీ కాలేదు. అక్కడ స్టాఫ్ లేకపోవడం వల్ల విద్య మనమనుకున్న రీతిలో ఎదగడం లేదు. అదేవిధంగా వసతుల విషయంలో ఏస్కూల్ పోయినా వసతులు లేవు, కరెంటు ఉండదు, వాటర్ సౌకర్యం లేదు, టాయిలెట్స్ లేవు. ఇవన్నీ సమస్యల పై దృష్టి పెట్టాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం): ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా ఎడ్యుకేషన్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి ముందుగా మాట్లాడుతాను. ఎడ్యుకేషన్ సంబంధించి మన రాష్ట్రం 14,15 వ స్థానంలో ఉండడం చాలా విచారకరం. అది ఇవాళ్టికి ఇవాళ వచ్చిన సమస్య కాదు. మొదటి నుండి కూడాఎడ్యుకేషన్ సంబంధించి ఫ్యాకల్టీ,ఇన్‌ఫ్రాస్టక్చర్, హాస్టళ్లలో చదివే పిల్లల బాగోగులకు సంబంధించి ఖర్చయితే పెడుతున్నారు తప్ప ఖర్చుకు తగ్గ ఫలితాలు వస్తున్నాయా లేదా అనేదాని మీదఫోకస్

లేదు. అందుకే మన ఎడ్యుకేషన్ ఈ పరిస్థితికి వచ్చింది. మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను వారు వారి సమాధానంలో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఇప్పటికిప్పుడు కాకుండా ఈ పదేండ్ల కాలం టోటల్‌గా విద్యాశాఖకు సంబంధించి జరిగిన పరిణామాలు, ఫలితాలు, నష్టాలు, కష్టాలు, ఉపయోగాలు వీటి మీద ఒక కమిటీ వేస్తారా లేక మాములు పద్ధతిలోనైనా ఒక సమగ్రమైన నివేదిక తయారు చేయాల్సిన అవసరం ఉంది. గత దశాబ్దకాలంలో స్కూల్ ఎడ్యుకేషన్ కింది స్థాయిలో ప్రైమరీ కోర్సు ఎంతమంది చదివారు, అందులో డ్రాపౌట్స్ ఎంతమంది ఉన్నారు. అందులో కులాల వారిగా డ్రాపౌట్స్ ఎంతమంది? వాటి కారణాలు ఏంటి ఎలిమెంటరీ స్కూల్స్‌కు సంబంధించి బిల్డింగ్స్ ఎన్ని ఉన్నాయి? ఇంకా అవసరాలు ఎన్ని ఉన్నాయి, ప్లే గ్రౌండ్స్ ఎన్ని ఉన్నాయి రేషియో ప్రకారం స్టాఫ్ ఉన్నారా లేదా? స్టాండర్డ్స్ ఏమిటి ఇటువంటి విషయాలను తీసుకొని దానిపైన ఒక సమగ్ర విశ్లేషణ చేస్తే దాని లోపాలు అర్థం అయితే ఆ లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా సైన్స్, మేథమేటిక్స్, ఇంగ్లీషు ఇటువంటి సబ్జెక్టులలో మనం కొన్ని దేశాలతో పోల్చుకుంటే.... ఇది మన భారతదేశంలో సగటుకు సంబంధించి కొన్ని దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో మన టెన్త్ క్లాస్ స్టూడెంట్ వేరే దేశం ఫిఫ్త్ క్లాస్ స్టూడెంట్ స్టాండర్డ్‌కు కూడా సరిపోవడం లేదు.

12.20 ఐం. అలాగే సైన్స్, మేథమేటిక్స్, ఇంగ్లీష్‌లాంటి సబ్జెక్ట్స్ కొన్ని దేశాలతో పోల్చుకుంటే, నేను చెప్పేది భారతదేశంలో సగటుకు సంబంధించి చెబుతున్నాను. కొన్ని దేశాలతో పోల్చుకుంటే మన టెన్త్ స్టూడెంట్ స్టాండర్డ్ వాళ్ల ఫిఫ్త్ స్టూడెంట్ స్టాండర్డ్‌కి కూడా చాలడం లేదు. ఈ విధమైనటువంటి పద్ధతుల్లో మన విద్యా విధానం ఉంది. సంఖ్య పెరుగుతోంది కానీ, స్టాండర్డ్స్ ప్రామాణికత విషయంలో కునారిల్లుతోంది. ఇంకా హైయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి విచిత్రంగా ఉంటుంది. మన వాళ్లందరు ఇంగ్లీష్ మీడియం చదివించాలని కోరుకుంటారు. కానీ, అటు ఇంగ్లీష్ పూర్తిగా రాదు, ఇటు తెలుగు పూర్తిగా రాదు. ఆ స్థితిలో ఇప్పుడు మన సమాజం ఉంది. దానివలన ఒరిజినల్‌గా మనకు ఎంత కెపాసిటీ ఉన్నా సరే, మనం ఒరిజినల్‌గా ఎంత శక్తివంతులైనా సరే ఈ ల్యాంగేజ్ బ్యారియర్ వలన చాలా వెనకబాటుకి గురి అవుతున్నాం. దీనిని కూడా ఇంతకు ముందు లాగానే హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఈ పదేళ్ల కాలంలో ఎంతమంది చదివారు. వాళ్లల్లో ఎంతమంది డ్రాపవుట్స్ అయ్యారు? ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? స్టాండర్డ్స్ విషయంలో మనం ఏ స్థానంలో ఉన్నాం? ఈ అంశాల్లో మనం ఒక అంచనాకు రావాల్సిన అవసరం ఉందని నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఇప్పుడు కూడా కేరళ, తమిళనాడు రాష్ట్రాలకంటే, తెలంగాణ రాష్ట్రం దిగువన ఉన్నది. ముఖ్యంగా నాకు తెలిసినటువంటి కొన్ని రీజన్స్ చెబుతాను. డిగ్రీ, పి.జి. కళాశాలలకు సంబంధించి సరైనటువంటి నిఘా లేదు. కేవలం పర్మిషన్స్ ఇస్తున్నారు తప్పితే, అందులో చదివే పిల్లలపైన నియంత్రణ లేదు, కళాశాలలపైన నియంత్రణ లేదు. ఆఖరుకి ఆ కళాశాలలకి అటానమస్ స్టేటస్ ఇస్తున్నారు. అటానమస్ స్టేటస్ అంటే అర్థం ఏమిటంటే, ఇక ప్రభుత్వంతో పని లేదు. దానికి ఒక మినిమమ్ సంఖ్య చూసి స్వయం ప్రతిపత్తి కలిగిస్తున్నారు. వాళ్లు ఫీజులు ఎంతైనా వసూలు చేసుకోవచ్చు. ఏ పద్ధతిలోనైనా చేయవచ్చు. స్టాండర్డ్ ఉందా, లేదా అనే దానిమీద నిఘా లేదు.

ప్రభుత్వాలు, ఏ ప్రభుత్వం అయినా గానీ, హయ్యర్ ఎడ్యుకేషన్ నుంచి తమ బాధ్యతను విస్మరించి, హయ్యర్ ఎడ్యుకేషన్ అనేదే ఇక చేతుల్లో లేకుండా చేయాలనే ఒక ఆలోచన. Not in Telangana. It is a concept being adopted elsewhere in India particularly by the Central Government. దీనికి సంబంధించి ఇటీవల మనం చూశాం. అమెరికాలో ఇంతకుముందు ఎడ్యుకేషన్ అంతా ప్రభుత్వం క్రిందనే ఉండేది. ట్రంప్ ఈమధ్యనే has taken a decision to delete entire Higher Education System from the Government. గవర్నమెంట్ నుండి సిస్టమ్ తీసేశాడు. మన నరేంద్ర మోదీ గారు కూడా ఆ ఫుట్ స్టెప్స్‌లో నడుస్తున్నట్టు ఉంది. దానికి సంబంధించి హయ్యర్ ఎడ్యుకేషన్ మీద దేశంలో new educational policies like National Education Policy – 2020 వచ్చాయి. మన రాష్ట్రానికి సంబంధించిన హయ్యర్ ఎడ్యుకేషన్‌పైన తీసుకునే జాగ్రత్తలు ఏమిటో చూడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ కూడా సరైన ఫ్యాకల్టీ లేదు. పదవీ విరమణ పొందిన వారి స్థానంలో పర్మనెంట్ ఎంప్లాయ్‌మెంట్ లేదు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని చాలీచాలని జీతాలతో నియామకం

చేస్తున్నారు. వాళ్లకి ఆ జీతాలు చాలవు. ఉద్యోగ భద్రత లేదు. కాబట్టి, half mindతో వాళ్లు వర్క్ చేస్తున్నారు. వాళ్లు యువకులు కాబట్టి, మిగిలిన సమయంలో వాళ్ల భవిష్యత్తు కొరకు గ్రూప్స్ లాంటి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవటం వలన. ఇక్కడ సరైనటువంటి పర్మనెంట్ ఎంప్లాయిస్ లేకపోవడం వలన ఆ ప్రభావం ఆ పిల్లలపైన పడుతోంది. భావి భారత భవిష్యత్తు ఉండాల్సిన పిల్లలు విద్యాపరంగా వారు నిర్వీర్యం అయిపోతున్నటువంటి పరిస్థితి కనబడుతోంది.

ఇక హాస్టల్స్ విషయంలో చాలా ఖర్చు పెడుతున్నారు. గురుకులాలకు గానీ, మైనారిటీలకు గానీ, బీసీలకు గానీ. కానీ, దాని అవుట్‌పుట్ ఏమిటీ? మనం ఖర్చు పెడుతున్న దానికి తగిన ఫలితం వస్తుందా? అనే దానిమీద నిరంతరం చెక్ ఉండాలి. ఆ చెక్ లేదు. చెక్ లేదనే విషయాన్ని ఇంతకుముందు కూడా చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. వాటికి ఒక ఐఏఎస్ అధికారి ఉంటే, ఖచ్చితంగా everything will be under our control. He should not be entrusted with any other assignments. He should be entrusted to take care of education only. ఆ విధంగా ఒక ఐఏఎస్ అధికారి హెల్త్, ఎడ్యుకేషన్‌కు ఉంటే, కొద్దిమేరకైనా మనం బయటపడడానికి అవకాశం ఉంటుంది. మరుగుదొడ్లు లేవు, బిల్డింగ్‌లు పరిశుభ్రంగా ఉండవు. పిల్లల బట్టలకు సంబంధించి జాగ్రత్తలు ఉండవు. వాటిని పట్టించుకునే వారు ఉండరు. సరైనటువంటి పుస్తకాలు ఉండవు. చదివించే సిస్టమ్ కూడా ఉండదు, గాలికి ఒదిలేస్తారు. హాస్టల్‌లోని పిల్లలు చదువుతున్నారా? లేదా. వారి ఫలితాలు ఎలా ఉంటాయి. అనే అంశాలు పట్టించుకునే వారు ఉండరు. కారణం ఏమంటే, అక్కడ ఒక వార్డెన్ ఉంటాడు. ఆ వార్డెనే రేయింబవళ్లు ఉండాలి. ఆయన ఎప్పుడైనా బయటకు పోయాడంటే, వాళ్లల్లో వాళ్ళే కాపలా కాసుకోవాలి. ఆ పిల్లలకి మనం ఎంతో ఖర్చు పెడుతున్నాము. వారి తిండికి సంబంధించి కూడా, నేను ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అనికాదు. తరతరాలుగా వస్తున్న సిస్టమ్. ఈ విద్యారంగానికి సంబంధించి ఎక్కడైతే పునాదులు బలంగా ఉండాలో అక్కడ ఆ పునాదులు బలహీనంగా తయారవుతున్నాయి. బలహీనమైనటువంటి పునాదుల మీద తయారవుతున్నటువంటి విద్యారంగం దాని ప్రభావం అంతర్జాతీయంగా పడుతోంది. We are unable to compete with foreign students or foreign countries. We are lagging behind like anything in science sector and other sectors also. దానిపైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముందని నేను కోరుతున్నాను. వాళ్లకి టైమ్ టు టైమ్ ఆరోగ్యం చెక్ చేయడానికి డాక్టర్లు ఉండాలి. కనీసం రెండు, మూడు హాస్టల్స్‌కైనా ఒక డాక్టర్ రెగ్యులర్‌గా ఉండాలి. డాక్టర్ల పోస్టులు చాలావరకు ఖాళీలుగా ఉన్నాయి, నియామకం చేయవచ్చు. వాళ్ల ఆరోగ్యాలకు సంబంధించి ఉదయమో, సాయంత్రమో చెక్ చేయాలి. వారికి ఉన్నటువంటి పౌష్టికాహారం, వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు, వారికి ఉన్న బలమెంత? ఇవన్నీ కూడా చూడాల్సిన అవసరం ఉంది.

పేదవాళ్ల పిల్లలకి సరైన తిండి ఉండదు కాబట్టి, హాస్టల్స్‌లో చేర్పిస్తే సరైన ఆహారం దొరుకుతుంది, శారీరకంగా బలంగా ఉంటారు, శారీరకంగా బలంగా ఉంటే, ఆటోమేటిక్‌గా మానసికంగా బలంగా ఉంటారు అని హాస్టల్స్‌లో చేర్పిస్తారు వారి తల్లితండ్రులు. మానసికంగా బలంగా ఉంటే, ఏదైనా చదివినా చూసినా దానిని వెంటనే గ్రాస్పింగ్ చేసేటువంటి కెపాసిటీ ఉంటుంది. కాబట్టి, దానిపైన శ్రద్ధ లేదనేది నేను తెలియజేస్తున్నాను. నెలకు 6 సార్లు చికెన్, 2 సార్లు మటన్, 24 రోజులు ఎగ్ వంటివి ఉండాలి. కానీ, అన్ని చోట్లా సరిగ్గా జరగడం లేదనేది నా బాధ. మధ్యాహ్న భోజన వర్కర్లు 54వేల మంది ఉన్నారు. వాళ్లకి కేవలం ఒక్కొక్కరికీ మూడువేలు మాత్రమే ఇస్తున్నారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ ఉదయం నుండి సాయంత్రం వరకు పని చేస్తారు. వాళ్లు మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం కాదు, ముందు వాళ్లే ఖర్చు పెట్టుకొని వండిపెట్టాలి. ఆ డబ్బులు సరైన సమయంలో ప్రభుత్వం ఇవ్వదు. దాంతో ఆ స్టాండర్డ్స్‌లో తేడాలు వస్తున్నాయి. కాబట్టి, దీనిపై శ్రద్ధ పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఐటిఐ, పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. గుండెమీద చేయి వేసుకొని ఆలోచన చేస్తే మనందరికీ తెలుసు. ఒక్క ఐటిఐకి మీరు వెళ్లండి. ఐటిఐలో రెగ్యులర్‌గా ఆన్ రికార్డు, ఆన్ రిజిస్టర్‌లో ఉన్న పిల్లలు ఉన్నారా? లేదా చూడండి మీరు. They treat it as an Open College. They work somewhere and study somewhere. Just for the sake of attendance and Certificates, they enroll themselves in the ITI colleges. What

will they do after passing out ITI? ఇది మనం చూడాలి. పాసింగ్ అవుట్ తరువాత, వాడు చదివిన అంశంలో ఒక్కదానికైనా పనికి వస్తాడో చూడండి. అంటే, ఎంత మానవ వనరులు వృథా అవుతున్నాయో, సంపద కాదు. ఆ వ్యక్తి, భవిష్యత్తుకు ఎంతో పనికిరావాల్సినటువంటి ఆ పిల్లవాడిపైన నిఘా లేకపోబట్టి, ఆ విద్యా సంస్థల పైనా నిఘా లేకపోబట్టి, ఎటువంటి దుష్ప్రభావం కనబడుతుందో మనకి అర్థం అవుతోంది.

12.30 మ. పాలిటెక్నిక్ చదివినవారు ఇంజనీరింగ్‌వారితోబాటు పనికొచ్చేవారు. ఆ స్థాయిలో ఉండేది. ఇప్పుడు వాటి పని కూడా అయిపోయింది. B.Tech.కు సంబంధించి చెప్పే పనే లేదు. B.Tech. అంటే ఇంటర్మీడియట్‌లాగా అయి పోయింది. ఆ మధ్య కాలంలో మనకిచ్చే fee reimbursementకోసం కాలేజీలు ఓపెన్ అయినాయి, చాలా కాలేజీలు మూతబడ్డాయి కూడా. కొన్ని స్టాండర్డ్ కాలేజీలు కూడా ఇప్పుడు fee reimbursement బాధతో మూతపడేట్లున్నాయి. BTech పిల్లలకి ఇవాళ technical knowledge లేదు. నేను అందరినీ తప్పుపట్టడం లేదు. I am not generalizing. కొంతమంది....వాళ్ళకి ఏ knowledge లేదు. వారు భవిష్యత్తులో ఎందుకు పనికొస్తారు? కనీసం కమ్యూనికేషన్ ఉండదు. Subject knowledge ఉండదు, ఏం చేయాలో తెలియదు. Engineering చేసి బయటకు వచ్చి మీ బ్రాంచ్ ఏమిటని అడిగితే, బ్రాంచ్‌లో ఒక్క పని చేయలేడు. అసలేంటిది.. ఇటువంటి చదువులా మన చదువులు. దీనికి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలలో అలాగే ఉన్నాయి, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలలో కూడా అలాగే ఉన్నాయి. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో permanent వారు లేరిప్పుడు. అంతా Contract, Out-sourcing, Hour- based వేరే రకరకలుగా చదువుతున్నవారున్నారు. ఒకే జాబ్ చేస్తారు, ఒకే తరహా ఉద్యోగం, ఒకే తరహా టైం ఉంటుంది కానీ విడివిడి పేర్లతో అంటే జీతం తక్కువ ఇవ్వాలి. This exploitation is not only being done in the private sector. It is being done in the Government sector also . దీనిని సెట్ చేసుకోవాల్సిన అవసరముంది. దీనికి చాలా ఖర్చుపెడుతున్నారు. సెట్ చేసుకోకపోతే మనకి knowledge రాదు. మెడికల్ కాలేజీలు కూడా అంతే. డిగ్రీ, మెడికల్ అని వినటానికి పెట్టారు. జిల్లాకొక ఇంజనీరింగ్ కాలేజీ ఉంది. అందులో లెక్చరర్స్, ప్రొఫెసర్స్ ఎవరు? ఆ ప్రొఫెసర్స్ కూడా కాంట్రాక్ట్ ప్రొఫెసర్సే. కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్ అంటే అసలు వాళ్ళకి standard ఉందా, లేదా తెలియదు ముందు మనకి. ఆ కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్ కూడా పూర్తిగా నియామకం లేదు. చాలా బ్రాంచెస్ ఫ్యాకల్టీ ఖాళీగా ఉంటాయి. ఇది దీనికి సంబంధించినటువంటి అంశం. ఈ విధంగా Elementary గానీ, Higher గానీ, Technical గానీ.. నేను పైపైన జస్ట్ చెబుతున్నాను.

మీకొక ఉదాహరణ చెబుతాను. పిల్లలు అటూ, ఇటు కాకుండా చెడిపోతారనే దానికి రెండు, మూడు పదాలు.. ఇంగ్లీష్ మీడియం స్టూడెంట్ మాట్లాడేవి..ఇంగ్లీష్ మీడియం డిగ్రీ స్టూడెంట్ amazing, awesome వాడ్తారు. awesome బ్రహ్మాండమని, awful పనికిమాలినదని. ఒకదానికి ఒక పదం వాడేస్తారు. అంటే, నేనొక ఉదాహరణ చెబుతున్నాను. మొత్తం స్టోరీ అంతా మారిపోద్ది. సిస్టం అంతా మారిపోద్ది. ఒక చోట "Love him, not kill him" ఇక్కడేమవుతోంది "Love him not, kill him" ప్రేమించు, చంపొద్దు అనేది ప్రేమించొద్దు చంపు అని వస్తోంది. మనం చిన్నప్పుడు జోకులు వేసుకునేవాళ్ళం. "Rama was killed by Ravana", "Rama killed Ravana" అది వదిలేసి సహజంగా వచ్చి రానిది Rama was killed by Ravana ఇప్పుడు కూడా అదే నడుస్తోంది. English medium పిల్లలకి సగం అటు, సగం ఇటు, దానిపైన ఇంగ్లీష్‌మాధ్యమంలో అసలు టీచర్లు చెప్పగలిగిన వారున్నారా? ఆ మధ్య English Medium schools పెట్టారు. English Medium schools పెట్టి English Medium టీచర్లు దొరకలేదు. దొరకనప్పుడు బలవంతంగా నేను చెప్పలేను మొర్రో అన్నా సరే ఆ తెలుగువాళ్ళనే తీసుకెళ్ళి అక్కడ టీచర్లుగా పెట్టారు. వాళ్లేమి చెబుతారు వాళ్ళకు టీచింగ్‌రాదు, వాళ్ళు చెడిపోయారు, పిల్లలు చెడిపోయారు. ఇది ఈ మధ్య కాలంలో జరిగినటువంటి తతంగం. నేను మీకు ఉదాహరణకికొన్ని దేశాల్లో ఉన్నటువంటి సిస్టం చెబుతాను. Scandinavian countries ఉంటాయి.

Scandinavian countries అంటే, Switzerland, Denmark, Finland, Netherlands, Iceland. ఇటువంటి చోట్ల టీచర్స్‌కి IASల కంటే ఎక్కువ జీతాలిస్తారు. ఆ దేశాలల్లో IASల కంటే టీచర్లకు ఎక్కువ గౌరవముంటది. ప్రపంచంలో అత్యధిక ఉన్నత విద్య రేటింగ్స్ Scandinavian countries నిలబడుతాయి. వాళ్ళ సిస్టం మొత్తం కూడా different గా ఉంటది. అది ఎలా ఉంటుందో కూడా చదివి వినిపిస్తాను. ఆ విధంగా మనం అట్లా శ్రద్ధ పెట్టకపోతే చదువులపైనా, ఎటూ కాకుండా ఈ దేశం వెళ్ళిపోతుంది? ఎవరో తెలివిగల వారు, జాగ్రత్తగా చదువుకునే వాళ్ళు, తల్లిదండ్రులు తెలివిగలిగినవారు ఉన్నందున కొంత బెటర్‌గా ఉంది, అసలే లేకపోతే ఈ దేశం ఇంత స్థితికి వచ్చేది కాదు. కానీ, రావాల్సినంత రావట్లేదు. పేదవాని పిల్లలకి అందుబాటులో విద్య అనేది ఉండట్లేదు. వాళ్ళు తయారు కావలసిన స్థాయిలో తయారు కావడం లేదు. ఇది నా బాధ అధ్యక్షా. ఫిన్‌ల్యాండ్ దేశం అనేది విద్యా రంగంలో ప్రపంచంలోనే నెంబర్ 1 అధ్యక్షా.. శ్రీధర్‌బాబు గారు (శ్రీధర్ బాబు గారి వైపు చూస్తూ)... Finland stands No. 1 in rating among all countries of the world. కొన్ని రాశారు, ఏడేండ్లు నిండాక పిల్లలు స్కూలుకు వెళుతారు. అంతకుముందు వెళ్ళే పని లేదు. 7వ సంవత్సరం నుండి 10వ సంవత్సరం వరకు 50 శాతం స్కూల్స్‌లో ఉంటారు, 50 శాతం సెలవులుగా ఇంట్లోనే ఉంటారు. అంటే free style పద్ధతిలో ఉంటారు. హైస్కూల్ టైంకు తక్కువ, సంగీతం, కళలు, ఆటలకు సమాన ప్రాధాన్యం. స్కూల్‌లో విద్యార్థులకు విశ్రాంతి గదులు కూడా ఉంటాయి. 13 సంవత్సరాల వరకు విద్యార్థులకు గ్రేడింగ్, ప్రోగ్రెస్ రిపోర్టు లేదు. తల్లిదండ్రులు ప్రోగ్రెస్ కొరకు కావాలనుకుంటే దరఖాస్తు చేసుకుంటారు తప్పితే పిల్లల్ని అడగరు. హోం వర్కు లేదు. తమకు నచ్చిన ఏదో సబ్జెక్టులో వాడు హోం వర్క్ చేసుకుంటాడు. ప్రతి స్కూలుకు ఒక డాక్టర్ ఉంటారు, అందులోనే నివాసముంటారు. స్కూల్‌లో 600 మించి విద్యార్థులను అనుమతించరు. ప్రైవేటు స్కూల్స్ ఉండవు. అన్నీ ప్రభుత్వ స్కూల్సే. పిల్లల్లో 99 శాతం విద్యార్థులు ప్రాథమిక విద్య తప్పక అభ్యసిస్తారు. ఐరాసా రిపోర్ట్ ప్రకారం ప్రపంచంలో విద్యార్థుల్లో బాగా సంతోషంగా ఉండే విద్యార్థులు ఏ దేశంలో ఉన్నారంటే అది ఫిన్‌ల్యాండ్‌లోనే అధ్యక్షా.

శ్రీ పొన్నం ప్రభాకర్:- దేశ జనాభా ఎంత? (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- అదే విధంగా, ఈ శాఖలకు సంబంధించి..ఫిన్‌ల్యాండ్ చిన్న దేశమే, I am not sure కానీ అవన్నీ చిన్న దేశాలు.. అంటే మన దేశ పరిస్థితికి అనుగుణంగా ఏది మంచి ఉంటుందో అది ఉపయోగించుకోవాలి. అన్నింటికీ నమూనా తీసుకోమని నేను అనను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- జస్ట్ అడిగానంతే? (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- I am not differing with you. మీకు నేను ఒకటే చెబుతున్నాను. ఒక మంచి చూసినప్పుడు ఆ మంచి లాగా ఎందుకు ఉండకూడదు అనుకోవాలి తప్పితే, వాడొక్కడే ఉన్నాడు కాబట్టి వాడు తయారయ్యాడు. ఒక్కడే ఉంటే...ఆ ఒక్కలాగా పది మందిని మనం తయారు చేద్దాం. మీరు ఖర్చుపెడుతున్నారు కదా. ఖర్చుపెట్టకపోతే తప్పవుతుంది. ఖర్చుపెడుతున్నారు. అన్ని వసతులిస్తున్నారు.. but we are lacking inspection. We are lacking dedication. We are lacking determination. ఈ డబ్బులు వృధా కాదని అనుకుంటున్నాం. అదే నా బాధ. అదే విధంగా, డ్రాపౌట్స్‌కు సంబంధించి 2021లో 9,10 తరగతుల్లో 13.9 శాతం ఉంది all India average. తెలంగాణలో 22.1 శాతం ఉంది. ఇది గమనంలోకి తీసుకుంటే మంచిది. ఎందుకు మనం వెనుకబడి ఉన్నాం డ్రాపౌట్స్‌లో, అదే విధంగా, కేరళాలో వంద శాతం literacy ఉంది. తమిళనాడులో IITs,IIMs, NITs లలో top, అది సెకండ్ ప్లేస్, Maharashtra IIT వంటివి, Himachal Pradesh – 4th place, Goa - 5th place, Delhi – 6th place, Karnataka – 7th place, Rajasthan – 8th place, Uttarakhand – 9th Place, Punjab – 10th Place. ఇది.. ఈ విధంగా వాటి తరువాత Andhra Pradesh, West Bengal, Bihar వచ్చినాయి కానీ మన రాష్ట్రం లేదు. దానిని జాగ్రత్తగా ఇప్పటికైనా దానిని సరిదిద్దుకొని ఏదో చెప్పటం కాదు నాదింత ఆర్థిక వ్యవస్థ ఉంది అని అనుకోకుండా విద్యా రంగంలో ఎంత స్థానంలో ఉన్నాం అనే అంశంపైన ప్రభుత్వం శ్రద్ధపెట్టాలని కోరుతున్నాను.

12.40 మ. అప్పుడు ఎడ్యుకేషన్‌కు సంబంధించి మనం ఊహించిన పద్ధతుల్లో కొంతవేరకైనా సాధించగలిగితే, సాధించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఇవన్నీ కావాలంటే విద్యా రంగంపైన కేటాయింపులు కూడా పెంచాల్సిన అవసరముంది. ఎందుకంటే, మిగిలినవి ఉంటాయి, పోతాయి, కానీ విద్య అనేది మనతోబాటే ఉంటుంది. విద్య నేర్చుకునేవాడు until his last breath a man and the education both will travel together చివరి నిముషం వరకు ఉంటుంది. దానిపైన శ్రద్ధపెడితేనే ఆ దేశమైనా, రాష్ట్రమైనా బాగుంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఈ Roads & Buildingsకు సంబంధించి.. ఒక 10 minutesలో close చేస్తాను అధ్యక్షా..శ్రీధర్‌బాబుగారికొకటి చెప్పండి different different designations తో లెక్చరర్స్ ఉన్నారు. దాన్నీ no doubt that all such designated people are under one post or one another.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- సాంబశివరావుగారు, మీరు ఛైర్‌ను చూసి మాట్లాడండి.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- మీ వంకే చూస్తున్నాను అధ్యక్షా. మధ్యలో ఆయన పేరు ప్రస్తావించి చెబుతున్నా... ఎందుకంటే...

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- వారినెందుకు ఇబ్బంది పెడుతున్నారు. ఛైర్‌ను చూడండి..

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- ఇబ్బందంటే ఆయన బాగా చదువుకున్న వ్యక్తి కాబట్టి ఇదంతా చెప్పగలరని..నేను ఇటే చూస్తా..ఇటువంటివి వచ్చేసి ఆయనకు చెబుతా..కొద్దిగ స్మార్ట్‌గా ఉంటాడు..

Guest lecturers ఒక designation, part-time lecturers ఒకdesignation, vocational lecturers ఒక designation, regular minimum time scale lecturers అదొక designation. మళ్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పని చేసే రెగ్యులర్ లెక్చరర్స్ అదొక designation. University లో పని చేసే contract lecturers అదొక designation, part-time lecturers అదొక designation, Telangana Degree college's guest lecturers అదొక designation, గురుకులాలలో సాంఘిక సంక్షేమంలో పనిచేసే వాళ్ళదొక designation, junior collegeలో పని చేసే వారిది, వారికొక designation, అదే విధంగా బల్క్‌లో పని చేసేవారిది వారికొక designation, Kasturba Sarva Siksha Abhiyan urbanized schools వాళ్ళదొక designation, వాళ్ళ బాధలు చాలా ఉన్నాయి, అవి నేను చెప్పడం లేదు. అవి విడిగా మళ్ళీ ఎప్పుడైనా చెప్పుకుందాం. అతి తక్కువ జీతాలు, designation పేరుతో వాళ్ళ శ్రమను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. Telangana State Aided College, JAC అదొక designation, అదే విధంగా Aided College Staff Association అందులో తెలంగాణకు సంబంధించి వారిదొక designation, Telangana Hindu Pandit వాళ్ళకొక designation, దాదాపు 36 మంది ఉంటారు. ప్రభుత్వ జూనియర్ కాలేజిలలో ఒకేషనల్‌కు గెస్ట్ ఫ్యాకల్టీ, ఇలా యూనివర్సిటీలో రిక్రూట్‌మెంట్ లేదు. Vice Chancellors ఈ మధ్యనే నియామకం అవుతున్నారు, ఇప్పటికి కూడా కొంతమంది IAS లు ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్నారు, Osmania University లో మైనారిటీ.. ఇలా ప్రతి దానిలో కూడా ఒక్కొక్క కాలేజీలో ఒక్కొక్క designation, ఒక్కచోటే ఒకే పని చేస్తారు. ఒకే టీచింగ్ చేస్తారు. ఒకే గంటలు చేస్తారు. కొంతమంది గంటల ప్రకారం, రోజుకొక గంట, రెండు గంటలు అలా పని చేస్తారు. కాని, వారి డ్యూటీ అయిపోయినా కూడా ఆ రెండు గంటల కోసం వేచి చూస్తా ఉంటారు. ఒక గంట ఎప్పుడు చేస్తే, ఆ గంటకు రూ. 700/- ఇస్తారు. మొత్తం లైఫ్ అంతా ఖతం. అందువల్ల ఆ ఫ్యాకల్టీల బాగోగులు చూసుకోవాలని తెలియజేస్తున్నాను.

Roads & Buildings కి సంబంధించి, నాకైతే ఆర్ అండ్ బి శాఖ చాలా బాగా నచ్చింది. కోమటి రెడ్డిగారు he is open, ఆయన్ను విమర్శించేది నాకు ఇష్టం అనిపించదు. He is open... చెప్పాలనుకుంది చెప్తాడు, చేయాలనుకుంది చేస్తాడు. He is trying his level best at the Central level, he went to Delhi several times and met Central Ministers. నాకు ఎలా తెలుసంటే, నేను కూడా ఎక్కువ రోడ్ల కోసం ఆయన దగ్గరకు తిరుగుతా ఉంటాను.

చాలా రోడ్లు మాకు వచ్చినాయి. ఏ పేరుతోనైనా కానీ, చాలా రోడ్లు వచ్చినాయి. ఫండ్ లేని పరిస్థితుల్లో తుమ్మల గారు వచ్చారు, భట్టిగారు వచ్చారు, శ్రీనివాస్ రెడ్డిగారు వచ్చారు, కోమటి రెడ్డిగారు వచ్చారు. అందరూ వచ్చారు. పెద్ద పెద్ద రోడ్లు శాంక్షన్ అయినాయి మరి ఎలా వచ్చాయో నాకు తెలియదు. నాకు సంతోషం. కానీ, మరి ఈ పదేండ్ల కాలంలో మా మిత్రులు కూడా చెప్పాలి, మా ఖమ్మం నుంచి తుమ్మల గారు R&B Minister గా ఉన్నప్పుడు ఎటు చూసినా రోడ్లున్నాయి. అప్పుడు డబుల్ లేన్ రోడ్లు. ఇప్పుడు 4 లేన్ రోడ్లు వచ్చినాయి. హైదరాబాదు నుంచి ఖమ్మం సరదాగ రెండున్నర, మూడు గంటల్లో వెళ్ళిపోతాం. కానీ, అక్కడి నుంచి గంటన్నర పడుతుంది కొత్తగూడెం వెళ్ళాలంటే.. ఈ పదేండ్ల కాలంలో ఎందుకు మాపైన శ్రద్ధ పెట్టలేదు? కొత్తగూడెం మాత్రమే కాదు, భద్రాచలం మా జిల్లా మొత్తమంతా. అప్పుడు తుమ్మల గారు వేయించిన రోడ్లున్నాయి తప్పితే, దానిని డెవలప్ చేసిన రోడ్లు లేవు. అదే సమయంలో సిద్ధిపేట, కరీంనగర్, అదిలాబాద్, ఉత్తర తెలంగాణలో ఎటు వెళ్ళినా రోడ్లు బ్రహ్మాండంగా ఉంటాయి. వాళ్ళు మన వాళ్ళే, వాళ్ళ లాగా మావెందుకు చేయలేదని అడుగుతున్నాను తప్పితే, వాళ్ళ లాగా మావి చేయాలి. ఇప్పుడు ఇవన్నీ కూడా సమ ప్రాధాన్యతనిచ్చి వారు చేస్తారని నేను భావిస్తున్నాను.

చేయూత స్కీమ్ ఇలా చాలా స్కీమ్స్ ఉన్నాయి. అన్నీ కూడా త్వరలో మెటీరియలైజ్ అవుతాయని చెబుతున్నారు. మాకు రింగ్ రోడ్స్ కూడా వచ్చినాయి. గ్రామాలలో లింక్ రోడ్స్ కూడా ప్లాన్ చేస్తాం అన్నారు. రోడ్సుకు సంబంధించి I am satisfied. ఫండ్ అనేది ఎంత కేటాయిస్తారు? ఎంత పెట్టగలుగుతారు అది వాళ్ళ పరిస్థితులు.. ప్రొహిబిషన్‌కు సంబంధించి..

(అంతరాయం)

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్‌గారు గంటకొట్టరు. అది ఉండదు. మేము లేవగానే గంటకొడుతారు. (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- మీరు ఒకరు కాదు, ముగ్గురు, నలుగురు మాట్లాడుతారు.

శ్రీ గంగుల కమలాకర్:- మీరు మాకు సపోర్ట్ చేయాలి. (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- చేస్తాను. సమస్యను బట్టి మాట్లాడుతాను. అవసరమైతే ప్రభుత్వమేదైన తప్పు చేసినా ఇది కరెక్ట్ కాదని చెబుతాను. నాకేముంది. కాకపోతే స్నేహ పార్టీ అది. అది మాత్రం పక్కా. కాంగ్రెస్ అనేది నా స్నేహ పార్టీ.

శ్రీ గంగుల కమలాకర్:- మేము పాత స్నేహితులమా.. (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- మీరు పాత స్నేహితులు. వ్యక్తులుగా ఎప్పుడూ స్నేహితులే.

ప్రొహిబిషన్‌కు సంబంధించి..ఇంతకు ముందు మా మిత్రులు మాట్లాడితే నాకు ఆశ్చర్యమైంది. బెల్ట్ షాపులు ఎత్తివేయాలి. అదే విధంగా, Excise అంత వద్దు. అంత ఎందుకు ఉండాలి? అంటే తాగిపిస్తారా? ఇది ఎవరి నుంచి ఎవరికి వచ్చింది? బెల్ట్ షాపులు ఎప్పుడు పుట్టాయి, ఎప్పుడు వచ్చాయి.. మీకు ధైర్యం ఉంటే, వాళ్ళను కానీ, వీళ్ళను కానీ నేను అడుగుతున్నాను. బెల్ట్ షాపులు పూర్తిగా ఎత్తివేసే ధైర్యం ఎవరకైనా ఉందా? కమ్యూనిస్టులుగా మేము చెప్తాం. మీకు చెప్పే హక్కులేదు, వారికి చెప్పే హక్కులేదు. మీరు ప్రభుత్వాలు నడపాలి. అవునన్నా, కాదన్నా, ఏదోకవిధంగా ఆదాయం రావాలి. అందువల్ల మీరు చెప్పొద్దు. మా లాంటి వాళ్ళకి చెప్పి చెప్పమంటే బాగుంటుంది.

అదే విధంగా మద్యపాన నిషేధం. అది పెట్టాలి. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో పెట్టారు. వాళ్ళందరూ వచ్చి ఇక్కడి నుంచి కొనుక్కెళ్లేవాళ్ళు. పూర్తిగా మద్యపాన నిషేధం చేసే ధైర్యముందా? అందుకనీ, దొంగచాటుగా పోయేవి అటువంటి వాటిపై మీరు సలహాలివ్వాలి..దీనిలో MRI అని ఉంది, MRI లేకుండా అమ్మే వాళ్ళున్నారు. అది పట్టుకుందాం. ట్యాక్స్, VAT కట్టకుండా అమ్మేవాళ్ళున్నారు, అది పట్టుకుందాం. బెల్ట్ షాపుల రద్దుకి ఖచ్చితంగా మనం ఫైట్ చేద్దాం. అవన్నీ చేయాల్సిందే. బెల్ట్ షాపులు అనేవి ఉండకూడదు. చేతనైతే, మీకింకా కుదిరితే మొత్తం మద్యపాన నిషేధం తీసుకువస్తే I am very happy. ఎందుకంటే, నాకు మందు తాగే అలవాటు లేదు.

(అంతరాయం)

ఇంకొకటి, మాదక ద్రవ్యాలు, drugs నియంత్రణకు ఈ ప్రభుత్వం శ్రద్ధపెడుతోంది. ఇది ఇంకా బాగా చేయాలి. Drugs మీద బాగా పడ్డారు. నకిలీ మద్యం, గుడుంబా, అక్రమ డిస్టిలరీ మద్యం, ఇటువంటివి ఇంకా చూడాలి. అదే విధంగా, Excise కు సంబంధించిన VAT లు ఇవన్నీ పక్కాగా వసూలు చేయాలి.

కల్లుగీత కార్మికులకు సంబంధించి దీనిపైనే బ్రతికేవాళ్ళు వేలాది మంది ఉన్నారు. వాళ్ళు ఆ కల్లుని కొద్దిగ మాడిఫై చేస్తే, నీరా కింది, అది ఒక మెడిసిన్ లాగా ఉపయోగించవచ్చు. ఇంట్లో కూడా నిలువ ఉంచుకోవచ్చు. ఇది ఎవరైనా త్రాగుతారు. కల్లుగీతని, కల్లు కార్మికులను, కల్లు రంగాన్ని పరిశ్రమగా గుర్తిస్తే అది ప్రభుత్వానికి ఆదాయం. కొన్ని వేల కుటుంబాలకు కూడా మేలు జరిగినట్లు అవుతుందని ప్రొహిబిషన్ మీద నేను చెబుతున్నాను.

12.50 ప. అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి 63 శాతం సొంత పన్ను రాయితీ తోడ్పాటు అయిందని నేను చదివాను. దీనిలోనుంచి అసలు పన్ను ఎగవేతలు ఎన్ని అవుతున్నాయి? స్టాంప్స్ అండ్ డ్యూటీ ఎగవేతలు ఎన్ని అవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ఎగవేతలు ఎన్ని అవుతున్నాయి? వ్యాట్ ఎగవేతలు ఎన్ని అవుతున్నాయి? దీనిపైన ప్రభుత్వానికి ఏదైనా అవగాహన ఉంటే, అధ్యక్షా మీద్వారా అడుగుతున్నాను మొత్తంగా 63 శాతం సొంత పన్నులు వస్తున్నాయి. ఇంకా తప్పించుకునేవి దొంగచాటుగా పోతున్న పన్నులు ఎన్ని ఉన్నాయి? దానిపైన అవగాహన ఉంటే మీరు మాట్లాడేటప్పుడు క్లారిఫికేషన్‌లో నాకు చెపితే బాగుంటుందని కోరుకుంటున్నాను.

ఇక పర్యాటక రంగంతో నేను ముగిస్తాను. పర్యాటక రంగానికి సంబంధించి నిజంగా తెలంగాణని టూరిజం హబ్‌గా చేయవచ్చు. అప్పుడు చంద్రబాబునాయుడు గారు ఇంక ఏ ఇజం లేదు టూరిజమే అనేవారు. అందుకు మాకు కోపం వచ్చేది. ఏ ఇజం లేదు అంటున్నాడని కోపం వచ్చేది. కానీ నిజంగా ఖర్చులేని ఇజం ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అధ్యక్షా. ఖర్చులేనిది.

మన తెలంగాణలో గోదావరి నది ఉంది, కృష్ణా నది ఉంది ఇంకా అనేక నదులు ఉన్నాయి. వాటిని టూరిజంగా ఎట్లా అభివృద్ధి చేసుకోవాలో కృషి చేయాలి. చార్మినార్, గోల్కొండ, మీరు పెట్టిన అంబేద్కర్ విగ్రహం, దాన్ని కూడా టూరిజం క్రింద ఉపయోగించుకోవచ్చు. అంత బాగుంది అది. అలాగే ట్యాంక్‌బండ్‌కి సంబంధించింది, సాలార్జంగ్ మ్యూజియం, ఇంకా పురాతనమైన గుడిలు ఉన్నాయి. యాదగిరి గుట్ట, కొరివి వీరభద్రస్వామి గుడి, మా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి, రామదాసు జన్మస్థలం అక్కడ నుంచి మళ్ళీ మా కొత్తగూడెం మైన్స్, అటవీ క్షేత్రాలు, కిన్నెరసాని, గోదావరి అందాలు, పాపికొండలు., పాపికొండలు ప్రక్కకి వెళ్ళినా అది మనకి కూడా ఉపయోగంగా ఉంటది, నాగార్జున సాగర్, కృష్ణానదీ పరివాహక ప్రాంతాలు, నల్లమల్ల అటవీ ప్రాంతం.. ఇది మనకు కొంత ఉంటుంది అనుకుంట. ఆదిలాబాద్, కొత్తగూడెం జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతం ఇవన్నీ కలిపితే అధ్యక్షా, వీటన్నిటిమీద ఒక సమగ్రమైన ప్లాన్ ఉంటే ఇది best destination for tourism. ఆ విధంగా టూరిస్టు హబ్‌గా దీనిని తయారు చేయవచ్చు. దీనికి సంబంధించి మాకు భద్రాద్రి, భద్రాద్రి అంటే పూర్వం భద్రాచలం రాముల వారిమీద పాట వింటే.. గోదావరి మీద పడవ ప్రమాదాలు జరిగి వందల మంది కూడా చనిపోయారు. అయినా కూడా వెళ్ళేవాళ్ళు. అంటే రాముడి పేరుతో, భద్రాచలం పేరుతో అంత కన్‌క్టివిటీ తెలుగు ప్రజలకు ఉంది అధ్యక్షా. ఒక మన తెలంగాణ అనే కాదు ఏ.పి నుంచి అయితే మరీ ఎట్రాక్షన్. ఆ భద్రాద్రిని ఎందుకు నిర్లక్ష్యం చేశారో నాకు తెలవదు అధ్యక్షా. చాలా అన్యాయం చేశారు. భద్రాద్రికి సంబంధించి. ఆరోజుల్లో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడైతే ఆ భూములన్నిటినీ కలుపుకుంటే యాదాద్రి కంటే ఎక్కువ భూములు ఉండేవి. ఇప్పుడు తక్కువ భూములున్నాయి. ఆ తక్కువ భూములకైనా సరే తక్షణం కాంపెన్సేషన్ ఇస్తే.. ఇప్పుడు మా తుమ్మల గారు కూడా ఉన్నారు. నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తక్షణం కాంపెన్సేషన్ ఇచ్చి ఉన్న దానిలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తే it will become atleast not become No.2 in Telangana.

అదేవిధంగా రామడికి సంబంధించి దక్షిణ భారతదేశంలో నెం.1 అవుతుంది. యాదగిరి గుట్టలాగా. అందుకని భద్రాచలం పైన ఫోకస్ పెట్టాలని నేను

కోరుతున్నాను. ఇందులో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు, పర్యాటకంలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు మొదట్లో 450 మందిని పర్మినెంట్‌గా తీసుకున్నారు అధ్యక్షా. తర్వాత చిన్నగా తగ్గిస్తా వచ్చారు. ఇప్పుడు 50 మంది మిగిలారు. 400 మంది పర్మినెంటు వాళ్లు ఉండాల్సిన స్థానంలో కాంట్రాక్టు వాళ్లని తీసుకున్నారు. దయచేసి వారికి కూడా న్యాయం చేయండి. మధ్యలో పర్మినెంటు ఉద్యోగస్తుల కొరకు ఫైలు రాశారు. కానీ దాన్ని రాష్ట్రప్రభుత్వం పట్టించుకోలేదు. మరి ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దాము. వారికి న్యాయం చేయాలని నేను కోరుతున్నాను.

కళాకారులకు సంబంధించి అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కళలు ఏ రాష్ట్రంలో ఉండవు నాకు తెలిసి. ఎందుకంటే ఇక్కడ పుట్టుకే కళలతో పుడుతుంది. పోరాటాల గడ్డ తెలంగాణ. పోరాటాలు పాట ద్వారా పుట్టాయి. పాట ద్వారా పోరాటాలు పుట్టాయి. కళాకారులని గుర్తించాల్సిన అవసరం ఉంది. కొంత మేరకు చేస్తున్నారు. కానీ ఇంకా చేయాలి. అందులో గద్దర్ లాంటి వాళ్లని గుర్తించారు. సంతోషం. అరుణశ్రీ లాంటి వారిని గుర్తించారు, సంతోషం. ఇంకా దాశరథి, సినారె, కాళోజీ, సురవరం ప్రతాపరెడ్డి లాంటి సాయుధులతో కళాకారులను లింక్ అప్ చేసి మ్యూజియాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా సలహా. టూరిజంలో అది కూడా ఒక భాగంగా ఉంటే బాగుంటుందని నేను కోరుతున్నాను.

ప్రతి జిల్లా కేంద్రంలో, పట్టణ కేంద్రంలో కూడా సాంస్కృతిక కేంద్రాలు కూడా ఉంచాలి అధ్యక్షా. క్రింద ఉన్న కళాకారులు కూడా వారి ప్రతిభని నిరూపించుకునే అవకాశం ఉంటుంది, పెద్ద ఖర్చు కూడా ఏమీ కాదు. మా పాల్వంచలో ఒకటి పెట్టారు సాంస్కృతిక కేంద్రం. అలా ప్రతి దగ్గర ఒకటి పెడితే చాలా మంది కళాకారులు ముందుకు వస్తారు, మనకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఇందులో విప్లవ సంఘాలకు చెందిన వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. అది చెయ్యొద్దని నేను కోరుతున్నాను. అసలు పాట పుట్టిందే విప్లవ సంఘాల నుంచి. గద్దర్ అయినా, అరుణశ్రీ అయినా, గోరేటి వెంకన్న అయినా మా ప్రజావాణి అయినా, అరుణోదయం అయినా అసలు పాటే విప్లవ సంఘాల నుంచి పుట్టింది. అందువల్ల విప్లవ సంఘాలలో పాడే వారిని కూడా గుర్తించి వారికి కూడా ఎంతో కొంత పెన్షనో లేకపోతే కళాకారుల పెన్షన్లు ఇవ్వాలని నేను కోరుతూ మీరు నాకీ అవకాశం ఇచ్చినందుకు ఇంకోసారి బెల్లు కొట్టించుకోకుండా ముగిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీమతి పి.సబితాఇంద్రారెడ్డి (మహేశ్వరం):- థ్యాంక్యూ అధ్యక్షా. ఈరోజు విద్యాశాఖ డిమాండ్లపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. అధ్యక్షా, చదువు ఒక్కటే సమాజాన్ని మార్చగలిగేది. ఈ చదువే సమాజ అభివృద్ధికి సూచిక. ఏ సమాజం అయితే అక్షరాస్యతలో ముందు ఉంటుందో ఆ సమాజం ప్రపంచాన్ని జయించే శక్తి కలిగి ఉంటుంది. నెల్సన్ మండేలా గారు పేర్కొనట్లు ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య. పునాది డొల్ల అయితే ఎంత పెద్ద భవనం అయినా పేకమేడలా కూలిపోతుంది. ప్రాథమిక విద్యలో పిల్లలు వెనుకబడితే వారి ఎదుగుదలకు ప్రధాన అవరోధం అదే అవుతుంది. ఇది అందరం గుర్తు పెట్టుకోవాల్సిన అంశం.

అధ్యక్షా, ఈసారి బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యారంగానికి రూ .23 వేల 108 కోట్లు ప్రతిపాదించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.1816 కోట్లు ఎక్కువ కేటాయించామని ప్రభుత్వం భావిస్తోంది. గత బడ్జెట్‌తో పోలిస్తే 2025-26 ప్రతిపాదనలు పెరిగినా మొత్తం బడ్జెట్‌ను పరిగణనలోనికి తీసుకుంటే ఈసారి కేటాయింపులు తగ్గినట్టే అధ్యక్షా. 2024-25 బడ్జెట్ రూ.2 లక్షల 74 వేల 58 కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించింది రూ. 21 వేల 292 కోట్లు, అంటే బడ్జెట్‌లో 7.77 శాతం. కానీ 2025-26లో మొత్తం బడ్జెట్ రూ. 3 లక్షల 4 వేల 956 కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించిన అమౌంటు రూ. 23 వేల 108 కోట్లు అధ్యక్షా. అంటే 7.51 శాతం. అంటే గత బడ్జెట్‌తో పోలిస్తే తగ్గినట్లే అధ్యక్షా. ఈ ప్రభుత్వం ఎన్నికల కన్నా ముందు 15 శాతం బడ్జెట్‌ను విద్యారంగానికి పెడతాము అన్నారు. తప్పకుండా ఆ దిశగా ఆలోచించాలి. అధ్యక్షా, గతంలో కన్నా బడ్జెట్ తగ్గిందని చెప్పున్న సందర్భంలో నైపుణ్యాభివృద్ధి కాలేజీలు అంటున్నారు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంటున్నారు. మరి వీటన్నిటికీ బడ్జెట్‌లో కేటాయింపులు ఎలా చేస్తారో ప్రభుత్వమే చెప్పాలి.

ఇదే కాకుండా విద్యాశాఖలో పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్‌లో ఎక్కువ శాతం ఉపాధ్యాయుల జీతాలకే సరిపోతుంది. అంటే వారి వేతనాలు ఇవ్వడానికే సరిపోతుంది. అదే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన పథకాలకు 40 శాతం ఏదైతే ఇస్తారో, అది కూడా ఇందులోనే చూపిస్తున్నారు. కొత్త ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ అయింది కాబట్టి కేటాయించిన బడ్జెట్‌లో ఎక్కువ శాతం జీతాలకే సరిపోతుందని నా భావన అధ్యక్షా. విద్యా కమిషన్‌ని నియమించి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం ఈ అరకొర నిధులతో ఎలా సాధ్యమవుతుందనేది మీరు తప్పకుండా చెప్పాలి. విద్యారంగాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్తున్నారు. మరి బడ్జెట్ ఏమో తగ్గించారు.

1.00 మ. అధ్యక్షా, కేంద్రం నుండి మనకు వచ్చే SSA నిధులను రాబట్టుకునే విషయంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనబడుతున్నది. 2024-25వ సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం రూ. 1940 కోట్లకు ఆమోదం ఇచ్చింది. ఈ నిధులను మూడు విడుతల్లో విడుదల చేస్తుంటారు. మన వాటా క్రింద రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తేనే, కేంద్రం కూడా నిధులను విడుదల చేస్తుంది. కాని మూడవ ఇన్‌స్టాల్‌మెంట్ ఏదైతే ఉందో రూ. 242 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ రిలీజ్ చేసినా, రాష్ట్రప్రభుత్వం తన వాటా క్రింద విడుదల చేయవలసిన రూ. 160 కోట్లు విడుదల చేయకపోవడం వలన ఈ అమౌంట్ అంతా కూడా ఆగిపోవడం జరిగింది. మరి రాష్ట్రానికి రావలసిన రూ. 242 కోట్లు మన రాష్ట్రం నష్టపోయింది. ఇది గమనించి ఉన్నారో, లేదో ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఒకసారి పరిశీలించి, చూసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం అప్పులపాలైపోయిందని చెబుతున్నారు కదా, రూ. 1600 కోట్ల కంటే కూడా ఎక్కువ ఖర్చుపెట్టరేమోనని, కేంద్ర ప్రభుత్వం ఈ సారి సమగ్ర శిక్షణలో 2025-26కి సంబంధించి రూ. 1600 కోట్లు మాత్రమే పెట్టారు. అంటే గత సంవత్సరం కట్టలేదు కాబట్టి, రూ. 1900 కోట్లు ఇచ్చినా కూడా వాడుకోలేదని రూ. 1600 కోట్లకే సీలింగ్ పెట్టినారు. అంటే రూ. 300 కోట్లు మన రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయినట్లే కదా అధ్యక్షా? మరి ఇది ఎవరి వైఫల్యమని ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారే స్వయంగా చూస్తున్న విద్యా శాఖకి సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించిన పథకాలకి నిధులు జమ చేయకపోతే వైఫల్యం ఎవరిదనేది ఖచ్చితంగా ప్రశ్నించుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలకి సంబంధించి strength పెంచాలని అందరం ప్రయత్నం చేస్తున్నాము. దానికి అన్ని రకాలుగా ఆలోచిస్తుంటాం, ఎందుకు రావడం లేదో ప్రభుత్వ పాఠశాలలకి , ఏ రకమైన చర్యలు తీసుకోవాలి, ఏ విధంగా పెంచడానికి అవకాశం ఉంటుందని ఆలోచిస్తుంటాము, ప్రభుత్వంలో ఉన్న ఎవరమైనా కూడా. ఇంతకుముందు గౌరవ సభ్యులు సాంబశివరావు గారు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం పెడుతున్నా కాని, గవర్నమెంట్ స్కూల్స్‌కి రావడం ఎందుకు తగ్గుతున్నది అని మాట్లాడుతున్న సందర్భంలో చాలామంది చిన్నచిన్న పనులు చేసుకుంటున్న లేబర్ వాళ్లు కూడా సమాజంలో ఇంగ్లీషు విద్య ఎంతో అవసరం కాబట్టి, మేము మా పిల్లలని ప్రైవేట్ స్కూల్స్‌కి పంపుతున్నట్లు చెబుతున్నారు. ఆ రోజు కేసీఆర్‌గారు మనం కూడా కచ్చితంగా ప్రయత్నం చెయ్యాలి, మన దగ్గరున్న ఉపాధ్యాయులు కూడా తక్కువ వాళ్లేమీ కాదు, వాళ్లకి కొంత ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని చెప్పి, ఇంగ్లీష్‌మీడియం స్కూల్స్ స్టార్ట్ చెయ్యాలని, అంచెలవారీగా ప్రారంభించే ప్రయత్నం ఆనాడు మేము చేశాము. ఒకేసారి తెలుగు మీడియం పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాలంటే కష్టం కాబట్టి, వాళ్లకు బుక్స్ ఇవ్వడం, మిగతావి కూడా అందించే ప్రయత్నం చేశాము. ఈ సందర్భంలో పిల్లల కంటే టీచర్స్ ఎక్కువ సంతోషపడ్డారు. పిల్లలు ఏ విధంగానైతే వెళ్లి, చదువుకుంటారో, ఆ విధంగా వాళ్లు కూడా వెళ్లి, ట్రైనింగ్ తీసుకున్నారు. నిజంగా తెలంగాణ టీచర్స్ అందరినీ కూడా నేను అభినందిస్తున్నాను. ఆ విధంగా వాళ్లు చొరవ తీసుకున్నందుకు. టెంత్ వరకు మేము క్రమక్రమంగా అప్‌గ్రేడ్ చేసుకుంటూ పోయాము. అదే కాకుండా ఇంకా ఎన్నో రకాలుగా చర్యలు తీసుకుంటూ, స్కూల్స్‌లో strength పెంచడానికి చర్యలు తీసుకున్నాము. స్కూల్స్‌లో strength తగ్గుతున్నప్పుడు, గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ఏం చెప్పారంటే, అసలు గవర్నమెంట్ స్కూల్స్ ఎందుకు మూతపడుతున్నాయి, దాదాపుగా 600 స్కూల్స్ క్లోజ్ అయినాయి అని మీరు చెప్పారు. కాని ఈ

రోజు ఈ ప్రభుత్వం హయాంలో దాదాపుగా 1913 స్కూల్స్ zero enrolment అని చెప్పి, క్లోజ్ చేశారు. అలాగే 400 స్కూల్స్ rationalisation అని చెప్పి, టీచర్స్ అందరిని వేరే చోటకి షిఫ్ట్ చేశారు. దయచేసి ఒకసారి రెవ్యూ చేసుకోండి, వాస్తవం ఎంత వరకుంది, ఏం జరుగుతుందని ఒకసారి సమీక్షించుకోవాలి. అప్పుడు ఆరు వేల స్కూల్స్ క్లోజ్ అయినాయి అని ముఖ్యమంత్రిగారు ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగి ఉన్నప్పుడు ఒక విమర్శ చేశారు. ప్రభుత్వానికి నా రిక్వెస్ట్ ఏమిటంటే అప్పుడు ఆరు వేల స్కూల్స్ అన్నారు, ఇప్పుడు ఆరు వేల స్కూల్స్ అంటున్నారు. అంటే, 12 వేల స్కూల్స్ క్లోజ్ అయినట్లేనా అధ్యక్షా? అంగీకరిస్తారా? నేను ఏమంటున్నానంటే ఈ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అవి ఎక్కడ క్లోజ్ అయినాయో వెరిఫై చేసుకోవాలి కదా మనం. గతంలో క్లోజ్ అయిన ఆరువేల పాఠశాలలు ప్రభుత్వంలోకి రాగానే మేము స్టార్ట్ చేస్తామన్నారు. ఎన్ని స్కూల్స్ స్టార్ట్ చేశారు? ఏ ఊరిలో క్లోజ్ అయిందో రిపోర్టు ఉంటుంది కదా? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని స్కూల్స్ స్టార్ట్ చేశారు? గత సెషన్‌లో కూడా నేను ఈ విషయం గురించి అడిగాను. సమాధానం రాలేదు. కనీసం ఇప్పుడైనా సమాధానం ఇవ్వండి. మరి ఇప్పుడు 1913 స్కూల్స్ క్లోజ్ అయినాయి, పూర్తిగా క్లోజ్ చేశారు. Zero enrolment అని. అలాగే మరొక 4 వేల స్కూల్స్ కూడా అడ్జస్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి సంబంధించి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్కూల్ కంపల్సరీగా ఉండాలని చెప్పారు. కచ్చితంగా ఉండాలని ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చెప్పి, హామీ ఇచ్చి, ఆ విధంగా చేస్తామని కూడా చెప్పారు. కాని ఈ రోజు రిపోర్టు చూస్తే 257 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు లేవు. దయచేసి రిపోర్టు తెప్పించుకోండి. 257 గ్రామ పంచాయతీల్లో ఎందుకు లేవు అనేది దయచేసి రిపోర్టు తెప్పించుకుని, చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత ప్రభుత్వం మొత్తం విధ్వంసం చేసింది, అసలు ఏమీ పట్టించుకోలేదని మాట్లాడుతున్నారు. సరే, మీరొచ్చారు, బాగా పట్టించుకుంటున్నారు. బాగా విద్యా కమీషన్ వేశారు. శాఖను ముఖ్యమంత్రిగారే తన దగ్గర పెట్టుకున్నారు. మరి strength ఎందుకు తగ్గింది అధ్యక్షా? ఈ రోజు గవర్నమెంట్ స్కూల్స్‌లో strength ఎంతో తెలుసా? 3 లక్షల 60 వేల మంది విద్యార్థులు . .

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వారు సీనియర్ సభ్యులు, మంత్రిగా కూడా చేశారు. నేను ఏమీ అనడం లేదు. We would like to set right. ఈ రోజు విద్య, వైద్యం మా ప్రధాన ధ్యేయం. దాంట్లో భాగంగానే మీరు మంచి సూచనలు ఇవ్వండి. కుప్ప కూలిపోయిన ఆ పది సంవత్సరాల విద్యా వ్యవస్థను సరిచేయడానికి సమయం పడుతుంది. ఈ సంవత్సరం 79 పాఠశాలల్లో తిరిగి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. గతంలో పెద్దలు కడియం శ్రీహరిగారు విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు. వారు ఎన్ని సార్లు కోరినా కూడా, ఒక్కసారి కూడా అప్పుడున్న ముఖ్యమంత్రిగారు దాని పైన సమీక్ష చేయలేదు. మేము పేపర్లలో ఆ నాడు చూశాము. వారు అనేక సందర్భాల్లో ప్రయత్నం చేసినప్పటికీ సమీక్ష చేయలేదు. కాని, ఈ రోజు విద్యా శాఖకి సంబంధించి, ఎన్ని స్కూల్స్ ఓపెన్ చేశారని అడిగారు, మేడం. 79 స్కూల్స్‌ని ఓపెన్ చేశాము. విద్యాశాఖకి సంబంధించి, నేను పెద్దలు హరీష్‌రావు గారిని కూడా కోరుతున్నాను. విద్యాశాఖకి సంబంధించి, స్కూల్స్ ఓపెన్ చేయాలి. ఏ విధంగా వాటిని ఓపెన్ చేయాలి? పాఠశాలల విషయంలో ఆనాడు ప్రభుత్వం అనుసరించిన వ్యూహమో, పథకమో, మొత్తం స్కూళ్లన్నీ బంద్ చెయ్యాలనే ఆలోచనతోనే, ఒక్క టీచర్‌ని కూడా డిఎస్సీ ద్వారా నియామకం చేయకుండా ఉంటే, స్కూల్స్ అన్నీ బంద్ కావడం జరిగింది అధ్యక్షా. ఈ రోజు మేము డిఎస్సీ పెట్టి, 11 వేల పై చిలుకు టీచర్స్‌ని నియామకం చేశాము. ఈ విధంగా ప్రయత్నం జరుగుతా ఉన్నప్పుడు మేడం గారు records straight గా ఉండాలంటున్నారు. మీరు మంచి సూచనలు చేయండి. విద్యార్థులు ఎందుకు తక్కువైనారు అంటే ఒక్క సంవత్సరంలోనే మేమిచ్చే trust, మేమిచ్చే విలువలు, ప్రభుత్వం నేడు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నది అనే నమ్మకం కుదిర్చే కార్యక్రమం మీరు చేయలేకపోయారు కనుక ఇప్పటివరకు విద్యార్థులందరూ వెళ్లిపోతున్నారు. మేము చేస్తున్నాము కనుక, విద్యార్థులు మళ్లా ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి రావడానికి ఒక అవకాశం ఇచ్చే విధంగా వ్యవస్థను తయారుచేస్తున్నాము అధ్యక్షా.

1.10 మ. ఆ వ్యవస్థలో ఉన్న కొన్ని ఒడుదొడుకుల గురించి, సిస్టమ్ ఫెయిల్యూర్స్ గురించి చెప్పాలి. కానీ, సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన నిధులు తక్కువగా వస్తున్నాయని ఒక సందర్భంలో వారు ఈరోజు చెప్పారు. ప్రతి రాష్ట్రానికి ఆ పాలసీలో ప్రోరోటా ప్రకారం కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగానే నిధులొస్తున్నాయి. గత సంవత్సరం నిధులు ఇవ్వనందున కట్టలేదు అనడం సత్యదూరమైన.., వారు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. వారు చాలా, చాలా చేద్దామని కడియం శ్రీహరి లాగా అనుకొని ఉండొచ్చు కానీ, ఆ వ్యవస్థ ఒకవైపు నడిచినందున చేయలేకపోయారు అని నేను అనుకుంటున్నాను. మీరు ఇంకా మంచి సూచనలిస్తే తప్పకుండా చేసే కార్యక్రమం చేస్తాము.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావుగారు ప్లీజ్ మధ్యలో ఇంటరప్ట్ చేయకండి మళ్లీ మీకు ఇస్తాను. మీ సభ్యురాలి సమయమే తగ్గిపోతుంది. గత ప్రభుత్వంలో బాధ్యతలు ఉన్న వారి గురించి తీస్తారు.

శ్రీ టి. హరీష్ రావు:- గౌరవనీయులు శ్రీధర్ బాబుగారు నాపేరు తీసుకొని ప్రస్తావించారు కాబట్టి, సభ రికార్డులను సెట్‌రైట్ చేయాలని నా ఉద్దేశం. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ రిక్రూట్‌మెంట్ జరగలేదని సత్య దూరమైన విషయం మాట్లాడారు. I am challenging ఎల్.ఏ మినిస్టర్ శ్రీధర్ బాబుగారూ.. మా హయాంలో 26 వేల ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 8 వేలు, గురుకులాల్లో 18 వేలు మొత్తం 26 వేల ఉపాధ్యాయుల నియామకాలు జరిగితే ఒక్కటి కూడా జరగలేదని ఈరోజు శ్రీధర్ బాబు గారు అనడం పొరపాటు సార్.

ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే 79 పాఠశాలలను తెరిపించామని బాగానే చెప్పారు కానీ, మూతపడిన 1913 పాఠశాలల గురించి ఎందుకు మాట్లాడరని నేను అడుగుతున్నాను. బీఆర్ఎస్ హయాంలో మీరు గురుకులాలు..,

(అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు సూటిగా ప్రశ్న అడిగారు, మళ్లీ విద్య మీద.., కమలాకర్ ప్లీజ్, హరీష్ రావు గారికి మీ సపోర్ట్ ఏం అవసరం లేదు. మేడమ్ మీరు మాట్లాడండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- నేను పొరపాటుగా మాట్లాడలేదు అధ్యక్షా. గౌరవ మంత్రిగారు చెప్పిన దానిలో కొన్ని పాఠశాలలు ఓపెన్ చేసారన్నారు కానీ, అప్పుడు 6000 స్కూల్స్ క్లోజ్ అయ్యాయని చెప్పారు. ప్రతి సంవత్సరం 1913 పాఠశాలలు క్లోజ్ అవుతున్నాయని, ఊర్లలో 273 పాఠశాలలే లేవని చెబుతున్నాను. మీరు చిత్తశుద్ధితో ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టి, నమ్మకం కలిగించి, శ్రద్ధ పెట్టి పనిచేస్తున్నట్లైతే 3 లక్షల 60 వేల మంది పిల్లలు ఎందుకు వెళ్లిపోయారు? ఎందుకు అంత మంది విద్యార్థులు తగ్గారు? ఇది మీరు ఇచ్చిన గత సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సర సోషియో ఎకనామిక్ సర్వే నివేదిక ఇది.

గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 23 లక్షల మంది విద్యార్థులుండగా మీరు ఇచ్చిన నివేదికలో 19 లక్షలమంది ఉన్నారు.

(అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కౌశిక్ రెడ్డిగారు ప్లీజ్..

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- ప్రైవేటు పాఠశాలల్లో గత సంవత్సరం 31 లక్షల మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం 36 లక్షల మందికి చేరింది. ఇక్కడ పెరిగారు. మనం అన్ని చేస్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను ప్రభుత్వం రెవ్యూ చేసుకొని వచ్చే సంవత్సరంలో ఈ నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ విద్యా బోధనతోపాటు, పాఠశాలలను బాగుచేయాలనే నిర్ణయాన్ని కేసీఆర్‌గారు తీసుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు చాలా కలర్‌ఫుల్‌గా ఉంటునందున ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులను చేయించాలని ముందుగా మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని తీసుకువచ్చి మొదటి విడతలో దాదాపు 9వేల పాఠశాలలకు రూ.3 వేల కోట్లతో కార్యక్రమాన్ని తీసుకోవడం

జరిగింది. గౌరవ మంత్రిగారు శ్రీధర్ బాబుగారు మరియు శాసన సభ్యులమందరం అప్పుడు హౌస్‌లో ఉన్నవారమే. మన దగ్గర ఉన్న మన ఊరు–మన బడిలో గతంలో ఉన్న పనులకు సంబంధించి ఒక్కొక్క డిజిటల్ క్లాసులో గ్రీన్ చాక్ బోర్డులే కాకుండా ఒక్కొక్కదానికి రూ. 3 లక్షల వ్యయంతో ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ఫామ్‌లను దాదాపు 5 వేల పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటిని వాడాలని కోరుతూ, దీనిలో ఉన్న లోపాలను చెప్పాలని కోరుతున్నాను.

పాఠశాలల్లో ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, డైనింగ్ హాల్, టీచర్లకు, విద్యార్థులకు కూర్చోవడానికి మంచి ఫర్నీచర్‌ను ఇచ్చాము. సైన్స్ ల్యాబ్స్, అవకాశం ఉన్న చోట గ్రంథాలయాల ఏర్పాటు చేసుకున్నాము, గ్రౌండ్స్‌ను బాగుచేసుకున్నాము, వీటన్నింటిని మన ఊరు–మన బడి కార్యక్రమంలో తీసుకున్నప్పుడు వీరు చెప్పిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో ఏర్పాటు చేస్తామన్నా సోలార్ ప్యానెల్స్‌ను కూడా కరెంట్‌తో సమస్య రాకుండా ఉండడం కోసం ఏర్పాటు చేసుకున్నాము. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే వీటిల్లో ఏదన్నా లోపాలుంటే సరిచేయాలని, పేరు నచ్చకపోతే మార్చాలని స్కూల్స్‌ను బాగుచేయాలని కోరుతున్నాను. ఒక సిస్టమ్ ప్రకారం మొదటి విడతలో ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను తీసుకోవడం జరిగింది తప్ప, దేనిని వదిలిపెట్టలేదు. సెకండ్ ఫేజ్‌లో 9 వేలు, 3rd ఫేజ్‌లో 7 వేల పాఠశాలలను వదిలేసినట్లు అయినందున చాలా పాఠశాలలను మేము పూర్తి చేసిన వాటిని గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో మన ఊరు–మన బడి పాఠశాలల్లో విజిట్ చేసి, ఉన్న లోపాలను, ఫర్నిచర్‌ను గుర్తించి మిగిలిన పాఠశాలలను కూడా అదే విధంగా సెట్ చేసి ఇంకా ఏమన్నా కావాలంటే add చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన ఊరు–మన బడి పాఠశాలల్లో విద్యా కమిటీ ఛైర్మన్లుగా ఉన్న వారికి కొన్ని వర్క్స్‌ను కేటాయించగా వారిలో ఫర్నీచర్‌కు ఇంకా కొంత పెద్ద పనులను అప్పగించిన వారికి బిల్లును చెల్లించడం జరిగింది గానీ, క్రింద ఉన్న దాదాపు రూ. 30 లక్షల వరకు ఉన్న చిన్న పనులైన నల్లాల ఫిట్టింగ్, టాయిలెట్స్ వర్క్స్ వంటి పనులను చేసిన వారికి బిల్లులను చెల్లించాలని ఈ విషయం గౌరవ మంత్రిగారికి కూడా తెలుసు, ఈ పని మనం విద్యార్థుల కోసం చేయించాము గానీ, ఎవరి సొంత పనుల కోసం చేసినది కాదు కాబట్టి, ప్రభుత్వం ఈ బిల్లులను చెల్లించాలని మీద్వారా కోరుతున్నాను.

స్కూల్స్ ప్రారంభమయినప్పుడు అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రభుత్వం నుండి ఫండ్స్ విడుదల చేయకపోయినా DMFT ఫండ్స్‌ను ఎవరి జిల్లాల్లో వారికి కేటాయించినవి లెక్కకడితే దాదాపు రూ.1 వెయ్యి కోట్లు కాగా, మన ఊరు–మన బడి పాఠశాలలను పూర్తి చేయాలంటే రూ. 2 వేల కోట్లు అవసరం ఉంటుంది. వాటిని విడుదల చేస్తే, సెకండ్ ఫేజ్ పనులు పూర్తి అయ్యేవి. మీరు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక్కొక్క దానికి రూ.2 వందల కోట్లు ఖర్చు పెడతామంటున్నందున, దాదాపు రూ. 4 వేలు కోట్లు ఎక్కువ కావని తెలియజేస్తూ, వీరందరినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు షిఫ్ట్ చేసి ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తామనుకుంటే మాకు క్లారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నాము. కానీ, ఈ స్కూల్స్‌ను రన్ చేయాలి, ప్రతి ఊరిలో ఒక పాఠశాలను ఓపెన్ చేస్తామన్నప్పుడు వీటిని కూడా డెవలప్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది కాబట్టి, దీనిని విమర్శ అనుకోకుండా గతంలో చేశాము కాబట్టి, ఇప్పుడు కూడా వీటిని కొనసాగించేందుకు వీటి మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయానికి వస్తే, గతంలో రూ. 1000 ఉన్నదానిని రూ. 3 వేలు చెసిన దానిలో జాప్యం జరుగుతున్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని, ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో రూ. 10 వేలు చెల్లిస్తామన్నందున వారు ఆశగా ఎదురు చూస్తున్నందున వాటిని ఎప్పటివరకు పెంచుతారని, పెంచి వాటిని వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

1.20 మ. ఇప్పుడు డైట్ ఛార్జీలు పెంచామని అంటున్నారు. ధరలు పెరుగుతున్నాయి కాబట్టి, మనం కూడా డైట్ ఛార్జీలు పెంచుకుంటూ పోవాల్సిందే అధ్యక్షా. మనకు ఖర్చు పెరుగుతుంది కాబట్టి ఛార్జీలు పెంచాలి. గతంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చే నాటికి దొడ్డు బియ్యంతో పెట్టే వారు. ఆరోజు ఉన్న ముఖ్యమంత్రి గారు సన్నబియ్యంతో పెట్టాలని, ఆలోచించి డైట్ ఛార్జీలు పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం

ఇచ్చిన నిధులు ఎక్సెస్ అయినప్పటికీ, బియ్యం ఖర్చు పెరిగినా, గుడ్డు ధర పెరిగిన పెట్టుకున్నాము. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఖర్చు ఇవ్వదు, రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది. ఆరోజు మేము తీసుకున్న నిర్ణయాన్ని మీరు కొనసాగిస్తున్నందుకు సంతోషంగా ఉంది. అంతే తప్ప, గతంలో ఏమి చేయలేదు, మొత్తం మేమే చేస్తున్నామని అనడం సరైనది కాదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- 30 నిమిషాలు అయ్యింది మేడమ్.

శ్రీ టి. హరీష్ రావు:-(మైక్ లేకుండా) అధ్యక్షా అక్కడ ఒక సభ్యుడికి గంటసేపు సమయమిస్తే, ఆ లెక్కప్రకారం మాకు 39 గంటలు ఇవ్వాలి.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి:- ప్లీజ్ అధ్యక్షా. నేను ఏం అనట్లేదు. ప్రభుత్వం ఇంకొకటి ఆలోచించాలి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:-హరీష్ రావు గారూ, వేముల ప్రశాంత్ రెడ్డి గారూ, గంటా పదిహేను నిమిషాలపాటు మాట్లాడారు.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి:- అధ్యక్షా నేను డీవియేట్ కావడం లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, గతంలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఇంకొక నిర్ణయం తీసుకున్నాము. అన్ని పాఠశాలల్లో ఉదయం బ్రేక్ ఫాస్ట్ పెట్టాలనే ఉద్దేశంతో మొదటి విడతలో రూ. 700 కోట్లతో కొన్ని పాఠశాలల్లో ప్రారంభించాము. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పాఠశాలల్లో ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్ మొదలుపెట్టాలని అంటే, అసలు ఆ విధంగా సాధ్యమవుతుందా అని, వెంటనే ఒక పాఠశాలకెళ్ళి ఉదయం ఏం తినేసి వస్తారు నాన్న అని 10 మంది పిల్లలతో మాట్లాడాను. అందరూ కూడా టీ తాగేసి వస్తామని చెప్పారు, ఒక పిల్లవాడు మాత్రమే తినేసి వస్తానని అన్నాడు. ఎందుకు టీ తాగేసి వస్తారు నాన్న అని అడిగితే, ఉదయమే లేచి మా అమ్మ, నాన్న పనులకు వెళ్ళిపోతారు అందుకే టీ తాగేసి వస్తామని, ఇక్కడే మధ్యాహ్న భోజనం దొరుకుతుంది కదా మేడం అందుకే ఇక్కడే తింటామని చెబితే నిజంగా నాకు చాలా బాధ వేసింది. ఖచ్చితంగా ఉదయం బ్రేక్ ఫాస్ట్ పెట్టాలని ఆ రోజు ఉన్న ముఖ్యమంత్రి గారికి చెబితే, తప్పకుండా బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ మొదలుపెట్టండని చెప్పారు. గౌరవ మంత్రి గారిని, గౌరవ ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాఖకు మంత్రి గారు కాబట్టి, దయచేసి పేదల పిల్లల కోసం ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనేది చాలా ముఖ్యమైనది. వారి తల్లిదండ్రులు లేవగానే పనికి వెళతారు కాబట్టి, టీ తాగేసి వస్తున్నారు. ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మధ్య ఉదయం బ్రేక్ ఫాస్ట్ కొడంగల్ పాఠశాలలోనే మొదలుపెట్టారు. కొడంగల్ బిడ్డలు ఏ విధంగా ఆకలితో ఉన్నారని అనుకుంటున్నామో, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అందరి బిడ్డలు కూడా అంతే ఆకలితో ఉంటారని ఆలోచించి అన్ని పాఠశాలల్లో ప్రారంభించాలని సలహా ఇస్తూ, అదేవిధంగా, బ్రేక్ ఫాస్ట్ పెడుతున్నావుని రాగి జావను ఆపకుండా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, పేద విద్యార్థుల పట్ల వారు చెప్పిన అంశాలు వాస్తవమే. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదటి కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో ఆనాడు నేను, పరిశ్రమల శాఖా మంత్రిగా ఒక సూచన చేయడం జరిగింది. గతంలో కేజీ టూ పీజీ అనేది గొప్ప ప్రచారం జరిగింది. కేజీ టూ పీజీ విద్యా అనేది అవసరమే. మొత్తంగా రాష్ట్రంలో ఈ రోజున గురుకుల పాఠశాలల గానీ, కేజీ టూ పీజీ ఇవన్నీ కలగలిపి వెయ్యి గురుకుల పాఠశాలలున్నాయి.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) సార్, వీరికి మైక్ ఎందుకు ఇచ్చారు. సంబంధిత మంత్రి గారికి ఇవ్వాలి సార్.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నేనేమి అనడం లేదు. వారు అడిగిన దాన్ని సమర్థిస్తూ, చెబుతున్నాను. రాష్ట్రం మొత్తంలో అన్ని గురుకులాలు కలిపి వెయ్యి పాఠశాలున్నాయి. అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఖచ్చితంగా పేద కుటుంబాల్లో ఇంటి దగ్గర చదువుకునే వాతావరణం ఉండదు. వారి పేదరికం వలన కావచ్చు.., అరే! భయమెందుకు? వాళ్ళతో చెబుతుంటే భయమెందుకు? నేను ఒక మాట మాట్లడలేదే.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగుతూనే ఉంది.)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మంత్రి గారు మాట్లాడు తున్నారు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, వాస్తవాలు మాట్లాడు తుంటే భయమెందుకు? గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10 తరగతి వరకు 60 లక్షల మంది విద్యార్థులున్నారు. ఈ గురుకులాల్లో మొత్తం కలిపి చూస్తే 4 లక్షల మంది విద్యార్థులున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 7 గంటల వరకు ఉంచండి వారికి మీరు ఖర్చు పెట్టే దానిలో ప్రతి గ్రామంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. అది చేయడం మూలన ప్రైవేట్ కాలేజీలు లక్షల ఖర్చు పెట్టి అప్పుల పాలవుతున్నారు. వారికి ఉన్న దానిలో కలో గంజో త్రాగి వస్తారు. ఉదయం 3 గంటలు, సాయంకాలం 3 గంటలు ఆరు గంటల సేపు గ్రామంలో గానీ, చదువుకున్న నిరుద్యోగులతో 3 గంటలపాటు పాఠాలు చెప్పిస్తే ప్రతి పాఠశాల రెసిడెన్షియల్ పాఠశాల అవుతుంది. సుమారుగా ఇన్న లక్షల కోట్లు అప్పు చేసి అప్పుడు ఎందుకు ప్రారంభించలేదని చెప్పడం జరిగింది. వారు ప్రక్కన పెట్టామన్నారు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగుతూనే ఉంది.)

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఒక రికమండేషన్ పెట్టారు. ప్రభుత్వ పాఠాశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది కాబట్టి, అక్కడొక ట్యూషన్ టీచర్‌ను పెట్టి ఖచ్చితంగా బలోపేతం చేయాల్సిందేనని మేము రికమండ్ చేస్తున్నాము. రాగి జావాను కొనసాగించాలని కోరుతున్నాను. గతంలో 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చేవారు. దానిని ఇప్పుడు కొనసాగిస్తున్నారు. అప్పుడు 60 రోజులు ఇస్తే, ఇప్పుడు 45 రోజులు ఇస్తున్నారు. గతంలో ఇచ్చిన విధంగా ఇవ్వాలని కోరుతున్నాను. 10 వతరగతి విద్యార్థులకు గ్రేడింగ్ విధానం తొలగించి మార్కులు పెడుతున్నారు. ఈ బాసర ఐఐఐటీలో పిల్లలను గ్రేడింగ్ విధానంతోనే జాయిన్ చేయించుకుంటారు. అక్కడ ప్రైవేట్ పిల్లలు రావడానికి అవకాశం ఏర్పడుతుందని, దయచేసి ఒకసారి రివ్యూ చేసుకొని, అక్కడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, బాసర ఐఐఐటీలో ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్‌లో రైట్ టు ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఒక ప్రశ్న వేశారు. నిర్బంధ విద్య చట్టానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అమలు జరగడం లేదని ప్రశ్న వేశారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉన్న 20% మంది పిల్లలను మన గవర్నమెంట్ నుండి జాయిన్ చేయాలి. గౌరవ ముఖ్యమంత్రిగారే అప్పుడు ఎంపీగా ప్రశ్నించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారు. ఇంప్లిమెంట్ చేసే అధికారం వారికి ఉంది. దయచేసి ఈ చట్టాన్ని అమలు చేయాలని తమద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించాలనే ప్రపోజల్ పెట్టినందుకు సంతోషమే అధ్యక్షా. కానీ, ఒకకొడంగల్‌లోనే ఎందుకు పెట్టాలి? రాష్ట్రమంతా పెట్టాలని కోరుతున్నాను. ఇంతకుముందు మాట్లాడుతూ, గజ్వేల్, సిరిసిల్లాలో విద్యావాలంటీర్లను నియమించుకున్నారన్నారు. నేను ఏం అంటున్నానంటే, నియోజకవర్గ ప్రజల మీద ప్రేమ ఉంటుంది. వారు ఓట్లు వేసి గెలిపించారు కాబట్టి, ఆ ప్రేమ ఉంటుంది. కానీ, ముఖ్యమంత్రి గారు ఒక్క కొడంగల్‌కే ముఖ్యమంత్రి కాదు. రాష్ట్రమంతా ముఖ్యమంత్రి కాబట్టి రాష్ట్రమంతా చేయాలని కోరుతున్నాను. ఒక్క నిమిషం పూర్తి చేస్తాను. గతంలో 283 కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కాలేజీలు పెట్టాము. మిగతా పాఠశాలల్లో ప్రపోజల్ పెట్టాము. వాటన్నింటికి కూడా ఇంటర్మీడియట్ కాలేజీలు కొనసాగిస్తే బాగుంటుందని కోరుతున్నాను. వీలైతే వీటన్నింటిలో డిగ్రీ కళాశాలలు పెడితే బాగుంటుందని గతంలో ఆలోచించాము. ఎందుకంటే అందరూ అమ్మాయిలే ఉంటారు కాబట్టి, అక్కడే ఇంటర్మీడియట్ డిగ్రీ కూడా పూర్తి చేస్తే బాగుంటుందని గతంలో కూడా ఆలోచించాము. దయచేసి డిగ్రీ కళాశాలలకు అప్‌గ్రేడ్ చేయాలని తమద్వారా కోరుతున్నాను. ఇందులో

పనిచేస్తున్న వారికి జీతాలు తక్కువగా ఉంటాయని ఇంతకుముందు సాంబశివరావు గారు మాట్లాడుతూ చెప్పారు. గతంలో 30% పెంచాము. కానీ, వారికి అది సరిపోదు. మినిమమ్ టైం స్కేల్ ఇవ్వాలని అంటే, ఫైల్ మూవ్ చేశాము. డిపార్ట్‌మెంట్‌లో ఆ ఫైల్ ఉంది. అది క్లియర్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. కస్తూర్బా గరుకుల పాఠశాలలో ఉన్న వారందరూ సమగ్ర శిక్షా అభియాన్ క్రిందికి వస్తారు. ఒకరిద్దరు కాదు దాదాపు 20 వేల మంది పనిచేస్తున్నారు.

1.30 మ. కానీ ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి ఏమని మాటిచ్చారంటే ఇంత చిన్న సమస్యనా, కేసీఆర్ గారు పట్టించుకోవడం లేదు, మేమొస్తే టీ తాగినంత సేపటిలో చేస్తామన్నారు. ముఖ్యమంత్రి గారికి మీరు టీ తాగించడం లేదా అధ్యక్షా. అసలు ఇవ్వడం లేదా, ఆర్థిక శాఖా మంత్రి గారు మా ముఖ్యమంత్రి గారికి టీ తాగించడం లేదనుకుంటా అధ్యక్షా. టీ తాగినంత సేపట్లో చేస్తామని అన్నారు.

ఇంకొక విషయం ఏమిటంటే అధ్యక్షా, ఈ ప్రభుత్వం మీద ఆశతో, తప్పకుండా చేస్తారనే నమ్మకంతో ఒక మూడు నెలలు వారు ధర్నా చేశారు. వాళ్ళ ఆవేదన వినిపించే ప్రయత్నం చేశారు. మళ్ళీ మీరు పిలిచారు, మాట్లాడారు, కన్విన్స్ చేస్తే వారు విధుల్లో చేరారు. వారు ధర్నా చేసిన మూడు నెలలకు సంబంధించిన జీతాలిస్తామని ఆ రోజు మీరు చెప్పారు. ఇవ్వండి. ఇప్పటి వరకు మూడు నెలల జీతాలు ఆపేశారు. అసలే తక్కువ జీతాలు, వారికి ఆ జీతాలివ్వమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మోడల్ స్కూల్స్‌కు సంబంధించి, వాటిని మేము పట్టించుకోలేదన్నట్టు మా సోదరులు మాట్లాడారు. ఆరోజు సర్వీస్ గైడ్ లైన్స్‌ను ఫ్రేమ్ చేశాము. కాబట్టి మొన్న ట్రాన్స్‌ఫర్స్‌కు వాళ్ళు ఫిక్స్ అయి ఉన్నారు. వాళ్ళు గవర్నమెంట్ పద్దు క్రింద జీతాలివ్వమని అడుగుతున్నారు. దయచేసి దాన్ని పరిష్కరించాలని, వీటిని కూడా డిగ్రీ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను. మొన్న ట్రాన్స్‌ఫర్స్‌లో మోడల్ స్కూల్స్‌లో ఖాళీలు ఏర్పడ్డాయి. ఒక పదిహేడు మోడల్ స్కూల్స్‌లో సున్న టీచర్స్ అని చెప్పారు. కాబట్టి వాటిని గమనించి వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. పదిహేడు మోడల్ స్కూల్స్ అంటే అవి తక్కువేమి కాదు. సున్న టీచర్స్ అని చూపించారు. దాని వల్ల పిల్లలకు నష్టం జరుగుతుంది కాబట్టి వెంటనే చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైన విషయం...

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ప్లీజ్ మేడం, ముగించండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:-నేను ముఖ్యమైనవే మాట్లాడుతున్నాను. వేరే ఏమి మాట్లాడడం లేదు. 'పియం శ్రీ' క్రింద గతంలో మనం ఈ స్కూల్స్‌ను చేసుకుంటామని, దీనిలో భాగస్వాములమవుతామని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దానిలో భాగంగా 794 స్కూల్స్‌కు శాంక్షన్ ఇచ్చినట్లుగా క్రింద అధికారులు చెబుతున్నారు. కానీ ఇక్కడ జరుగుతున్నది ఎంటంటే మనం చేసిన 'మన ఊరు మన బడి' స్కూల్స్‌కే మళ్ళీ వచ్చాయి. అలా కాకుండా, నిధులు వృధా కాకుండా లేని స్కూల్స్‌కు మార్చి పంపించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేదంటే చేసినవే మళ్ళీ చేయవలసి వస్తుంది. కాంపౌండ్ వాల్, ఫర్నిచర్ వంటివి అన్ని ఉన్నాయి. మళ్ళీ అవే చేయాలంటారు. డబ్బులు వృధా అవుతాయి కాబట్టి మిగతా స్కూల్స్‌కు మార్చి పంపిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఇంకా టీచర్స్ ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ గురించి చెబుతున్నారు. ఇందుకు సంబంధించి చాలా రోజుల నుంచి సమస్య ఉంది. వాళ్ళందర్నీ కనీసం పది సార్లు కూర్చోబెట్టి నేను మాట్లాడి ఉంటాను. ప్రభుత్వ ఉపాధ్యాయులు, లోకల్ బాడీస్ మధ్య సమస్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పిఈటీల మధ్య సమస్య ఉంటే ప్రతి ఒక్కరిని పిలిచి మాట్లాడి, టీచర్స్ సంఘాలను కూడా పిలిచి మాట్లాడి, ఒక ఎక్సర్‌సైజ్ చేసి, చేద్దామని షెడ్యూల్ కూడా ఇచ్చేసి ...

(కాంగ్రెస్ నుండి అంతరాయం)

అధ్యక్షా, చేద్దామని ప్రపోజల్ పెట్టిన తరువాత మళ్ళీ ఎవరో కోర్టుకు పోవడంతో అది స్టక్ అయింది. ఎన్నికలు వచ్చాయి. ఈ ప్రభుత్వానికి చేసే అవకాశమొచ్చింది, సంతోషం. మరి కేవలం టీచర్స్ వరకే చేసి ఎందుకు వదిలేశారు. ఎమ్ఈఓలను ఎందుకు చేయలేదు, వారికెందుకు ప్రమోషన్స్

ఇవ్వలేదు. దయచేసి చూసుకోండి. వారికి ప్రమోషన్స్ ఎందుకివ్వలేదంటే లోకల్ బాడీస్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇబ్బంది ఉంది కాబట్టి ఎమ్ఈఓలకు ప్రమోషన్స్ ఇవ్వలేదు. దాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

డీఎస్సీ విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు పిసిసి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు 25వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆ రోజు ట్వీట్ చేశారు. మీరే 25వేల పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. మరి 11వేలే ఎందుకు రిక్రూట్‌మెంట్ చేశారు. మిగతావి ఎందుకు చేయలేదు? అవి ఎందుకు వదిలిపెట్టారు? బయట ఉన్నప్పుడు మాట్లాడినట్లుగా ఉండదు. మీరు 25వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు,

(కాంగ్రెస్ నుండి అంతరాయం)

రాగానే చేస్తామన్నారు కదండి. 25వేల పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు, మరి 11 వేలే ఎందుకు రిక్రూట్‌మెంట్ చేశారనేది తప్పకుండా ఈ ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను. పైగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫస్ట్ ప్రియారిటీగా 25 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. మరి 11 వేలకే ఎందుకొచ్చారు. మెగా డీఎస్సీ అని చెప్పారు. దయచేసి మిగతా పోస్టులన్నీ క్లియర్ చేయాలి. ఎందుకంటే, విద్యా శాఖకి ప్రభుత్వం తరఫున 13 వేల టీచర్ పోస్టులకే శాంక్షన్స్ ఉన్నాయి. కాబట్టి 11 వేలు ఇచ్చేశారు. మరి మిగతావి కేబినెట్‌లో పెట్టి, అసెంబ్లీలో పెట్టి తీసుకోవాల్సింది. మరి ఖాళీలు ఉన్నాయని మీరే చెప్పారు. కాబట్టి 25వేలు ఇవ్వాల్సిందే. మాట్లాడుతున్నప్పుడు, మీకు అవకాశమొచ్చి నప్పుడు నిజంగానే చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

అలాగే, బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా రిక్రూట్ చేయలేదన్నారు. ఇప్పుడే హరీష్ రావు గారు చెప్పినట్లుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 2017లో 8,792 టీచర్ పోస్టులను రిక్రూట్ చేశాము. అసలు ట్రాన్స్‌ఫర్సే చేయలేదన్నారు. కడియం శ్రీహరి గారు మంత్రిగా ఉన్నప్పుడు ఆన్‌లైన్ ద్వారా 10,000 మంది టీచర్స్‌ని ట్రాన్స్‌ఫర్ చేశాము. కావాలంటే వారిని అడగండి.

గురుకులాలకు సంబంధించి, గురుకులాలు పెట్టిన తరువాత, 18,329 మంది టీచింగ్ మరియు 6,336 మంది నాన్ టీచింగ్ స్టాఫ్‌ని రిక్రూట్ చేశాము. ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. మళ్ళీ 8,000 పోస్టులకు శాంక్షన్ ఇచ్చి పెట్టడం జరిగింది. మొన్న ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రిక్రూట్ చేసుకోవడం జరిగింది.

అలాగే, మేము అధికారంలోకి రాగానే వెంటనే 317 జిఓ సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పారు. అది ఎంతవరకు వచ్చిందనేది మీ సమాధానంలో తప్పకుండా చెప్పాలని కోరుతున్నాను. అసలు ఆ జిఓనే తీసివేస్తామన్నారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ప్లీజ్ మేడం, 40 నిమిషాలైంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అయిపోయింది సార్, నేను డిపార్ట్‌మెంట్ నుంచి పక్కకు వెళ్ళలేదు. ఒక్క మాట చెప్పదలచుకున్నాను. కేసీఆర్ గారు కేజీ టూ పిజి అన్నారు కదా, ఏమైంది అన్నారు. దాని గురించి చెప్పాలి కదా అధ్యక్షా. కేజీ టూ పిజి చేయాలనే సంకల్పం కేసీఆర్ గారికి ఉంది కాబట్టే గురుకులాల కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఉన్న గురుకులాలతో బాటు మరికొన్ని గురుకులాలకు శాంక్షన్ ఇచ్చి 1002 గురుకులాలను గవర్న్ చేయడం జరిగింది. అక్కడికే వదిలివేయకుండా ఈ గురుకులాలను అప్‌గ్రేడ్ చేస్తూ మన కస్తూరిబా లను కలుపుకొని 1340 వరకు జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఒక 85 డిగ్రీ కాలేజీలను ఇదే గురుకులాల్లో పెట్టడం జరిగింది. దేశంలో రెసిడెన్షియల్ గురుకుల కాలేజీలు ఎక్కడా లేవు, మన దగ్గర పెట్టడం జరిగింది. కేజీ టూ పిజీ అన్నాం కాబట్టి స్టెప్ టూ స్టెప్ వేయాలి.

అలాగే, ఐదు పిజి కాలేజీలు, నాలుగు లా కాలేజీలను తీసుకున్నాము, ఇలా చెప్పుకుంటూ పోతే ఊరికే నామ్‌కే వాస్తే తీసుకోలేదు, ఒక్కొక్క గురుకులాన్ని ఒక్కొక్క స్పెషలైజేషన్ చేశాము. పేద బిడ్డలు చదువుకొని ఫ్యాషన్ టెక్నాలజీ చేయాలని అనుకుంటారు కాబట్టి ఒక గురుకులంలో ఫ్యాషన్ టెక్నాలజీ, ఒక గురుకులంలో కోడింగ్, ఒక గురుకులంలో మ్యూజిక్ స్కూల్ ఇలా చాలా వరకు పెట్టుకుంటూ వచ్చాము. ఇవన్నీ కూడా దేశంలో మొదటిసారి పెట్టాము.

ఇంతకు ముందు మాట్లాడుతూ, మెడికల్ కాలేజీల గురించి చెప్పారు. ఎస్, మెడికల్ కాలేజీలు పెట్టాము. 16

పాలిటెక్నిక్ కాలేజీలు, 22 మాములు డిగ్రి కాలేజీలు, స్పెషలైజేషన్ ఉండాలనీ వనపర్తిలోని గురుకులం అగ్రికల్చర్ బిఎస్సీని కూడా పెట్టాము. ఇలా చెప్పుకుంటూ పోతే హార్టికల్చర్ యూనివర్శిటీ వంటివన్నీ పెడితే విద్యారంగంలో ఎంత పెద్ద మార్పు తీసుకొచ్చిందే చెబితే చాలా టైమ్ పడుతుంది. మీరు టైం లేదని అంటున్నారు కాబట్టి వదిలేస్తాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గురుకులాలు ఎందుకు మస్కాభారుతున్నాయి. దాదాపు 60కి పైగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయి. ఆత్మహత్యలు, విషఆహారం తిని 83 మంది పిల్లలు చనిపోయారు. 1500 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. మరి నిన్నమొన్నటివరకు గురుకులాల గురించి గొప్పగా చెప్పుకున్నాం. గురుకులాల గురించి మన మీద ఒత్తిడి వచ్చింది. లెటర్స్ కావాలని అన్నారు. గురుకులాలకు అంత పోటి ఉండేది. మరి ఎందుకు ఈ విధంగా జరుగుతుందనేది చూడాలి. ఇప్పుడు గురుకులాల వైపు చూడాలంటే వణికిపోతున్నారు. ఎందుకు జరుగుతున్నదనేది చూసుకోవాలి. మొన్ననే మా సోదరీమణి స్కూల్స్‌లోకి పాములు వస్తున్నాయని మాట్లాడింది. ఇంకొక సోదరిమణి మాట్లాడుతూ మా దగ్గర గుడ్లు ఇవ్వడం లేదన్నారు.

1.40 మ. మీరు మాట్లాడితే విమర్శ మేము మాట్లాడితే... మేము మాట్లాడింది అదే వాళ్లు మాట్లాడింది అదే. నేను ఏమంటున్నానంటే ఉంటాయి అక్కడక్కడ ఇలాంటి సమస్యలు రెక్టిఫై చేసుకోమని కోరుతున్నాను. ఏదైనా సమస్య వచ్చి ఆసుపత్రి పాలైతే, లేక విష ఆహారం తింటే ఎవరో వార్డెన్‌ను సస్పెండ్ చేస్తున్నారు తప్ప డెప్త్‌కి వెళ్లి మళ్లీ అలాంటివి జరుగకుండా చూసుకోండి. ప్రతీ స్కూళ్లల్లో అడిషనల్ కలెక్టర్ పోయి చూడాలన్నారు కానీ ఇప్పటివరకు ఎంతమంది అడిషనల్ కలెక్టర్లు పోయి చూశారన్నది రిపోర్టు తెప్పించుకుంటే తప్పకుండా పిల్లలకు ఉపయోగపడుతుంది. స్కూళ్లల్లో ఇలా జరుగుతున్నాయని ఒక ఎంక్వైరీ వేశారు. ఏసిబి వాళ్లు రైడ్ చేశారు. వాళ్లతోపాటు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కూడా వెళ్లారు. వాళ్లు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ఏమి ఇచ్చారనేది కనీసం మీరు చూశారా? చూస్తే ఎటువంటి చర్యలు తీసుకున్నారనేది తెలియజేయాలి. ఇవి మీరు వేసిన కమిటీలే కాబట్టి ఏమి రిపోర్టు వచ్చిందనేది చెప్పాలి. ఎప్పుడైనా ఇలాగైనప్పుడు మేము వెళితే మమ్మల్ని ముందే తీసేస్తున్నారు, అరెస్టు చేస్తున్నారు. ఇటీవల మాగనూర్, నారాయణపేట్‌లో వరుసగా మూడు రోజులు ఫుడ్ పాయిజన్ అయితే అక్కడున్న ఎక్స్ ఎమ్మెల్యేగారు వెళ్లారు. వారిని తీసికెళ్లి అరెస్ట్ చేయడమే కాకుండా అక్కడ 144 సెక్షన్ ఎందుకు పెట్టారు? అంత అవసరమేముంది. రెండవది తాండూర్‌లో ఒక హాస్టల్‌లో పిల్లలకు ఇలా అయిందని మూడురోజులైనా కూడా పేరెంట్స్‌ని రానివ్వడం లేదని స్కూల్‌లోనే పెట్టి వాళ్లకు ట్రీట్‌మెంట్ ఇప్పిస్తారన్నప్పుడు ..

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మేడమ్, కంక్లూడ్ చేయండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అప్పుడు నేను, సత్యవతిగారు అక్కడకు చూడాలని వెళ్లాము. మమ్మల్ని స్కూల్‌వరకు కూడా వెళ్లనివ్వలేదు. మళ్లీ మమల్ని హైదరాబాద్‌సైడ్‌కి పంపించేశారు. కానీ ఆ తర్వాత ఆ అమ్మాయిలను తీసుకొచ్చి నిమ్స్‌లో జాయిన్ చేశారు. ఇటీవల కోవాలక్ష్మీగారి నియోజకవర్గంలో అలాగే విషాదమయిందని చూడడానికి పోతే పోనివ్వలేదు. ఆ అమ్మాయిని నిమ్స్ వరకు తీసుకొని వస్తే లాస్ట్‌కు ఆ అమ్మాయి ప్రాణమే పోయింది.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను ఏమంటున్నానంటే మమ్మల్ని ఆపేదానికన్నా జరుగుతున్న పరిణామాలు ఆపడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. ఇటీవల గురుకులాలలో అడ్మిషన్ల కొరకు పరీక్షలు రాస్తే ..51 వేల సీట్లు ఉంటే సుమారు 80 వేల మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. అదే గత సంవత్సరం ఒక లక్షా ఇరవై వేల మంది అప్లికేషన్లు వచ్చాయి. ఒక్కసారే 40 వేల అప్లికేషన్లు ఎందుకు తగ్గాయి. ఒకసారి పోటీ పడి ఇలా మాకు సీటు కావాలని అడిగే పిల్లలను చూశాము. ఇప్పుడు సీట్లు ఉన్నా కూడా ఎందుకు అప్లికేషన్లు తగ్గాయనేది ఒకసారి చూసుకోవాలని కోరుతున్నాను. ఇందులోనే మిగిలిపోయిన సీట్లు .. ఇది మేము చెబుతున్నది కాదు మంత్రిగారూ.. మిగిలిపోయిన సీట్లు ఒక్కొక్క సీటు రూ.50వేలకు అమ్ముకున్నారు. ప్రభుత్వం ఎంక్వైరీకి వేసిందని పత్రికలో

చూశాను. ఇది నిజమైతే ఇంకా గట్టిగా ఎంక్వైరీ చేయండి. ఇలాంటివి జరగకుండా చూసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే పెద్దగా హెడ్డింగ్ పెట్టి గురుకులంలో ఒక్కొక్క సీటు రూ.50వేలకు అమ్మారని.. దయచేసి అది జరిగి ఉంటే మాత్రం భవిష్యత్తులో జరగకుండా మీరే ఎంక్వైరీ వేశారని ఆ పేపర్‌లో రాశారు. ఆ ఎంక్వైరీ వేసి ఉంటే గట్టిగా యాక్షన్ తీసుకోవాలి. (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- యెన్నం శ్రీనివాస్‌రెడ్డిగారూ..

(కొంత మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

50 నిమిషాలైంది.. హరీష్‌రావుగారూ.. గంటా 15 నిమిషాలు ప్రశాంత్‌రెడ్డిగారు మాట్లాడారు. ఇప్పటికీ 50 నిమిషాలు వారు మాట్లాడారు. మీరు కూడా అర్థం చేసుకోవాలి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉన్నది. మేడమ్ కంక్లూడ్ చేయండి.

(కొంత మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, నేను షార్ట్‌గానే చెబుతాను. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ అంటున్నారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ ఒక్కొక్కటి రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి కడతామంటున్నారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్‌కి రూ. 2900 కోట్లు మాత్రమే బడ్జెట్ పెట్టారు. 56 స్కూళ్లు కట్టాలంటే ఒక్కొక్కదానికి రూ. 200 కోట్లు అంటే రూ. 11 వేల కోట్లు కావాలి. మీరు కేవలం రూ. 2900 కోట్లు పెట్టారు. ఇది ఎప్పుడు పూర్తి చేస్తారనేది దయచేసి బేరీజు వేసుకోండి. అందులో అన్నీ పెడుతున్నామని అంటున్నారు. అలాంటి స్పెషలైజేషన్ మోడల్ స్కూళ్లల్లో, గురుకులాల్లో, జూనియర్ కాలేజీలలో కూడా ఉన్నాయి. దాన్ని చూడమని కోరుతున్నాను. వీటితోపాటు రెసిడెన్షియల్ స్కూల్స్ అని మీరు అంటున్నారో ఇందులో స్టూడెంట్స్‌కి గురుకులాలలో ఉన్న వాళ్లను అందులో షిఫ్ట్ చేస్తారా? గవర్నమెంట్ స్కూల్‌లో ఉన్న వాళ్లను అందులో షిఫ్ట్ చేస్తారా లేదా కొత్తగా రిక్రూట్ చేసుకుంటారా అనేది ఒక క్లారిటీ ఇవ్వాలి. ఎందుకంటే గురుకులాలలో ఉన్న వాళ్లను అక్కడ షిఫ్ట్ చేస్తే ఒక రకంగా ఆలోచిస్తాము, లేదా కొత్తగా మూడు లక్షల మంది పిల్లలను ఈ స్కూల్‌కి తీసుకొస్తామనుకుంటే దానికి సంబంధించిన ఎక్సర్‌సైజ్‌ను అంతా చేయాల్సి ఉంటుందని అది క్లారిటీ ఇవ్వాలి.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో.. మొన్న కూడా దీని గురించి చర్చ జరిగింది.. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌ని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. అదే విధంగా రూ.25లక్షలు పెంచుతామన్నారు. దానిని కూడా చేయాలని కోరుతున్నాను. గురుకులాలకు సంబంధించి మరొక ముఖ్యమైన విషయం. ఎస్సీ గురుకులాలలో అమ్మాయిలకు 50 శాతం పెంచాము. కానీ మధ్య సంఖ్య లేదని 5డిగ్రీ కాలేజీలను క్లోజ్ చేశారు. అంటే ఉన్న పిల్లలను కూడా వేరే చోటకి షిఫ్ట్ చేశారు. భవిష్యత్తులో ఇంకా కొన్నింటిని చేయడానికి ట్రై చేస్తున్నారు. దయచేసి ఆ నిర్ణయం ఉంటే విరమించుకోమని కోరుతున్నాను. 238 ఎస్సీ జూనియర్ కాలేజీలలో .. గురుకులాలలో నేను చెబుతున్నది. వాటిని కూడా వేరే దగ్గర మెర్జ్ చేయాలని చూస్తున్నారు. దయచేసి అలాంటి ఆలోచన ఉంటే విరమించుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఇంకొక విషయం.గురుకులాలలో Centre of excellence కేంద్రాలు పెట్టాము. ఎందుకంటే ఎమ్‌సెట్, నీట్ కోచింగ్ తీసుకోవడానికి పేదపిల్లలకు ఇబ్బందవుతుందని పెట్టాము. వీటిని కచ్చితంగా ఎంట్రెన్స్ పెట్టి అందులో ఉన్న వాళ్లను తీసుకునే వాళ్లము. అందులో ఇప్పటికేదాదాపు వెయ్యి ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. ఎంబిబిఎస్ సీటు వచ్చిన వాళ్లకు 50వేల రూపాయలు ఇచ్చేవాళ్లము. ఇంజనీరింగ్‌లో సీటు వచ్చిన వాళ్లకు ఒక ల్యాప్‌టాప్ ఇచ్చేవాళ్లము. ఇప్పుడు అది మొత్తం తీసివేశారు. దయచేసి దానిని మరొక్కసారి ఆలోచించి పునరుద్ధరించమని కోరుతున్నాను.

యూనివర్సిటీలకు సంబంధించి ఒక అయిదు నిమిషాలు చెబుతాను. ఎక్కువ టైమ్ తీసుకోను.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

గురుకులాలలో పిల్లలు సాధించిన ప్రగతి ..

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- మేడమ్ మీరు అన్నట్లుగా దయచేసి 5నిమిషాలలో ముగించండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, అలాగే పూర్తి చేస్తాను. ఇంకా చాలా అంశాలు ఉన్నాయి. వాటిని పక్కన పెట్టేస్తున్నాను. నేను ఒక్క విమర్శ కూడా చేయలేదు. యూనివర్సిటీలకు సంబంధించి ఒక మాట అన్నారు. అప్పుడు కూడా మహనీయుల పేర్లు పెట్టుకున్నాము. అగ్రికల్చర్ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరు, వెటర్నరీ యూనివర్సిటీకి పి.వి.నరసింహరావుగారి పేరు, హార్టీకల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరు, మెడికల్ యూనివర్సిటీకి కాళోజీ గారిపేరు పెట్టుకోవడం జరిగింది. ఇప్పుడే వీసీలను అపాయింట్ చేస్తున్నారనే లెవల్‌లో మాట్లాడారు. అప్పట్లో మేము కూడా రెండుసార్లు వీసీలను వేశాము. 30 మంది వీసీలను అపాయింట్ చేసుకున్నాము. ఇందులో గత ప్రభుత్వంలో దళితులను ఎక్కడ కూడా వీసీలుగా నియమించలేదని చెప్పారు. ప్రొఫెసర్ సామయ్యగారిని తెలంగాణ యూనివర్సిటీ వీసీగా ఒక దళితుడిని నియమించుకున్నాము. ప్రొఫెసర్ మల్లేశం గారిని శాతవాహన యూనివర్సిటీకి, రాథోడ్‌గారిని పాలమూరు యూనివర్సిటీకి, విజ్జులత గారిని మహిళాయూనివర్సిటీకి, ప్రొఫెసర్ లింబాద్రిగారిని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌కి ఛైర్మన్‌గా, మల్లేశం గారిని హయ్యర్‌ఎడ్యుకేషన్ కౌన్సిల్‌కి వైస్ ఛైర్మన్‌గా ఇలా చాలా మందిని నియమించుకున్నాము. యూనివర్సిటీలలో వీసీలను అపాయింట్ చేస్తున్నప్పుడు 12 యూనివర్సిటీలకు సంబంధించి ఒకే సారి ఈ ప్రభుత్వం సెర్చ్ కమిటీని వేసింది. 11 యూనివర్సిటీలకు అనౌన్స్ చేసి ఒక జెయన్‌టియుకి ఎందుకు ఆపారు? మూడు నెలల వరకు పెండింగ్ పెట్టి, సెర్చ్ కమిటీ ఇచ్చిన పేర్లు కాకుండా మళ్లీ కొత్త పేర్లు చేర్చి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఇదేనా పారదర్శకత అంటే అని ఒకసారి చెప్పాలి. ఎందుకంటే వారు పదేపదే పారదర్శకంగా చేశామంటున్నారు. ఇప్పటివరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను అపాయింట్ చేయలేదు. ఇది త్వరగా చేయాలని కోరుతున్నాను.

పాలిటెక్నిక్ కాలేజీలను ఇంజనీరింగ్ కాలేజీలను చేస్తామన్నారు. చాలా సంతోషం, మేము కూడా స్వాగతిస్తున్నాము. కానీ కొడంగల్‌లో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీ ఒక్కటి ఇంజనీరింగ్ కాలేజీ అయింది. మా దగ్గర కూడా ఒక పాలిటెక్నిక్ కాలేజీ ఉన్నది. అది కూడా మహిళలది, మైనారిటీలది.. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాలిటెక్నిక్ కాలేజీలను ఇంజనీరింగ్ కాలేజీలు చేయాలని కోరుతున్నాను. సోదరులు గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ యూనివర్సిటీలలో రిక్రూట్‌మెంట్ చేయలేదు అన్నారు. వీసీలందరిని పిలిచి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్‌ను ఏర్పాటు చేశాము. ఆరోజు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు పాస్ చేసిన తర్వాత గవర్నరి గారి దగ్గరకు వెళ్లింది. రెండు బిల్లులు కూడా వెళ్లాయి. ప్రైవేటు యూనివర్సిటీ బిల్లు ఒకటి, రెండు కామన్ రెక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు. ఈ ప్రభుత్వం రాగానే గవర్నరు గారి దగ్గరకు వెళ్లి ప్రైవేటు యూనివర్సిటీ ఉన్న ఫైలు క్లియర్ చేయించారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకి సంబంధించి ఎందుకు చేయించలేదు? కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు కూడా అక్కడే ఉంది కదా.. ఆ ఫైల్ అక్కడే గవర్నరుగారి దగ్గర ఉంది.

(కొంత మంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అది అక్కడ ఉంది కాబట్టే అది కూడా త్వరగా క్లియర్ చేసి , అపాయింట్ చేయాలని కోరుతున్నాను. బషీర్‌బాగ్ సుబేదార్ కాలేజీలకు సంబంధించిన బార్ కౌన్సిల్ అనుమతిని ఫస్ట్ టైమ్ ఆపేశారు.

1.50 మ. అధ్యక్షా, యూనివర్సిటీలకు అసలు బడ్జెట్ ఏమీ ఇవ్వలేదనే విధంగా వారు మాట్లాడుతున్నారు. మా హయాంలో యూనివర్సిటీలన్నింటికీ కలిపి రూ.867కోట్లు ఇచ్చాం(మైక్ కట్ అయింది).

శ్రీ టి. హరీష్ రావు (మైక్ లేకుండా):- సార్, సార్ మైక్.....

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్ రావు గారు, మీరు ఇలా బుల్డోజ్ చేయడం కరెక్ట్ కాదు. మీ టైమ్ చూడండి. మేడమ్ 57 నిమిషాలు మాట్లాడారు. మేడమ్ అడిగిన ఐదు నిమిషాలు కూడా ఇచ్చాను. మేడమ్ ఒక్క నిమిషంలో ముగించాలి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, యూనివర్సిటీలకు సంబంధించిన వి.సి.ల నియామకంలో కేంద్ర ప్రభుతం, రాష్ట్ర ప్రభుత్వ పాత్రను గవర్నర్‌కు అప్పగించే

ప్రయత్నం చేస్తుంది. ఆ నిర్ణయం వచ్చినప్పటికీ, మేము వెళ్లి చెప్పేంతవరకు గానీ ప్రభుత్వంలో చలనం లేదు. మేము, కెటిఆర్ గారి ఆధ్వర్యంలో వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అలర్ట్ అయి, గవర్నర్ల పాత్ర ఏదైతే ఉందో, కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వాకిటి శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ సోదరీమణి మక్తల్ నియోజకవర్గంలో జరిగిన సంఘటన గురించి మాట్లాడారు కాబట్టి, ఒక్క నిమిషం అధ్యక్షా. అధ్యక్షా, సంఘటన జరిగిన రోజు నేను అదే మండలంలో ఉన్నాను. సంఘటన విషయం తెలియగానే హుటాహుటిన రెండు నిమిషాల్లో అక్కడికి చేరుకొని మా వాహనాల్లోనే పిల్లలను తీసుకువెళ్లి ఆసుపత్రిలో చూపించిన మాట వాస్తవం. వారికి ట్రీట్‌మెంట్ చేపించి ఆరోజు రాత్రి పన్నెండు, ఒకటి గంటల వరకు అదే స్కూల్లో ఉన్నాము. పిల్లలని పంపించిన తరువాత నేను, ప్రధానోపాధ్యాయుడు, ఎం.ఈ.ఓ. అందరం కలిసి సమస్య ఎలా జరిగిందని రెవ్యూ చేయడం జరిగింది. తరువాత అందరం కలిసి అక్కడే భోజనం చేశాం. మరుసటి రోజు పొద్దుగాల రాజకీయం కోసం. అధ్యక్షా, ఎంత తప్పు మాట ఇది. మరుసటి రోజు పొద్దుగాల అక్కడికి పోయి, వంట రూంలో కూర్చోని అన్నం అండిపించి, అండిపించాక పిల్లలు తినేటప్పుడు వారు కూడా తినాలి కదా అధ్యక్షా. ఇక్కడ తినకుండా, పిల్లలకు వడ్డించినట్లు గరిట పట్టుకొని ఫొటోలు దిగి, పక్కపొంటి ఉన్న బిఆర్ఎస్ నాయకుడి ఇంట్లో భోజనం తిని మళ్లీ వచ్చి అక్కడ ఫొటోలు దిగారు. ఇదా అధ్యక్షా, చేయాల్సింది. అధ్యక్షా, మక్తల్ మండలంలోని అదే స్కూల్లో పెద్ద ప్రోగ్రాం పెట్టి, టెన్త్‌క్లాస్ పిల్లలకు మహబూబ్‌నగర్ జిల్లాలోని ముగ్గురం ఎమ్మెల్యేలం కలిసి పిల్లలకు మేము ఏం చేయగలుగుతామని చెప్పి జేబుల్లోంచి డబ్బు పెట్టి పిల్లల దగ్గర కూర్చోని, అక్కడనే తిని, అక్కడనే పడుకున్నాం.

అధ్యక్షా, ఈ 14 నెలల్లో నేను దాదాపు 78 స్కూళ్లల్లో భోజనం చేశాను. దాదాపు 6 గురుకులాల్లో పడుకున్నాను. స్కూళ్లల్లో మధ్యాహ్నం ఎక్కడ, ఏ కార్యక్రమం చేసినా మధ్యాహ్నం పిల్లలతో భోజనం చేస్తాను. ఓన్లీ పేపర్ క్లిప్పింగ్స్ కొరకు ఏర్పాటు చేసి ఎంత పెద్ద రాద్ధాంతం చేశారు అధ్యక్షా. అక్కడ ఏం జరిగిందో చూశారా? ఆ పిల్లలకి ఏమైనా కడుపునొప్పి ఉందా అడిగారా? ఎంత దౌర్భాగ్యం అంటే, మీడియాని చేతిలో పెట్టుకొని. ఆ పిల్లలు, చిన్న చిన్న పిల్లలు అధ్యక్షా. వారితో ఎమ్మెల్యే అయితేనేమి, కలెక్టర్ అయితేనేం, ఎవరైతేనేమి అని అనిపించే విధంగా మాటలు నేర్పించి వీడియోలు గ్రూపులో పెడుతరా అధ్యక్షా? గిదా అధ్యక్ష్యా మనం చేయాల్సింది. వాళ్లు దిగిన ఫొటోలు నమస్తే తెలంగాణ పేపర్‌కు ఇచ్చి, పొద్దుగాల పేపర్ ఇక్కడికి పంపించి, ఈడ కూడా మాట్లాడారు. పిల్లలతోని ఆటేందీ అధ్యక్షా. రాజకీయాలు పిల్లలతోని ఏంటీ? చేతనైతే సహాయం చేయాలి తప్ప, ఈవిధంగా చేయరాదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఇప్పుడు దాదాపు ఇంకా 12 నుండి 16 మందిదాకా మాట్లాడాలి. స్పీకర్ గారు కూడా నాకు చెప్పి పోయారు. దయచేసి మీరు కూడా సహకరించాలని కోరుతున్నాను. అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది. అప్పటికప్పుడు instantగా మాట్లాడాలంటే కడుమోళ్లు డిస్టర్బ్ అవుతుంటారు. ఏదైనా మాట్లాడాలని అనుకుంటే మీరు వ్రాసి పెట్టుకోండి, మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. కానీ, instantగా మాట్లాడాలంటే కష్టం అవుతుంది.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, గౌరవనీయులు సబితా గారు విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. వారి గడచిన ఐదు సంవత్సరాల కాలంలో గానీ, మొదటి ఐదు సంవత్సరాల్లో గానీ ఎప్పుడు కూడా పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ పెట్టాలనే ఆలోచన వారికి రాలేదు. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్ ఎప్పుడు మొదలు పెట్టారంటే, అక్టోబరు 6వ తారీఖు నాడు మొదలు పెట్టారు. అక్టోబరు 9వ తారీఖు నాడు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చింది. కేవలం ఎన్నికల కోసం పెట్టినటువంటిది ఈ స్కీం. నిజంగానే విద్యార్థుల మీద ప్రేమ ఉంటే పదేండ్లల్లో కనీసం ఐదు సంవత్సరాల ముందు కూడా పెట్టలేదు. కాబట్టి, విద్యార్థులకు పెట్టేటువంటి అల్పాహారాన్ని కూడా ఎన్నికల్లో ఏ రకంగా ఉపయోగించుకోవాలనే ఆలోచన తప్ప, మరొకటి కాదు. అది కూడా కొన్ని స్కూళ్లల్లోనే ప్రారంభించడం జరిగింది.

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కి మూడు రోజుల ముందు ప్రారంభించడం జరిగింది. దానికి సంబంధించిన మూడున్నర కోట్లు పెండింగ్‌లో ఉంటే కూడా మన ప్రభుత్వం వచ్చినాకనే క్లియర్ చేయడం జరిగింది. ఎంతసేపు టిఆర్ఎస్ వాళ్లకు బాగా అలవాటు. ఆత్మస్తుతి పరనింద. మేము చాలా గొప్పగా చేసినం, చాలా గొప్పగా చేసినం అని. పదేండ్లు వాళ్లు ఏమి చేశారో విద్యార్థులకు తెలుసు, తల్లితండ్రులకు తెలుసు, ఉపాధ్యాయులకు తెలుసు. ఎక్కడికో ఎందుకు అధ్యక్షా, వారు విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు శేర్‌లింగంపల్లిలోని గొలిదొడ్డి అనుకుంటా, అక్కడి పాఠశాలకు కెసిఆర్ గారి మనవడు హిమాన్షును మీరు తోలుకొనిపోతే ఆయన ముక్కుమూసుకొని ఏమన్నాడో మీరు అది గుర్తుపెట్టుకోండి. అది సరిపోతుంది.

ఈరోజు గురుకులాలను వెరిఫై చేసి చెబుతున్నారు. కానీ, దానికి పునాది వేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్కూళ్ళను పెంచారు తప్ప, మౌలిక వసతులు కల్పించలేదు, అకామడేషన్ ఇవ్వలేదు. అద్దె భవనాల్లో పెట్టడం వల్ల ప్రతి నెల మూడు లక్షల రూపాయలు ఇప్పటికీ కూడా చెల్లిస్తున్నటువంటి పరిస్థితి. వీటన్నింటినీ పరిష్కరించడం కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కూడా తీసుకువస్తుంటే, పదే పదే అంటున్నారు. మీరు పదేండ్లు చేయలేదు. మేము పది, పన్నెండు నెలల్లో సర్దుకొని ఆర్థిక ఇబ్బందులతో ఒక్కొక్కటి చేస్తున్నాము. వారి పదేండ్లల్లో, బంగారు తెలంగాణలో పిల్లల భవిష్యత్తును బంగారంగా ఎందుకు మార్చలేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఒక గంట క్రితం టి.వి.లు ఆన్ చేసుకొని శాసనసభలో ఏం జరుగుతుందనేది సబితా ఇంద్రారెడ్డి గారు చెప్పింది ప్రజలు వింటే. వావ్... తెలంగాణలో విద్యా వ్యవస్థ ఎంత అద్భుతంగా జరిగిపోతోంది, పూర్తిగా బ్రహ్మాండంగా ఉందని చెప్పి అనుకునే ప్రమాదం ఉంది. మా మిత్రులు విద్యార్థి నాయకులు సత్యం గారు ప్రొద్దున ఒకటి చెప్పారు. Actual Status of Education Report అని ఒక రిపోర్ట్ ఉంటుంది. ప్రతి సంవత్సరం దానిని పబ్లిష్ చేస్తారు. అలాంటిది జనవరి 2025లో ఒక రిపోర్ట్ వచ్చింది. అందులో ఏమి వచ్చిందనేది చెబితే ప్రతిపక్షనాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. 8వ తరగతి చదువుతున్న 53శాతం పిల్లలకు రెండవ తరగతి పుస్తకాన్ని చదవడానికి రావడం లేదని ఆ రిపోర్టులో ఉంది. అంతకన్నా తార్కాణం ఏమి కావాలి అధ్యక్షా. పది సంవత్సరాల వారి పాలనలో ఇంత దారుణంగా విద్యా వ్యవస్థ తయారవుతుంటే, ఇంకా మేము చాలా చేశామని చెప్పడమనేది చాలా ధారుణం. ఏమి చేయలేదు కాబట్టే, మా ప్రభుత్వం వచ్చినాక ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నాము.

అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, మన మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారు Prasanta Chandra Mahalanobis అనే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తను పిలిపించి మన భారతదేశానికి ఏమి కావాలి ఒక structured policy ఇవ్వమంటే ఆయన అందరితో సంప్రదించి Five Year Planని తీసుకురావడం జరిగింది.

2.00 మ. పంచవర్ష ప్రణాళికను తీసుకొస్తూ, ఒక్కొక్క పంచవర్ష ప్రణాళికలో ఒక్కొక్క అంశానికి ప్రాధాన్యతినివ్వాలని, మొదటి పంచవర్ష ప్రణాళికలో విద్యకు అధికమైన ప్రాధాన్యతనిచ్చి ఆరోజు భారతదేశానికి ఒక దిక్సూచిలాగా, ఒక రహదారిని, ఒక విజన్‌ను ఏర్పాటు చేసిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అధ్యక్షా. అందులో భాగంగానే ఐ.ఐ.టి.లు, ఐ.ఐ.ఎం.లు వచ్చాయి. చాలా ఇన్‌స్టిట్యూషన్స్, ప్రపంచవ్యాప్తంగా పేరుగొన్న ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ కూడా, ఆరోజు మా కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో ఒక విజన్ డాక్యుమెంట్ ద్వారా, ఒక విజన్‌తో ఈరోజు భారతదేశంలో విద్యావ్యవస్థను మంచి మార్గంలో ప్రయాణం చేసేటట్టుగా చేసిన ఘనత మాది అధ్యక్షా.

మరి తెలంగాణ రాష్ట్రం వస్తే, అంతకంటే గొప్పగా సాగుతది విద్య, మన పిల్లలకు బ్రహ్మాండమైనటువంటి విద్యను అందించొచ్చు అని అనుకున్నాం. కానీ, జరిగిందేంది? అధ్యక్షా. ఈరోజు మా నియోజకవర్గంలో విద్యకు అనుగుణంగా అనేక స్కూళ్ళలో తిరిగిన నేను....ఒక చిన్న డేటా ఇస్తాను. రాష్ట్రం గురించి మాట్లాడుతలేను, ప్రత్యక్షంగా నేను చూసిన విషయాన్ని మీకు చెప్తాను. అది ఎట్లా అంటే..., వాళ్ళు కొన్ని వేలకోట్లతో

ఎన్నో చేసినమని చెప్తున్నారు. ఒక చిన్న స్టాటిస్టిక్స్ మీకు చెప్తా. మా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో గవర్నమెంట్ స్కూల్స్... ప్రైమరీ స్కూల్స్ కావచ్చు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ కావచ్చు, హై స్కూల్స్ కావచ్చు, వాటిలో పిల్లలు కూర్చోడానికి డెస్కులు లేవు. కింద కూర్చుంటున్నారు. సరే, చిన్న పిల్లలు కింద కూర్చుంటే ఇబ్బంది లేదుగానీ, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులు చదివే ఆడపిల్లలు ఆ వయస్సులో కింద కూర్చుంటే, వాళ్ళుపడే శారీరక బాధగానీ, మానసికహింసగానీ ఎట్లుంటది? ఒక మహిళ, విద్యామంత్రిగా ఉండి, ఐదు సంవత్సరాలు విద్యామంత్రిత్వ శాఖను ఘనంగా చేసినమని ఈరోజు ఇంతసేపూ లెక్చరు ఇచ్చిపోయిన వ్యక్తి, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులు చదివే ఆడపిల్లలకు కింద కూర్చోబెట్టి చదువులు చెప్పిన్రు. మా ఒక్క నియోజకవర్గంలోనే 5700 డెస్కులు అవసరముండె. రూ.22 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వీళ్ళు, నా నియోజకవర్గంలో ఉన్న ఆడపిల్లలకు ఐదువేల డెస్కులు ఇవ్వడానికి వాళ్ళ దగ్గర నిధులు లేవు. ఇంకేమి గొప్పగా చేసిన్రు? విద్యావ్యవస్థని అభివృద్ధి చేసిన్రు? అని ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు నేను చెప్పదలచుకున్నాను.

మేము ఈ ఒక్క సంవత్సరలోనే 600ల డెస్కులు ఇచ్చినం. ఇంకో విషయం అధ్యక్షా, చాలా చేసినమని చెప్పిన్రు కదా! మరి, అన్నీ చేస్తే, మేము వచ్చిన తరువాత అమ్మ ఆదర్శపాఠశాలలో 24 వేల పనులను మేము ప్రారంభం చేసి, పూర్తి చేశాం, ఇంకా చేయాల్సినవున్నాయి. మరి వీళ్ళు పది సంవత్సరాలలో 24 వేల పనులు చేశారా? వాటిలో మరుగు దొడ్లు ఉన్నాయి, వాటర్ కనెక్షన్లు ఉన్నాయి, ఎలక్ట్రిసిటీ పనులు ఉన్నాయి, చిన్నచిన్న రిపేర్లు ఉన్నాయి. మరి ఇవన్నీ కూడా వాళ్ళ దృష్టికి రాలేదు గానీ, వెయ్యి రెసిడెన్షియల్ స్కూళ్ళు కట్టినం, చాలా గొప్పగా కట్టినమని చెప్పిపోయిన్రు, ఒక్కళ్ళు కూడా ఇక్కడ లేరు మళ్ళీ సమాధానమివ్వడానికి. మరి, వెయ్యి ఇరవై మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ పెడితే, 660 స్కూళ్ళకు స్వంత భవనాలు లేవు. అదే మహల్‌నోబిస్ గారు ఆరోజు ఒక మాట చెప్పిన్రు. ఇది వినాలి. ప్రతిపక్ష సభ్యులు ప్రతిసారీ మీరు అది చేయలేదు, ఇది చేయలేదు అని బాధ్యతారహితంగా అంటారు కదా! మేము బాధ్యతతో కూడిన వ్యక్తులం కాబట్టి, ఈరోజు ఒక మాట చెప్తున్నాం. ఒక సోషల్ ఇంపాక్ట్ గానీ, లేదా విద్యకు సంబంధించిన అంశాలకు గానీ, ఒక పాలసీ డెసిషన్ తీసుకున్న తరువాత గ్రౌండింగ్ చేయడానికి మూడు సంవత్సరాలు పడుతుంది. అలాగే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులని ప్లానింగ్ చేసుకొని, గ్రౌండింగ్ చేసుకొని ఆ రిజల్ట్స్ రావడానికి పది సంవత్సరాలు పడుతుంది. మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులని ప్లానింగ్ చేసుకొని, గ్రౌండింగ్ చేయడానికి ఐదు సంవత్సరాలు పడుతుంది. ఇది, ప్రపంచవ్యాప్తంగా ఒక పనిని మనం అనుకొని విజువలైజ్ చేసుకొని, ప్రణాళిక రచించి ఫండ్స్ కేటాయించుకొని గ్రౌండింగ్ చేయడానికి పట్టే సమయమని అంతర్జాతీయంగా ఎకనామిస్ట్‌లు గానీ, మిగతావాళ్ళుగానీ చెప్తున్నది. మరి, పది సంవత్సరాలు వాళ్ళకు దొరికితే, వాళ్ళేమి చేశారు? మా 15 నెలల్లో 3 నెలల సమయం ఎలక్షన్ కోడ్‌కు తీసేస్తే, మిగిలిన 12 నెలల్లో మేము చేసిన పనులను ఒకసారి బేరీజు వేసుకోవాలి కదా! అధ్యక్షా.

వాళ్ళు చేయలేని పనులెన్నింటినో మేము చేస్తూ, మన విద్యారంగానికి, మన విద్యావ్యవస్థకు ఇచ్చే ప్రయత్నం మేము చేశాం. కేవలం విద్య కోసమే విద్య అన్నట్లు గాకుండా, మొత్తం సమాజాన్ని విద్యవైపు మరలించేటట్లుగా మేము వినూత్నమైన పథకాలు తీసుకురాలేదా? ఒక్క ఉదాహరణ చెప్తాను. మేము రాగానే..., మనమందరం కూడా ఇదే అసెంబ్లీ ప్రాంగణంలో పాల్గొన్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు, మిగతా మంత్రులు మేము అసెంబ్లీకి వచ్చిన రెండవ రోజో, మూడవరోజో వెళ్ళి మహిళలకోసం ఫ్రీ బస్సులను ఆరోజు మనందరం ప్రారంభోత్సవం చేసుకున్నాం కదా! అధ్యక్షా. ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా మహిళల విద్యపై దాని అద్భుతమైన ఇంపాక్ట్ కనబడుతోంది. అది వాళ్ళకు కనబడడం లేదు. కానీ, సమాజం అర్థం చేసుకుంటుంది. ఎటువంటి ఇంపాక్ట్ పడుతుందంటే, ఒక ఉదాహరణ చెప్తాను. ఇబ్రహీంపట్నంలో, మహబూబ్‌నగర్‌లో ఒకేషనల్ ఇంటర్మీడియట్ కాలేజీలున్నాయి. అక్కడ గతంలో 50 శాతం కూడా సీట్లు ఫిల్‌కాలేదు. కానీ, ఈరోజు అమ్మాయిలు 20 కి.మీ., 30 కి.మీ., 40 కి.మీ., ల దూరప్రాంతాల నుంచి ఆ బస్సులలో వస్తూ, ఒకేషనల్ ట్రైనింగ్ కాలేజీలలో ఎం.ఎల్.టి. కోర్సులు,

కంప్యూటర్ కోర్సులు, మిగతా టెక్నికల్ కోర్సులలో జాయిన్ అయ్యి, 50 శాతం ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది. గతంలో 50 మంది ఉండి, 50 సీట్లు ఖాళీగా ఉంటే, ఈరోజు 150 మంది అమ్మాయిలు వచ్చి అక్కడ చదువుకుంటున్నారు. ఇటువంటి ఎన్నో విప్లవాత్మక మార్పులు, ఆలోచనచేసి, ఆచరణలోకి తీసుకొస్తూ ఉన్నాం. ఇక్కడ, ఒక వ్యక్తి ఆలోచన కాదు, సమిష్టి ఆలోచన జరుగుతుంది కాబట్టే, సమాజానికి ఏది అవసరము? ఏది కాదు? ఎక్కడ ఖర్చుపెట్టాలి? ఎక్కడ ఖర్చు పెట్టకూడదు అనే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు పోతున్నాం కాబట్టే, మనకి ఈ రిజల్ట్స్ వస్తున్నాయి.

ఒక చిన్న విషయం. ప్రపంచంలో కొవిడ్ ఎప్పుడు వచ్చింది? 2020లో మొదలయ్యింది. ఆ కొవిడ్ దుష్ప్రభావం వలన, ప్రపంచ దేశాలలో ఆర్థిక వ్యవస్థలన్నీ కూడా కుప్పకూలిపోయినటువంటి సందర్భం. అమెరికా, చైనా, యుకె లాంటి ఎన్నో దేశాలు, అప్పటిదాకా బలంగా ఉన్న దేశాలు, పారిశ్రామికరంగంలో కావచ్చు, మిగతా రంగాల్లో కావచ్చు.... చాలా ఇబ్బందులకు గురైనాయి. ఒక్క అమెరికానే 36 ట్రిలియన్ డాలర్ల అప్పులు తీసుకొని, ఆ కొవిడ్ పరిణామాల నుంచి బయటపడడానికి, ఆ అప్పులు తీర్చడానికి వాళ్ళ పౌరసత్వాన్ని కూడా ఈరోజు ఐదు మిలియన్ డాలర్లకోసం అమ్ముతున్న చరిత్రను మనమీరోజు చూస్తున్నాం. నేను ఇది ఎందుకు చెప్పదలచుకున్నానంటే, ఒక విపత్కర పరిస్థితి ఉన్నప్పుడు, ప్రభుత్వాలు పారదర్శకతతోటి, మేథస్సుగల ముఖ్యమంత్రి ఇక్కడ ఉంటే, సమాజం గురించి అవగాహన గల ముఖ్యమంత్రి ఇక్కడ ఉంటే, రానున్న కాలం భయానకంగా ఉంటుంది కాబట్టి, మనం ఖర్చుపెట్టే ప్రతి పైసాకూడా సమాజానికి ఉపయోగపడాలి అనేటువంటి ఇంగిత జ్ఞానంతో వాళ్ళు ఆరోజు ఆలోచన చేశారా? మన గత ముఖ్యమంత్రిగారు, మన గత పాలకులు? లక్షకోట్ల రూపాయలు పనికిరాని నిరర్థక కాళేశ్వరం ప్రాజెక్టులో ముంచి, ఈరోజు 65 వేల కోట్ల రూపాయలు సాలీనా అప్పు కట్టేటట్లు చేసిన దుర్మార్గపు పరిపాలన వల్లనే కదా, ఈరోజు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం నెలకు రూ.500/- లు కూడా మేము ఖర్చు పెట్టలేని దౌర్భాగ్యమైన పరిస్థితికి తీసుకొచ్చింది ఎవరు? వాళ్ళు కాదా? మేమున్నమా పది సంవత్సరాలనుంచి అధికారంలో...? వాళ్ళున్నారు. గౌరవ మాజీ ఫైనాన్స్ మినిస్టరు గారికి తెలియదా? మన ఆర్థిక పరిస్థితి 2014లో ఎట్లుండె? ఆరోజు 16 వేల కోట్ల మిగులు రాష్ట్రంగా వాళ్ళ చేతికిస్తే, పది సంవత్సరాల తరువాత వారు చేసిన నిర్వాకం వల్ల, మా చేతికి ఖర్చుపెట్టడానికి ఏమిచ్చారు? అయినా సరే, ఏ రూపాయి ఖర్చు పెడితే సమాజానికి ఉపయోగపడుతుందో, ఏ సంక్షేమ పథకానికి మొదటి ప్రయారిటీ ఇవ్వాలో, లెక్కమేసి మరీ, సలహాలు తీసుకొని, అదే గ్రౌండింగ్ చేసినం తప్ప, వాళ్ళలాగా ఏది తోస్తే అది తెల్లారి అనౌన్స్ చేయలేదు అధ్యక్షా, మా ప్రభుత్వం.

అందుకే ఈరోజు సోషల్ ఇంపాక్ట్ కావచ్చు, ఎడ్యుకేషన్ కావచ్చు, ఖచ్చితమైన సరైన మార్గంలో ప్రయాణం చేస్తోంది. ఇక్కడ ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతోంది. ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు పెరుగుతోంది? వాళ్ళు చెప్పిన లెక్కలలో గత పది సంవత్సరాల నెగటివ్ ఇంపాక్ట్ గత సంవత్సరం కనపడి ఉండొచ్చు. కానీ, ఎట్లయితే, మహల్‌నోబిస్‌గారు చెప్పినో ఐదు సంవత్సరాల కాలం ఖచ్చితంగా పడుతుంది మన విద్యావ్యవస్థను నెక్స్ట్ స్టేజ్‌కి తీసుకురావడానికి. ఆ ఇంపాక్ట్ ఇప్పుడు మనకు కనబడుతూ ఉంది. చాలా గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, పాఠశాలల్లో టీచర్లు లేక చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఉన్నది.

ఈరోజు గ్రామగ్రామాన మా ఎమ్మెల్యేలం మా స్కూళ్ళలోకిపోయి ఏమి చెప్తున్నాం? అయ్యా, గతంలో పంతుళ్ళు లేక మీరు డ్రాపౌట్ అవుతున్నారు. ఇప్పుడు మేము 11 వేలమంది టీచర్లను రిక్రూట్ చేసుకున్నాము. ప్రతి స్కూలుకు కూడా టీచరు వస్తున్నాడా అని అడిగితే, వస్తున్నడని అన్నారు. కానీ, ఒక్కోసారి మిడిల్ ఆఫ్ ద ఇయర్‌లో జాయినింగ్స్ ఉండవు. ఎందుకు తగ్గినయి? ఎందుకు తగ్గినయటున్నారు. నెక్స్ట్ అకెడమిక్ ఇయర్‌లో ఖచ్చితంగా...., సమాజంలో కాన్ఫిడెన్స్ వచ్చింది. బడులు సక్రమంగా నడుస్తాయి, బడులలో మౌలిక వసతుల కల్పన జరిగింది, టాయ్‌లెట్స్, బెంచెస్, బోర్డులు, టీచర్లు, కాంపౌండ్‌వాల్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్ కావచ్చు... ఇవన్నీ కూడా ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా కూడా పనులను పూర్తి చేసినందుకు, వచ్చే ఎకడమిక్ ఇయర్‌లో బడులలో బ్రహ్మాండంగా పిల్లల చేరిక జరుగుతుంది. ఎప్పుడూ కూడా మనం మూలాల్లోకి వెళ్ళాలి. పరిపక్వత కలిగిన రాజకీయ

నాయకులెప్పుడూ కూడా చిన్నచిన్న విషయాలను పట్టుకుని అసెంబ్లీలో ప్రస్తావించకూడదు. విధాన నిర్ణయాల గురించి మాట్లాడాలి. పాలసీ గురించి మాట్లాడాలి. మీరేమి చేసిన్రు? ఆ పాలసీలో లోటుపాట్లు ఏమున్నాయో చర్చ జరగాలి. శాసనసభ్యులుగా అదే మన బాధ్యత.

2.10 మ. అంతేగానీ, ఒక పిల్లవాడికి అస్వస్థత అయ్యింది, ఒకదాంట్లో ఫుడ్‌పాయిజనింగ్ అయ్యింది... ఇవన్నీ కూడా మనం గతంలో చర్చ చేసుకున్నాం. ఈ సంవత్సరం మా హయాములో ఎన్ని జరిగినయో, అంతకు పదిరెట్లు వాళ్ళ హయాములో ఫుడ్‌పాయిజనింగ్ జరిగిన విషయం వాళ్ళకూ తెలుసు, గతంలో ఇదే అసెంబ్లీ వేదికగా మేము ఆధారలతోసహా సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్లలలో ఎన్ని ఫుడ్‌పాయిజనింగ్ కేసులు జరిగినయో వివరించి చెప్పినాకూడా మళ్ళీ అదే పాత పాట పాడుతున్నారు. ఈరోజు నేను ప్రతిపక్ష డీఫ్యాక్టో అపోజిషన్‌లీడర్‌గా వ్యవహరిస్తున్న మా చిరకాల మిత్రులు హరీష్‌రావుగారిని కూడా అడగదలచుకున్నాను. గతంలో ఫైనాన్స్ పోర్ట్‌ఫోలియో వారిదగ్గర్నే ఉంది కదా? ఈరోజు ఈ దుస్థితికి కారణం ఎవరు? ఈరోజు ఈ దుస్థితికి కారణం, అర్థంపర్థం లేకుండా అప్పులు తీసుకొచ్చి, మన పిల్లలకు మన సమాజానికి కావలసిన ప్రాజెక్టులైనా స్కూళ్ళమీద, రోడ్లమీదా పెట్టకుండా కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం మీద పెట్టినందుకే ఆ భారాన్ని ఇప్పుడూ మోస్తూ ఉన్నాం, ఇంకో పది సంవత్సరాలు కూడా మోయాల్సి ఉంటుంది. దీనికి పూర్తిగా వారిదే పాపం తప్ప, దీంట్లో మాకేమాత్రం సంబంధం లేదు. ఇంకా మేము ఆ పాపపరిహారం చేస్తూ ఉన్నాం. ఈ సంవత్సరమే కొన్ని వేల కోట్ల రూపాయలు ఇన్‌స్టాల్‌మెంట్లు, వడ్డీలు కట్టి, వాళ్ళ పాపాన్ని మేము మోస్తూ, ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాం. ఇది వాళ్ళు అర్థం చేసుకోవాలి.

అలాగేఇంకొకగొప్ప విషయం జరుగుతోంది. సమాజంలో రెవల్యూషన్లు అన్నీ కూడా సైలెంట్‌గా జరుగుతాయి. అటువంటి ఒక రెవల్యూషనే మన విద్యావ్యవస్థలో మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు, మా మంత్రివర్గం తీసుకున్న మార్పులతో మొదలయ్యింది. ఏంటి? ఆ రెవల్యూషన్ అంటే, ఈరోజు వాళ్ళు ఫ్రీ బస్సు ఫ్రీ బస్సు అని ఎగతాళి చేసిన్రు కదా! మహిళలకు ఫ్రీ బస్సు వలన ఈరోజు తెలంగాణలో 150 కోట్ల ఫ్రీ ట్రిప్స్ అయితే, ఆ డబ్బు ఎక్కడికి పోతుందనుకున్నారు? రూ.5000 కోట్ల డబ్బు మా ఆడపడుచుల దగ్గర జమ అయితే, ఆ డబ్బుని ఎక్కడ ఖర్చుపెడుతున్నారనేది కూడా సర్వే చేస్తున్నాం అధ్యక్షా. ఆ డబ్బును పిల్లల ఎడ్యుకేషన్‌కు, ఇంట్లో సరుకులు కొనడానికి, న్యూట్రిషన్ కొరకు ఖర్చు చేస్తున్నారు. రానున్న ఒకటి రెండు సంవత్సరాలలో మనం లెక్కలు తీస్తే, మాల్‌న్యూట్రిషన్ రేట్ ఎంతగా తగ్గుతుందో చూడండి. సేవింగ్స్ చేసుకుంటున్న డబ్బును మా మహిళలు, ఆడపడుచులు, అక్కలు, చెల్లెళ్ళు పిల్లలకు మంచి ఆహారాన్నివ్వడానికి కూడా ఖర్చు పెడుతున్నారు. ఒక్క చిన్న ఆలోచన ఎంత పెద్ద మార్పుకు శ్రీకారం చుడుతుందో వాళ్ళకు అర్థం కాదు. గత పదేళ్ళలో విద్యావ్యవస్థను మొత్తం భ్రష్టుబట్టించి, మేము చాలా గొప్పగా చేసినం అని చెప్పి, మళ్ళా అధికారపక్షం ఏమి చెప్తుందో కూడా వినకుండా మొత్తం వెళ్ళిపోయిన వ్యక్తులకు విద్యావ్యవస్థ మీద అవగాహన ఉంటదనుకోవడం చాలా భ్రమ.

ఈరోజు అసెంబ్లీలో ఒక గొప్ప సంఘటన జరిగింది. సభలో ఈరోజు దేనిపైన మాట్లాడతారని అడిగితే, మేము ఎడ్యుకేషన్ మీద మాట్లాడతామని మా తోటి శాసనసభ్యులందరూ కూడా శ్రీధర్‌బాబు గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అంటే, ఒక మార్పు ఎంతగా దోహదపడుతుందంటే, మా అధికార పక్షంలో ఉన్నటువంటి ప్రతి శాసనసభ్యుడూ కూడా ఈ విద్యావ్యవస్థను ఇంప్రూవ్ చేయడం మా అందరి లక్ష్యం, మా అందరి బాధ్యత అని భావిస్తున్నారు. వాళ్ళకు గ్రౌండ్ రియాలిటీస్ తెలుసుకాబట్టి, ప్రభుత్వం చేస్తున్న మంచి పథకాలను, విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న మంచి మార్పులను రాష్ట్ర ప్రజలకు చెప్పాలి, అందులో మా భాగస్వామ్యం కూడా ఉన్నదనేటువంటి విషయాన్ని కూడా చెప్పాలి అనే ఉత్సాహంతో ఎడ్యుకేషన్ సబ్జెక్టుని ఎంచుకుంటున్న తీరుని చూస్తే, ఈ ప్రభుత్వం సరైన దారిలో పోతోంది, మా నాయకులు మా శాసనసభ్యులు కూడా సరైన దారిలో నడుస్తున్నారని అనడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదు.

అలాగే, గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మాయిలు కూడా అబ్బాయిలతో పోటీపడి సుదూరప్రాంతాలకు పోయి పెద్ద పెద్ద కోర్సులు చేస్తున్నారు. నేను అడిగినా, ఎడ్యుకేషనల్ ఎక్స్‌పర్ట్స్‌ని, లేదా హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో, అమీర్‌పేటలో, లేదా మిగతా ప్రాంతాలలో ఉన్న టెక్నికల్ కోర్సులకు కోచింగ్ ఇచ్చేవాళ్ళని అడిగితే, అనూహ్యంగా ఈ సంవత్సరం టెక్నికల్ కోర్సులు చేసే అమ్మాయిలు, అబ్బాయిల సంఖ్య పెరిగింది అని చెప్పారు. ఎందుకు పెరిగింది? గతంలో ఇంటినుంచి బయటకెళ్ళాలంటే, కేవలం హైదరాబాద్‌లో ఉండేవాళ్ళే.... ఏ అమీర్‌పేటో, గచ్చిబౌలీయో, కోఠీయో, కాచీగూడకో పోయి ఇటువంటి విద్యాసంస్థలలో కోర్సులు చేసేవారు. కానీ, ఈరోజు వాళ్ళకు ఆలోచన నేర్పించినం. వాళ్ళ సంఖ్యలను మేము పెంచినం. ఆ విద్యార్థినిలు ఈరోజు బస్సులలో ప్రయాణం చేసొచ్చి, ఈ కోర్సులు చేస్తున్నారు. ప్రభుత్వం ఒకపది మందికి కోర్సులను నేర్పియ్యగలిగితే, ప్రైవేటు వ్యవస్థలు కొన్ని వేలమందికి ఇవాళ ఆ కోర్సులను నేర్పిస్తున్నాయి. వెబ్‌డిజైనింగ్ కోర్సులు చేస్తున్నారు. యానిమేషన్ కోర్సులు చేస్తున్నారు. డిజిటల్ మార్కెటింగ్ కోర్సులు చేస్తున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చేస్తున్నారు. ఇవన్నీ కూడా ఎలా సాధ్యమయ్యాయి? వాళ్ళ ఆలోచనలకు రెక్కలెట్లొచ్చినాయి? వాళ్ళ ఆలోచనలకు రెక్కలొచ్చేటట్లుగా ఒక ఆలోచన చేసి, దాన్ని ఆచరణాత్మకంగా అమలు చేసి, విద్యావ్యవస్థ ప్రక్షాళనకు పూనుకుంటున్నాము. ఆ నమ్మకం వాళ్ళకు ఉంది కాబట్టి, ఈరోజు ఇంత మార్పు జరుగుతోంది. దీనికి కారణం మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి, మా మంత్రివర్గం కాదా, అధ్యక్షా. అందుకే విజ్ఞతగల నాయకులు ఏదైనా మాట మాట్లాడేటప్పుడు ఒక రెండు మూడు సంవత్సరాలు ముందుకూ, ఒక రెండు మూడు సంవత్సరాలు వెనక్కీ ఆలోచించాలి. కానీ, దురదృష్టవశాత్తు అటువంటి ఆలోచనాధోరణి మా ప్రతిపక్ష నాయకులకు లేదు. మేము ఎన్ని మంచి పనులు చేసినా, మీరు చేయలేదు, చేయలేదని అంటారు. ఎంత బాధాకరమంటే, మనకున్న సర్‌ప్లస్ రెవిన్యూ తెలుసు, మనం ఎంత ఖర్చుపెట్టుకోగలుగుతామో తెలుసు, వడ్డీలు ఎన్ని కట్టాల్నో కూడా తెలుసు. అయినా కూడా రాజకీయంగా దీన్ని మలచడానికొరకు...., మీరు మ్యానిఫెస్టోలో ఇది పెట్టిన్రు, ఎందుకీయలేదు? అది పెట్టిన్రు, ఎందుకీయలేదు? విద్యార్థులకు మూడువేలన్నారు, పదివేలన్నారు.... అన్నీ తెలిసి కూడా కేవలం రాజకీయ కోణంలో చూసి, ప్రజల్లో చులకనవుతున్నారు. ఎస్, మా కన్‌స్ట్రెయింట్స్ మాకు తెలుసు. మేము మ్యానిఫెస్టోలో పెట్టుకున్నప్పుడు చాలా విషయాల్లో అన్ని సమాజాలకు అనుగుణంగా వాళ్ళ జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి పెట్టుకున్నాం. మరి మా మ్యానిఫెస్టోలో పెట్టుకున్నప్పుడు , మాకు చేయాలనే సంకల్పం ఉన్నప్పుడు నిధులు కూడా ఉండాల్సిన అవసరముంది కదా అధ్యక్షా. మరి ఆ నిధుల కొరత ఉన్నప్పుడు, కట్టాల్సిన అప్పులు ఉన్నప్పుడు సహజంగా ఒకట్రెండు సంవత్సరాల డిలే కూడా జరుగుతుంది. కానీ, మేము ఏమి చేసినం? వాళ్ళ లాగా అనాలోచితంగా నిర్ణయాలు తీసుకోలేదే. ఈరోజు రాష్ట్రంలో రైతాంగం అప్పుల పాలయ్యింది, ఆత్మహత్యలు జరుగుతున్నాయి, కాబట్టి, ఆ ఆత్మహత్యల నివారణకు కావచ్చు, మనం రైతురుణమాఫీ చేయాలని రూ. 20 వేల కోట్లు అటు డైవర్ట్ చేయడం వాస్తవం కాదా అధ్యక్షా. రూ. 20 వేల కోట్లతో 25 లక్షల రైతులను రుణవిముక్తి చేసినం కదా అధ్యక్షా. మరి ఆ డైవర్షన్ వచ్చినందుకే కదా ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే, ప్రయారిటైజ్ చేసుకొని మేము పనిచేస్తున్నాం. మాకు స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఈ ఐదు సంవత్సరాల్లో ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలి? ఏ గ్యారెంటీని ఎప్పుడు అమలు చేయాలి? అని మాకు స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఇంకొక విషయం, ఈరోజు మొత్తం ప్రపంచంలో ఆర్థికమాంద్యం నడుస్తోంది. రియల్ ఎస్టేట్ కుప్పకూలి పోయింది తెలంగాణలో, హైదరాబాద్‌లోనే కాదు. ఎందుకంటే, కొవిడ్ సమయంలో తీసుకున్న అప్పులు అప్పుడు పంచిన విధానం వల్ల అవి రీపేమెంట్‌కు వస్తున్నాయి. డెట్ బర్డెన్ పెరుగుతోంది. యుఎస్ఏ కావచ్చు, చైనా కావచ్చు, యు.కె. కావచ్చు, భారతదేశం కావచ్చు, తెలంగాణ కావచ్చు, ఆ డెట్ బర్డెన్ ఆ రుణం ఇప్పుడు తీర్చాల్సివస్తోంది కాబట్టి, ప్రజల చేతుల్లో ప్రభుత్వం చేతుల్లో మనీ సప్లై తగ్గింది. అందుకు అనుగుణంగానే మన ప్రణాళికలుంటాయి. తప్ప, వాళ్ళనుకున్నట్లుగా వాళ్ళు అసెంబ్లీలో చెప్పినవి తెలంగాణ ప్రజలు ఏదో నమ్ముతారు అంటే, అది చాలా పొరపాటు.

గతంలో వ్యవసాయశాఖామాత్యులు చెప్పడం జరిగింది. మిగతా మంత్రులు కూడా చెప్పడం జరిగింది. వాళ్ళు ఏమి వాగ్దానాలు చేసిన్రో, ఆ వాగ్దానాల అమలుకు ఎన్ని సంవత్సరాలు తీసుకున్నారో మనకు స్పష్టంగా ఆన్ రికార్డు ఉంది. ఈరోజు ప్రతిపక్షనాయకుల తీరు ఎట్లుంది? శాసనసభ్యుడి తీరు ఎట్లుండాలి? పీపుల్ ఫస్ట్ ఉండాలి, పార్టీ నెక్స్ట్ ఉండాలి, సెల్ఫ్ లాస్ట్ ఉండాలి. కానీ వాళ్ళకు, ఆ మాటాలు మార్చి, నా సెల్ఫే ముందు, అధికారం కావాలి, మన అధికారం ఎట్లో పోయింది, మళ్ళా అధికారం తెచ్చుకోవాలె, కాంగ్రెస్ పార్టీని దుర్భాషలాడాలె, తప్పులను నిజాలుగా చేసే ప్రయత్నం చేయాలె... ఇదే కదా! అధ్యక్షా, వాళ్ళు ఈ శాసనసభలో చేస్తున్నది. ఒక నిర్ణయాత్మకమైన సూచనలు చేసిన్రా? మారుతున్న పరిస్థితుల్లో ఏమి చేయాలి? ఎట్లా చేయాలి? అనే ఆలోచన చేస్తున్నారా? ఎంతసేపూ ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి, ప్రజల నుంచి కూడా ఒత్తిడి తీసుకురావాలి, ప్రభుత్వం తప్పటడుగులు వేయించేట్లుగా వాళ్ళని ఉసిగొల్పాలి, దాన్ని మనం క్యాష్ చేసుకోవాలనే దుర్బుద్ధి ఉంది తప్ప, ఈ రాష్ట్ర ఎకానమీ ఎటుపోతోంది? మన పరిస్థితి ఏంది? భవిష్యత్తు సమాజానికి మనం ఏమి చేయవచ్చని పారదర్శకతతో నిజాయితీగా వాళ్ళు ఆలోచన చేసినట్లు ఏరోజూ కూడా కనబడలేదు అధ్యక్షా. ఈరోజు ప్రైమరీ, సెకండరీ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్‌లలో మనం ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకొని ముందుకుపోతున్నాం. స్కూళ్ళను బాగు చేసుకుంటున్నాం. టీచర్లను ఇచ్చినం. ఒక లెక్క ప్రకారం అధ్యక్షా, రెసిడెన్షియల్ స్కూళ్ళు గానీ, కాలేజీలు గానీ మనం ఎంత చేసినా కూడా సమాజంలో మనం 20 శాతం విద్యార్థులకు మాత్రమే మనం అకామడేషన్ ఇవ్వగలుగుతాం.

2.20 మ. అవికూడా ఎందుకు అంటే కొన్ని కుటుంబాలలో పిల్లల తల్లిదండ్రులు కూలి పనికో లేకపోతే ఉద్యోగాలకో పోతే ఇంట్లో ఆ పిల్లల సంరక్షణను చూసే వాళ్లు ఉండరు కాబట్టి లేదా కొంతమంది పిల్లలు మిగతా పిల్లలకంటే ఉత్సాహవంతులుగా ఉంటారు కాబట్టి వాళ్లకోసం మనం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్ళు కాలేజీలు పెట్టాలనే ఒక ఆలోచనతోటి మొదలైంది అధ్యక్షా. దాన్ని ఎంతో గొప్పగా మేము ఏమో చేశామని ఒక మోడల్‌ని అనుసరించే ప్రయత్నం చేసి ఘోరంగా విఫలం అయ్యారు.

కానీ మేము అదే మోడల్‌ని సమాజంలో అందరూ సమసమానంగా ఉండాలి, భేదభావాలు పోవాలని దాన్ని కొద్దిగా మార్పులు చేర్పులు చేసి ఆ 660 స్కూళ్ళకి మౌలిక సదుపాయాలు లేక అద్దె భవనాలలో నడుపుతున్నారు కాబట్టి వాటన్నిటినీ మార్పులు చేసి, దాదాపుగా ప్రతీ నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు అక్కడ కట్టి 150 కోట్ల రూపాయలు కాదు ఇంకా ఎక్కువైనా సరే అమెరికా, యూరప్ లెవల్లో ఆట స్థలాలతో, లైబ్రరీలతో, డిజిటల్ లైబ్రరీ అన్ని రకాల వసతులతోటి మన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు ఒకే ప్రాంగణంలో చదువుకుని మనమంతా ఒకటే భారతీయులం, మనమందరి మధ్య తేడాలు లేవనే సమసమాజాన్ని, ఒక ఈక్వాలిటీతో ఉన్న సమాజాన్ని ఏర్పాటు చేయాలని మేము కలలుకన్నాము. దానిలో భాగంగానే 57 స్కూళ్ళను మొదటి సంవత్సరంలోనే శాంక్షన్ చేసి పనులు మొదలుపెడతావుంటే, ఆ మంచి పని వారికి కనపడట్లేదా అధ్యక్షా? ఎంతసేపూ మేము ఇది చేశాము, అది చేశాము అని చెప్పుడే కానీ మేము చేసిన మంచి పనిని ఒక్కటైనా వాళ్లు ఒప్పుకుంటున్నారా అధ్యక్షా?

హైయ్యర్ ఎడ్యుకేషన్‌కి వస్తే.. ఒక్క రెండు నిమిషాలు అధ్యక్షా. ఒక చిన్న డాటా చెప్పాలి. ఎందుకంటే బట్ట కాల్చి మీద పడేసి వెళ్ళిపోయారు వాళ్ళు. దానికి సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత మామీద ఉంది, మా ప్రభుత్వం మీద ఉంది. ఇంజనీరింగ్ విద్యని చూస్తే ఎంత ఘోరమైన పొరపాట్లు వీళ్ళు చేశారో చెప్తాను. ఉస్మానియా యూనివర్సిటీ వందేళ్ళ క్రితం స్థాపించబడింది. అందులో ఇంజనీరింగ్ సీట్లు 425. జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కాలేజీలో కూడా 420 సీట్లు మాత్రమే. దీని తర్వాత మన రాష్ట్రం మొత్తంలో సుమారుగా 1,40,000 సీట్లు ఉన్నాయి. దీంట్లో ఒక విచిత్రమైన విషయం ఏంటంటే అధ్యక్షా, 1,20,000 ఇంజనీరింగ్ సీట్లు కేవలం హైదారాబాదు, రంగారెడ్డిపరిసర ప్రాంతాలలోనే ఉన్నాయి. మరి ఆదిలాబాద్ పిల్లలు ఇంజనీరింగ్ విద్యకు నోచుకోవద్దా? ఖమ్మం పిల్లలు నోచుకోవద్దా? మహబూబ్‌నగర్ పిల్లలు నోచుకోవద్దా? అంటే ఈ అనామిలీని కూడా గుర్తించలేని దౌర్భాగ్యమైన

పరిస్థితుల్లో వారు పరిపాలన చేశారు. ఎందుకంటే దీనిలో స్పష్టమైన కారణాలు ఉన్నాయి. తరువాత ఆ విషయానికి వస్తాను. మొత్తం 145 రూరల్ ఇంజనీరింగ్ కాలేజీలు 2014 తరువాత మూత పడ్డాయి. దాని గురించి ఎందుకు మాట్లాడరు అధ్యక్షా. కేవలం హైద్రాబాదు చుట్టుముట్టు వున్న పిల్లలకే ఇంజనీరింగ్ విద్య అవసరమా? గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఇంజనీరింగ్ విద్య వద్దా? అందుకే ఈరోజు లెక్కలు వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆదిలాబాద్‌లో ఒక్క ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ లేదు. వరంగల్‌లో 24 కాలేజీలు ఉంటే వీళ్ళ హయాంలో ఏడెనిమిది కాలేజీలే మిగిలినాయి. మిగతావి మూత పడ్డాయి. కరీంనగర్‌లో 18 కాలేజీలు ఉంటే ఏడే నడుస్తున్నాయి, మిగతావి మూతపడ్డాయి. నిజామాబాద్‌లో పది ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే ఇప్పుడు కేవలం మూడే నడుస్తున్నాయి, ఏడు మూతపడ్డాయి. నల్గొండలో 42 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే, ఎనిమిదే నడుస్తున్నాయి, మిగతావి మూతపడ్డాయి. మెదక్‌లో 20 కాలేజీలు ఉంటే ఆరే నడుస్తున్నాయి, మిగతావి మూతపడ్డాయి. ఖమ్మంలో 23 కాలేజీలు ఉంటే, 11 కాలేజీలే నడుస్తున్నాయి, మిగతావి మూతపడ్డాయి, మహబూబ్‌నగర్‌లో 11 కాలేజీలు ఉంటే ఇప్పుడు రెండే నడుస్తున్నాయి, మిగతావి మూతపడ్డాయి. ఎందుకు ఇది జరుగుతావుంది? వాళ్ళ దృష్టికి రాలేదా? ఎనిమిది జిల్లాలలో 46 రూరల్ ఇంజనీరింగ్ కాలేజీలలో కేవలం 16,500 మంది పిల్లలే చదువుతున్నారు. మిగతా 1,20,000 మంది హైద్రాబాదులో చదువుతున్నారు. మరి ఫీజు రీయంబర్సుమెంటు ఎవరికి పోతుంది?

ఈ దారుణాలన్నీ కూడా ప్రపంచానికి తెలియాలి. విద్యావ్యవస్థను ఎట్లా విధ్వంసం చేశారు? దానికి కారణం ఎవరు అనేది తెలియాలి అధ్యక్షా. ఇప్పటిదాకా మనం ప్రైమరీ, సెకండరీ, హైస్కూలు చూశాము. ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలు, సాంకేతిక వ్యవస్థ గురించి కూడా మనం మాట్లాడుకోవాలి అధ్యక్షా. కేవలం మల్లారెడ్డి గ్రూపుకు 18,000 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీకి 3000 సీట్లు, గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీకి 3000 సీట్లు, విబిఐటికి 3000 సీట్లు. మరి ఫీజు రీయంబర్సుమెంటు డబ్బులు ఎవరి ఖాతాలోకి పోతాయి అధ్యక్షా? ఎవరికి ఇవ్వాలి ఫీజు రీయింబర్సుమెంటు? ఫీజు రీయింబర్సుమెంటు గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇస్తే, వాళ్లకు అది ఎంకరేజ్‌మెంట్‌గా ఉండి ఇంకా కాలేజీలు అక్కడ రావడానికి అవకాశం ఉంటుంది. అక్కడ మన పిల్లలు కూడా చదువుకుంటారు.

అన్ని వసతులున్న హైద్రాబాదు, సికింద్రాబాదులో ఉన్న ఇంజనీరింగ్ సీట్లకు కోట్ల రూపాయలు పెద్దవాళ్లకు పోతావున్నాయి. అసలు వాళ్ళు ఎవరు? ఎవరికి సంబంధించిన వాళ్ళు అధ్యక్షా. దీనిమీద కూడా చర్చ పెట్టాలి కదా? దాన్ని కప్పేస్తారు. ఈ విషయాలన్నీ కూడా ప్రజల దృష్టికి రావాలి. ఒకటే ఒక విషయం నేను చెప్పదలచుకున్నాను అధ్యక్షా. ఈరోజు ఒక చిన్న సూచన ఇస్తాను. స్కిల్ యూనివర్సిటీలు మనం పెట్టుకున్నాం. దానికి శంకుస్థాపన కూడా చేశాము. స్పోర్ట్స్ యూనివర్సిటీ మనం అనుకుంటా ఉన్నాం. స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయ సంస్థలతో టైఅప్ కూడా చేసుకుంటున్నాం. ప్రతి జిల్లాలో కూడా హబ్ అండ్ స్పోర్ట్స్ మాదిరిగా వీటన్నిటినీ కూడా మనం రూరల్ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుసంధానం చేసి మనం ఇచ్చే ఫీజురియంబర్సుమెంటుతోపాటూ అదనపు ఇన్సెంటివ్‌లు ఇచ్చి అక్కడ చదివే ప్రతీ గ్రామీణ విద్యార్థికి ఇంజనీరింగ్ విద్యతోపాటూ, డిగ్రీ విద్యతోపాటూ పిజి విద్యతోపాటూ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం మనమే డబ్బులు అక్కడ వాళ్ళకి ఇచ్చి, ఆ కాలేజీ యాజమాన్యంతోటి స్కిల్ డెవలప్‌మెంట్ చేపిస్తే ఖచ్చితంగా నాలుగైదు సంవత్సరాలలోనే లక్షల మందిని మనం తయారు చేయొచ్చు. పది సంవత్సరాలలో వాళ్ళు ఏమి చక్కబెట్టారో మన కళ్ళముందు ఉంది. ఒక్క సిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ తీసుకురాలేదు. సాంకేతిక విద్యలో మా పిల్లలకు స్కిల్స్ ఇవ్వాలనే ఆలోచన రాలేదు. కానీ అలాంటి గొప్ప ఆలోచన మేము ఈరోజు చేస్తున్నాము. దానికనుగుణంగా అడుగులుపడుతున్నాయి.

మీద్వారా తెలంగాణ సమాజానికి మేము తెలియజేసేది ఒక్కటే. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటది. ఏ పథకమైనా అమలు కావాలంటే దానికి ఆచరణ ఉండాలి. గైడ్‌లైన్స్ కావాలి.

ఫండింగ్ రిసోర్సెస్ మొబలైజ్ చేసుకోవాలి. దాని తరువాత అది గ్రౌండింగ్ అవుతది. అదే పనిలో మేము ఉన్నాము అధ్యక్షా. ఇంత క్లిష్టమైన ఆర్థిక సంక్షోభం మన ముందు కనపడుతున్నా, ప్రపంచ దేశాలు మొత్తం కుదేలు అవుతున్నా, ఉన్న రిసోర్సెస్‌తోటి ఒకటొకటిగా ప్రయారటైజ్ చేసుకుని మేము ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని ఈ ఐదు సంవత్సరాల కాలంలో అమలుచేసి తీరుతాము అధ్యక్షా.

Sir, now going to the Junior Colleges, for 55 Government Polytechnic Colleges the sanctioned posts are 1,366, working are 785, percentage of working staff is 57.47% and the vacancy position is 581. Sir, the percentage of vacancies is 42.53%. Sir, there are 404 Government Junior Colleges, sanctioned posts are 6,412, working are 1,241 which is only 19.35% and the vacancies are 80.65%. So now Sir, you may imagine that with 19.35% of faculty available in 404 Government Junior Colleges, how will these colleges function and what will be the results of these Junior Colleges.

Hon'ble Speaker Sir, there are 131 Government Degree Colleges. The sanctioned posts are 4,007, working are 1,350, the percentage works out 33.69% Sir, 66.31% that is 2,657 posts are vacant, 11 Universities with sanctioned posts of 2,831, the working are 962, the percentage is 33.98% are functional or the posts are occupied. Sir, the vacancies are 1,869 which works out 66.02%. Sir, now with so much of vacancies, how are we going to improve the standards? Sir, the Government Colleges face challenges including inadequate infrastructure, Lecturers shortage and declining admission which are impacting students' education. Sir, the attendance in these colleges has become a cause of concern for the officials as on average… This is very important. Sir, nobody is talking about this. Everybody is talking about the infrastructure and the vacancy position but nobody is talking about the attendance of the students. Sir, on average, 40% of the students are found not attending the classes. Sir, we also need to have a study done for the dropouts. Sir, when I talk about the dropouts, I do not have any hesitation in accepting and admitting that this is a very big problem which needs to be attended as I run schools. In my schools, so many children are being provided with free education. Sir, earlier in all my schools, the attendance of the students used to fall in the month of Ramzan. The reason for the same was that the parents and the guardians used to take these small children to work in cloth shops, bandies selling snacks etc. as sales go up to some extent in the month of Ramzan. Sir, I want to come on record and say this Sir. In old city and Muslim dominated areas wherever there is a Government School or a free school, the Labour Department should raid all the shops, whether it is a cloth shop or any shop. We should see that if any shop has hired any child for working, they should book the case and they should close the shop. The people hiring the small children do not give them sufficient money. The children work in the shops while absenting themselves from the school thus spoiling their studies. Sir, the dropouts start in this season. Whenever there is a festival season, the dropout level increases in Government Schools and the attendance comes down. Sir, this needs to be taken care of.

Sir, in a significant decline, the Government Junior Colleges in Telangana have witnessed a drop in admissions from the Academic Year 2024-25. Out of the total 1.7 lakh intake in 423 Government Junior Colleges, only 80,000 students enrolled indicating a drop of close to 5,000 in comparison with the previous Academic Years. Last year 84,967 students enrolled in 1st Year Intermediate stream in the Government Junior Colleges and only 69.953% appeared for the Intermediate Public Examinations reflecting a drop in admission and registration of exams. The decline in admission is attributed to several factors. Sir, as per the data the Government Junior College First Year enrolment was 99,345 in the year 2018-19, 94,589 in the year 2019-20, 94,007 in the year 2020-21, 1,10,000 in the year 2021-22, 90,393 in the year 2022-23, 84,967 in the year 2023-24 and it is 80,000 in the year 2024-25.

4.30 సా. One primary concern in any educational institution is infrastructure. There is shortage of Lecturers in the colleges. As per the information available with the Department of Intermediate Education there are 1,724 posts which are vacant Sir. I would also like to say with regard to the vacant posts in Junior Colleges, we, from our Party's side, demanded for the same after which the vacant posts were filled up. The services of the said Lecturers are required to be regularized which is not being done. I am not able to find that little paper Sir with which I wanted to make that request. I hope that the Government would make a note of this Sir. We have one primary concern…

Going further ahead Sir, the previous BRS Government had notified 1,590 teaching posts in these colleges which are yet to be recruited. This issue has led to the lower quality of education compared to private and corporate junior colleges Sir. The Government Junior College records only 38.21 pass percentage in first year Intermediate Public Examinations (IPEs) in the year 2024 Sir. Why are the results dropping Sir? Results should be good Sir. The results of the first year in Government Junior Colleges is only 38%. Isn't it very sad? Does this not required to be improved? We need to have an accountability. We also need to announce some prizes, some incentives to the colleges which give best of the results Sir. We should felicitate the teachers. We should felicitate the Principal and we should felicitate the students also Sir. This will have an encouragement Sir. Sir, another contributing factor and reason in the decline is non-regularization of Contract Junior Lecturers in Government Junior Colleges also Sir.

Sir, now going ahead on the Degree Colleges, every year in Telangana an average of 3.90 lakh intermediate students pass out. However, only 45% students are opting for degree courses Sir. Why Sir? Out of 3.90 lakh intermediate students passing out, why only 45% are going for Graduation Sir? Where are the others going? Why are they not doing the Graduation studies? Sir, the Graduates' figure is going to drop in Telangana Sir. We need to look into this Sir. In Telangana State there are 1,055 Degree Colleges with the intake capacity of 4.62 lakh seats Sir. Out of 416 rural degree colleges registered, there is only 30% admission Sir. 100 degree colleges registered zero admission in some branches of the subjects Sir. In the last 4 years, degree admissions through DOST have come down from 2,55,132 in the year 2021-22 to 2,12,808 in 2022-23 and 2,05,495 in 2023-24 to 1,96,442 in the current academic year of 2024-25 Sir. Sir, if we have to see this, the admissions in the Government Degree Colleges are gradually decreasing. It is coming down. The Government degree colleges face issues including dilapidated infrastructure, inadequate facilities, financial constraints and potential misuse of autonomous status by some colleges leading to concern about the quality and academic standards Sir. Sir, now I would like to say about the Autonomous Universities. Many private Autonomous Universities have come up. The Universities are offering many good degree courses. Why are the Government Degree Colleges not offering the same degree courses which the Autonomous Universities are offering? Sir, that is why I would say that the Autonomous Universities are extracting money, minting money and collecting the fees to a tune of Rs.25,000/-, Rs.50,000/-, Rs.1.00 lakh, Rs.2.00 lakh as per their will and wishes. Why are we not bringing in this Sir? The reason for the students not opting for degree courses is that after completion of degree also they do not get a job Sir. Why are they not getting a job? Because the degree is not having that weight Sir. Why are we not developing the Skill Education? Why don't we have some programmes with which we can have an exchange programme with the Universities of the United States of America, with the Universities of the United Kingdom, with the Universities of Europe where we can exchange the students and our delegation can go to those Universities, study the courses that have been offered there and the same courses can be offered here in our Government Universities for the students for the degrees to have the weight Sir. This is very important Sir. I know it is a wonderful work. The Skills University has been formed. Yes, with the Skills University, Hon'ble Minister saheb had said that we will be training and providing Skill Education to the students. At the same time, the

degrees need to be re-looked into. Sir, till when we would have the same courses such as B.A. (Political Sciences), B.Com. (Computers) etc.? Sir, we have only these sort of degree courses. Sir, why don't we bring in new courses? Sir, for bringing in new courses, we can send the Vice Chancellors or the Registrars, we can constitute a Committee and we direct them to go and study as to what are the courses which have been offered in Cambridge University, what are the courses which are being offered in Oxford University, we can send them to the USA to see as to what is there in Columbia University. You kindly bring the courses and introduce them here so that our students have the degree equivalent to the degree holder of Oxford University and Cambridge University. This is what is needed Sir but this is not happening Sir. The Government claims the sanctioned allocations have been utilized but the ground reality is that no developmental works have taken place Sir. All colleges lack washrooms and there are no fans in the classrooms. Some colleges have computer labs without computers Sir. Most degree colleges in the city are struggling with poor facilities Sir. Out of 860 Degree & PG Colleges in the State, about 800 colleges are affiliated with various State Universities and the remaining are Autonomous Colleges Sir. About 7 lakh students are studying in these colleges Sir. The outstanding dues of fees reimbursement and Post Metric Scholarships to colleges amount to several crores with some institutions waiting for payment for previous academic year Sir. The delay also particularly affects smaller colleges in rural areas Sir. Sir, I would also like to once again remind you that I had also spoken about the Engineering courses. Kakatiya University is there, JNTU is there and Osmania University is there. I had raised a question. I am very thankful to the Hon'ble Minister, Damodar Rajanarsimha saheb for calling for a meeting. Sir, with regard to the grading system for the marks and for giving promotion, every University has a different rule. Sir, why don't we have one similar rule for Kakatiya University, Osmania University and JNTU? Sir, every University which is offering Engineering Courses, have different rules and have different promotional rules for backlogs, marks, scoring etc. Sir, when we would be having a meeting, I hope that all this would be one for all the Universities. Sir, JNTU is also offering the same degree, Osmania University is also offering the same degree and Kakatiya University is also offering the same degree, but the problem is that the syllabus is different, the curriculum is different and the study hours for a particular subject is different in all the Universities. Why can't all the Vice Chancellors of these Universities sit together and have the same curriculum, the same procedure, the same marks and the same promotional rule. Sir, if you fail in Osmania University, per subject the fine that is required to be given is also more. So, all these rules need to be checked. I thank the Hon'ble Minister saheb for calling for a meeting. We had a meeting and had a discussion Sir, but nothing transpired in that meeting.

Also Sir, when I talk about the Universities, there are around 1,445 Contract Teachers in 12 Universities who have been discharging duties tirelessly since more than 20 years with utmost sincerity and integrity. Around 53 University Contract Lecturers have retired Sir. Sir, through you I just want to request you to consider the regularization of their services along with the implementation of Assistant Professors, to implement UGC pay scale for Assistant Professors Basic+DA+HRA+3% annual increment along with the job security. And also Sir, we have been requesting for a new Junior College for Girls. Sir, the file is being pending. Sir, if assurance is given in this House, at least the work should be done. We have been saying for a long time that a Junior College is required at First Lancer.

4.40 సా. Sir, in my Constituency I have requested for many things. There is an Educational Campus where there is Junior College, Degree College, Vocational College, Skill Development Centre, Centre for Physically and Mentally Challenged, Special Children School, Minorities Residential School and College and Minorities Residential Hostel. Apart from that, one big Library is also coming up there in that Campus. Sir, kindly complete that Campus. At Bahdurpura, there is no Junior College and Degree College. We have been requesting for the same to be allotted in the ITI. With regard to a new Junior College for Girls in First Lancer, the file is pending

in the Department. JNTU has to upgrade the Engineering College. It was also promised to establish a College in Karwan and Charminar Assembly Constituencies including a Degree College at Chanchalguda in Malakpet Assembly Constituency. We would like to request the Government to do these works. Sir, on paper they had given a Degree College. Hon'ble Speaker Sir, I want to bring to your kind notice that when I demanded a Degree College in my Constituency two years back, they gave a Degree College on paper and instructed to start a Degree College with the Principal. Sir, admissions were done in B.A., B.Com. and B.Sc. courses while there was not a single faculty there except the Principal. Enrolment of the students was done but there are no Teachers there. Sir, for 2½ years, I paid the amount from my pocket for the Degree College. Sir, the building there was in a dilapidated condition. I spent Rs.25 lakhs on that building for a Degree College. At Golconda also I had given Rs.25 lakhs. Karwan MLA is also here. I gave Rs.25 lakhs from my pocket for the Junior College. We are doing whatever best we can, but to improve the conditions, we want the support from the Government as well. Sir, I would like to say that everything is being shifted from our Old City. There are no playgrounds for the children to play and there are no schools and colleges to study. We hope that playgrounds, schools and colleges with all the facilities will be provided for the Old City, which is regarded as the Original City and Real Hyderabad. We hope that you will develop the Old City on par with the New City. I thank you very much for giving me the opportunity and whatever issues we have raised, I hope that Government will not only take a serious note of the same but will resolve the issues. I hope that the system of education will be made stronger and better so that our country India will remain foremost in the field of education and our children may become competent and illuminate the name of the country. Speaker Sir, I thank you very much for giving me the opportunity.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి(ఆర్మూర్) :- అధ్యక్షా, ఈ రోజు విద్యావ్యవస్థ మీద నేను శాసన సభ్యుడిగా పార్టీలకతీతంగా మాట్లాడుతున్నాను. తెలంగాణ శాసనసభ్యుడిగా ఇప్పటికీ వీరందరు మాట్లాడింది నాకు అర్థం కాలేదు. 26 వేల మందిని రిక్రూట్ చేశామని పాత గవర్నమెంట్ వాళ్లు , ఈ ప్రభుత్వం రాగానే 11 వేల మందిని రిక్రూట్ చేశామని వీరు, వారు మొత్తం 37 వేల మంది రిక్రూట్ చేశామంటున్నారు. అందరూ మేధావులు, తెలివైన వారు, ఐఏఎస్ ఆఫీసర్లు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీలు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు, సీనియర్ శాసనసభ్యులు, 37 వేల మంది టీచర్లు, ఇన్ని మౌళిక వసతులు, ఇన్ని వేల కోట్ల బడ్జెట్ ఉండగా మరి 6లక్షల మంది ఎలా డ్రాప్ఔట్ అయ్యారు? అందరూ ఐఏఎస్ ఆఫీసర్లే, ఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి, సీనియర్ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు వీరు 30,40 యేండ్ల నుండి ఉన్న సీనియర్‌లు. ఈ ఒక్కటే లాజిక్ మిస్ అయిన నేను మొన్ననే ఒక ప్రైవేటు స్కూల్ అతన్ని అడిగాను..అన్నా, నీకు ఒక్కటే కాలేజి ఉండే,100 కాలేజీలు ఎట్లా అయినవి 100 బిల్డింగ్స్ ఎలా అయినవి అని. అంటే ఇంత వ్యవస్థను మెయింటేన్ చేస్తేనే ఇలా ఉంటే మరి వాళ్ల పరిస్థితి ఏంది? ఎక్కడో లోపం ఉంది లోపాన్ని సరిదిద్దండి.

మళ్లీ ఇంకొకరు వచ్చి మేము ఒక 20 వేల మందిని రిక్రూట్ చేశామని... , సబితక్క గారు మాట్లాడుతూ సుమారు 3 లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని చెప్పారు. అంటే ఇంకో ఆరేండ్లు డ్రాపౌట్ అయితే జీరో . నేను శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పటి నుండి అన్నీ స్కూల్స్‌కు వెళ్లాను. అందరూ అన్ని తెలిసి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారు. ఇలా ఎలా డ్రాపౌట్ అవుతున్నారు? మా నందిపేటలో ఒక స్కూల్ ఉంటుంది ఆ స్కూల్‌కి పక్కన గ్రామాల నుండి పిల్లలను బస్సులో పంపిస్తారు. అక్కడ ప్రభుత్వ పాఠశాల 5 ఎకరాలు ఉంటుంది. మేము కూడా ఆస్కూళ్ళలోనే వేప చెట్ల కింద, అవే రూమ్‌లలో చదువుకున్నాము. కానీ ఇప్పుడు ఎవరు లేని అనాథలుగా అయినవి విద్యాలయాలు. 6 వేల స్కూల్స్ మూతబడ్డాయి. మీరు దాన్ని బట్టి చెప్పండి. ఒక్క కాలేజీ ఉన్న వారు 100 కాలేజీలు పెడుతున్నారు. ఎక్కడో లోపం ఉంది. పదేండ్లలో ఆరువేల స్కూల్లు మూతబడ్డాయి. అప్పుడు బంగారు తెలంగాణ ఇప్పుడు వజ్రాల తెలంగాణ. అందరూ మేధావులే,

గత సంవత్సరం సుమారు 1,830 స్కూళ్లు మూతబడ్డాయి. ఇప్పుడు మళ్లీ మేధావులమే వచ్చాము అసెంబ్లీకి, కొత్తగా ఐఏఎస్‌లు రిక్రూట్ అయ్యారు. వాళ్ల తెలివి కూడా తోడయ్యింది మనకు. ఇప్పుడు 1,931 స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఎక్కడ పోయింది మరి ఎన్‌రోల్‌మెంట్? విద్యనే భవిష్యత్తు అంటున్నాము. పేద వారికి విద్యనే ఆయుధం అంటున్నాము. ఎక్కడ ఉంది ఈ లోపం? కాబట్టి మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఒక్కటి అడుగాలనుకుంటున్నాను. ఆరువేల స్కూళ్లు మూతబడ్డాయి, గత సంవత్సరం 1931 మూతబడ్డాయి మొత్తం ఈ ఏడు ఎనిమదివేల స్కూళ్లను ఏం చేస్తారు? ఇప్పుడే 8 లక్షల అప్పులపాలైనాము. ఇప్పుడు కానీ 400 ఎకరాల కంచె అమ్మినట్లు అమ్మే ఆలోచన ఉందా? భవిష్యత్తులో ఇది క్లారిఫై చేయాలి. లేదా కాంగ్రెస్ మోనిఫెస్టోలో పెట్టినట్టు 15శాతం బడ్జెట్ , పెంచి దీన్ని ప్రత్యేకంగా ఎవరైతే సక్సెస్ అయిన ప్రైవేటు కాలేజి రేషియోలో మేనేజ్‌మెంట్ తీసుకొని మనం చెయ్యలేనిది.... ఇన్ని వేల కోట్ల బడ్జెట్, అనుభవమున్న మంత్రులు, చీఫ్ సెక్రటరీలు, ఇన్ని సౌకర్యాలు, లక్షల జీత భత్యాలు,... చిన్న ఉదాహరణ చెబుతాను. 30 వేలు శాలరీ తీసుకొనే వార్డెన్ ఉండే ప్రైవేటు హాస్టల్ ఎంతో బాగుంటుంది. సుమారు లక్ష రూపాయలు తీసుకునే వార్డెన్ ఉండే ప్రభుత్వ హాస్టల్‌లో ఎలుకలు కరుస్తాయి పిల్లలకు. ఎవరూ లేరు, కన్నవారు మరిచారు, పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు మరిచిపోయినవి. లక్కంపెల్లి అని ఒక ఊరికి వెళ్లాను. నేను స్వయంగా చూశాను. అక్కడ ఒక్కటే టీచరు, ఫస్ట్ నుండి ఐదవ తరగతి వరకు, ఏ స్టాండర్డ్స్ ఉన్నవని పొమ్మంటారు ప్రభుత్వ పాఠశాలలకు? బాత్‌రూమ్‌లు లేవు. అక్కడ కూర్చోవడానికి ఫర్నిచర్ లేదు. చుట్టు పక్కల పందులు, కోతులు. మేము ఇంత ఇచ్చాము, మేము ఇక్కడికి తీసుకువెళ్లాము అని చెబుతారు. దయచేసి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ప్రత్యేకంగా విద్య అన్నింటికి మూలం కాబట్టి ముఖ్యంగా మధ్య తరగతి, పై మధ్య తరగతి వారు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. 31 లక్షల మంది ప్రైవేట్ స్కూళ్లకు పోయారు, ఈ 19 లక్షల మంది విద్యార్థులు పోకుండా ఉండాలంటే మీ సౌకర్యం చూసుకొని పేదోడికి భవిష్యత్తు అయిన విద్య కోసం ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయండి మీ వెసులుబాటు చూసుకొని నేను మీ ప్రభుత్వంలో ఇన్‌వాల్వ్ కాదల్చుకోలేదు. ఎందుకంటే విద్య ఇంత ముఖ్యమైనది ఈ రకంగా డ్రాపౌట్స్ అవుతున్నవి.

4.50 సా. విద్యా శాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రి ఉంటే, అతనికి ఒక టైమ్ ఉంటుంది అధ్యక్షా. దానిమీద రెవ్యూ చేయడం జరుగుతుంది. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎన్నో పనులు, కార్యక్రమాలుంటాయి. కాబట్టి, విద్యా శాఖపై ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకు? ఇక్కడివాళ్లు, అక్కడివాళ్లు విద్య ప్రతేకమని అందరు చెప్పారు. కానీ, దానికి ప్రత్యేకమైన మంత్రి లేరు. కాబట్టి, ప్రభుత్వం ఆలోచించి వీలైనంత తొందరలో విద్యా శాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పల్లెల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో నాకు తెలుసు. నారాయణ, చైతన్య లాంటి దాదాపు 12,000 పాఠశాలల్లో 31లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు. 29,513 ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఇదీ మన పనితీరు. ప్రభుత్వం ఇచ్చిన అంకెలే చెబుతున్నాను, ప్రత్యేకంగా నేనేమి వ్రాసుకొని రాలేదు. తెలంగాణ ప్రజలకు తెలియాలి. పిల్లలకు చదువు కూడా ముఖ్యమే. మాలాంటి నాయకులు రాజకీయాలల్లో ఉండాలా? వద్దా అనేది. వారికి సరైన చదువు ఉంటే, వారికి ఓటు విలువ తెలుస్తుంది. సరైన నాణ్యత లేని విద్య లేనందువల్లనే మాలాంటి వాళ్లం నోటికి వచ్చింది మాట్లాడటం, మభ్య పెట్టడం, మోసం చేయడం చట్టసభలకు రావడం వాళ్ల గురించి పట్టించుకోకపోవడం. వాళ్లకి విద్య వచ్చిందనుకో, పేదవాడి కొడుకు అడుగుతాడు. మా హాస్టళ్లల్లో ఎలుకలు ఎందుకు ఉండాలి? నీళ్లు ఎందుకు ఉండవని అడుగుతాడు. ఉప ముఖ్యమంత్రి గారు సీనియర్ శాసన సభ్యులుగా ఉన్నారు. అటువంటి వారు ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను. నేను ఆ పార్టీ, ఈ పార్టీ అని అనడం లేదు. కోట్లకొద్ది రూపాయలతో బడ్జెట్ పెడుతున్నాము. మన ఊరు-మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల. పేర్లు మార్చాలి, స్కీంలు పెట్టాలి. మనం పేదవాడి దగ్గర అన్నీ తీసుకున్నాం. వాడికి కనీసం విద్యనన్న ఇద్దాం, బ్రతకనీయండి. ఏమైతదీ, స్కూల్లు లేవా? నాది ఆర్మూర్,

అక్కడి రిపోర్ట్(పేపర్ చూపిస్తూ). నేను పోయినసారి మాట్లాడాను. శ్రీధర్ బాబు గారు నోట్ కూడా చేసుకోవడం జరిగింది.

నేను కేవలం నియోజకవర్గ అంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నాను. టీచర్లు కూర్చోవడానికి 913 ఛైర్లు లేవు. పిల్లలకు డెస్క్ టేబుల్స్ లేవు. ఆడపిల్లలకు, మగ పిల్లలకు కలిపి 242 బాత్‌రూంలు లేవు. అంటే, రాష్ట్ర పరిస్థితి చెబుతున్నాను అధ్యక్షా, ఇది ఏ తెలంగాణో మీరే చెప్పాలి. అమ్మాయిలకు టాయ్‌లెట్స్ - ఆర్మూర్ మండలంలో 29, ఆలూరులో 2, దొంకేశ్వర్‌లో 17, నందిపేటలో 54, మాక్నూర్‌లో 15. గరిష్టంగా 119 అవసరం. అబ్బాయిలకు - ఆర్మూర్ మండలంలో 30, బాత్‌రూంలు అధ్యక్షా. వీళ్లేదో కోట్లకు కోట్లు చెబుతారు. వేల కోట్లు చెబుతారు, ఎనిమిది లక్షల కోట్లు చెబుతారు. కనీస అవసరాలు లేనటువంటి పాఠశాలలకు ఎందుకు వెళ్లాలి? మన పిల్లలు వెళ్తారా? డ్రాఫవుట్స్ ఎందుకు అవుతున్నాయి. ఒక్కరు కూడా ఆలోచించడం లేదు ఎందుకు? దీనిని ఏమనుకోమంటారు. 15, 16 సంవత్సరాల అమ్మాయిలు బాత్‌రూం లేనటువంటి పాఠశాలలకు ఎందుకు వెళ్లాలి? మా ఆర్మూర్ మండలంలో 60శాతం డ్రాఫవుట్స్ ఉన్నాయి. అప్పుచేసి, సప్పు చేసి పేదవాడు కూడా కైకిలి, కూలి చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నాడు. మనం నమ్మకం పోగొట్టుకుంటున్నాం. వాళ్లు, వీళ్లు అని కాదు, అందరు. పెద్దలుగా మనం ఆలోచించాలి. అట్టడుగున ఉన్నవారి కొరకు ఈ పాఠశాలల మీద ఎలా నమ్మకం కలిగించాలి. మొత్తం 48 పాఠశాలల్లో 249 బాత్‌రూంలు లేవు. ఒక్క ఆర్మూర్ పరిస్థితే ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఎలా ఉంటుందో ఆలోచించండి. 48 కిచెన్ షెడ్స్ లేవు. 21,445 మీటర్ల కాంపౌండ్ వాల్ లేదు. ఏ స్కూల్స్‌కి కాంపౌండ్ వాల్స్ లేవు. పందులు, కోతులు, భద్రత లేని బతుకులు. 104 క్లాస్‌రూంలు లేవు. క్లాస్‌రూమ్స్‌లలో 748 టేబుల్స్ లేవు. ఉపాధ్యాయులు కూర్చోవడానికి 914 కుర్చీలు లేవు. 2953 పిల్లలకు కావాల్సిన డెస్క్‌లు లేవు. 126 పాఠశాలలకు పెయింటింగ్స్ లేవు. వాటిని చూస్తే బూత్ బంగ్లాలు తలపిస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లోనైతే మీదనుండి పెంకులు కూడా ఊడిపోయాయి. అలాంటి క్లాస్ రూంలల్లో కూర్చోవడానికి పిల్లలు బయపడి పోతున్నారు. ఇలాంటి పాఠశాలలకు పిల్లలను ఏ తల్లిదండ్రులు పంపిస్తారు? అందరూ అన్నీ బాగానే చెబుతారు. కానీ, డ్రాఫవుట్స్ ఎందుకు అవుతున్నాయి? కారణం వెతకండి. ఇలాంటి పాఠశాలలు మూతపడగానే ఆక్షన్ పెడతారు. అప్పుడు ఆ కూలీల పిల్లలకు పాఠశాలలకు వెళ్లే దిక్కు కూడా ఉండదు. ఇప్పటికే సుమారు 8వేల పాఠశాలలు మూతపడ్డాయి. ఇంకొక ఐదేండ్లు పోతే అన్నీ మూతపడతాయి. కాబట్టి, దయచేసి పేదవారికి విద్యను మాత్రం దూరం చేయవద్దని కోరుతున్నాను. వారికి విద్య వస్తే వాళ్లు బాగు పడతారు, మనం సెట్ అవుతాము, సమాజం కూడా బాగుపడుతుంది. ఈ పేదవాళ్లు అడుగడుగున మోసపోతున్నారు. కిరాణ కొట్టుకాడ మోసమే, బట్టల కొట్టుకాడ మోసమే. వీటన్నింటికీ సమాధానం పేదవాడికి విద్య రావాలి. పేదవాడికి విద్య వస్తే వాడు ఎలా బ్రతకాలో నేర్చుకుంటాడు.

ఎవరికైతే పేదవాడి మీద ప్రేమ ఉండదో. పల్లెటూర్లో నుంచి వచ్చిన వారికి ఆ పేగుబంధం ఉంటుంది. International Schoolsల్లో చదువుకొని, అమెరికాలో పి.హెచ్.డి, పి.జి.లు చేసి వచ్చి ఈరోజు ఇట్లాంటి వ్యవస్థలో కూర్చుండి చేయలేరు. కాబట్టి, దీనిమీద ప్రత్యేక దృష్టిపెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం మనం బడ్జెట్‌లో దాదాపు రూ. 23,000కోట్లు కేటాయించుకోవడం జరిగింది. అయినా, ఎందుకు డ్రాఫవుట్స్ అవుతున్నాయి. 37,000 మంది టీచర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేసినా ఎందుకు డ్రాఫవుట్స్ అవుతున్నాయి. హాస్టల్స్‌లోని పిల్లలు ఎందుకు చనిపోతున్నారు? పేదవాడి ప్రాణం అంటే అంత చులకన ఎందుకు అధ్యక్షా? వాడికి ఏమీ ఇవ్వకున్నా పరవాలేదు, కనీసం ప్రాణమైనా ఇవ్వకపోతే ఎట్లా? మన పిల్లలు చదివేటువంటి హాస్టల్స్‌లో ఎటువంటి చావులు జరగడం లేదు ఎందుకు? కనీసం వాడికి ప్రాణమైనా ఇద్దాం. భయం లేదు, భక్తి లేదు, ప్రేమ లేదు. అధికారులంటే బయం లేదు. రాజకీయ నాయకులంటే బయం లేదు. ఒకటే చెబుతున్నాను. చదువు చెబితే చెబితిమి, లేకపోతే లేదు. కనీసం పిల్లలను ప్రాణాలతోనైనా ఉండనిద్దాం.

నాకు గత ప్రభుత్వాన్ని గానీ, ప్రస్తుత ప్రభుత్వాన్ని గానీ విమర్శించాలని లేదు. ప్రభుత్వం మంచి, మంచి ఆలోచనలు చేసి ఆకునూరి మురళి గారి లాంటి మంచి రిటైర్డ్ అధికారులను వెతకండి అధ్యక్షా. వారికి ప్రజలపట్ల కొంత తపన ఉంటుంది. మనం చూస్తుండగానే మన కళ్ల ముందే వ్యవస్థ కూలిపోతుంది. కొందరు తప్ప, మనందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్లమే. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అంత ఆనందంగా బ్రతికే వాళ్లం.

5.00 సా. ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు అక్బరుద్దీన్ గారన్నట్లు, ప్రైవేటు స్కూళ్ళలో లక్షలకు లక్షలు..., ఇదొక సమస్య. ఇటు బతకలేక మధ్యతరగతోడు ఆ స్కూళ్ళకు పోతే, ఆళ్ళు చంపుతున్నరాడ. మాకేమీ వందలొందలు కాలేదు. పుట్టగానే, నర్సరీకి రూ.5 లక్షలు. ఇటుపోతెనేమో ఈరకంగా, అటు పోతేనేమో ఆరకంగా... ఇంతకు ముందు ఈ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు, ఈ ఐ.పి.ఎస్. ఆఫీసర్లు, ఈ డాక్టర్లు, ఈ పి.హెచ్.డి. చదివినోళ్ళు, వీళ్లందరూ ప్రభుత్వ స్కూల్స్‌లో చదివిన వాళ్ళే. మాతృభాషలో చదివిన వాళ్ళే. రోజు రోజుకు ఈ వ్యవస్థని దిగజారుస్తున్నారు. ఎట్లెట్ల టెక్నాలజీ పెరుగుతోంది? ఎట్లెట్ల తెలివి పెరుగుతోంది? ఎట్లెట్ల డబ్బు పెరుగుతోంది? కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. అన్నింటికన్నా విలువైనది విద్య. అప్పుడున్న ప్రభుత్వం 6 శాతం, 7 శాతము పెట్టింది, మేము 15 శాతం చేస్తామని మీరు ఏదైతే మీ మ్యానిఫెస్టోలో పెట్టారో..., విద్యారంగానికి బడ్జెట్ పెంచుకోండి, పెంచి పేదవాళ్ళకి పెట్టండి.

రెండవది, దయచేసి ఈ హాస్టల్స్‌లో మురళీ లాంటి.. అంటే, నాకు వారితో వ్యక్తిగతంగా పెద్దగా పరిచయం లేదు, కానీ ఆయన గురించి కొద్దిగ విన్నాను, మంచి రిటైర్డ్ ఆఫీసర్లని అపాయింట్ చేసి, ఈ హాస్టల్స్‌లలో వెరిఫికేషన్‌కు ఒక కమిటీ, అట్లా...(మైకు కట్ చేయబడింది)

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేదేందంటే, 2014 నుండి 2018 వరకు, మళ్ళీ 2018 నుంచి 2023 వరకు వాళ్ళు ప్రభుత్వంలో ఉన్నారు. వారి ప్రభుత్వంలో చేసిన విధానాల వల్ల అటు ఎడ్యుకేషన్ కానివ్వండి, ఇటు హెల్త్ గానివ్వండి... అన్ని విధాలా తెలంగాణ ప్రజానీకానికి తీవ్రమైన నష్టం జరిగింది. దానిపై గౌరవ సభ్యులు వారి అభిప్రాయం చెప్పి, మనం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంగా ఏ విధంగా ప్రజలకు మేలు చేసే విషయంలో విద్యావిధానంపై వారి అభిప్రాయం చెబితే బాగుంటుందనే విషయాన్ని మా రాకేష్ గారికి నేను మనవి చేస్తున్నాను. దయచేసి, రాజకీయ ఉపన్యాసంగా కాకుండా, ఎందుకంటే, రాకేష్‌గారు చాలా అగ్రెసివ్ లీడర్, బాగా భవిష్యత్తు ఉన్న మా మిత్రుడు. దయచేసి, మంచి సూచనలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి :- నేనేమంటున్నా అన్నా? నేనొక్కటే అన్నా. బీమ్‌గల్ హాస్టల్‌లో ఎలుకలు కొరికిన బిడ్డల గురించి మాట్లాడుతున్నాను. ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో బిడ్డల గురించి నేను మాట్లాడలేదు. మీరందరున్నారు... దయచేసి, నేను ఒక్క చిన్న మాట కూడా... ప్రభుత్వాన్ని విమర్శించలేదు. ప్రతిపక్షాలను కూడా విమర్శించట్లేదు. అది కాదు అధ్యక్షా, ఇది చూడండి, ఇట్లనే ఉంటుంది, ఈరోజు నన్ను ఎంత రెచ్చగొట్టినా నేను ఇంతే మాట్లాడుతాను. నేనేమీ అనలేదు.. ఇప్పటి వరకు నేనేమన్నాను అధ్యక్షా.. 37,000 టీచర్స్‌ను రిక్రూట్ చేశారా? లేదా? విద్యా శాఖకు బడ్జెట్ పెంచారా? లేదా? బడ్జెట్ పెరుగుతుంది, టీచర్స్ రిక్రూట్ అవుతున్నారు, మౌలిక వసతులుంటలేవు. నేను గత సమావేశాలలో కూడా గౌరవ శ్రీధర్‌బాబుగారికి చెప్పాను, 125 స్కూల్స్‌లో బాత్రూములు లేవు అధ్యక్షా అంటే..., నోటెడ్..., మరీ ముఖ్యంగా, ఇంకొక చిన్న ఇష్యూ ఉన్నది. ఉదయం, గౌరవనీయ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుగారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వమంతా సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్, ఈ మూడు ప్రాంతాల అభివృద్ధికే పరిమితమయ్యారని వారొక మాట మాట్లాడారు. ఇక్కడి నుంచి మాట్లాడేటప్పుడు కొడంగల్, మదీనా, కొల్లాపూర్ అని వీళ్ళు మాట్లాడుతున్నారు. మీ ద్వారా ప్రభుత్వానికి చిన్న సబ్మిషన్.. నేనేమంటున్నాను..? ఎప్పుడైతే మీరు బడ్జెట్ ఇస్తున్నారో, సుమారు రూ.3 లక్షల 4 కోట్లు, 119 నియోజకవర్గాలకు వచ్చే సంవత్సరం బడ్జెట్ వచ్చినప్పుడు ఒక బుక్‌లెట్ ఇవ్వండి. ఒక బుక్‌లెట్ ఇవ్వండి. సిరిసిల్లకి ఎంతిచ్చారు, ఆర్మూరుకు

ఎంతిచ్చారు, ఆసిఫాబాద్‌కు ఎంతిచ్చారు, ఆదిలాబాద్‌కు ఎంతిచ్చారు, మహబూబ్‌నగర్‌కు ఎంతిచ్చారు, ఖమ్మంకు ఎంతిచ్చారు..119 నియోజకవర్గాలలో వైద్యానికెంత, విద్యా శాఖకెంత, రెవెన్యూకి ఎంత.. ఇలా ఏదైనా, నియోజకవర్గాల వారీగా బడ్జెట్‌తో ఒక బుక్ ఇవ్వండి. ఈ అపోహలు పోతాయి. నిజంగానే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారన్నది నిజమే.. నేను కూడా సిద్ధిపేటకు వెళ్ళాను..మా ఆర్మూరుకన్నా వంద సంవత్సరాలు ముందుంది. నేను కూడా వెళ్ళాను. ఈ అపోహలు పోవాలి.. మీ వికారాబాద్ కూడా వెనకబడ్డ ప్రాంతమే. మీకు కూడా సిద్ధిపేటలాగా కావాలనిపిస్తది. అందుకోసం అందరం సమానంగా కొద్దిగేదైనా ప్రేముంటే ముఖ్యమంత్రులు, మంత్రులు కొద్దిగ ఎక్కువ తీసుకోమనండి ఏమీ ఇబ్బంది లేదు. ఇదంతా బయటపడాలంటే..., ఇప్పటికి సంవత్సరమైంది. మళ్ళా ముప్పై వేలు పంచాయతీరాజ్‌కు అంటున్నారు. పోయిన సంవత్సరం నాకు మూడు కోట్లు రాలేదు. ఇవన్నీ నాకే కాదు, 119 నియోజకవర్గాలకు మీ ద్వారా గౌరవనీయ ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్కగారికి చెబుతున్నాను. అన్నా, మళ్ళా బడ్జెటు కూడా మీరు పెడుతారు కాబట్టి, ఆరోజు 119 నియోజకవర్గాలకు ఒక బుక్‌లెట్‌ను తయారు చేసి మాకు ఇప్పించే ఏర్పాటు చేయండి. అప్పుడు ప్రాంతాల మధ్యన ఈ అపోహలుండవు.

మిస్టర్ స్పీకర్:- థ్యాంక్యూ, రాకేష్‌రెడ్డి గారూ....

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- అధ్యక్షా, ఇంకొక 5 నిమిషాలు ఎక్కువైతే నా మైకును కట్ చేయండి. అక్బరుద్దీన్‌ను కాను, నేను గంటసేపు మిమ్మల్ని ఇబ్బంది పెట్టను, సభ్యులను ఇబ్బంది పెట్టను. అంటే.., వాళ్ళకు చెల్లుతది కాబట్టి..., ఓకే, మొత్తానికి ఒకటే అధ్యక్షా, విద్యను కాపాడండి. ఏదైతే ఆ పాత బిల్లులున్నాయో.. పాత బిల్లులున్నాయి.. మన ఊరు, మన బడి.. అవి ఎమ్.బి.లో రికార్డ్ అయి ఉన్నాయి, అవి ఇస్తేనే కదా పని చేసేది.. కొందరేమంటారు? ఇప్పుడు అసెంబ్లీకి వచ్చారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ గురించి అన్నా మీరు చెప్పండి, మాట్లాడండి అంటే, మీకేదైనా ఫార్మాలిటీస్ ఇస్తామంటే..., ఏం ఫార్మాలిటీసో? ఏమిటో? నాకేమీ తెలువదు, నేను ఉన్నది మాట్లాడుతాను, ప్రభుత్వానికి చెబుతానని నేనన్నాను. ఫార్మాలిటీస్ నాకేమి తెలుస్తయని నేనన్నాను. ఈ స్కూల్స్‌లో కూడా చిన్న చిన్నవి.. ఎందుకంటే, విద్య గురించి అందరూ పెద్ద పెద్దగా చెప్పారు కదా.. ఓకే, ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి ప్రత్యేకంగా నేను రిక్వెస్ట్ చేసి అడిగేదేందంటే, ఈ స్కూల్స్‌లో మౌలిక వసతులు ఇంపార్టెంట్. మౌలిక వసతులు కరెక్ట్‌గా ఉండి, టీచర్స్ కరెక్ట్‌గా ఉండి, ఫర్నిచర్, గిర్నిచర్, పవరు, కరెంటు, వాటరు కరెక్ట్‌గా ఉంటే పిల్లలు పోతారు. వీలైతే మధ్య తరగతి వాళ్ళు కూడా ప్రైవేటు స్కూల్స్‌కెళ్ళి తీసేసి గవర్నమెంటు స్కూల్స్‌కు వెళ్తారు.

ఇంకొకటి, మీ ద్వారా చిన్న రిక్వెస్ట్. మీ కృషి , మీ సహాయం కూడా ఉంది. గౌరవనీయ ఉప ముఖ్యమంత్రిగారిని నాలుగుసార్లు కలిసి, శ్రీధర్‌బాబు గారిని ఒక నాలుగుసార్లు కలిసి, ముఖ్యమంత్రిగారిని ఒక నాలుగుసార్లు కలిసి..., ఒక పదిమంది మంత్రులని 50సార్లు కలిస్తే ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను శాంక్షన్ చేశారు. దాని ల్యాండ్ అలాట్‌మెంట్ కూడా పంపించారు. (సభకు ఫోటోకాపీలను చూపిస్తూ) మదనపల్లి, హార్స్లీ హిల్స్.., ఫోటోలు పంపిస్తాను మీకు, గౌరవనీయ మా ఇన్‌ఛార్జ్ మంత్రికి కూడా చూపించాను. 365 రోజులు నీళ్ళు.., పక్కన హార్స్లీ హిల్స్... మదనపల్లిలో ఉన్నట్లు నాలుగు పచ్చటి కొండలు.., ఆడ 163 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. నేషనల్ హైవే మీద, 5 నిముషాలకొక బస్సుంది. పేద పిల్లలు కదా! ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వాళ్ళుంటారు. వాళ్ళ తల్లిదండ్రులు దూరం నుండి రావాలి. బోధన్, కామారెడ్డి, లేకపోతే రైల్వే స్టేషన్..., ఇక్కడ మళ్ళా ఒక రకమైన అపోహలు సృష్టిస్తున్నారు. ఎక్కడైనా వేరే చోటికి తరలించాలని.. అంటే, పేద వాళ్ళు మంచి స్థలంలో ఉండకూడదా? మీరు రండి.. మీరొక కమిటీ వేయండి. దళితులున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలున్నారు. ఉన్నత వర్గాల పిల్లలు, డబ్బున్న వారి పిల్లలు ఆ హాస్టల్‌లో ఉండరు కదా అధ్యక్షా? దాని నుండి green environment, 365 days safe drinking water, man-made lakes, highway transport facilities, దీనిలో కూడా రాజకీయాలా అధ్యక్షా? కాబట్టి, దయచేసి, గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను, ఇన్‌ఛార్జ్ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాను. మీ ద్వారా కూడా చెబుతున్నాను. పేద పిల్లలు, సంవత్సరాల తరబడి అక్కడుండి చదువుకోవాలనుకున్న వాళ్ళు అక్కడున్నారు కాబట్టి, దయచేసి, ఏదైతే పేద ప్రజలకు సౌకర్యంగా ఉంటది,

పర్యావరణం కానీ, వాటర్ పరంగా గానీ, ట్రాన్స్‌పోర్ట్ పరంగా గానీ, అన్ని రకాలుగా వసతులున్న ప్రాంతాన్ని గవర్నమెంట్ ఆల్‌రెడీ రెకమెండ్ చేసి పంపించింది. కలెక్టర్‌గారు పంపించి కూడా ఆరు నెలలు అయిపోయింది. మళ్ళీ దానిని మార్చవద్దని మీ ద్వారా కోరుకుంటున్నాను. డ్రాపవుట్స్ లేకుండా చూసుకోవాలని కోరుతున్నాను.

5.10 సా. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి చిన్న విషయం చెబుతున్నాను. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు చిన్న సమస్య ఉంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు కనెక్ట్ అయి ఉంది, అది మీరు కూడా వినాలి. చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా నాకు ఫోన్ చేశారు. తెలంగాణకు ఎర్ర చందనం ఎక్స్‌పోర్ట్ చేయడానికి అనుమతి లేదు. ఇది ఖమ్మం నుంచి మొదలుపెడితే వరంగల్ వరకు రైతులు తెలిసో, తెలియకో పెట్టుకున్నారు. అంటే, భారతదేశం నుండి ఎర్ర చందనం ఎగుమతిదారుగా చెబుతున్నాను. నేను 2014 రాష్ట్రం విడిపోయినప్పుడు ఈ ప్రభుత్వానికి..., గవర్నర్ గారికి.., ఒక లేఖ ఇచ్చాను. చాలా మంది రైతులు.. సూర్యాపేట, కోదాడ, వరంగల్ అందరు రైతులు ఎర్రచందనం లోడ్ చేసుకున్నారు, వాళ్ళకు కొనేవాళ్ళు లేరు. ఎందుకంటే, తెలంగాణ ప్రభుత్వానికి విదేశాలకు ఎగుమతి చేసే కోటా లేదు. 16 రాష్ట్రాలకుంది. అధికార్లకు.. ఇప్పటికే పది సార్లు చెప్పాను.

అధ్యక్షా, రెండవది, రాష్ట్రం విడిపోయినప్పుడు కూడా... అప్పుడు గవర్నరు గారి రూల్ ఉండె. అప్పుడున్న గవర్నరు గారికి కూడా చెప్పాను. తెలంగాణ విడిపోతోంది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 250 టన్నుల కోటా ఉన్నది, తెలంగాణ రైతులు అన్యాయమవుతారు, మీరు 42% కోటాను ప్రిజర్వ్ చేయమని చెప్పాను. కానీ, అది చేయలేదు. తరువాత ఢిల్లీకి వెళ్ళి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్‌కు చెప్పాను. తెలంగాణ రైతులు దాదాపు 30 నుండి 40 సంవత్సరాలుగా కష్టపడి పెంచుకుంటున్నారు, కోటా క్రియేట్ చేయండి అనడిగితే, తెలంగాణ ప్రభుత్వం నుంచి రిక్వెస్ట్ వస్తే కదా రెడ్డి సాబ్, హమ్ కర్ సక్తే అని అన్నారు. భూమి మీద ప్రేమ ఉండాలి. కానీ రైతు ముప్పై సంవత్సరాలు కష్టపడతాడు. మనం ఐదు నెలలు పంట పండితేనే మద్దతు ధర గురించి కొట్లాడుతాము. ముప్పై సంవత్సరాలు పంట పండించిన రైతుకు ఎగుమతి కోటా క్రియేట్ చేయాలని మీ ద్వారా అటవీ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే, పొద్దున మీరు కూడా అన్నారు కదా అధ్యక్షా, మా దగ్గర కూడా ప్రాబ్లమ్ ఉంది, కోనోకార్పస్ చెట్లు. అవి 273 కోట్ల చెట్లు..., ఎక్కడ ఉన్నాయో కనబడతలేదు. అడవి లేకపోతే ఏదీ లేదు, ఆక్సిజన్ లేదు, ఆయుష్షు లేదు. మీరు అన్నట్లుగా ఈ మధ్యన కొంత మంది శాసనసభ్యులు కూడా మాట్లాడుతున్నారు, అడవి గురించి నాకు బాగా తెలుసు. నేను మొన్న మీటింగ్‌లో మంత్రి కొండా సురేఖ అక్కతో కూడా అడవిని కాపాడేవాళ్ళే అడవిని అమ్ముకుంటున్నారని చెప్పాను. ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ వేరు. నేను ఏమంటున్నానంటే ఈ చెట్లు అనేవాటిని, ఎక్కడ పెట్టినా కూడా మనకి పనికి వచ్చే చెట్లు పెట్టాలి. ఈ కోనోకార్పస్‌లు కాకుండా, పండ్ల చెట్లో, వేప చెట్లో, రావి చెట్లో, లేదా కలపకు పనికివచ్చే చెట్లు వంటి ఉపయోగకరంగా ఉండే వాటిని, డిపార్టుమెంట్ నుండి స్పెషల్‌గా ఇంఛార్జీని పెట్టి ఈ పర్యావరణాన్ని పెంచాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ, ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజ్ ఠాకూర్ గారూ..., ఐదు నుండి ఏడు నిమిషాలు మాట్లాడి క్లోజ్ చేయండి. ఎవరూ మాట్లాడినా కూడా అంతే, అందరికీ అవకాశమిస్తాను.

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం):- ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 435 కోట్ల రూపాయలను క్రీడలకు కేటాయించడం జరిగింది. క్రీడాకారులకు ఇదొక శుభవార్త. క్రీడలను ప్రోత్సహించే పద్ధతి కనీవినీ ఎరుగని రీతిలో ఉంది. నేను 2005లో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా చేశాను. ఆరోజు యూత్ మినిస్టర్‌గా గౌరవ శాసనసభ్యులు హరీష్‌రావు గారు ఉండేవారు. మేమంతా కలిసే ఉండేవాళ్ళము. స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అయిన తరువాత రాజశేఖర రెడ్డి గారు ప్రత్యేకమైన శ్రద్ధ క్రీడలపై చూపించిన విషయం నాకు ఇంకా గుర్తు ఉంది.

ఈ భారతదేశంలో స్పోర్ట్స్ స్కూల్‌ను తీసుకొచ్చిన ఘన చరిత్ర మొదట్నుంచి కూడా కాంగ్రెస్ పార్టీకి ఉంది. మొదటిసారి ఎన్.జనార్ధన్ రెడ్డి గారు 1992లో హకీంపేట్‌లో స్పోర్ట్స్ స్కూల్‌ను మొదలుపెట్టారు. తరువాత చంద్రబాబు గారు ఏషియన్ గేమ్స్, అప్పుడున్న స్టేడియంలు నిరుపయోగంగా ఉంటే రాజశేఖర రెడ్డిగారు వచ్చిన తరువాత, నాకు వెంటనే ఛైర్మన్‌గా అవకాశమిచ్చారు. ఒలంపిక్స్ అసోసియేషన్ అందరిని సమకూర్చి, ఒక పాలసీని తీసుకొచ్చి అంతర్జాతీయ కేంద్రంగా హైదరాబాద్‌ను చేసే ప్రయత్నంలో ఆ రోజు గొప్పగా చేయగలిగాననే విషయాన్ని నేను ఈ రోజు కూడా చెబుతున్నాను, చాలా సార్లు ఇదే అసెంబ్లీలో చెప్పాను. సమాఖ్యాంధ్రప్రదేశ్‌లో ముప్పైఆరు అకాడమీలు వెలిసినాయి. దాదాపు నాలుగు స్పోర్ట్స్ స్కూల్స్‌ను ఆ రోజు పెట్టడం జరిగింది. తెలంగాణలోని కరీంనగర్‌లో, కడప, వైజాగ్ మరియు హైదరాబాద్‌లోని హకీంపేట్‌లో పెట్టడం జరిగింది. తరువాత కాలంలో అనేకమైన ఇంటర్నేషనల్ ఈవెంట్స్..., దాదాపు ఇరవై రెండు ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌ను చేశాము. 2005లో మొదటగా 36 కోట్లు స్పోర్ట్స్ బడ్జెట్ ఉండేది. తరువాత అడిషనల్‌గా అంతర్జాతీయ స్థాయిలో క్రీడలను ఏర్పాటుచేయడానికి సుమారుగా 100 కోట్లకు పైన రాజశేఖర్ రెడ్డి గారు ఇచ్చారు. నాకు గుర్తుంది, సానియా మీర్జా, సైనా నేహ్వాల్ వంటి చాలా మంది క్రీడాకారులుండడం, అర్జున అవార్డులు, అన్నీ కూడా... ఆ చరిత్ర అప్పుడే వచ్చింది. ప్రపంచంలోని అందరిని ఆహ్వానించి, భారతదేశంలో అంతర్జాతీయ స్పోర్ట్స్‌ను నిర్వహించడంలో హైదరాబాద్‌కు ఒక ప్రత్యేకమైన పేరును తీసుకురాగలిగాము. అప్పుడు ఒలంపిక్స్‌లో మెడల్స్‌ను తీసుకురాగలిగాము. అదే విధంగా క్రీడాకారులను సత్కరించడంలో ఎక్కడా తగ్గకుండా ఇంటి స్థలాలతో పాటు కోట్ల రూపాయలు ఇచ్చాము. దాని తరువాత బ్యాట్‌మెంటన్ క్రీడాకారుడు గోపిచంద్‌కు అకాడమీ నిర్మాణం కొరకు గచ్చిబౌలిలో అతి విలువైన ల్యాండ్ ఇవ్వడం మనందరికీ తెలిసిందే. అదే విధంగా బ్యాట్మెంటన్/హాకీ క్రీడాకారుడు ముకేష్‌కి కూడా ఇవ్వడం జరిగింది.

తరువాత కాలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం ఉండేది. ఆ మధ్య కాలం తప్పిస్తే, తెలంగాణ వచ్చిన తరువాత పెద్ద ఎత్తున క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని అనుకున్నాను. కానీ గత పది సంవత్సరాలు..., అక్కడ రామారావు గారు ఉన్నారు. నేను గతంలో కూడా ఒకసారి మాట్లాడాను. పెద్దఎత్తున స్పోర్ట్స్‌ను ఎంకరేజ్ చేస్తామని చెప్పారు, కానీ ఎందువల్లనో చేయలేదు. దయాకర్ రావు గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, మా సబితమ్మ అందరు కలిసి కమిటీ వేసి పెద్దఎత్తున చేస్తారనుకున్నా, కానీ ఏదీ కాలేదు. నేను స్పోర్ట్స్ కమిటి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు 'సయం కప్' అని నిర్వహించాము. ఆ సియం కప్ తాత్పర్యం ఏంటంటే పల్లె ప్రాంతాల నుంచి టాలెంట్ ఉన్న వాళ్ళను సెలెక్ట్ చేసి అకాడమీల్లో చేర్పించి, ఏ ఈవెంట్‌లో వాళ్ళకు టాలెంట్ ఉంటే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈత కొట్టే వాళ్ళను స్విమర్స్‌గా, ట్రైబల్ ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఆర్చరీకి, ఇతర ప్రాంతాల వారిని ఎందులో టాలెంట్ ఉంటే దానికి వాళ్ళని అకాడమీలకు తీసుకొచ్చి సరైన బోధననిచ్చి వాళ్ళని నేషనల్, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌కు తీసుకురాగలిగాము. మరి ఆరోజు రాజశేఖర రెడ్డి గారు అది చేస్తూ, చివరిలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు వరల్డ్ మిలిటరీ గేమ్స్ చేశాము. దానిని గచ్చిబౌలిలో ఫైవ్ స్టార్ లెవల్‌లో ఒక అకామిడేషన్ ఏర్పాటు చేసి, ఆ రోజే దాని కోసం కొన్ని వందల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాము. మళ్ళీ, దాని తరువాత పది సంవత్సరాల్లో అవన్నీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. అలా అవ్వడమే కాకుండా, నేను పది సంవత్సరాలుగా కొన్ని క్రీడా ప్రాంగణాలను చూస్తున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆరోజు పి.సి.సి. అధ్యక్షులుగా, మా డెప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు ఆ రోజు సిఎల్‌పి నాయకుడిగా పాదయాత్రకు వచ్చినప్పుడు పల్లెల్లో చూశాము. నాయకులకు చెప్పుతున్నాను. గతంలో కూడా చెప్పినా. కొన్ని స్మశానాల్లో బోర్డు, కొన్ని పట్టి ప్రాంతాల్లో బోర్డు, అవి ఎందుకు పెట్టారో నాకు అర్థం కాలేదు. వాటికి సుమారుగా ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. ప్రతి ప్రాంతంలో క్రీడా ప్రాంగణం అని చెప్పిన్రు. అవి దేనికి పనికిరాకుండా పోయాయి. మరి ఆరోజు చేసిన కాంట్రాక్టర్లు, అక్కడున్న చిన్న, బడా నాయకులు చేసుకున్నారో తెలియదు కానీ, ఏదీ కూడా అభివృద్ధి కాలేదు. మేము చివరిలో సియం కప్ పెట్టిన తరువాత

మళ్ళీ ఈ రోజు, ఈ ప్రభుత్వం మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా, ఆయన ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా, ప్రత్యేక చొరవ చూపిస్తూ, ఈరోజు రాష్ట్రంలో క్రీడలు అత్యున్నత స్థాయికి తీసుకుపోవడానికి ప్రయత్నం చేయడం చాలా గొప్ప విషయం. స్వయంగా ఆయన కొరియా, ఆస్ట్రేలియా, యుఎస్, సింగపూర్ వంటి దేశాలకు ఎక్కడికి పోయినా కూడా ఆ ప్రాంతంలోని క్రీడలను పూర్తిగా అధ్యయనం చేసి, అక్కడ ఏ రకంగా జరుగుతున్నాయి అనే దాని మీద సమీకరణ చేసి ఈ ప్రాంతంలో భారతదేశంలోనే అత్యున్నత స్థాయిలో క్రీడలను తీసుకువెళ్ళాలి, మనకు ఒలంపిక్స్‌లో, కామన్ వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్స్ రావడం లేదు, వారికి సరైన తర్ఫీద్ దొరకడం లేదనే ఆలోచనతో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' అనే ఒక కార్యాచరణ తీసుకొని కొత్త పాలసీతో ముందుకు వస్తున్నారు. పన్నెండు స్పోర్ట్స్ క్రీడా అకాడమీలతో ఈ యొక్క క్రీడా వ్యవస్థను తీసుకొస్తున్నారు. నిజంగా యావత్తు తెలంగాణ ప్రజల పక్షాన భారతదేశానికి, భావితరాలకి రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు మనందరం కూడా గర్వపడాల్సిన అవసరమున్నది. దీనికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే కాకుండా ఈ రోజు ప్రతి జిల్లాకు ఒక స్పోర్ట్స్ స్కూల్‌తో పాటు, ప్రతి నియోజకవర్గానికి ఒక స్పోర్ట్స్ స్కూల్‌ను పెట్టడం, లేదా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో కంప్లీట్‌గా స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ఏర్పాటు చేయాలనే ఒక ఆలోచనతో ముందుకొస్తున్న తీరు, ఒక అద్భుతమైనటువంటి ఒక పరిణామాన్ని మనమందరం కూడా చూడబోతున్నామనే ఒక విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

5.20 సా. అదేకాకుండా ప్రతి జిల్లాకి ఒక స్పోర్ట్స్ స్కూలుతో పాటూ, ప్రతి నియోజకవర్గంలో ఏదైతే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయో దానితోపాటూ ఒక స్పోర్ట్స్ స్కూలు కూడా ఏర్పాటుచేయాలనే ఆలోచనతో ముందుకు వస్తున్నాము. ఒక అద్భుతమైన పరిణామాలు మనమందరం చూడబోతున్నామనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

క్రీడాకారులు ముందుకు రావాలంటే వాళ్ళ చిన్ననాటి నుంచే, వాళ్ళు స్కూళ్ళల్లో ఉన్నప్పటినుంచే క్రీడల్లో పాల్గొనాలి. నేను కూడా ఒక క్రీడాకారుడనే, ఇక్కడ నాతోపాటూ చాలా మంది క్రీడాకారులు ఉన్నారు. వారందరికీ కూడా తెలుసు, క్రీడల్లో రాణించాలంటే దానికొక పారామీటర్స్ ఉంటాయి. చిన్నతనం నుంచి క్రీడల్లో పాల్గొనే ప్రతీఒక్క క్రీడాకారుడు ఒక లెవల్‌కి వచ్చిన తర్వాత, ఫస్ట్ స్టేట్ లెవల్, నేషనల్ లెవల్, ఇంటర్నేషనల్ లెవల్. దానికి కావలసినటువంటి ట్రైయినింగ్ కావాలంటే వారిని ఒక అకాడమీలో చేర్పించాలి. ఒక్క ఈవెంట్‌కి వెళ్ళేసరికి లక్షల రూపాయల ఖర్చు అవుతది అధ్యక్షా. స్పోర్ట్స్ అకాడమీ స్కూలు ఒకటి హకీంపేటలో పెట్టినపుడు అడ్మిషన్ తీసుకుని వాళ్ళు టెన్త్ వరకు అందులో చదివేటోళ్ళు. టెన్త్‌వరకు మంచి తర్ఫీదునిచ్చి నేషనల్ లెవల్ పొయ్యేలోపు ఆ పిలగాడి టెన్త్ అయిపోతది. అప్పటివరకు ఆయన ఖర్చు నెలకి ఒక లక్షనో... ఆ ట్రెయినింగ్ పీరియడ్‌లో ఆ విద్యార్థి ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తది. మంచి క్రీడాకారుడు అయితాడు.. అయిన తరువాత టెన్త్ అయి బయటకి వచ్చిన తరువాత హయ్యర్ స్టడీస్‌కి వెళ్ళేటప్పుడు ఈ ట్రీట్మెంట్ ఉండదు, ఈ ట్రెయినింగ్ ఉండదు, ఆ ఫుడ్ భరించలేడు, కావలసిన సదుపాయాలు, మెటీరియల్ లేక హయ్యర్ స్టడీస్‌కి వెళ్ళకుండా ఆ క్రీడాకారుడు అక్కడికే ఆగిపోయే ఒక చరిత్ర ఇప్పటివరకు ఉంది అధ్యక్షా.

ఈరోజు రేవంత్ రెడ్డి గారు ఇది జరగకుండా పూర్తిగా ఎడ్యుకేషన్‌ని ఇస్తూ, ఆ క్రీడాకారుడిని పూర్తిగా ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టారు. నాకు ఖచ్చితంగా నమ్మకం ఉంది. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించగలుగుతామని ఖచ్చితంగా నమ్ముతున్నాను.

అధ్యక్షా, మీరొకటి గమనించాలి ఇక్కడ చాలా మంది క్రీడాకారులకు మొన్న అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్స్‌కి వెళ్ళిన వాళ్ళు, కామన్‌వెల్త్‌కి వెళ్ళిన వాళ్ళు, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అందరికీ నామ్స్ ప్రకారంగా ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ ఇస్తున్నారు. ప్రత్యేకంగా కొంతమంది క్రీడాకారులకు మొన్న ఆరువందల గజాల భూమితోపాటూ ఒక కోటి, రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది.

అందులో స్పోర్ట్స్ కోటాలో డి.ఎస్.పిలుగా ఉద్యోగాలు ఇచ్చినటువంటి చరిత్ర గతం నుంచి ఇప్పటివరకు కూడా జరుగుతావుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే ఒలింపిక్స్ గేమ్స్, బ్యాండ్మింటన్, టెన్నిస్ క్రీడలకే ఎక్కువ డబ్బు వస్తావుంటది. కానీ ఇక్కడ స్టేట్ ఈవెంట్స్, నేషనల్ ఈవెంట్స్ ఎవరు వచ్చినా కూడా నార్మ్స్ ప్రకారంగా ప్రతి ఒక్కరికీ ఈక్వల్ రికగ్నిషన్ ఉండేట్లుగా వారికి ఫైనాన్షియల్ అసిస్టెంట్స్‌తోపాటూ ఒక్క హైద్రాబాదు జూబ్లీహిల్స్‌లోనే ప్లాట్లు కాకుండా స్థానికంగా చిన్న చిన్నగా ఉన్న వాళ్ళకి వారు ఏ ప్రాంతంలో ఉంటే అక్కడ ఆ స్థాయిలో వాళ్ళకు ఇళ్ళ ప్లాట్స్ ఇచ్చే దిశగా ముందుకుపోయే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దానితోపాటూ రేవంత్‌రెడ్డి గారు మీద్వారా కోరుతున్నాను. శాసన సభ్యులందరూ కూడా, నేను ఈ మధ్య ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లోనే ఉంటున్నాను. పొద్దున్నే వాకింగ్‌కి లేకపోతే స్టేడియంకో ఆడికో ఈడికో పోతున్నారు. ఎం.ఎల్.ఏలు ఎప్పుడూ ప్రజాజీవితంలోనే ఉంటారు. వారికి సమయం సరిపోవడం లేదు. ఇక్కడ కూడా అసెంబ్లీలోకానీ, ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో కానీ హెల్త్‌క్లబ్ ఏర్పాటు చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. మొన్న రేవంత్ రెడ్డిగారు మాట్లాడుతుంటే చూశాను. గతంలో కూడా చెప్పారు. ఒలింపిక్ గేమ్స్‌ని భారతదేశంలో హైద్రాబాదులో పెట్టాలని చెప్పారు. దానికి కావలసినటువంటి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు, హోటెల్స్ అన్ని కూడా అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ మనకు ఉన్నాయి. మనం పెడదామని చెప్పారు. దాన్ని అందరూ ఆహ్వానించాలి. ఒలింపిక్స్ ప్రపంచవ్యాప్తంగా జరిగే క్రీడలు. ఒక అంతర్జాతీయ క్రీడకే డబ్బు ఖర్చు అయితది. దేశానికి సంబంధించిన అంశం కాబట్టి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా డబ్బు పెట్టుకోవలసిన అవసరం ఉంటది. కానీ, మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ఫెసిలిటేట్ చేయడానికి మౌలిక సదుపాయాలతోపాటూ, అకామిడేషన్, ఫుడ్ అవన్నీ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఖచ్చితంగా చేస్తాము. భవిష్యత్తులో ఒలంపిక్స్ హైద్రాబాదులో రావాలని కోరుతున్నాము.

దానితోపాటూ ఇంకొక విషయం అధ్యక్షా. ఆర్ అండ్ బికి సంబంధించింది. మా రామగుండం హైద్రాబాదు రోడ్డు తోనే ఉంటది. ఇది రాజీవ్ రహదారి. ఇక్కడ దాదాపు నాలుగు జిల్లాల వాళ్ళు ఉంటారు. రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ వరకు అన్ని జిల్లాలకు సంభంచించిన శాసన సభ్యులు రోజూ వెళ్ళి వస్తూ ఉంటాము. ఈ మధ్య ట్రాఫిక్ ఎక్కువై యాక్సిడెంట్లతో చాలా మంది చనిపోతున్నారు. అక్కడ ఆరులైన్ల రోడ్డు వేయాలని మీద్వారా కోరుతున్నాను. దానితోపాటూ హెచ్.కె.ఓ.ఆర్.ఆర్.. అక్కడ సర్వీస్ రోడ్లు లేవు. సర్వీస్ రోడ్లు లేక ప్రతిరోజు యావరేజ్‌గా ఒకళ్ళు చనిపోతున్నారు. గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు, మీ ద్వారా కోరుతున్నాను. హెచ్.కె.ఓ.ఆర్.ఆర్ వాళ్ళు సర్వీసు రోడ్లను నిర్వహించాలి. పదేళ్ళ నుంచి పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల అవి అట్లా అయిపోయాయి.

అదేవిధంగా అటవీ శాఖ మంత్రిగారికి మీద్వారా ఒక విన్నపం. ఉదాహరణకి నాదే ఒక విషయం చెప్పాలి. రామగుండం నగరం. అక్కడ సింగరేణి, ఎన్.టి.పి.సి, జెన్‌కోకి సంబంధించిన ల్యాండు తప్ప ఇంకొకటి లేదు. నగరం మధ్యలో ఉన్న కొంత భూమి మొత్తం చుట్టూ ఊర్లనే ఉంటది. వేరే భూమి ఏమీ లేదు. కానీ అది ఫారెస్టు ల్యాండు అంటున్నారు. అలాంటి ప్రాంతాలలో ఒక కొత్త అమెండమెంట్ తీసుకువచ్చి పేదవాళ్లకి ఇళ్ళు కట్టియ్యడానికో, డబుల్ బెడ్రూం కట్టడానికో, ప్లాట్స్ చేయడానికో అవి ఇచ్చేటువంటి కార్యక్రమం చేయాలి. అక్కడ కొన్ని పార్కులు పెట్టారు. గత పది సంవత్సరాలలో పార్కులు కట్టారు, రిసార్ట్స్ కట్టారు. అవి కూలిపోయాయి. పట్టించుకునేవాడు లేరు. దాన్ని ప్రైవేటు వాళ్లకి ఇస్తారా? లేదా మళ్ళీ మనమే చేస్తామా చెప్పాలి అధ్యక్షా.

మా దగ్గర కొన్ని గుడులు ఉన్నాయి. కాకతీయుల కాలం నుంచి ఆ గోదావరి ఒడ్డు ప్రక్కన అనేక గుళ్ళు ఉన్నాయి. ఒక్కొక్కటీ 1800, 2000 సంవత్సరాల పూర్వము కట్టినవని చెప్తావుంటారు. గుళ్ళు ఉన్నాయి, కొన్ని చోట్ల దర్గాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో మళ్ళీ కట్టాలన్నా, ఒక చిన్న రోడ్డు వేసినా, గోడ కట్టాలన్నా ఫారెస్టు వాళ్ళు వచ్చి గొడవ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అటవీశాఖ క్రిందకు ఇది వస్తుంది కాబట్టి దానిపైన ఏదైనా అమెండమెంట్ తీసుకువచ్చి, పురాతనమైన గుళ్ళు

1800,2000 సంవత్సరాలు అంటే అలాంటి వాటికి ఒక ప్రత్యేకమైన అవకాశం కల్పించే విధంగా ఆ టెంపుల్స్ కట్టడానికో, రోడ్లు వేయడానికో అనుమతులు వచ్చే విధంగా ఒక అమెండమెంట్ తీసుకురావాలని కోరుతున్నాను. థాంక్యూ.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఎడ్యుకేషన్ గురించి పొద్దున్నించి చాలా మంది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా బి.జె.పి శాసనసభ్యులు రాకేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎడ్యుకేషన్ పెద్దఎత్తున నెగ్లెక్ట్ చేయబడ్డది, చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి ఇష్టపడటం లేదు, డ్రాప్అవుట్స్ ఎక్కువవుతున్నాయని మాట్లాడారు. వాస్తవానికి నెగ్లిజెన్స్ అనేది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎడ్యుకేషన్ పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అందువల్లనే ఈరోజు ఈ పరిస్థితులు గవర్నమెంటు స్కూళ్ళలో కొనసాగుతున్నాయనే విషయాలు మనందరికీ కూడా తెలుసు అధ్యక్షా.

దాన్ని దృష్టిలో ఉంచుకుని గవర్నమెంట్ స్కూల్స్ని బలోపేతం చేయాలి, గవర్నమెంటు స్కూళ్ళలో చదువుకునే పిల్లలకు మంచి సౌకర్యాలు అందించాలనే ఆలోచనతో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు కొన్ని సంస్కరణలు తీసుకుంటూ ముందుకుపోతావున్నారు. అందులో భాగంగానే విద్యారంగంపై చేసే ఖర్చులను ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా గౌరవ ముఖ్యమంత్రిగారు భావించారు. తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం కంకణం కట్టుకున్నారు. దానిలో భాగంగా ఈ డ్రాప్ అవుట్స్ ఎందుకు అవుతున్నాయి? ఏమి ఫెసిలిటీలు కల్పించాలి అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని .. ముఖ్యంగా టీచర్ల రిక్రూట్మెంట్ అధ్యక్షా, నా నియోజకవర్గంలో దాదాపు 52 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. గవర్నమెంటు హైస్కూల్స్ ఉన్నాయి. నేను ఎం.ఎల్.ఏగా ఎన్నికైన కొత్తలోనే ఒకసారి రివ్యూ మీటింగు పెట్టుకున్నప్పుడు స్కూళ్ళల్లో ఎలాంటి మౌలిక వసతులు కావాలని అన్ని స్కూళ్లకు సంబంధించిన హెడ్ మాస్టర్లను పిలిచి మీటింగ్ పెడితే, ఆ మీటింగ్లో వారు చెప్పిన విషయాలను వింటే విస్తుపోవాల్సిన పరిస్థితి వచ్చింది అధ్యక్షా.

5.30 సా. చిన్న, చిన్న విషయాలను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని వాళ్లు చెప్పడం జరిగింది అధ్యక్షా. ముఖ్యంగా చాలా స్కూల్స్లో టీచర్లు లేకపోవడం వలన, అంటే సైన్సు, మ్యాథ్స్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులకి టీచర్లు లేకపోవడం వలన చాలామంది పిల్లలు డ్రాప్ ఔట్ అయి, ప్రైవేట్ స్కూళ్లలో చేరారు, వాళ్లకి ఆర్థిక స్థోమత లేకపోయినా, వాళ్ల తల్లిదండ్రులు కాయకష్టం చేసి, కష్టపడి సంపాదించిన డబ్బుతో ప్రైవేట్ స్కూళ్లలో చదివించే ప్రయత్నం చేశారంటే దానికి ప్రధాన కారణం స్కూళ్లలో సరైన టీచింగ్ ఫెసిలిటీస్ లేకపోవడం వలన, సరైన వసతులు లేకపోవడం వలన అన్న విషయం మనందరికీ తెలిసిన విషయమే అధ్యక్షా. చాలా గవర్నమెంట్ స్కూళ్లలో టాయ్లెట్స్ కూడా లేని పరిస్థితుల్లో గత ప్రభుత్వం అంత నిర్లక్ష్యానికి గురిచేశారు. మా దగ్గర గవర్నమెంట్ హైస్కూల్, అడ్డాకుల మండలంలో, నేషనల్ హైవేకి దగ్గరలో ఉంటుంది. అందులో దాదాపు 350 మంది బాలికలు చదువుకుంటున్నారు. అది వోన్లీ గర్ల్స్ హైస్కూల్. వాళ్లంతా ఒక రోజు హైవే మీదకు వచ్చి, ధర్నా చేశారు, నేను ఎన్నికైన కొత్తలో. నేను ఏమిటని విచారణ చేస్తే, అక్కడ టాయ్లెట్స్ లేకపోవడం వలన, అమ్మాయిలు పాఠశాలకి రాకుండా రోడ్డు మీదకు వచ్చి, నిరసన తెలిపిన విషయాన్ని నేనీ సందర్భంగా గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా. అంటే, ఆ విధంగా పూర్తిగా విద్యను నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ రోజు ఈ drop outs కొనసాగుతున్నాయి. దాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరు మీద కనీస మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించాలనే ఆలోచనతో దాదాపు రూ.657 కోట్లు ఈ రోజు మనం ఖర్చుపెట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మౌలిక వసతులు ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే టీచర్స్ రిక్రుట్మెంట్, within no time దాదాపు 58 రోజుల్లోనే 11,067 మందిని రిక్రూట్ చేసి, స్కూళ్లలో టీచర్లు లేని కొరతను కూడా మనం తీర్చినామని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. అలాగే టీచర్ల ప్రమోషన్స్. దాదాపు 19 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న ఈ ప్రమోషన్ల అంశంలో, 25 వేల మంది టీచర్లకి ప్రమోషన్లు కల్పించారు. అదే విధంగా

ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీల విషయంలో కూడా 21 వేల మంది ఉపాధ్యాయులకి within no time, ఎటువంటి లీగల్ సమస్యలు లేకుండానే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు చేయగలిగారంటే అది తప్పకుండా మనం అప్రీషియేట్ చేయవలసిన అవసరం ఉంది. సో, ఇవన్నీ జరుగుతా ఉన్నాయి కాబట్టి రాబోయే రోజుల్లో drop outs పెరిగే అవకాశం ఉందని ఇంతకుముందు రాకేష్ రెడ్డిగారు చెప్పారు. కాని అలాంటివి జరగకపోవచ్చు. ఎందుకంటే ఇప్పుడిప్పుడే ఈ సంస్కరణలన్నీ అమలవుతున్నాయి. రిక్రూట్‌మెంట్స్ కూడా జరుగుతా ఉన్నాయి కాబట్టి రాబోయే రోజుల్లో గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంకా మరిన్ని ఫెసిలిటీస్ కల్పించి ఈ drop outs లేకుండా, గవర్నమెంట్ స్కూల్స్‌లోనే మంచి ఎడ్యుకేషన్ ఇచ్చే విధంగా మనం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఆ ప్రయత్నంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకుపోతా ఉన్నారు. అలాగే మరొక విషయం టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి టెట్ ఎగ్జామ్స్, గతంలో for the last ten years అంటే బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు only 4 times మాత్రమే నిర్వహించారు. సో ఈ సారి మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే రెండు సార్లు కండక్ట్ చేసి, దాదాపు 2,36,000 మందిని already TET qualify అయ్యేటట్లు చేసి, రెగ్యులర్‌గా ఈ టీచర్ రిక్రూట్‌మెంట్‌లో వాళ్లని భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు పోతా ఉన్నారు. అదే విధంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు టెట్ కండక్ట్ చేయాలని ఒకసారి జూన్, మరొకసారి డిసెంబర్‌లో కండక్ట్ చేయాలని ముందుకుపోతున్నారు. కాబట్టి ఎడ్యుకేషన్‌కు పెద్ద ఎత్తున ప్రాముఖ్యతను ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే ఈ ఎడ్యుకేషన్‌కు అనేక దేశాలు అక్షరాస్యతతోనే ముందుకు వెళతాయని గుర్తించారు. సో ఎడ్యుకేషన్‌కి ఎక్కడైతే importance ఇస్తారో, ఆ ప్రాధాన్యతను బేస్ చేసుకుని, ఆర్థిక వ్యవస్థగాని, దేశ భవిష్యత్తుగాని బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, విద్యారంగానికి భవిష్యత్తులో మంచి ప్రాముఖ్యతను ఇవ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గండ్ర సత్యనారాయణరావు (భూపాల్‌పల్లి):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు విద్యా వ్యవస్థను పటిష్టపర చాలనే ఒక ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్నది. గత పది సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైన సందర్భంలో, రూ. 657 కోట్లు ఖర్చు చేసి, సమ్మర్ హాలిడేస్‌లో మహిళలను విద్యా కమిటీ ఛైర్మన్లుగా చేసి పార్టీలకు అతీతంగా, ప్రైమరి స్కూల్స్‌గాని, హైస్కూల్స్‌గాని, గురుకులాలు గాని, పాఠశాలలకు తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ లేకున్నా, వాష్‌రూమ్స్ గాని, పెయింటింగ్ వంటి పనులతో పాటు, రిపేర్లు చేస్తూ, జూన్ 12వ తారీఖు నాటికి డ్వాక్రా మహిళలతో ఈ పనులు జరిపిస్తున్నారు. అలాగే రూ. 50గా ఉన్న కుట్టుకూలిని డెబ్బై రూపాయలకు పెంచి జూన్ 12 నాటికి పిల్లలకు రెండు జతల యూనిఫారాలు ఇచ్చి, షూ ఇచ్చి, టైలు ఇచ్చి, జూన్ 12 నాటికే వారికి పుస్తకాలు, నోట్ బుక్కులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గత పది సంవత్సరాలలో నాలుగు సార్లు డిఎస్సీ పెట్టి 8792 మంది ఉపాధ్యాయుల నియామకం చేయగా, ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు సార్లు డిఎస్సీ పెట్టి, 11063 మంది ఉపాధ్యాయులను నియామకం చేపట్టడం జరిగింది. గత మే, జూన్ నెలల్లో మొత్తం 2,36,485 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. ఈ డిఎస్సీని ప్రతి ఏటా జూన్ నుండి డిసెంబర్‌లో, ప్రతి సంవత్సరం కూడా TET పరీక్షలు కూడా నిర్వహించాలని ఈ ప్రభుత్వం తాజాగా నిర్ణయించడం జరిగింది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 21,567 మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం, అలాగే న్యాయపరంగా చిక్కులు లేకుండా, 20 వేల పై చిలుకు ఉపాధ్యాయ బదిలీలు ఈ ప్రభుత్వం ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శ్రద్ధ ఉంది. మాకు మంచి జీతాలు ఇస్తున్నారు, ఈ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ఇంగ్లీష్ మీడియంలో మంచిగా చదువు చెప్పి, ఈ రోజు విద్యను అభ్యసించాలనే మంచి ఆలోచన ఉపాధ్యాయుల్లో ఉంది. ఈ ప్రభుత్వానికి నేను ఒక చిన్న సూచన చేస్తున్నాను. ఒక టాటా ఏ.సి. డ్రైవర్‌ను, ఒక 15

మంది విద్యార్థులను ఉదయమే వెళ్లి, వారిని ఎక్కించుకుని, వారి ని స్కూల్‌కి తీసుకొచ్చి, వీలైతే బ్రేక్‌ఫాస్ట్ పెట్టి, మధ్యాహ్నం లంచ్ కూడా స్కూల్లోనే పెట్టించి, వాళ్లను మళ్లీ తిరిగి ఇంటికి పంపించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా, మీ ద్వారా దీనిని అమలుచేస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరుగుతుంది. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే టెంత్ క్లాస్ వరకు చదివాను. ఇంటర్మీడియట్ కూడా ప్రభుత్వ కళాశాలలోనే చదివాను. అలా మనందరం చదివిన స్కూల్స్‌ను పటిష్టం చేసి, ఈ విధానాన్ని అమలుచేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ రోజు ఇంగ్లీషు మీడియం, మంచి విద్యను అందించాలనే ఒక ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉంది కనుక దీనిని అమలుచేసే ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదే విధంగా Young India International Schools కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా రూ. 200 కోట్ల వ్యయంతో నియోజక వర్గానికి ఒకస్కూల్‌ని ఇచ్చి, హైదరాబాద్‌లో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసి, అలాగే గ్రామీణ ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేయాలనే ఒక దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. దానికి మన స్ఫూర్తిగా ముఖ్యమంత్రిగారికి, ఉప ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా నియోజక వర్గానికి కూడా విజయదశమి రోజున శంకుస్థాపన చేయడం జరిగింది. తొందరలో టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి మండలానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ అనే పేరుతో International Schools ని కూడా ప్రారంభించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఈ రోజు 11062 మంది ఉపాధ్యాయుల నియామకం జరిగింది. సంక్షేమ మరియు ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులందరికీ డైట్ చార్జీలను కూడా ప్రభుత్వం 40 శాతం పెంచింది. అలాగే కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. ఈ రకంగా విద్యార్థులను హాస్టళ్లలో ఉండి చదువుకునే విధంగా ప్రోత్సహించడంజరిగిందని తెలియజేసుకుంటున్నాను.

5.40 సా. ప్రతి గురుకులాల్లో కామన్ డైట్ మెస్‌ను ప్రారంభించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నాక్స్‌ను అందించే కార్యక్రమం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని అందించడం ద్వారా కంప్యూటర్ విద్యను అందించే ఉపయోగం కూడా ఉందని, ఆధునిక యుగంలో డిగ్రీ విద్యార్థులకు వివిధ రంగాలైన బ్యాంకింగ్ ఆర్థిక సేవలు, ఇన్సూరెన్స్ వంటి తదితర రంగాలలో ఉపాధి అవకాశాల నిమిత్తం బిఎఫ్ఎస్ఐ ట్రైనింగ్ కోర్సును ప్రారంభించడం జరిగిందని, కోఠిలోని తెలుగు విశ్వ విద్యాలయానికి సమాజంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పోరాట పటిమ గలిగిన వీరనారి చాకలి ఐలమ్మ పేరును, హైదరాబాదులోని తెలుగు విశ్వ విద్యాలయానికి సాహిత్య రంగంలో తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్యూల్లూమ్ టెక్నాలజీకి తెలంగాణ కోసం మంత్రి పదవినీ త్యాగం చేసిన గొప్ప మహనీయుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, తెలంగాణ యువతకు అత్యున్నత పరీక్ష అయిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు సెలక్ట్ అయిన వారందరికీ ప్రభుత్వం రూ.1 లక్ష సహాయం అందించే రాజీవ్ సివిల్ అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గ్రూప్ 1, 2 తదితర పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ప్రతి నియోజక వర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు, గ్రూప్ 1,2,3 ఉద్యోగాల భర్తీ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు 14,236 పోస్టుల భర్తీకి ఆదేశాలు, ఈ నియామకాల ద్వారా నిరుద్యోగ రేటు 22.9 శాతం నుండి 18.1 శాతానికి తగ్గిందని చాలా సంతోషంగా తెలియజేస్తున్నాను. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే నిరుద్యోగ యువతకు 57,946 ఉద్యోగాల భర్తీ చేసి, యువత స్వయం ఉపాధి కోసం రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాబోయే రోజుల్లో రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రారంభించిందని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వ చేతకానితనం వల్ల పోటీ పరీక్షలైన గ్రూప్ 1, AE, AEE, DAO, సింగరేణి ప్రశ్నాపత్రాలు లీకై ఎంతోమంది నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలను వారి విలువైన సమయాన్ని నాశనం చేసింది. అదే విధంగా ఇంటర్మీడియట్ పేపర్లు దిద్దడంలో కూడా తప్పులు జరిగి ముక్కుపచ్చలారని 30 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. విద్యా, ఉపాధ్యాయ నియామకాలను అటకెక్కించారు. ఎన్నికల ముందు మన ఊరు – మన బడి అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి 10 ఏండ్లలో చేయలేని సౌకర్యాలను మూడు నెలల్లో చేస్తామని ప్రజలను మభ్యపెట్టారు. పది సంవత్సరాలలో కోర్టు కేసుల కారణంగా గ్రూప్ -2 పరీక్ష 2015లో నోటిఫికేషన్ను ఇచ్చి 2019లో అంటే ఇచ్చిన 4 సంవత్సరాల్లో పూర్తి చేసింది. ఒక్క గ్రూప్ పరీక్షకు 2018-2022 వరకు నాలుగు నోటిఫికేషన్లు ఇచ్చి దానికి కూడా నాలుగు సంవత్సరాల సమయం తీసుకుంది. ఉద్యోగనియామకాల్లో విపరీత జాప్యం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలపై ఉక్కుపాదం, ఉపకులపతుల నియామకాలో నిర్లక్ష్యం, వారి అడుగులకు మడుగులొత్తేవారికే యూనివర్సిటీలు, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిన ఘనత గత పాలకులదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు నెలకు రూ.25 లక్షల కిరాయిలను మా నియోజక వర్గంలో గత పది సంవత్సరాల నుండి కడుతున్నారు. ఒక్కొక్క రూమ్లో విద్యార్థులను పశువులను నెట్టినట్టు నెడితే విద్యకు ఆటంకం ఏర్పడుతున్న పరిస్థితిలో భూపాల్ పల్లిలో ఉన్న డిగ్రీ కళాశాల 680 మందితో గత పది సంవత్సరాల నుండి కిరాయికి ఉండి ఇప్పటికి కూడా వరంగల్లో చదివిస్తున్నారు. దానిని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పాఠశాలలకు ప్రభుత్వ స్కూల్స్ ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ రూ. 200 కోట్లతో విద్యార్థులకు ఎటువంటి ఆటకం కలగనివిధంగా ప్రతి నియోజక వర్గ కేంద్రానికి జిల్లా కలెక్టర్ ఖాతాల్లో డబ్బులు పంపి టెండర్లను నిర్వహించి తొందరగా పనులు పూర్తి చేసి ప్రైవేటు భవనాల నుండి ప్రభుత్వ భవనాలకు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరమని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో కిరాయి కట్టనందున వాటికి తాళాలు వేసి పిల్లలను ఎండలో నిలబెడితే, వాటిని మేము ప్రభుత్వ భవనాలకు పంపాలని చూస్తుంటే కొంత మంది ప్రైవేటు భవనాల్లోనే కొనసాగాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈరోజు గ్రామాల్లోని విద్యార్థులను మండలాల్లో గ్రామస్థాయి క్రీడలను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో సి.ఎం. కప్పు పేరుతో క్రీడాకారులను కూడా ప్రోత్సహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఈరోజు భూపాల్పల్లిలో ఆర్ అండ్ బీ సంబంధించిన ప్రశ్న, మా దగ్గర రూ. 650 కోట్లతో భూపాల్ పల్లి నుండి గుర్రప్పాడు వరకు 4 లైన్ రోడ్లు మంజూరు కావడం వల్ల బూడిద, బొగ్గు, ఇసుక లారీల వల్ల వేలాదిమంది చనిపోతున్నందున దానిని, బైపాస్ రోడ్ చేయాలని దానికి రూ. 220 కోట్లను మంజూరు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్రాజ్ గారు ఢిల్లీ ప్రభుత్వానికి లేఖ రాశారు. బైపాస్ రోడ్ను మంజూరు చేయడం వల్ల అక్కడ జరిగే ప్రమాదాలు నివారించబడతాయని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దూదేకుల పొలం నుండి పందిపంటల సింగారం రోడ్కు దాదాపు రూ. 8 కోట్లు మంజూరు కాగా అటవీ అధికారులు రోడ్ను వేయనీయడం లేదని మీద్వారా అటవీ శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా చిన్న చిన్న రోడ్లు మంజూరవుతున్నాయి కానీ, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గతంలో అటవీ హక్కుల చట్టం క్రింద పాసు పుస్తకాలను ఇచ్చినా, గత ప్రభుత్వంలో తాడ్వాయి మండలంలో మహిళలు అని చూడకుండా చెట్లకు కట్టేసి కొట్టారు, మొన్న అధామ్ నగర్లో మహిళను క్రింద పడేసి 200 మంది ఫారెస్ట్ అధికారులు వచ్చి ఆ భూమిని దున్నుకోకుండా, ఆ భూమిలో కరెంట్, బోర్లు, రోడ్లు వేయనీయకుండా ఇబ్బందులు పెడుతున్నందున, అటువంటివి జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెట్లకు కట్టేసి కొట్టడమే కాకుండా మూత్రం తాగించిన సందర్భాలున్నాయి. వాటిని కూడా సీరియస్‌గా భావించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీలకు అతీతంగా

వాస్తవాలను మాట్లాడే విద్యార్థులను చేర్పించుకునే దిశలో అందరం సహకరించి విద్యావ్యవస్థను పటిష్టం చేసే దిశలో పయనించాలని, అవకాశం కల్పించిన మీకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మందుల సామేల్ (**తుంగతుర్తి**):- ధన్యవాదాలు అధ్యక్షా. విద్య అనే అంశంలో ఒక అంబేద్కర్‌ను, ఒక మహాత్మా పూలేను, అబ్దుల్ కలాం వంటి మహనీయులను చూస్తున్నాము. ఈ సమాజం మారాలంటే ముఖ్యంగా కావలసింది విద్యే కాబట్టి, ఆ విషయాన్ని ముందుగానే గ్రహించిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు పేదల కోసం హాస్టల్స్‌ను ఏర్పాటు చేసి, అన్ని గ్రామాలలో పాఠశాలల ఏర్పాటు చేసి బ్రహ్మాండమైన విద్యను అందించింది. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్.ఆర్. శంకరన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ప్రపోజల్ చేసి దానిని కొనసాగించగా విద్యా వ్యవస్థ నడుస్తుంది. మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ యూనివర్సిటీల విద్యార్థులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకొని లాఠీలకు, తూటాలకు, బాష్పవాయువులకు ఎదురొడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్కరన్న వెళ్లి వారిని చూసిన పాపాన పోలేదు. కానీ, ఒక వ్యాపారమైతే మధ్యలో జరిగింది. మల్లారెడ్డికి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి యూనివర్సిటీలొచ్చాయి. వారికైతే యూనివర్సిటీల వ్యాపారం బాగానే జరిగిందని గానీ, ఇది ఎట్ల అయ్యిందో నాకైతే తెలియదు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారి నుండి అంతరాయం)

నీకు ఏం తెలుసు, నువ్వు అక్కడున్నావా, ఇక్కడున్నావా? నీకు ఏం తెలియదు ఊరుకో. నువ్వు అక్కడ లేవు, ఇక్కడ లేవు, అటుపోయి అటు అంటున్నావు, ఇటు వెళ్లి ఇటు అంటున్నావు దాని గురించి మాట్లాడే అర్హత నీకు ఎక్కడిది? ఊరుకో.., మానవ మనుగడ సాగించాలంటే విద్య అవసరం. అధ్యక్షా, మొన్న మా తుంగతుర్తి హెడ్‌క్వార్టర్‌లో ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను 8 గంటలకు వెళ్లి విజిట్ చేసాను.

5.50 సా. అక్కడ 36 మంది టీచర్లు ఉండాలి. నేను వెళ్లి చూస్తే, ఐదుగురు టీచర్లు మాత్రమే ప్రేయర్‌కి హాజరయ్యారు. ఐదుగురు టీచర్లే హాజరయ్యారు ఏంటని అడిగితే, ఐదేండ్ల నుండి ఇదేవిధంగా కొనసాగుతుందన్నారు. 670 మంది విద్యార్థులున్న పాఠశాలలో ఐదుగురు టీచర్లు ఉండడం ఏమిటి? తెల్లారితే పరీక్షలు ఉన్నాయి అని అంటే, మమ్మల్ని ఎవరు పట్టించుకోరు సార్ అని అంటున్నారు. వెంటనే కలెక్టర్ గారికి ఫోన్ చేసి, అందరికీ మెమోలు ఇప్పించండి అని అంటే, సూర్యాపేట కలెక్టర్ గారు మెమోలివ్వడం జరిగింది. ప్రభుత్వానికి ఇంకొక మాట విజ్ఞప్తి చేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూల్స్ గానీ, ప్రభుత్వ హైస్కూల్స్ గానీ మిగతా అన్ని పాఠశాలల్లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఎవరూ సమయానికి వచ్చేట్లు కనిపించడం లేదు. ఉదాహరణకు నేను ఆ స్కూల్ విజిట్ చేసినప్పుడు చూడడం జరిగింది. గతంలో 2014 నుండి 2024 వరకు ఆ పాఠశాలలను పట్టించుకున్న పాపాన పోలేదు, ఆ పిల్లల దగ్గరికి పోయిన నాథుడే లేడు. కాబట్టి ఇవన్నీ కనిపెట్టిన మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగి, పైకి వస్తేనే ఈ సమాజానికి బాగుంటుందని రాష్ట్రప్రభుత్వం ఆలోచించి 40% మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు ఆడపిల్లలకు 200% కాస్మొటిక్ ఛార్జీలు పెంచడం జరిగింది. కనుక ఈ విద్యార్థులు డ్రాపౌట్స్ అయ్యారని అవుతల ఒక మాట, ఇవుతల ఒక మాట మాట్లాడుతున్నారు. డ్రాపౌట్స్ అయ్యారనే లెక్కలు ఎవరు తీసుకున్నారు? ఎవరు డ్రాపౌట్స్ అయ్యారని మీరు మాట్లాడుతున్నారు? అర్థం, పర్థం లేకుండా మాట్లాడి ప్రభుత్వం మీద బురదజల్లె ప్రయత్నం చేయకండి. కానీ, ప్రభుత్వం మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచడంతో పిల్లలందరూ ఒక సిస్టమెటిక్‌గా, పద్ధతిగా నేను రెసిడెన్షియల్ స్కూల్ పోయి చదువుకోవాలని ఆలోచనలో ఉన్నారు. అందుకే భారమైనప్పటికీ యూనిఫామ్, బుక్స్‌లు వంటివన్నీ జూన్ 12న స్కూల్ ప్రారంభమైనప్పుడే ఇవ్వడం జరుగుతుంది.

అదేవిధంగా వారికి బ్రహ్మాండమైన పౌష్టికాహారం పెట్టి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు,

అగ్రకులాల్లో పేద పిల్లలకు కూడా మంచి విద్యను అందించాలనే సంకల్పంతో ఉంది. అందుకే మీరు అవుతల ఒక తీరుగా, ఇవతల ఒక తీరుగా మాట్లాడుతున్నారు. ఆ విధంగా కాకుండా విద్య అనేది అందరికీ ఒకే విధంగా ఉండాలనే బాధ్యత ఉంది. నా నియోజకవర్గంలో దాదాపు నెలకు రెండు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను విజిట్ చేస్తాను. నేను ఎమ్మెల్యే అయిన తరువాత నా మొదటి జీతం స్కూల్‌కి డొనేట్ చేశాను. ఎందుకంటే, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎస్సీ, ఎస్టీ పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు రిజర్వేషన్ తీసేస్తే కొట్లాడి, ఆ రిజర్వేషన్‌ను కంటిన్యూ చేయించడం వల్ల వేలాది మంది పిల్లలు అక్కడ చదువుతున్నారు. అందుకే, హాస్టల్స్‌లో అర్ధాకలితో ఉండి చదువుకున్న వాళ్ళం కాబట్టి మాకు ఆ బాధలు తెలుసు. పిల్లలను అశ్రద్ధ చేస్తే ఈ వ్యవస్థ కుప్పకూలిపోతుందని, మీరు ఎన్ని విమర్శలు చేసినప్పటికీ, రేపటి తరాన్ని ముందు వరసలో ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా సామాజిక ఆలోచనతో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం విద్య పట్ల గట్టి సంకల్పంతో ఉంది. అందుకే, విద్యను కూడా ముందుకు తీసుకెళ్ళడానికి రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని మనవి చేస్తూ, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీ ఆదినారాయణ మూడు నిమిషాల్లో పూర్తి చేయాలి.

శ్రీ జారె ఆదినారాయణ (అశ్వారావుపేట):- అధ్యక్షా, ఈ రోజు విద్యపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. అదేవిధంగా ఒక వ్యాయామ క్రీడాకారునిగా, ఉపాధ్యాయునిగా రాజకీయాలకు అరంగేట్రం చేసిన తరువాత ఈ రెండు అంశాలపై మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమరిని కోరుతున్నాను. ఈ రోజు మాట్లాడటం కోసం నిన్న రాత్రి అనేక సబ్జెక్టులను తయారు చేయడం జరిగింది. ఉదయం పాఠశాలకు వెళ్ళేటప్పుడు ఎంత త్వరగా వెళతామే అదేవిధంగా నేను ఈ రోజు సభకు అరగంట ముందే రావడం జరిగింది. ముందే వచ్చినందుకు మొదటగా స్పీకర్ గారు నా పేరే చదివారు. కానీ, ఇప్పుడు అవకాశం వచ్చినందుకు మీకు నేను ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2025-26 బడ్జెట్‌లో రూ. 23,108 కోట్లు కేటాయించడం తెలంగాణ విద్యార్థి లోకం కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేస్తుంది.

అదే విధంగా, విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, విద్య అనేది సింహపు పాల వంటిదని, వాటిని త్రాగిన వారు గర్జించకుండా ఉండలేరని డా.బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పడం జరిగింది. విద్య గురించి చిన్న పాట పాడతాను అధ్యక్షా.

'విజ్ఞానంతోనే వికసించు జగత్తు
పసిపిల్లల చదువే దానికి విత్తు.... '2'
లేగదూడ గంతులు పసిడిపూల కాంతులు
గాలితరగ పిలుపులు సెలయేటి అలల పరుగులు
ప్రకృతిలో అణువణువూ పసిపిల్లల అమ్మఒడి.. '2'
ఆ ప్రేమను పంచాలి పిల్లలకు చదువుల బడి.. '2'
విజ్ఞానంతోనే వికసించు జగత్తు
పసిపిల్లల చదువే దానికి విత్తు....'

(ఈ సందర్భంలో గౌరసభ్యులు కరతాళ ధ్వనులతో అభినందించారు.)

ధన్యవాదాలు అధ్యక్షా. అదేవిధంగా రాష్ట్రంలోని విద్యారంగం ఉన్నటువంటి పరిస్థితుల్లో గత ప్రభుత్వ హయాంలో గురుకులాల సంఖ్య 1,023కి పెరిగినప్పటికీ, వాటికి సొంత భవనాలు లేక నేటికి అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను రూ. 200 కోట్లతో సొంత భవనాలు 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంతో ఒక్కొక్కటి నిర్మించ బడుతున్నాయి. వీటిలో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన ఉండబోతోంది. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ రూపురేఖలు మార్చడానికి విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి అధ్యాయనం చేయించడం జరుగుతోంది. అదే విధంగా,

విద్యార్థులు విద్యా ప్రగతికి తీసుకున్నటువంటి చర్యలు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2021లో కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఎడ్యుకేషన్ చేస్తుంది. దీని ప్రకారం తెలంగాణలోని విద్యార్థులు అన్ని అంశాలలో నేషనల్ యావరేజ్ కంటే తక్కువ ప్రావీణ్యత కలిగి ఉన్నారని చెప్పడం జరిగింది. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 21 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇవ్వడంతో, 35 వేల మంది ఉపాధ్యాయులను బదిలీ చేయడం వల్ల వారందరూ ఉత్సాహంగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాలకు సరైన వారిని ఎంఈఓ ఇంఛార్జ్‌గా ఏర్పాటు చేసి విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించుటకు ముందడుగు వేయడం జరిగింది. అదేవిధంగా, డీఎస్సీ ద్వారా 11,062 మందిని ఉపాధ్యాయులుగా నియమించడం జరిగింది. నాకు 3 నిమిషాలపాటు సమయమే ఇచ్చారు. 4 పేజీలు ప్రక్కన పెట్టేశాను.

6.00 సా. ప్రతి పాఠశాలలో ప్రహరీగోడ, మరుగుదొడ్లు నిర్మించాలని మనవి చేస్తున్నాను. ప్రతి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను నియమించడం, పాఠశాలలు శుభ్రంగా ఉంచేందుకు తగు సిబ్బందిని నియమించడం, శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను తొలగించి, కొత్త భవనాలను నిర్మించడం, ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించడం, ప్రతి పాఠశాలలో స్కౌటింగ్ అండ్ గైడింగ్ ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, నేను ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిగా రాజకీయాల్లోకి రావడం, మొదటిసారి వ్యాయామ విద్య గురించి చెప్పే అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే కృతనిశ్చయంతో దృఢమైన సంకల్పాన్ని ఏర్పాటు చేసుకొని క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని, సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా సమగ్ర క్రీడా విధానాన్ని ప్రవేశపెట్టి 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు ముఖ్యమంత్రి గారికి నా తరపున, క్రీడాకారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ బడ్జెట్‌లో క్రీడాకారులకు 465 కోట్లు కేటాయించినందుకు కరతాళ ధ్వనులతో వారు క్రీడా మైదానాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల వలన శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ క్రీడా మైదానాలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. కానీ అవి గులకరాళ్ళున్న ప్రాంతాల్లో, వాగులు వంకలున్న ప్రాంతాల్లో, ఇసుకదిబ్బలున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది.

నేను కూడా గతంలో 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేశాను. అందులో ఒక పది సంవత్సరాలు అక్కడనే ఉన్నాను. ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిగా మంచి అవకాశమొచ్చింది, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా వేదికలను ఏర్పాటు చేస్తుంటే చాలా అద్భుతంగా ఉన్నాయని నేను అనుకున్నాను. కానీ, ఎక్కడ చూసినా ఎక్కువ శాతం రాళ్ళు, గులకరాళ్ళున్న ప్రాంతం, ఇసుకదిబ్బలున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. తక్కువ శాతం మాత్రమే వారికి ఉపయోగపడే విధంగా తయారు చేయడం జరిగింది. చాలా క్రీడా మైదానాలు నేటికి చాలా నిరుపయోగంగా ఉన్నాయి. మనం సత్వరమే గ్రామీణ క్రీడాకారులను తయారు చేసే ఉద్దేశంతో వీటిని మళ్ళీ తీసుకురాగలిగితే అద్భుతంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తయారు చేసే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గ్రామస్థాయి నుండి క్రీడాకారులను తయారు చేసే విధంగా రూపకల్పన చేయడం గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించడం, అలాగే మండలానికి ఒక మిని స్టేడియం ఏర్పాటు చేయడం, పాఠశాలలో వ్యాయామ విద్యను ప్రవేశపెట్టడం, పాఠశాల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ విద్యా పోస్టులను భర్తీ చేయడం, గ్రామీణ క్రీడా మైదానాలను బాగు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం వలన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది.

అలాగే, పిఈటి నుండి పిడి గా అప్‌గ్రేడ్ చేసినందుకు, ఫిజికల్ డైరెక్టర్‌గా ప్రమోషన్ పొందిన వారి తరపున ప్రత్యేకంగా ప్రభుత్వానికి, ప్రభుత్వం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న పిఈటీలను కూడా పిడిగా అప్‌గ్రేడ్ చేయాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి (మల్కాజ్‌గిరి):- ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వానికి తమరి ద్వారా రెండు మూడు సూచనలు చేయదలచుకున్నాను. ఇది విమర్శ కాదు కానీ, అక్కడ స్కూల్స్‌లో జరుగుతున్న ఇబ్బందులు తెలియజేస్తున్నాను. ఉదాహరణకు మా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఇరవై స్కూల్స్‌కు 'మన ఊరు-మన బడి' క్రింద 459 లక్షల రూపాయల బడ్జెట్ ఇచ్చారు. కేవలం 113 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇంకా 346 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలి. ఇందులో నేను ఏమి తప్పు పట్టుకోవడానికి చెప్పడం లేదు. ఎందుకు చెబుతున్నానంటే అన్ని సగం సగం పనులు అయ్యాయి. టాయిలెట్స్ ఆరు ఫీట్‌ల గోడ లేసింది కానీ, పెంకులు వెయ్యలేదు. టాయిలెట్స్ ఫిక్స్ చేయలేదు. కంపౌండ్‌వాల్ సగం కట్టి ఆపేశారు, రూమ్స్‌ను సగం కట్టి ఆపేశారు. ఇప్పటి వరకు ఖర్చు పెట్టిన డబ్బులు వృధా పోకుండా 'మన ఊరు మన బడి' స్కూల్స్‌ను పూర్తి చేయాలని కోరుతున్నాను.

అలాగే, కేంద్ర ప్రభుత్వం స్పాన్సర్ చేసే 'పియం ఉషా' పథకం క్రింద ప్రతి డిగ్రీ కాలేజీకి ఐదు కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. గత విద్యాసంవత్సరంలో కూడా మనం ఈ పథకం క్రింద 200 కోట్ల రూపాయలను కేటాయిస్తే మనం ఉపయోగించుకోలేకపోయాము. కేవలం ల్యాండ్ టైటిల్స్ లేకపోవడం మూలాన, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు మనం ల్యాండ్ ఇవ్వగలిగితే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఈ ఐదు కోట్ల రూపాయలను తీసుకునే అవకాశముంటుంది. ఉదాహరణకు మా మల్కాజ్‌గిరి డిగ్రీ కాలేజీలో వెయ్యి మంది డిగ్రీ విద్యార్థులు, పన్నెండు వందల మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఉంటారు. వీళ్ళు ఉన్న రూమ్స్‌నే షేరు చేసుకుంటున్నారు. దాని పక్కనే రెండు ఎకరాల ప్రభుత్వ ల్యాండ్ ఉంది. ఆ రెండు ఎకరాల ప్రభుత్వ ల్యాండ్ వీళ్ళకు ఇవ్వమని చెప్పి నేను కలెక్టర్ గారికి, అందరికి విన్నవించుకున్నాను. లేదంటే అది కబ్జాకు గురవుతుంది. ఆ రెండు ఎకరాలు పక్కకు ఆనుకొని ఉంది కాబట్టి ఆ ల్యాండ్ ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, అందరికి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మీద ఒక అపోహ ఉంది. ఆ కాలేజీలు కేవలం డబ్బులు సంపాదించుకోవడానికే అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. ఇక్కడ నేను ఒక్కటే ఒక్కటి చెప్పదలుచుకున్నాను. దావోస్‌కు వెళ్ళి శ్రీధర్ బాబు గారు, అంతకు ముందు మా మంత్రి కేటీఆర్ గారు పెట్టుబడులు తీసుకొచ్చారంటే మన హైదరాబాద్‌లో ట్రైన్డ్ మ్యాన్‌పవర్ ఉంది కాబట్టే ఇంత పెద్ద ఎత్తున కంపెనీలు ఇక్కడికి వచ్చి పెట్టగలుగుతున్నాయి. దీనికి ఉదాహరణ ఏంటంటే మన తెలంగాణలో 176 ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే ప్రైవేట్‌లో 156 కాలేజీలు ఉన్నాయి. దీనిలో 1లక్ష 09వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. మొత్తం ప్రైవేట్‌లో చదువుతున్న వారు 93 శాతంగా ఉన్నారు. ప్రభుత్వం ఇంకా కాలేజీలు ఓపెన్ చేస్తే ఎవరికి అభ్యంతరం ఉండదు. ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పబడుతుంది.

అదేవిధంగా, మెడికల్ కాలేజీలకు సంబంధించి 50% సీట్లు ప్రభుత్వానికి సరెండర్ చేస్తారు. ఇందులో కూడా చాలా మంది ఫీజ్ రియింబర్స్‌మెంట్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మీరు దీన్ని ఒక ఎకోసిస్టంలా ఇండస్ట్రీలకు ఏ విధంగా భూమినిచ్చి, కరెంట్, నీళ్ళు ఫ్రీగా ఇచ్చి అన్ని ఫ్రీగా ఇస్తారో దీన్ని కూడా ఇదే విధంగా చూసి ఈ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే సరిపోతుంది. ఇక్కడు మనం 119 మంది ఎమ్మెల్యేలం ఉన్నాము, ఈ ఎమ్మెల్యేలకు కొడుకులు గానీ, పెద్దవాళ్ళైతే మనవళ్ళు గానీ ప్రైవేట్‌లో చదవడం లేదా. కాబట్టి దయచేసి ఈ ఎకోసిస్టంకి ఇది కూడా తోడ్పడుతుందని చెప్తూ, అన్యథా భావించవద్దని, ఈ అవకాశమిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ వాకిటి శ్రీహరి (మక్తల్):- అధ్యక్షా, టైం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నేను

సమయం ఎక్కువ తీసుకోను. మా నియోజకవర్గంలో ఉన్న అతి పెద్ద సమస్య ముంపు గ్రామాల సమస్య. మా ముంపు గ్రామాల సమస్య ఎంతవరకు దారి తీసిందంటే, కొన్ని సంవత్సరాల నుంచి ఈ ముంపు గ్రామాల సమస్య పరిష్కారానికి నోచుకోక మా దగ్గరున్న బూద్‌పూర్ గానీ, నెరెడుగొమ్ము గానీ జీ.ఓ 122ని మాత్రమే ఇచ్చారు కానీ, ఇప్పటి వరకు ఆ గ్రామాలను షిఫ్ట్ చేయలేదు. వారి జీవన విధానం వర్ణనాతీతంగా ఉంది. చాలా దౌర్భగ్యపు, దుర్భర స్థితిలో ఆ గ్రామాలు మునిగిపోయి ఉన్నాయి.

దానికి నోటిఫికేషన్ వేస్తేనే గానీ ప్రక్రియ కొనసాగుతుంది. మిగతా అనుగొన్నపల్లి, దాదాన్‌పల్లి, విద్యోల్లి గ్రామాలకు రావాల్సిన బెనిఫిట్స్ ఇంకా రాకా చివరికి గుళ్ళను కూడా షిఫ్ట్ చేసి, వాటికి పిల్లర్స్ వేసి పూర్తి చేయలేని దౌర్భాగ్యపు పరిస్థితిలో ఉన్నది.

ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లో మళ్ళీ కొత్తగా వచ్చిన మక్తల్, నారాయణ్‌పేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూములను తీసుకునే ప్రక్రియ వల్ల రైతులు బాధపడుతున్నారు, వారు ఆందోళనలో ఉన్నారు. ఈ వేదిక ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మక్తల్, నారాయణ్‌పేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఎటువంటి భయాందోళనలు అవసరం లేదు. ఖచ్చితంగా పూర్తి స్థాయిలో ఈ భూములు పోయే మన కాట్రపల్లి, ఎర్రనాధంపల్లి, కొంత మంతన్నగూడు అదే మాదిరిగా బాపూరు, ధంతన్‌పల్లి, ఊట్కూరు గ్రామాల్లోని రైతులు ఎవరూ కూడా భయందోళనలు చెందాల్సిన అవసరం లేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు వేదిక మీదనే పరిపూర్ణంగా, రైతులు అన్యాయం కాకుండా కాపాడుకుంటామని చెప్పారు కాబట్టి, ఒక భరోసా ఇవ్వడానికి మాత్రమే ఈ అవకాశాన్ని తీసుకున్నాను. అన్యధా భావించకుండా, రైతులకు ఒక నమ్మకం కలిగిద్దామనే ఒక ప్రయత్నం చేశాను. కాబట్టి దయచేసి ఈ వేదికద్వారా ముంపు గ్రామాలు గతంలో బాధపడ్డ వారు కానివ్వండి, వారికి నోటిఫికేషన్ ఇచ్చే విధానం కానివ్వండి, ఇప్పుడు మక్తల్, నారాయణ్‌పేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఇస్తున్న రైతులకు మన వేదిక ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో ఒక భరోసా కల్పించి, మన ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా వారిని ఆదుకుంటారని నమ్మకాన్ని కలిగించే విధంగా ఈ అవకాశాన్ని తీసుకున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

6.10 సా. **శ్రీ బీర్ల అయిలయ్య (గవర్నమెంట్ విప్)** :- ధన్యవాదాలు అధ్యక్షా, ఆర్ అండ్ బి శాఖమీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిరోడ్డు ఒక భవిష్యత్తు సృష్టిస్తుంది అన్న నానుడి ఎప్పటి నుండో ఉంది. రహదారుల చరిత్ర గతిని మార్చేస్తుంది అనేకకొత్త అవకాశాలు కల్పిస్తుంది. రహదారుల నిర్మాణం అభివృద్ధి రాష్ట్ర భవిష్యత్తు మీద ఆధారపడి ఉంది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా గౌరవ రేవంత్‌రెడ్డి గారు, ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నేతృత్వంలో ఈ బడ్జెట్‌లో రూ.5,970కోట్లు కేటాయించడం జరిగింది. ఇది చాలా గొప్ప విషయం. అదేవిధంగా గత పదేండ్లలో రోడ్లు నామమాత్రంగానే వేశారు. గత ఏడాది కురిసిన వర్షాలకు R&B రోడ్లు ఎక్కువగా ధ్వంసమైనాయి. దానికి మన ప్రభుత్వం ఒక నోడల్ ఏజెన్సీ నియమించడం ద్వారా రహదారుల భద్రతా విషయంలో మన ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి. ప్రశాంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ గత పదేండ్లలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ రోడ్లు, 4 లైన్స్ వేశామని చెప్పారు. మా ఆలేరులో తండాలు ఎక్కువగా ఉన్న మారుమూల ప్రాంతం మాది. ఇప్పటికి ఒక ప్రాంతానికి ఇంకొక ప్రాంతానికి లింకు రోడ్లు లేవు. మట్టి రోడ్లతో ఉన్నాము. గత ఐదేండ్ల క్రితం ఇప్పుడున్న ఆర్ అండ్ బి మంత్రిగారు అప్పుడు ఎంపీ గా ఉన్నారు. వారు కేంద్రాన్ని ఒప్పించి మా ఆలేరు నియోజకవర్గంలో ఫ్లైఓవర్‌లు గానీ, బిటిరోడ్లు శాంక్షన్ చేసిన ఘనత గౌరవ ఆర్‌అండ్‌బి మంత్రిగారిది. అదేవిధంగా వంగపల్లి గానీ జీడిపల్లి గానీ అక్కడ హైవేల మీద ఫ్లైఓవర్‌లు నిర్మించిన ఘనత మా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిది.

ఇప్పుడు R&B శాఖామంత్రిగా వచ్చిన తరువాత మా ఆలేరు నియోజక వర్గానికి వడపర్తి, చీకటిమామిడికి 18కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారు. యాదాపూర్ నుండి జలాల్‌పూర్ కు కూడా తండాలకు మన ప్రభుత్వం వచ్చాక

బిటీ రోడ్లు అయినవి. గత ప్రభుత్వ హయాంలో కురిసిన వర్షాలకు బ్రిడ్జిలు కొట్టుకొనిపోయి ఇద్దరు బాలికలు కూడా బొంగుళూరు దగ్గర కొట్టుకొనిపోయారు. దానికి కూడా ఈరోజు మంత్రిగారు బ్రిడ్జ్ శాంక్షన్ చేశారు. పుణ్యక్షేత్రమైన కొలనుపాక, సోమేశ్వర ఆలయానికి ఎంతో మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ కూడా ఫ్లైఓవర్ లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ జలమయమైతాయి. దానికి కూడా మొన్ననే మంంతిగారు 18 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డు, ఫ్లైఓవర్ నిర్మించడం చాలా గొప్ప విషయం. మా మండలానికి చాలా రోడ్లు అధ్వానంగా ఉన్నాయి గత ప్రభుత్వం వారు గజ్వేల్ నుండి ఫామ్ హౌజ్ నుండి యాదగిరిగుట్టకు నాలుగు లైన్లు వేశారు. దేని కోసమో గానీ సరిగా డబ్బులు రాకపోవడంతో ఆ కాంట్రాక్టర్లు సగం సగం చేసి అక్కడక్కడ ప్యాచ్ వర్క్స్ వదిలేశారు. ఎదురెదురు వాహనాలు ఎక్కువ రావడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. గౌరవ మంత్రి గారు తురకపల్లి నుండి యాదగిరిగుట్టకు నాలుగు లైన్లు ఉందో అది త్వరగా కంప్లీట్ చేయాలని కోరుకుంటున్నాను. రాయగిరి నుంచి తుర్కపల్లి వరకు సుమారు ఏడెనిమిది గ్రామాలు RRRలో పోతున్నాయి. మరి మా అదృష్టమేందో మా రాయగిరి నిర్వాసితులకు ఎక్కువ భూములు పోతున్నాయి. ఇప్పటికి మూడు నాలుగుసార్లు పోతున్నాయి. అక్కడ మార్కెట్ వాల్యూ రెండు, మూడు కోట్ల రూపాయల విలువ ఉంటే మన ప్రభుత్వం ఇరవై లక్షలు, ముప్పై లక్షలు మాత్రమే అంటే రైతులు చాలా నష్టపోతున్నారు. రాయగిరి ప్రజలు RRR కోసం చాలా భూములు కోల్పోయారు కాబట్టి వారి మీద ప్రేమతో ఎక్కువ నష్ట పరిహారం ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఇంకొక చిన్న విషయం అధ్యక్షా, RRR బాధితులను ఆదుకోని కొంత ఎక్కువ ఇవ్వాలి, అదేవిధంగా గత ప్రభుత్వం మండలాల ఏర్పాటు చేసింది. ఆ మండలాలకు పోలీస్‌స్టేషన్ గానీ, ఎమ్‌డి ఆఫీసు గానీ, ఎమ్ఆర్ఓ ఆఫీస్ గాని కేటాయించలేదు కాబట్టి ఈ ప్రభుత్వమైనా, ఆర్ అండ్ బి మంత్రిగారు ఆ బిల్డింగ్‌లు కేటాయించి, బాధితులను ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మన ప్రభుత్వం వచ్చాకనే ఇంతో అంతో తండాలకు గూడాలకు రోడ్లు శాంక్షన్ చేసుకున్నాము. అందుకే మన ప్రభుత్వానికి ప్రజల నుండి మద్దతు వస్తోంది కాబట్టి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి గారు మా వెనుకబడ్డ ఆలేరుకు, తండాలకు గూడాలకు రోడ్లు వేయాలని మీద్వారా కోరుతున్నాను థాంక్యూ అధ్యక్షా.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- వాయిదా ప్రతిపాదనలు .. శ్రీ కె తారకరామారావు గారు మరియు ఇతరులు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ర్యాలీలు,ధర్నాలపై ఆంక్షలు విధించడం గురించి చర్చించాలని ఇచ్చిన ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు .. రాష్ట్రంలోని మాజీ సర్పంచ్‌ల బిల్లులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు మరియు ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లింపు గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడంమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు.. రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు ఏజెన్సీల ద్వారా కాకుండా కార్పోరేషన్ ద్వారా చెల్లించాలని మరియు ఇతరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయినా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2024-25

MR. SPEAKER:- I request the Deputy Chief Minister (Finance & Planning and Energy) to present the "Supplementary Estimates of Expenditure for 2024-25".

SRI BHATTI VIKRAMARKA MALLU (HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to present the "Supplementary Estimates of Expenditure for 2024-25"

MR.SPEAKER:- The "Supplementary Estimates of Expenditure for 2024-25" are presented.

I request the Minister for Health and Medical on behalf of the Chief Minister to give reply to the Demands for Grants on School Education, Higher

Education and also on the Demand on Technical Education.

SRI DAMODAR RAJANARASIMHA:- (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, Demands on Education, Primary Education, School Education, Intermediate Education, Higher Education, Technical Education:

సమాజంలో అన్నింటిలో ముఖ్యమైన అంశం విద్య. Education is the process of acquiring knowledge, skills and values that empower individuals to become responsible citizens, contribute to social equality, economic growth and the overall development of the nation. ప్రధానంగా ఇది నా అభిప్రాయం. Health and education are the dearest subjects or the concerns of every family in the society. It is also the responsibility of the Government. ఇంక ఏశాఖ తీసుకున్నా, ఏ అంశం తీసుకున్నా అన్నింటిలో ప్రధానమైనది విద్య,వైద్యం. ఇందులో రాజకీయాలు,విమర్శలు పోకుండా సూచనలు, సలహాలు.. if there is a criticism, it should always be a constructive criticism but ultimately it is concerned with the society. Any family's weakness is the children education and health of the family. Investing in education is investing in future. మా స్కూల్ ఎడ్యుకేషన్, ప్రైమరీగానీ, అప్పర్ ప్రైమరీ గాని, సెంకడరీ గానీ మేజర్ ఆబ్జెక్టివ్ 100శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండాలి. క్వాలిటి ఎడ్యుకేషన్ ఉండాలి ఆనాడు 2009లో Right to Education Act ను ఇంప్లిమెంట్ చేయాలి. Learning interventions ఉండాలి టీచర్స్‌కు ట్రెయినింగ్ ఉండాలి. అన్నింటిలో ప్రధానంగా infrastructure development. మన దగ్గర గవర్నమెంట్ స్కూల్స్ ఉన్నాయి, కస్తూర్బా స్కూల్స్, మోడల్స్ స్కూల్స్ , బ్లైండ్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్ ఉన్నాయి గౌరవ సభ్యులు ఒక్క అంశం విశ్లేషణ చేసుకోవాలి.

6.20 సా. అధ్యక్షా, 2014ను నేను బెంచ్ మార్క్ ఎందుకు పెట్టానంటే, it is not criticism. మనందరం అధ్యయనం చేసుకోవాలని చెప్పి. ఆనాడు 2014లో ప్రభుత్వ పాఠశాలలు 28,405 ఉంటే, ఆనాడు విద్యార్థుల సంఖ్య 27లక్షలు ఉంటే, ఈనాడు 19 లక్షలకు తగ్గింది. అంటే, సుమారు ఏడున్నర, ఎనిమిది లక్షల విద్యార్థుల సంఖ్య తగ్గింది. It is very alarming. పది సంవత్సరాలల్లో సుమారు ఏడున్నర, ఎనిమిది లక్షలు తగ్గింది. కానీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆనాడు 1.75లక్షలు ఉంటే, ఈనాడు అది 4.76లక్షలకు పెరిగింది. జీరో ఎన్‌రోల్‌మెంట్ అంటే ఐదువేలు, ఆరువేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు, అవి సత్యదూరపు మాటలు. Zero enrolment as in December 1913 and in that Primary Schools 1813, Upper Primary Schools 49, High Schools 33, మళ్లీ ఈ సంవత్సరం 79 పాఠశాలల్లో స్ట్రెన్త్ పెరిగి ఆ పాఠశాలలు పని చేస్తున్నాయి.

రిక్రూట్‌మెంట్స్ sanctioned post 1,25,690 ఉంటే, working strength 1,09,163 ఉంది. ప్రధానంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం DSC 2008 Appointment on Contract Basis. ఆ తరువాత 11,062 సంఖ్యతో డిఎస్‌సి ప్రకటన చేయడం జరిగింది.

2015 తరువాత సుమారు 21,419 మందికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది. upgradation of post of language pandits and PET లు 8,630 మరియు 1,849 మంది.

ఆరు సంవత్సరాల తరువాత బదిలీలు చేయడం జరిగింది. జి.ఓ.317 కింద 2,240 మంది ఉపాధ్యాయులకు స్పౌజ్ మరియు మ్యూచ్‌వల్ కింది బదిలీలు చేపట్టడం జరిగింది. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి టెట్ నిర్వహించాలి. మా ప్రభుత్వం రెండుసార్లు టెట్ నిర్వహించడం జరిగింది.

ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ప్రస్తావించదలచుకున్నాను. Two alarming factors are there. ప్రభుత్వ పాఠశాలల్లో intake పడిపోయిందని గౌరవ సభ్యులందరు చెప్పారు. 2014లో ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 289 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. మనందరికీ తెలిసిన విషయమే, ప్రశస్తం పొందిన స్కూల్ సర్వేయల్. 1971-72లో ఆనాడు శ్రీ పి.వి. నర్సింహారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగింది. ఆ పాఠశాల నుండి ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, గ్రూఫ్-1

అధికారులు, మేధావులను ఆ రెసిడెన్షియల్ స్కూల్ సమాజానికి అందివ్వడం జరిగింది.

రాష్ట్ర విభజన తరువాత 734 కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్స్, అందులో రాష్ట్రంలో మొత్తం రెసిడెన్షియల్ స్కూల్స్ 1023 అయితే, అందులో 662 రెసిడెన్షియల్ స్కూల్స్ రెంటెడ్ బిల్డింగ్స్‌లో పని చేస్తున్నాయి. 662 రెసిడెన్షియల్ స్కూల్స్ రెంటెడ్ బిల్డింగ్స్‌లో ఉన్నాయంటే సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు రెంటెడ్ బిల్డింగ్స్‌లో చాలీచాలని వసతులతో వాష్‌రూమ్స్ సరిగ్గా లేవు. అకామడేషన్ సరిగ్గా లేదు, క్లాస్‌రూం అదే, డార్‌మెటరీ అదే. చిన్న కిచెన్, డైనింగ్ అదే. ఆ పరిస్థితుల్లో 662 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌ని మంజూరు చేయడంలో తప్పులేదు. కానీ, ముఖ్యంగా ఆ పిల్లలకు అది శాపం కాకూడదు. It should not be a compulsion, it should not be a pain. Parents are more worried about the security and comfort of the child. ఇది నా కంపల్షన్, ఇది నా ఆర్థిక, సామాజిక స్థితిగతులు. నేను ఆ స్కూల్‌లో చేర్పిస్తే రెంటెడ్ బిల్డింగ్, అకామడేషన్ చక్కగా లేదు. ఈ రకంగా ఈ వ్యవస్థ ఉంది.

ఈ మధ్య కాలంలో, నేను స్వతహాగా. Particularly I believe in girl child education. ప్రత్యేకంగా నా ఇంట్రెస్ట్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ఎక్కడైతే అమ్మాయిల రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటాయో. I make a point to visit there. If the girl is educated, the family is educated and I believe in that concept. ఈ మధ్యలో నా ప్రాంతంలో ఉన్నటువంటి రెసిడెన్షియల్ స్కూల్స్ విజిట్ చేయడం జరిగింది. I have spent lot of time with them. Every child has a hidden talent. Every child is blessed. కానీ, మనం. ప్రభుత్వాలు ఏవి ఉన్నా it is our basic responsibility. ఆ పిల్లలకు కొద్దిగా క్వాలిటీ ఎడ్యుకేషన్, దాంతో సహా ఆ కంఫర్ట్స్ అనేటివి. ఒక 500 మంది, 600 మంది అమ్మాయిలు చదువుతుంటే వారికి 5, 10 వాష్‌రూమ్స్ ఉంటే ఎంత కష్టం అవుతుంది. When I personally visited there, I was moved. అప్పుడు నాకున్న influence గానీ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా కొన్ని నిర్మాణాలు, కొన్ని మరమ్మతులు, electrical repairs, furniture, purchasable items ఏర్పాటు చేసే దిశగా నా ప్రయత్నం, నా కృషి ఉంది. మా ప్రభుత్వం కూడా కట్టుబడి ఉంది. నాకు అర్థం అయింది ఏమంటే, కామన్‌గా అందరికీ ఇది. ఏ నియోజకవర్గమే గానీ, ఏ ప్రాంతమే గానీ, పార్టీలకు అతీతంగా అన్నింట్లో మొదటి అంశం infrastructure. Spacious class rooms, labs, drinking water, washrooms and the most important is Quality Education. ఈరోజు క్వాలిటీ ఎడ్యుకేషన్ imparting education in English, strengthening of language, skill development. Strength of the government with regard to teaching is that our teachers are meritorious teachers. Our teachers are meritorious teachers and they should be given training once in every year.

నాలుగు రోజులో, ఐదు రోజులో శిక్షణను ఇవ్వాలి. అన్నింట్లో ప్రధానమైంది పేరెంట్స్‌కి మానసికంగా, psychologically ఇది నా స్కూలు, ఆ ambients, ఆ branding అనేది తృప్తిని, కాన్ఫిడెన్స్‌ని, నమ్మకాన్ని కలిగించాలి. The most important thing is the Ambients, the branding, then the ownership comes up. మనం విద్యకు ఎంత ప్రాధాన్యతను ఇస్తామో, the luckiest part for schools is every Zilla Parishad High Schools has a minimum of 3 to 4 acres of play ground and every Mandal has a minimum of 6 to 8 Zilla Parishad High schools. క్రీడల మీద కూడా, ఫైన్ ఆర్ట్స్ మీద కూడా. Over all inclusive development అంటే, sports, fine arts పైన గానీ, వీటన్నింటిపైన మనం దృష్టి పెట్టాలి. ఆ దిశగా మా ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

6.30 సా. అధ్యక్షా, మిడ్ డే మీల్స్ విషయానికి వస్తే, Mid Day Meal the way it's have been enhanced from Rs.5.452 to Rs. 6.19 Sir in the same way Rs.8.17p to Rs.9.29p. The total cost is coming to Additional of Rs.9 Crores to Rs.10 Crores. Uniforms, stitching రేట్లను రూ.50/- నుండి రూ.75/-లకు పెంచడం జరిగింది. The issue is with regard to Amma Adarsha Patashala, Mana Ooru Mana Badi... మన ఊరు మన బడి కార్యక్రమానికి దాదాపు

రూ.648కోట్లను క్లియర్ చేసాము. వీటికి సంబంధించి ఉన్న పెండింగ్ బిల్స్‌ను త్వరలోనే క్లియర్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Amma Adarsha Patashala క్రింద ఆ importance, ఆ ప్రత్యేకత, ఆ responsibility, ఆ బాధ్యత అనేది ఆ self help groups కి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, అది drinking water గానీ, mid day meal గానీ, uniform stitching గానీ, maintenance works గానీ, వీటన్నింటిని self help groupsకి ఇవ్వడం జరిగింది. సుమారు రూ.706 కోట్లను దీనికి కేటాయించడం జరిగింది అధ్యక్షా. ఇవన్నీ పూర్తి అయితే..., భవిత సెంటర్స్..., 602 భవిత సెంటర్లు for 10,000 children with special needs, ఇవన్నీ ఒక ఎత్తైతే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్..., ప్రతి స్కూల్‌ను రూ. 200 కోట్లతో ఏర్పాటు చేస్తున్నాం. సుమారు రూ. 11,600 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయబోతున్నాము.

అధ్యక్షా, మా ప్రభుత్వం we have constituted a Education Commission. Government constituted Education Commission under the Chairmanship of Akunuri Murali to guide on policy formulation and improvements in quality of education across the state and the work as think tank in the field of education for the Government of Telangana.

ఇక Intermediate Education విషయానికి వస్తే, మన ప్రభుత్వ కాలేజీలు 430 ఉండగా, intake is 1,63,000. ఇందులో కొత్తగా 8 జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేశాము. రిక్రూట్‌మెంట్‌లో... 1286మందిని నియమించడం జరిగింది. ఇక్కడ ఒకవేళ ఖాళీలు ఉన్నా, కాంట్రాక్ట్ వ్యవస్థ లేదా గెస్ట్ లెక్చరర్ వ్యవస్థలు ఉంటే వాటిని కొనసాగిస్తూ, మరలా ఎక్కడైనా అవసరముంటే, ఇంకో 400 పోస్టులు అవసరం ఉన్నాయి. దానికి సంబంధించిన ఎక్కడా కూడా గెస్టు లెక్చర్లకు ఇబ్బంది కాకుండా వారిని కూడా కొనసాగిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ప్రధానంగా ఏ గవర్నమెంట్ స్ట్రక్చర్ తీసుకున్నా, అది ఎన్ని వందల కోట్లతో నిర్మించినా, ఒక హాస్పిటలే గానీ, ఒక స్కూలే గానీ, దాని maintenance అనేది చాల ముఖ్యం. ఒక బ్రాండింగ్‌ను మెయింటెన్ చెయ్యాలన్నా, ఆ atmosphereను create చేయాలన్నా, ఆ atmosphereను కంటిన్యూ చేయాలంటే ఖచ్చితంగా ఆ maintenance ఉండాలి. జూనియర్ కాలేజీలకు సంబంధించి maintenance గ్రాంట్‌ను పెంచబోతున్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, Higher Education is the gate way to the numerous opportunities for the youth of the State. It can be a great leveler in a country like in India where socio-economic disparity persist. Former President, Dr. A.P.J. Abdul Kalam has said "learning gives creativity, creativity leads to thinking, thinking provides knowledge and knowledge makes you great". Higher Education plays a crucial role in personal, professional and societal development. It provides individual with advance knowledge, skills and opportunities contribute to the overall development of the society. Better quality of life, contribution to the economic and societal development, social awareness, skill development and critical thinking, research and renovation.

ప్రభుత్వం మహిళా యూనివర్శిటీకి చాకలి ఐలమ్మ పేరును నామకరణం చేసిన విషయం మనందరికీ తెలిసినదే. అదే రకంగా తెలుగు యూనివర్శిటికి సురవరం ప్రతాపరెడ్డి పేరును నామకరణం చేసిన విషయం మనందరికీ తెలిసినదే. Young India Skill University and Young India Physical Education Sport University establish చేశాము. యూనివర్శిటీలలో సూపర్ యాన్యువేషన్ క్రింద 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు చేయడం, కొత్తగా వీసీలను నియమించడం, ఇంకొక ముఖ్యమైన అంశం National Assessment and Accreditation Council (NAAC) states to the higher education in India it reflects the overall quality of education, research, infrastructure and institution performance. Telangana has made significant progress with 97 out of 109 eligible Government Degree College successfully accredited with NAAC. The Government City College, Hyderabad secured an A++ Grade, it is the score of CGPS score of

3.67 which is the highest NAAC score in India. Autonomous status for colleges is the recognition granted by UGC, University Grants Commission to empower Higher Education institution with the freedom to design their own curriculum, evaluation methods and administrative policies. The number of autonomous colleges in Telangana are increased to 23 to 33 making a 43% rise over the last year demonstrating the government's commitment to quality education. The National Board of Accreditation is an autonomous body under the Ministry of Education, Government of India. It evaluates an accredited technical and professional programme such as Engineering, Management, Pharmacy, Architecture 57 diploma courses offered in 28 Government Politics have been accredited to National Board of Accreditation.

Speaker Sir, an Engineering College and a Law College have been established under the aegis of Palamuru University and Satavahana University. Four new Government Colleges one in Kosgi, one is Devarakadra one is Kesamudram and one in station Ghanpur in Jangam have been established. Government Polytechnic at Kosegi and has been upgraded as a Government Engineering College, an amount of Rs. 30 Crores has been sanctioned.

Speaker Sir, new Government Polytecnic colleges, one in Kesamudram Mahabubabad and in Patancheru Sangareddy District have been established with which classes commence from academic year 2025-26. Sir, the government have recruited 240 lectures, 24 librarians and 46 Junior Assistant in the Government Polytechnic College. It was also appointed 593 Junior Assistant across 11 Universities and 36 Junior Assistants in the Government Degree Colleges through Public Service Commission. Sir, we have appointed 12 Vice Chancellors.

Speaker Sir, our 28 crores for the construction new academic block at Government Polytechnic College Warangal 25 crores of the construction of the college building as well as hostel building at Government Polytechnic College for women at Suryapet and with the 2.5 crore for renovation of building and other amenities at State Government Polytechnic, Masab Tank, Hyderabad has been sanctioned. Each of the 57 Government polytechnics were provided with an annual assistance of Rs. 20 Lakh. Sir, new course have also been introduced for BSc Honours plus Computer Science, BSc Honours plus Biotechnology, BA Public Policy plus Governance, BA HCP Special and B.COM Finance. Now with regard to the collaboration, in collaboration with the Banking, Financial service of the Insurance consortium for creating industry ready talent pool. BFSI Course Programmes have been introduced in the State of Telangana during the year 2024-25.

6.40 సా. The Telangana Council for Higher Education (TGCHE) have entered into the MoU with British council, TSAT and Bulk Drug Manufacturers Association of India (BDMAI) to introduce skill based portions and facilitate programmes and training and provide internship projects and provide employment opportunities to the students. The Osmania University and Auburn University, USA signed a MoU for faculty and student exchange programme for fostering global economic collaboration. So these are the activities in the Higher Education field. దానితో సహా రెండు అంశాలు. ఒక అంశం UGC అంశం ప్రస్తావనకు వచ్చింది. UGC has communicated a draft regulation in January, 2025 of the many provisions one of which is the great concern to the State Government. It is the elimination of the States where in the appointment of the Vice-Chancellor of the State University which are fully funded by the State Government. In this connection, Telangana State has signed a joint resolution opposing such overreaching UGC Draft regulations along with the States of Karnataka, Kerala, Tamil Nadu, Himachal Pradesh, Jharkhand, and the conference held at Bangalore on 5th February, 2025 at Thiruvananthapuram on 21st February, 2025. Telangana State has also conveyed their disagreements to the draft UGC regulations, 2025 to the UGC as well as the Minister for Education, Government of India, as it is against the principles of cooperative federalism enshrined in the Constitution of India.

Speaker Sir, అక్బరుద్దీన్‌గారు రెండు, మూడు విషయాలు ప్రస్తావించారు. ప్రధానంగా, యునివర్శిటీలలో

dropouts, detentions, syllabus, fees. దీనిపైన గతంలో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. We had a detailed elaborate discussion. There should be a common syllabus, generally we are guided by the AICTE, UGC Sir. But we have flexibility about 20% on reshaping the syllabus. దానితోసహా ఈ dropouts అనేది కొద్దిగా alarming, particularly 160 credits for 4 years. ఇది యావరేజ్‌గా రెండవ సంవత్సరం వచ్చేవరకు average 7%, 6% failures, 1% or 1 ½ % dropouts, దీనికి సంబంధించి డిస్కషన్ జరిగింది. ఈ డిస్కషన్ తరువాత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి, ప్రధానంగా syllabus commonality, fees common structure గానీ, why dropouts అనేది, ఆ తరువాత multiple entires, multiple wayouts అనే కోణంలో ఆలోచన చేసి ఒకవేళ 160 క్రెడిట్స్‌లో, 80 క్రెడిట్స్ పాస్ అవుతే, ఒక certificate ఇవ్వాలి అనే ఒక ఆలోచనతోటి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడమైనది. త్వరలోనే ఆ కమిటీ రిపోర్టు ఇస్తే, దాని ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మీకు తెలియజేస్తున్నాను.

ఈరోజు 2025-26 స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన బడ్జెట్ రూ.19,341 కోట్లు, Technical Educationకు సంబంధించి రూ.582 కోట్లు, Higher Educationకు సంబంధించి రూ.3061.17 కోట్లు.. మొత్తం రూ.22,984.69 కోట్లు, 8 శాతం increaseతోటి..ఈ బడ్జెట్‌ని...ఈ డిమాండ్స్‌ని మీ అందరు గౌరవ సభ్యులు అంగీకరిస్తారు, పాస్ చేస్తారని చెప్పి విశ్వసిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- Thank you Sir. గౌరవ మంత్రిగారు రిప్లైలో ఒకటైతే నిజాయితీగా ఒప్పుకున్నారు. Thank you so much. ఎందుకంటే, 1913 స్కూల్స్ zero enrolment అని అన్నారు, Thank you. దాంట్లో మళ్ళీ 73 ఓపెన్ చేశామన్నారు. నేను అడిగింది గతంలో కూడా కేసీఆర్ గారున్నప్పుడు 6000 స్కూళ్ళు క్లోజ్ అయినాయన్నారు కదా, రాగానే ఓపెన్ చేస్తామన్నారు కదా, వాటి గురించి అడుగుతున్నాను. వాస్తవం మాట్లాడాలని మంత్రిగారిప్పుడే అన్నారు. వాస్తవం కాబట్టే అడుగుతున్నాను. గతంలో 6000 క్లోజ్ అయినాయి, మేము రాగానే ఓపెన్ చేస్తామన్నారన్నది ప్రభుత్వం క్లారిఫై చేయాలి.

నేను రెండు, మూడు అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఒకటి విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తారా, లేదా అని అడిగాను, దానిని క్లారిఫై చేయలేదు. Kodangal లో Schools లో morning breakfast పెట్టి ఉన్నారో, అన్ని స్కూల్స్‌లో పెట్టండని అడిగాను. దాని గురించి కూడా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. Integrated Residential Schools ఏవైతే చెబుతున్నారు అవి కట్టిన తరువాత గురుకులాలలో ఉన్న పిల్లల్ని అక్కడికి షిఫ్ట్ చేస్తారా? Government School పిల్లలను అక్కడికి షిఫ్ట్ చేస్తారా? లేదంటే, కొత్తగా అడ్మిషన్స్ ఇస్తారా? అనేది క్లారిఫికేషన్ కావాలి. ఒకవేళ కొత్తగా అడ్మిషన్స్ తీసుకుంటామని అనుకుంటే Government Schools, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఏదైతే చేస్తున్నారో, వాటిని ఒకసారి చేసి వాళ్ళకు అప్పజెప్పితే, అమ్మ ఆదర్శ పాఠశాలల వారు కూడా maintenance చేసుకునే అవకాశముంటుంది. ఒకవేళ మన ఊరు మన బడిలో ఏమైనా లోపం ఉంటే, దానిని రెక్టిఫై చేసి, మార్పు చేసైనా కూడా దానిని implement చేస్తే బాగుంటుంది.

బిల్స్ కొంత ఇచ్చామన్నారు, మిగతా బిల్స్ కూడా ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. Polytechnic collegesను Engineering colleges గా చేయాలని, ఒక కమిటీ వేసి ఉన్నారు. ఒకటి కొడంగల్‌లో చేస్తున్నారు. గౌరవ మంత్రివర్యులందరూ వెళ్ళి దానికి inauguration చేసినట్లున్నారు. మిగతా కాలేజీలు కూడా upgrade చేయాలని, ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో కూడా ముస్లిం మైనారిటీలకు సంబంధించిన అమ్మాయిల కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ ఉంది, దానిని కూడా Engineering college గా చేయాలని కోరుతున్నాను.

సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి సంబంధించి వాళ్ళ సమస్యను మీరు ఎన్నికలు అవ్వగానే చేస్తామన్నారు, అది చేయాలి, తర్వాత వాళ్ళ జీతాలు మూడు నెలలు ధర్నా

చేసినందుకు ఆపేసిన జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను. యూనివర్శిటీలలో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి రిక్రూట్‌మెంట్ బోర్డ్ అనేది ఏర్పాటు చేసి, గవర్నర్‌గారి దగ్గరే ఉంది. దానిని క్లియర్ చేయించాలి. ఎందుకంటే, ప్రైవేటు యూనివర్శిటీస్‌ది క్లియర్ చేయించారు, రెండు ఫైల్స్ అక్కడుంటే ఒకటి వెంటనే క్లియర్ అయింది, వారికి పర్మిషన్ కూడా ఇచ్చేశారు, దానికి అభ్యంతరం లేదు. కానీ, మా రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి వెంటనే ఆ ఫైల్ క్లియర్ చేయించుకొని రిక్రూట్‌మెంట్ చేయాల్సిన అవసరముందని కోరుతున్నాను.

డ్వాక్రా మహిళలకి స్టిచ్చింగ్ ఛార్జెస్ ఇచ్చామంటున్నారు. రూ.50/- నుండి రూ.75/- చేశామంటున్నారు. కానీ, అక్కడికి రీచ్ అవ్వలేదు. ముందిచ్చిన రూ.50/- అవి కూడా అసలు బిల్స్ రాలేదని వారు చెబుతా ఉన్నారు. దయచేసి ఒకసారి డ్వాక్రా మహిళలు చాలా ఆశతోని ఉన్నారు, కష్టపడి కుడుతున్నారు, మళ్ళీ ఇప్పుడు అకాడమిక్ ఇయర్ ప్రారంభమైంది కాబట్టి పాతవన్నీ క్లియర్ చేయాలని కోరుతున్నాను.

డిగ్రీలో ఇప్పటి వరకు DOST ద్వారా అడ్మిషన్స్ చేశాము. దానిని క్యాన్సల్ చేయాలనుకుంటున్నారు. దయచేసి అది చేయొద్దని కోరుతున్నాను.

Junior colleges లోగానీ , degree colleges లోగానీ కొందరు పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తా ఉంటాం, కొన్ని మిస్టేక్స్ జరుగుతుంటే.. ఇప్పుడున్న పరిస్థితులో High Schools లో కూడా చాలా అవసరం. High Schools లో కూడా కౌన్సిలింగ్ పిల్లలకు పెట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే, వాళ్ళకి ఇంటి దగ్గర పేరెంట్స్ మంచి చెడు ఏమీ చెప్పరు, వాళ్ళు కూడా ఎవరితో షేర్ చేసుకోరు కాబట్టి, అక్కడ కూడా కౌన్సిలింగ్ క్లాసెస్ పెడితే బాగుంటుందని కోరుతున్నాను.

ఇదే కాకుండా, ముఖ్యంగా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు, దానిని పరిశీలించాలి. పదవ తరగతి పాస్ అవుతే పది వేల రూపాయలు, ఇంటర్ పాస్ అవుతే రూ.15 వేలు, డిగ్రీ పాస్ అవుతే రూ.20 వేలు, పీజీ పాస్ అవుతే లక్ష రూపాయలు, MPhil, Phd పాస్ అవుతే రూ.5 లక్షలిస్తామన్నారు. తప్పకుండా, ఆ దిశగా ఆలోచించి వీలైనంత తొందరలో ఇవ్వాలని... ఆరోజు ఇవన్నీ రాశాము, శ్రీధర్‌బాబుగారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

అదే కాకుండా, గెస్ట్ ఫ్యాకల్టీకి రూ.42 వేల salary పెంచుతామన్నారు. Part time lecturers కి కూడా రూ. 50 వేలు చేస్తామన్నారు. దయచేసి ఇవన్నీ పరిశీలించారు.

దీనితోబాటు పోలీస్ ఉద్యోగులకు సంబంధించి, వారి పిల్లల కోసం ఒక స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దానిలో హోంగార్డ్స్‌కు సంబంధించిన వారి పిల్లలకు కూడా అవకాశమివ్వాలని కోరుతా ఉన్నాను.

చాకలి ఐలమ్మ యూనివర్శిటీకి బయటేమో రూ. 500 కోట్లన్నారు, కానీ, ఇక్కడ వంద కోట్లే పెట్టారు. రూ. 500 కోట్లు ఖచ్చితంగా పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే, అమ్మాయిల strength చాలా ఎక్కువగా పెరుగుతున్నది. గురుకులాలు పెట్టినప్పుడు 50 శాతం గురుకులాలు అమ్మాయిల కోసం పెట్టారు. Colleges, PG Colleges కానివ్వండి, Law college, Schools కానివ్వండి, 50 శాతం అమ్మాయిల కోసమే పెట్టి ఉన్నారు. కాబట్టి ఆ యూనివర్శిటీకి అమౌంట్ immediateగా, రూ.500 కోట్లు రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

ఉస్మానియా యూనివర్శిటీ హాస్టల్ బిల్డింగ్స్ చాలా వరకు అమ్మాయిలవి, అబ్బాయిలవి స్టార్ట్ చేశాము. అవన్నీ కూడా తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

6.50 సా. అదేకాకుండా జె.ఎన్.టి.యులో 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక బిల్డింగ్ పూర్తి చేశారు. తొమ్మిది నెలల నుంచి దీని ఇనాగురేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. దయచేసి చేయమని కోరుతున్నాను. ఎందుకంటే ఊరికే ఆ భవనాన్ని అట్లా వదిలేశారు. ఉస్మానియా యూనివర్శిటీలో కూడా హాస్టల్ బిల్డింగ్ కంప్లీట్ అయింది. అక్కడ పిల్లలకి ఇబ్బందిగా ఉంది. తొందరగా ఈ భవనాలను ప్రారంభించి పిల్లలకు అందించాలని కోరుతున్నాను.

ఉస్మానియా యూనివర్సిటీ ఎక్కడికివెళ్ళినా చరిత్రలో ఉండిపోతది. ఉద్యమాలలో అయినా ఎక్కడైనా ఎందుకంటే వంద సంవత్సరాల చరిత్ర కలిగినటువంటిది ఉస్మానియా యూనివర్సిటీ. అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, ర్యాలీలు చేయొద్దని నిషేధం విధించారు. యూనివర్సిటీలో.. ప్రస్తుత సంగతి చెప్తున్నాను. అప్పుడు మేము ఎలా విద్యార్థులకు కోఆపరేట్ చేశామో యూనివర్సిటీలో ఉన్న ఏ విద్యార్థిని అడిగినా చెప్తారు. ఇప్పుడు ఈ ర్యాలీలు, ధర్నాలు నిషేధించారు. ఎప్పుడైనా కూడా యూనివర్సిటీలో విద్యార్థులు వారి వారి పరిధిలోనే చేస్తారు. మరీ శాంతిభద్రతలకి విఘాతం కలిగించేలా ఏమీ చేయరు. వారి వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తుంటారు. గతంలో ఉక్కుపాదం మోపారని మాట్లాడారు, వాస్తవానికి ఉక్కుపాదం ఇప్పుడు మోపుతున్నారు. దయచేసి మనం సాధించుకున్న తెలంగాణలో ఇదేం మార్పో ఒక్కసారి ఆలోచించండి అధ్యక్షా. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ కె.పి.వివేకానంద్(కుత్బుల్లాపూర్):- ధన్యవాదాలు అధ్యక్షా. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 2023లో మా నియోజకవర్గానికి కుత్బుల్లాపూర్ డిగ్రీ కాలేజీ కొరకు గత ప్రభుత్వంలో కేసీఆర్ గారిని రిక్వెస్టు చేస్తే మంజూరు చేయడం జరిగింది. అయితే అప్పటికే ఐదు ఎకరాలలో రెండు భవనాలను నిర్మించి జూనియర్ కాలేజీ, దాని ప్రక్కనే ఒకేషనల్ కాలేజీని నడిపిస్తున్నారు. అయితే డిగ్రీ కాలేజీ మంజూరు అయిన తరువాత ఒకే క్యాంపస్‌లో ఉండేలా డిగ్రీకాలేజీ కడదామనే ఒక ఆలోచన మాకు రాగానే.. ఇంటర్మీడియట్ బోర్డు వారు ఏమంటున్నారంటే డిగ్రీ కాలేజీకి సపరేట్ క్యాంపస్ ఉండాలి, ఇంటర్మీడియట్ బోర్డ్ వేరే, డిగ్రీ కాలేజీ బోర్డ్ వేరే అని వారు చెప్పడం ద్వారా ఆ పని పెండింగులో పడిపోయింది. అందుకే నేను మీద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేసేది ఏమిటంటే, నిన్న కూడా మా శ్రీధర్‌బాబు గారిని రిక్వెస్టు చేశాము. హెచ్.ఎం.డి.ఎకి సంబంధించిన 110 ఎకరాల స్థలం హెచ్.ఎం.డి.ఎ ఎక్సెస్ ల్యాండు జగద్గిరిగుట్ట దగ్గర అవైలబుల్ ఉంది. డిగ్రీ కాలేజీకి ఐదు ఎకరాలు మీరు టైటిల్ ఇచ్చినట్లయితే, మన స్టేట్ ఫండు కానీ లేదా సెంట్రల్ యూనియన్ ఫండ్ బడ్జెట్ కానీ లేకపోతే సిఎస్ఆర్ కానీ ఏదైనా ఐదెకరాలు సపరేట్ ఎక్స్‌క్లూజివ్ ఉంటే రేపొద్దున అటానమస్ డిగ్రీకాలేజీని డెవలప్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. జూనియర్ కాలేజీ భవనాలలో ఆ కాలేజెస్ ఉన్నప్పుడు విద్యార్థులు, స్టాఫ్ ఇబ్బందిపడుతున్నారు. ఒకసారి హెచ్.ఎం.డి.ఎ డిపార్టుమెంటుకి లిఖిత పూర్వకంగా లెటరు పెడితే, హెచ్.ఎం.డి.ఎ వాళ్లకి టైటిల్ ఇచ్చేస్తే మనకు ఫండు ప్రభుత్వం ద్వారానా? కేంద్ర ప్రభుత్వం ద్వారానా? లేకపోతే సిఎస్ఆర్ ద్వారానో తీసుకుని ఆ భవనం పూర్తిచేస్తే ఆ విద్యార్థులకు న్యాయం చేసిన వాళ్లం అవుతామని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము అధ్యక్షా.

శ్రీ మర్రి రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, మీనుంచి ప్రభుత్వానికి రిక్వెస్టు చేసేది ఏమిటంటే టైపురైటింగ్ ఇనిస్టిట్యూట్స్ అనగానే అవి అవుట్ డేటెడ్ అని చాలా మంది భావిస్తున్నారు. కానీ ఈ కంప్యూటరు యుగంలో కూడా అదే కీబోర్డు ఉంటది, అదే స్పీడునే టెస్టు చేస్తారు. ఈరోజు యుపిఎస్‌సి పరీక్షలలో టైపురైటింగ్ అని కాకుండా ఇంత టైపురైటర్ స్పీడు పాసై ఉండాలనే ఒక అంశాన్ని చేరిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఒక 50 -60 సంవత్సరాల నుంచీ ఈ టైపురైటింగ్ ఇనిస్టిట్యూట్స్ ఉన్నాయి. తరతరాల నుంచి టైపు ఇనిస్టిట్యూట్లను నడుపుతున్న వారు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారు కాబట్టి ఈ ఒక్క విషయంలో వారిని ఆదుకోవాలని నేను కోరుకుంటున్నాను అధ్యక్షా. థ్యాంక్యూ.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- థాంక్యు సార్. నేను కొన్ని అంశాలు అడిగి దానిపైన ఒక విచారణ, విచారణో లేకపోతే లోపాలో లేదా దానికి సంబంధించిన పరిష్కార మార్గాలు వీటిపైన ఒక కమిషన్ వేస్తే బాగుంటుందని మీద్వారా అడగాలి అనుకున్నాను. కానీ మంత్రిగారు చెప్పారు, మురళీగారి నాయకత్వంలో ఆయన డిజిగ్నేషన్ ఏంటో నాకు తెలియదు.. విద్యా కమిషన్ మీద వేశారు అని అన్నారు. అంటే కమిషన్ పరిధి ఏమిటో మాకు తెలవలేదు. అది టైంబౌండ్ కమిషనా? లేకపోతే just like on par with other Commissions.. ఏమిటో క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

ఎందువల్ల అంటే నేను భావించేది, మీద్వారా అడగాలనుకున్నది.. ఇంటర్మీడియట్ పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసలు చదివించే మెథడ్ Whether it is scientific method or not. Whether it is intended only to get the marks and to get the ranks so competing with each other. Because of that pressure, so many children are committing suicides and other things. అందువల్ల ఈ అంశం Whether it is Enquiry Committee, so all these points which I raised here must be put before that Committee. It is my humble request through you Sir. Whether it is scientific method or not ఇంటర్మీడియట్ సిస్టం. తరువాత మార్కులలో కుంభకోణాలు జరిగాయి అంటున్నారు. అవి జరుగుతున్నాయా? లేదా? అలాంటివి జరగకుండా ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు.

అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, సాంకేతిక కళాశాలలు, మెడికల్ కళాశాలలు, యూనివర్సిటీలు భవిష్యత్తులో సమర్థవంతంగా నడపటానికి ఏమైనా చర్యలు తీసుకునే విధంగా ఆ కమిటీకి మీరు ఏమైనా సూచనలు చేశారా? ఎడ్యుకేషన్‌లో మన రాష్ట్రం వేరే రాష్ట్రాలతోపాటూ పోటీ పడే విధంగా ఎడ్యుకేషన్ ఇండెక్స్‌లో.. మనం ఇప్పుడు ఎక్కడో ఉన్నాము. అది కూడా పాయింటు పెట్టి ముందుకు రావడానికి చర్యలు తీసుకునేవిధంగా సూచనలు, సలహాలు ఇవ్వమని ఆ కమిటీకి ఏమైనా బాధ్యతలు అప్పజెప్పారా?

అదేవిధంగా లెక్చరర్లు.. వివిధ డిపార్టుమెంట్స్‌లో డిగ్రీ, జూనియర్ కాలేజీలు అలాగే యూనివర్సిటీలలో పనిచేసే వాళ్ళు ఇంకా ఎడ్యుకేషన్ ఫీల్డ్స్‌లో ఉండే వాళ్లకి కామన్‌గా ఒకే టైపు బోధన చేసే వాళ్ళందరినీ వివిధ పేర్లతో కాకుండా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు లేదా ఇంకా ఇంకా వేరే పేర్లతో కాకుండా ఒకే డిజిగ్నేషన్ తీసుకువస్తారా? లేదా? తీసుకొచ్చి, వారి శాలరీస్ ప్యాటర్న్ ఒకేలా ఉండేలా చేస్తారా? లేదా? అదుంటే ఈ వ్యవస్థ బాగుంటుందనే ఉద్ధేశ్యంతో ఆ ప్రశ్న వేస్తున్నాను అధ్యక్షా. వీటన్నిటికీ సమాధానం చెప్పే విధంగా, ఎందుకంటే We have no such clarity. Now, I just read in Newspapers that he is appointed as a Chairman of the Commission. What is the purview of the Commission? What are the limits of the Commission? What are the things assigned to that Commission? How long that will exist? ఇవన్నీ మాకు తెలవదు అధ్యక్షా. వాటిమీద కొంచెం క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

అదేవిధంగా మా దగ్గర లెఫ్ట్‌వింగ్ ఫండ్స్‌తో ఎప్పుడో ఒక ఐటిఐ బిల్డింగు కట్టారు. దాదాపు ఆరేడేళ్ళు అయింది కట్టి. ఆ బిల్డింగు అలాగే ఉంటది. నేను లెటరు కూడా పెట్టాను. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు కూడా పాజిటివ్‌గానే స్పందించారు. కానీ నేను ఆ ప్రిన్సిపాల్‌ని ఎప్పుడు ప్రారంభిస్తారు అని అడిగితే ఫ్యాకల్టీ లేదు కాబట్టి నేను ప్రారంభించను అంటున్నారు ఆయన. కాబట్టి అది నోటు చేసుకుని, already building is ready, it is ready to be occupied, only it needs the faculty. దానిమీద ఒకటి చూడాలని కోరుతున్నాను.

అలాగే మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఇస్తామన్నారు. ఆ క్రమంలో మా నియోజకవర్గంలోని సుజాత్‌నగర్‌కి సంబంధించి నేను ఒక లెటరు ఇచ్చాను. Chief Minister Sir responded positively and the Department has also taken a decision and recommended to have a Junior college in Sujathanagar. కాబట్టి దానికి సంబంధించి కూడా ఈ అకడమిక్ ఇయర్‌లో స్టార్ట్ అవ్వడానికి ఏదైనా చర్యలు తీసుకుంటారా? లేదా? ఈ అంశాలమీద వివరణ ఇవ్వాలని కోరుతున్నాను అధ్యక్షా. థాంక్యూ.

7.00 రా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్)**:- థ్యాంక్యూ అధ్యక్షా. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పాఠశాలలు మూసివేయలేదని చెబుతా ఉన్నారు. మరి, 2014 నుండి అప్పుడు ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, ఇప్పుడెన్ని పాఠశాలలు ఉన్నాయి, ఒకసారి టేబుల్ చేయాలని కోరుతున్నాను. దాన్ని బట్టి మరి ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయో మనకు తెలిసే అవకాశం ఉంది. అదే మాదిరిగా గతంలో ఉన్న ఆరు శాతాన్ని 15 శాతానికి బడ్జెట్ పెంచుతామని, రాష్ట్రంలో విద్యా బోధన కోసం ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తామని చెప్పిన ప్రభుత్వం మరి ఎందుకని కేవలం 23 వేల 108 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది?

ఎందుకంటే 15 శాతం అంటే దాదాపు రూ.45 వేల కోట్లు అవసరం పడితే, మరి ఈ విషయంలో రాష్ట్రం ఎడ్యుకేషన్‌ని ఎందుకు చిన్న చూపు చూస్తున్నదో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా, Fees Regulatory Committee. అందరికీ తెలిసినటువంటి సమస్య, ప్రధానంగా ఈ రోజు అందరూ మాట్లాడినటువంటి అంశము ఈ Fees Regulation. ఎందుకంటే ఈ రోజు LKG కి కూడా నాలుగైదు లక్షల రూపాయలు వసూలుచేసే పరిస్థితి మనం చూస్తున్నాం కాబట్టి మరి LKG కొరకు ఈ రోజు నాలుగైదు లక్షల రూపాయలు కలెక్ట్ చేస్తున్న సందర్భంలో మనం ఎందుకు ఈ Fees Regulatory Committee ని వేయలేకపోతున్నామని మేము ప్రశ్నిస్తున్నాము. ఎందుకంటె మీరు వేసింది విద్యా కమీషన్. We are asking for Fees Regulatory Committee while the Government has appointed Education Commission. దాని విధి విధానాలు ఏమిటో కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేకపోయింది. అలాగే Fees Regulatory Committee మీద ప్రభుత్వ విధానం ఏమిటో కూడా స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మేనిఫెస్టోలో పెట్టిన అంశం కాబట్టి మేము అడుగుతా ఉన్నాము. దీని గురించి ఎక్కడా కూడా మాట్లాడటం లేదు. అదే మాదిరిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీం కూడా పూర్తిగా ఇస్తాము, రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఈ విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే అప్పుచేసి మరీ కాంట్రాక్టర్లకు బిల్లులు పే చేస్తున్నారు. మరి ఫీ రీయింబర్స్‌మెంట్ విషయంలో ఎందుకు శ్రద్ధ చూపించడం లేదని మేము అడుగుతున్నాము. ముఖ్యంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో food poisioning జరిగి, చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడమే కాకుండా, చాలామంది చనిపోయినట్లు మేము పేపర్లలో చూశాము. మరి ఈ విషయంలో విద్యా శాఖకు ప్రత్యేకమైన మినిస్టర్ లేకపోవడం, పాపం ముఖ్యమంత్రిగారి మీద బర్డెన్ పడటమో తెలవదు, దాన్ని ప్రాపర్‌గా రెవ్యూ చేస్తున్నారో, లేదో తెలియదు గాని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో ఈ food poisoning జరిగి, హై కోర్టు కూడా తీవ్రంగా ఆగ్రహించినప్పటికీ, ఇప్పటికి కూడా ఇంకా ఈ ఫుడ్ పాయిజనింగ్ తరచుగా జరుగుతున్నది. ఒక తాండూరు గురుకుల పాఠశాలనే కాదు అధ్యక్షా. నారాయణ్‌పేట జిల్లాలో మరియు మా జిల్లాలో కూడా వాంకిడి గురుకుల పాఠశాలలో కూడా ఈ food poisoning జరిగి, వేలాది మంది అస్వస్థతకి గురైన విషయంలో, ప్రభుత్వం ఏ రకమైన శ్రద్ధ తీసుకుంటున్నదో మేము అడుగుతా ఉన్నాము అధ్యక్షా.

అంతేకాకుండా ఈ రోజు టీచర్స్ బకాయిలు. రిటైరైన ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ గాని, వారికి రావలసిన పిఆర్‌సి ఇవ్వకపోవడం, సరెండర్ లీవ్ డబ్బులు ఇవ్వకపోవడము, ఈ విషయంలో దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లుగా మొన్ననే మీరు చెప్పారు. ఎప్పటిలోగా వాటిని చెల్లిస్తారో చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యంగా అక్కడ ఉన్నటువంటి infrastructure, ఈ విషయంలో అక్కడ కనీస వసతుల గురించి ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదు. ప్రత్యేకమైన నిధులు కేటాయించలేదు. కాని మేనిఫెస్టోలో మీరు అనేకమైన అంశాలను పొందుపరిచారు. ప్రాక్టికల్‌కి వచ్చేసరికి ఎక్కడా కూడా బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. మౌలిక వసతుల మీద దృష్టిపెట్టకుండా, కనీసం టీచర్లకి రావలసిన బకాయిలను క్లియర్ చేయకుండా ఏ రకంగా ఈ విద్యా వ్యవస్థను గాడిలో పెడతారో చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

SRI KAUSAR MOHIUDDIN:- Speaker Sir, through you, I would like to tell the Hon'ble Minister that our Floor Leader, Janab Akbaruddin Owaisi had spoken in detail on the Demands for Grants about Junior, Degree and Engineering Colleges. However, Hon'ble Minister has not given any clarification about the same. Through you, I would like to tell the Hon'ble Minister that sanction is required to be given for a College at Bahadurpura, Nampally, Karwan, Charminar and at all other places where our Floor Leader had given a proposal. With regard to a Junior College and a Degree College at Nampally, the file is pending in the Finance Department. Through you, I would like to ask the Hon'ble Minister about it. Thank you.

శ్రీ సి. దామోదర్ రాజనరసింహ:- అధ్యక్షా గౌరవ సభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. ముఖ్యంగా సబితా ఇంద్రారెడ్డిగారు బ్రేక్ ఫాస్ట్ స్కీంని కొనసాగిస్తారా, రెండవది ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుచేసిన తరువాత అంతకుముందు ఉన్న స్కూల్స్‌గాని, రెసిడెన్షియల్ స్కూల్స్‌గాని మూసివేస్తారా అని అడిగారు. మన ఊరు, మన బడికి సంబంధించి పేమెంట్స్ కొనసాగిస్తారా అని అడిగారు. అదే రకంగా పాలిటెక్నిక్ కాలజీల అప్‌గ్రెడేషన్ గురించి కూడా అడిగారు. అలాగే Self Help Groups కి రూ.50 నుండి రూ.70 కి పెంచడము దాని చార్జీలు వారికి రాలేదని అనడం సత్యదూరం అధ్యక్షా. బ్రేక్‌ఫాస్ట్ అనేది ప్రభుత్వ ఆలోచనలో లేదు. ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ అనేది మిగతా ఏ ఇతర పాఠశాలలకి, గురుకుల పాఠశాలలకి నష్టం జరగకుండా, మన స్కూల్స్‌ని strengthen చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టాము. అదే రకంగా యూనివర్శిటీలో నిషేధం అనేది కంప్లీట్‌గా యూనివర్శిటీకి లేదు. It is only confined to the Administrative Block అనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. పోలీస్ స్కూల్‌కి సంబంధించిన అంశం హోం డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్నది. Anything with regard to Education which is positive and constructive and has a vision, we all respect it and we should all together move forward. అలాగే గౌరవ సభ్యులు ఖాజా మొహియుద్దీన్‌గారు మాట్లాడుతూ అక్బరుద్దీన్ గారు చాలా విషయాలు ప్రస్తావించారు. ముఖ్యంగా he has described the importance of Education, we always appreciate and welcome it. DSC Urdu Posts విషయం ప్రస్తావించారు. It was implemented for the first time in 2008 and 2009 when Dr.Y.S.Rajasekhara Reddy garu was the Chief Minister and I was the Education Minister then. మళ్లీ అది రీ నోటిఫికేషన్ అయినప్పుడు ఉర్దూ మీడియాని గౌరవిస్తాము, ఆ పోస్టులు ఫిలప్ చేస్తాము. We will definitely fill up the said posts. Through you, I would like to inform this to Sri Akbaruddin Owaisi saheb. Three Language Formula గురించి కూడా వారు మాట్లాడారు. తరువాత ప్రత్యేకంగా అక్బర్‌గారు మాట్లాడింది child employment in the shops, degrees are not sufficient and skill development is very necessary అని అక్బర్‌గారు చెప్పడం జరిగింది.

7.10 రా. Again Sri Akbaruddin Owaisi saheb has mentioned about the common syllabus, detention, dropouts, the college at Bahadurpura, I have noted all these. We will take a positive call on this. వివేక్‌గారు కుత్బుల్లాపూర్‌లోని జగద్గిరి గుట్టకు షిఫ్ట్ చేయాలని ప్రస్తావిస్తూ, I don't have much information on this, I will come back to you. మా రాజశేఖర్ రెడ్డిగారు చాలా పాత కాలం నాటి టైపురైటింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏర్పాటు చేయాలని let the Government examine, it is a very good proposal మా సాంబశివరావు గారు చాలా అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఈ కమిషన్ల ఏర్పాటు మరియు ముఖ్య ఉద్దేశం గురించి మొదట అడిగారు. ఈ కమిషన్ అనేది It plays an advisory role and gives its observations and recommendations to the Government. It is a consultative commission మన అభిప్రాయాలు ఏమున్నా Ultimately this Commission guides the Government on policy decisions how to strengthen the Education System in Telangana. It will take the inputs from all the stakeholders గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టైమ్ బౌండ్ ఉన్నది కానీ, బేసిక్ రోల్ ఏమిటంటే It is not an enquiry there is an difference between the Enquiry Commission and a Commission which frames the policy and advice the Government. It frames the policy on Education and advice the Government. That is the basic role of this Commission. మా వివేక్ గారు మాట్లాడారు, తరువాత బిల్డింగ్ పూర్తి అయినది ఇనాగరేషన్ చేయాలని మీరు ప్రస్తావించారు. టీచర్స్‌కు సంబంధించి కాంట్రాక్ట్, గెజిటెడ్, రెగ్యులర్ అందరినీ ఒకే డెజిగ్నేషన్ క్రిందకు తీసుకురావాలని let us examine it and just cannot take a decision in overnight, let the Government examine it. 15 శాతం పెడతామని 8 శాతం పెట్టి చిన్న చూపు చూస్తున్నారని మహేశ్వర రెడ్డిగారు అడిగినదానికి మరియు గౌరవ సభ్యులందరూ కూడా వారి వారి అభిప్రాయాలను తెలిపారు. we have a very clear policy and commitment particularly Fee Regulatory

Committee ని త్వరలోనే అపాయింట్ చేయబోతున్నాము. Very soon we are going to appoint the Fee Regulatory Committee. కట్‌మోషన్స్ ప్రవేశపెట్టిన గౌరవ సభ్యులందరూ కూడా విత్‌డ్రా చేసుకోవాలని తమరి ద్వారా వేడుకుంటూ, ధన్యవాదాలు అధ్యక్షా.

MR. SPEAKER:- I request the Minister for Excise on behalf of the Chief Minister to give reply to the Demands for Grant Commercial Taxes and Administration. మంత్రిగారు ఇంకొకటి కూడా చదువుతాను, రెండూ కలిపి చెప్పండి. I request the Minister for Prohibition and Excise to give reply to the Demands for Grant Excise Administration and also the Demand Tourism, Art & Culture. Please.

శ్రీ జూపల్లి కృష్ణారావు (గౌరవ మద్యనిషేధ మరియు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):- అధ్యక్షా, కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ పైన సభ్యులేవరూ నాకు తెలిసి ప్రస్తావన చేయలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో కమర్షియల్ టాక్స్ ఆదాయం గతంలో Even last 2023-24 year .1% ఉండేది. అది కూడా GST compensation రూ. 625 కోట్లు వచ్చిన తరువాత కూడా .1 శాతమే ఉంది. ఈరోజున GST compensation రూ.625 కోట్లు రాకపోయినా, 2024-25కి 7.7 శాతం జీఎస్టీ ద్వారా పెరగడానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిన కారణాలో ప్రధానమైనది focusing on reversal of IGST Input Tax Rs.534 Crores, enforcing collection of Demand through GST is Rs.500 Crores, enforcing collection of VAT at 16% on Aviation Turbine Fuel is Rs.137 Crores, గతంలో ఇది రాలేదు. unique initiative of sending letters to the newly registered tax payers through registered post resulting in weeding out the fake registration thereby reducing the passing on the fraudulent Input Tax. ఈవిధంగా రకరకాల చర్యల కారణంగా కమర్షియల్ టాక్స్ యొక్క ఆదాయం ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగింది. ఈ చర్యలను ఇంకా కొనసాగించే కార్యక్రమాన్ని చేసి, ఈ శాఖ ద్వారా వ్యాపారులకు లాభార్జన ఉంటుంది కాబట్టి, ప్రొడక్షన్ ప్రాక్టీస్‌లో సి.సి. కెమెరాలను Command Control Centerలకు అనుసంధానం చేయడం, ఆ ఇండస్ట్రీ Installed Capacity ఎంత? దాని పవర్ కన్స్‌ంప్షన్ ఎంత? power as per the meter reading మీటర్ రీడింగ్ ఎంత ఉంది? variation ఉందా వంటి అంశాలను ఎక్సైజ్ శాఖలో ఉన్న పద్ధతులను అవలంభిస్తే ఖచ్చితంగా రాష్ట్ర కమర్షియల్ ఆదాయం పెరిగే అవకాశం ఉందని తెలియజేస్తూ, దీనిని సభ్యులెవరూ ప్రస్తావించనందున దీనిలో కట్ మోషన్స్ లేవని తెలియజేస్తూ, రెండవ అంశం ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డిగారు, ధన్‌పాల్ సూర్యనారాయణ గారు, కూనంనేని సాంబశివరావుగారు, అక్బరుద్దీన్ గారు ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడారు. వేముల ప్రశాంత్‌రెడ్డిగారు ప్రస్తావించిన అంశం విషయానికి వస్తే, రూ. 12 వేల కోట్ల రెవెన్యూ టార్గెట్ గతంలో ఎన్నడూలేనంతగా ఎందుకు పెంచారని, న్యూ బేసిస్ మీద బెల్టు షాపులను ఎంకరేజ్‌చేసి రాష్ట్ర ఆదాయం పెంచే కార్యక్రమం గురించి వారు ప్రస్తావించారు. అదే విధంగా ధన్‌పాల్ సూర్యనారాయణ గారు ప్రజా సంక్షేమమా? ఆదాయమా? బడ్జెట్‌లో 16 శాతం ఎక్సైజ్ ఆదాయం వంటి వాటితోపాటు ఇతర అంశాల గురించి కూడా వారు మరియు అక్బరుద్దీన్‌గారు కూడా మాట్లాడారు. no publicity campaign for prohibition, pub culture బెల్టు షాపులు వివిధ అంశాల గురించి, అదే విధంగా కూనంనేని సాంబశివరావుగారు కూడా వీటికి సంబంధించి ప్రస్తావించారు. వారు కల్లు రంగాన్ని పరిశ్రమగా చూడాలని ప్రస్తావించారు. దీనికి సంబంధించి ఈరోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆదాయం ఎక్సైజ్ ద్వారా అదనంగా రాష్ట్రఆదాయం రావాలని ఎప్పుడూ కూడా ఆలోచించలేదు, అటువంటి చర్యలు కూడా తీసుకోలేదు. వాస్తవాలు మీద్వారా ఈ సభ సభ్యులకు, ప్రజలకు తెలవవలసిన అవసరం ఉంది. ఇందులో గమనిస్తే రాష్ట్రం యొక్క ఆదాయం ఎప్పుడు ఎంత ఉన్నది, ఏ విధంగా పెరిగింది అన్న అంశానికి వస్తే 2014 జూన్ 1వ తేదీ వరకు ఈ రాష్ట్రఆదాయం సుమారుగా రూ.9 వేల కోట్ల కంటే తక్కువగా ఉంది. 2014-15 నుండి మొదలుపెడితే 2023-24 అంటే పది సంవత్సరాల కాలంలో

రూ.9 వేల కోట్లు ఉన్న ఆదాయం రూ. 34,868కోట్లకు పెరిగింది.

7.20 రా. రూ.9 వేల కోట్ల నుండి రూ.34,868 కోట్లకు పెరిగింది, అంటే, దాదాపుగా 350% పెరిగింది. యావరేజ్ చూసినట్లైతే, సంవత్సరానికి 35 శాతం పెరిగింది. 2023-24కి సంబంధించి రూ.34 వేల కోట్లు ఉంటే, అదే 35% పెరిగితే, గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన లెక్కప్రకారం పెరగాలంటే, almost more than one third అంటే, సుమారుగా రూ.12 వేల కోట్లు పెరిగి, రూ.46 వేల కోట్లు ఆదాయం రావాలి.

వాస్తవంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి 25, 2025 వరకు రూ.31,483 కోట్లు ఉంది. ఇంత స్పష్టమైన లెక్క ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం పెంచే కార్యక్రమం ఎక్కడా కూడా చేయలేదు, పెరగలేదు. ఒకవేళ పెరిగే పరిస్థితి వస్తే, దీనిలో గతంలో లిక్కర్ షాపుల ఆక్షన్ పెట్టిన కారణంగా అడ్వాన్స్‌గా ఒక రూ.2 వేల కోట్ల ఆదాయం వచ్చింది. So, almost same ఉంది. దీనికి ప్రధాన కారణం గతంలో ట్యాక్స్‌లను విపరీతంగా పెంచడం జరిగింది. ఈ ప్రభుత్వం ఎక్కడా అదనంగా ఒక్క శాతం కూడా అదనంగా ట్యాక్స్‌ను పెంచలేదు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఒకవేళ ఆదాయం పెరిగే పరిస్థితి వస్తే, మనం తీసుకునే జాగ్రత్తల కారణంగా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. అంటే, ఎక్కడైతే ట్యాక్స్ పేమెంట్ చేయకుండా.., అది ఎయిర్‌పోర్టు ద్వారా గానీ, రోడ్ల ద్వారా గానీ ఇతరత్రా కావచ్చు వీటన్నింటిని కూడా కంట్రోల్ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేను ఎక్సైజ్ మినిస్టర్ అయిన తరువాత లిక్కర్ మ్యానుఫ్యాక్చరింగ్ కావచ్చు, బీర్ కావచ్చు ప్రతి యూనిట్‌లో సీసీ కెమెరాలు పెట్టి ఆ సీసీ కెమెరాలను రాష్ట్రపోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి నిత్యం మానిటర్ చేస్తున్నాము.

అధ్యక్షా, దానితోపాటుగా, జనరల్‌గా వ్యాపరస్థులకు లాభాపేక్ష ఉంటుంది కాబట్టి, ఎక్కడెక్కడ అవకాశాలున్నా వాటిని అడ్వాన్‌టేజ్ తీసుకునే ప్రయత్నం చేస్తారు కాబట్టి, దానికి అవకాశం ఇవ్వకుండా ఎస్టాబ్లిష్ అయిన యూనిట్ కెపాసిటీ ఎంత, దానికి కావలసిన పవర్ కన్‌జంప్షన్ ఎంత? మీటర్ రేట్ ఎంత ఉంది? వీటిని కూడా క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నారు. దీనితోపాటు ఫ్లోర్ మీటర్స్ పెట్టే కార్యక్రమం జరిగింది. అంటే, ఇటువంటి స్టెప్స్ తీసుకుంటున్న కారణంగా కొద్దిగా ఆదాయం పెరిగితే పెరగవచ్చు, కానీ, పెంచాలనే ఉద్దేశంతో అయితే కాదు.

రెండవది, ఈ మధ్య కాలంలో బీర్ల ధర కొద్దిగా పెరిగింది. జనరల్‌గా గత 10 సంవత్సరాల్లో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వాటిలో వాడే ముడిపదార్థాల రేట్లు పెరిగిన కారణంగా దానికి ఒక కమిటీ వేసి, ఆ కమిటీ ద్వారా చేస్తారు. అదే పద్ధతిలో, గతంలో చేసిన విధంగా చేయడం జరిగింది కానీ, ఎక్కడా కూడా రాష్ట్ర ఆదాయాన్ని తగ్గించే కార్యక్రమం చేయలేదు. ఇప్పుడు సందర్భం వచ్చింది కాబట్టి, గతంలో టానిక్ సంస్థకు సంబంధించి స్పెషల్ రాయితీలిచ్చి, స్పెషల్ పర్మిషన్లు ఇచ్చి దాని మూలంగా టీఓటీ కన్సెషన్ ద్వారా రూ.10 కోట్లు పోయాయి. దీనికి సంబంధించిన ఎంక్వైరీ జరుగుతోంది. అది ఈ సంవత్సరానికి ఆదాయం, ఇంకా నష్టం జరిగిన వివరాలని తెలియజేస్తున్నాను.

అలాగే, దీనితోపాటుగా ఇంకా చాలా ఇష్యూస్ ఉన్నాయి. ఎందుకంటే, వీటికి స్పెషల్ పర్మిషన్ అంటే ఎక్సైజ్ ట్యాక్స్, లైసెన్స్ పీరియడ్స్ రెండు సంవత్సరాలు పెంచడం, రెన్యువబులిటీ, గంటసేపు ఎక్కువ అమ్ముకునేందుకు సమయమివ్వడం, వీటన్నింటి మూలంగా రాష్ట్ర ఆదాయానికి కొంత నష్టం జరిగింది.

అలాగే, మిగతా రాష్ట్రాలతో పోల్చినట్లైతే, ఈ సంస్థ ద్వారా పెంచిన దానిలో మన రాష్ట్రంలోనే రేట్లు తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం రేట్లను పెంచాలనే ఆలోచన చేయలేదనే విషయాన్ని ఇక్కడ గమనించాలని కోరుతున్నాను. రెండవది, బెల్ట్ షాపులను నియంత్రించే విషయంలో మేము కొత్తగా బెల్ట్ షాపులను తీసుకురాలేదు. వాటిన్నింటిని కూడా ఎక్కడో గ్రామాల్లో అందుబాటులో లేకపోతే ఎవరో తీసుకొచ్చి అమలు చేసే కార్యక్రమం చేశారు. వీటిని నియంత్రించే దానిలో మీకు ఒక

అనాలసిస్ చెప్తాను. 2017వ సంవత్సరంలో 2,899 కేసులను బుక్ చేయగా, అందులో 325 మంది అరెస్ట్ అయ్యారు. 41,317 లీటర్ల క్వాంటిటీని మరియు 30 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 2018కి సంబంధించి 7,202 కేసులు బుక్ అవ్వగా, 6,700 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 92,000 లీటర్ల క్వాంటిటీని సీజ్ చేయడం జరిగింది. 2020లో 2,762 కేసులు బుక్ అవ్వగా, 2,936 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 57,000 లీటర్ల క్వాంటిటీని సీజ్ చేయడం జరిగింది.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2024లో 7,105 కేసులు బుక్ చేసి 6,921 మంది అరెస్ట్ చేసి, 76,573 లీటర్లను సీజ్ చేయగా, 359 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ ప్రాసెస్ కంటిన్యూగా జరుగుతోంది. రేటు ధర పెంచి రాష్ట్రప్రజలను ఇబ్బందులకు గురి చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఎక్కడా కూడా లేదు.

అదేవిధంగా, నార్కోటిక్స్ డ్రగ్‌కు సంబంధించి వివిధ రకాల చర్యలు తీసుకుంటున్నాము. known sales points of Ganjai పై రెగ్యులర్ రెయిడ్స్ చేయడం, ఇట్లా రకరకాల కార్యక్రమాలు చేస్తున్నాము. ఆపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా, గతంలో జూలై 16, 2024 నాటికి పోలీస్ ఫోర్సెస్‌తో కలిసి 14 జాయింట్ రెయిడ్స్ చేసి 97 కేసులు డిటెక్ట్ చేసి 325 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 394 కేజీల గంజాయిని అట్లాగే 56 వాహనాలను, 147 మొబైల్స్‌ను కూడా సీజ్ చేయడం జరిగింది. అట్లాగే 158 మందిని బైండోవర్ చేయడం జరిగింది. 202 ఛార్జ్‌షీట్స్‌ను ఫైల్ చేయడం జరిగింది. అలాగే, పీడీ కేసులు కూడా రిజిస్టర్ చేసే కార్యక్రమం చేయడం జరిగింది. అంటే, డ్రగ్స్ మహమ్మారిని అన్ని రకాలుగా తగ్గించేందుకు చేస్తున్నాము.

అలాగే, నీరా కేఫ్‌కి సంబంధించి ఈ మధ్య కాలంలో వార్తల్లోకి వచ్చింది. నీరాకు సంబంధించి గతంలో ఒక వ్యక్తికి, సంస్థకు ఇవ్వడం జరిగింది. ఈనాడు టోటల్‌గా దీన్ని గౌడ సొసైటీకి అప్పజెప్పడం జరిగింది. ఎక్కడా ఎవరికి అన్యాయం జరగలేదు.

అలాగే, 2021లో 14 కొత్త స్టేషన్స్ ఓపెన్ చేయాలని జీఓ ఇచ్చి నాలుగు సంవత్సరాలుగా ప్రక్కన పెట్టారు అధ్యక్షా. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా 14 షాపులను ఓపెన్ చేయడం జరిగింది. Because a lot of tremendous pressures దీనిని పెండింగ్ పెట్టే కార్యక్రమం చేశారు. అంటే, పారదర్శకత ఉండాలి. ఇటువంటి రకరకాల ఒత్తిళ్ళకు లోను కాకుండా వాటిని కొత్తగా ఓపెన్ చేయడం జరిగింది.

అలాగే, ఈ డిపార్ట్‌మెంట్‌కు గడిచిన 10 సంవత్సరాల నుండి సీనియారిటీ లేదు, ప్రమోషన్లు లేవు, పోస్టింగులు లేవు, వ్యవహారం లేదు. గత 10 సంవత్సరాల నుండి పెండింగులో పెట్టిన వాటిని ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తూ, అర్హత ఉన్నా వారందరికీ ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తాము. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్సైజ్ ఆదాయం పెంచుతున్నారు, మహమ్మారి అవుతుందని గౌరవ సభ్యులు ఏదైతే ప్రస్తావించారో, అన్నీ కూడా అవాస్తవాలు. వాస్తవం ఒకటి ఉంటే, ప్రచారం మరొకటి జరుగుతోంది. గతంలో కంటే సంవత్సరానికి 30% ఆదాయం పెంచితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క శాతం కూడా ఆదాయం పెంచే కార్యక్రమం చేయలేదు.

7.30 రా. అధ్యక్షా, టూరిజానికి సంబంధించి, పర్యాటకం అంటే విజ్ఞానం, వినోదం, వినోదం కోసం ప్రయాణం చేయడం, విశ్రాంతి, వ్యాపారం కోసం లేదా సందర్శన కోసం ఏ ఇతర కార్యక్రమం కోసమైనా ప్రజలు తమ సాధారణ పరిసరాలు కాకుండా ఏదైనా ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసే సందర్భాన్ని బట్టి గంటకు మించి ఒక సంవత్సరానికి మించని సమయాన్ని గడిపితే అలాంటి వారిని పర్యాటకులుగా ప్రపంచ పర్యాటకుల సంస్థ గుర్తించింది.

అధ్యక్షా, ఈ రోజున పర్యాటక రంగం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే, తెలంగాణ స్టాటిస్టిక్స్ చూస్తే విదేశీ మారక ద్రవ్యార్జనకు పర్యాటక రంగం ఎంతో తోడ్పడుతుంది. World Travel Tourism and Council ప్రకారం పర్యాటక ప్రధాన రంగం ప్రపంచ వ్యాప్తంగా సృష్టించిన కొత్త ఉద్యోగాల్లో 1/4 అంటే 25% మొత్తం ఉద్యోగాల్లో 334 మిలియన్స్ ఉంటే 10% ఈ యొక్క టూరిజం ద్వారా, అలాగే

ఆదాయానికి సంబంధించి కూడా జిడిపిలో 10.3 ట్రిలియన్ అంటే 10.4% వాటా ఈ టూరిజం ద్వారా లబ్ధి జరుగుతుంది. ఇది రాష్ట్రాల ఆదాయనికి సంబంధించినది.

అలాగే, తెలంగాణ టూరిజానికి సంబంధించి, కొత్త రాష్ట్రమైనప్పటికీ వేలాది సంవత్సరాల చరిత్ర ఉన్నది. తెలంగాణకు ఒక ప్రత్యేకమైన అస్థిత్వం ఉంది. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు, ఆసఫ్ జాహీలు, నిజాం రాజులు పరిపాలించిన నేలగా భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనగా తెలంగాణ నిలిచింది. 'గంగా జమున తెహజీబ్' అన్నట్లుగా ఈ ప్రాంత సంస్కృతికి బలమైన ప్రతిబింభంగా నిలిచింది. కోటలు, స్మారక చిహ్నాలు, దేవాలయాలు, శిల్పకళా సంపద, బౌద్ధ జైన క్షేత్రాలు వంటి అనేక చారిత్రక సంపదలతో ఈ యొక్క పర్యాటక రంగం, మన తెలంగాణ అంత గొప్పగా ఉంది.

అయితే, ఈ యొక్క పర్యాటకానికి గత పది సంవత్సరాల నుంచి అసలు ఒక పాలసీ అంటూ లేదు. గౌరవ సభ్యులు మాట్లాడిన వారిలో చాలా మంది నియోజకవర్గానికి సంబంధించిన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. అయితే ఈ అభ్యర్థన ఏంటంటే బోటింగ్, హరిత హోటల్స్ కావాలని, వాటర్ స్పోర్ట్స్, రోప్‌వేస్, వెల్‌నెస్ సెంటర్స్, ఎకో టూరిజం, థీమ్ పార్క్స్, సస్పెన్షన్ బ్రిడ్జెస్, గ్లోబ్ గార్డెన్స్, మ్యూజికల్ ఫౌంటేన్స్, 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్, సౌండ్ అండ్ లైట్ షో వంటివి కావాలని సభ్యులు ప్రస్తావించారు. ఇటువంటి వాటి కోసం అనుమతులు మంజూరు చేయాలని అడుగుతున్నారు. వాటన్నింటినీ కూడా ఈ యొక్క కొత్త పాలసీ ద్వారా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలోనే ఈ పర్యాటక పాలసీ గురించి శాసనసభలో చర్చ చేయడం జరిగింది. అలాగే కేబినెట్‌లో ఈ యొక్క పాలసీని ఆమోదించడం జరిగింది. దీనికి సంబంధించిన జీఓని ఐదు రోజుల క్రితమే ఇవ్వడం జరిగింది. ఈ యొక్క పాలసీ బుక్‌లెట్స్‌ను సభ్యులందరికీ పంపించే ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఈ యొక్క టూరిజం పాలసీ ద్వారా వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో 15వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తూ, సుమారుగా మూడు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో ముందుకువెళ్తున్నాము.

దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులని ఆకర్షించడంలో దేశంలోని తొలి ఐదు స్థానాల్లో తెలంగాణను నిలపడమే మా లక్ష్యం. రాష్ట్ర ఆదాయంలో 10%, అంత కంటే ఎక్కువగా టూరిజం నుంచి వచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఈ యొక్క పాలసీలో మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రధానంగా కీలక ప్రాంతంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఒక గంట నుంచి రెండు గంటల దూరంలో 500 కోట్ల రూపాయల స్థాయిలో ఉండే ఐకానిక్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే, RRR గుండా డ్రై పోర్టులను అభివృద్ధి చేస్తున్నాము. ప్రత్యేక గ్రీన్ ఫీల్డ్ కారిడార్‌తో ఆంధ్ర ప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్ట్‌తో అనుసంధానం చేస్తూ నిర్మాణ సామాగ్రి, వ్యాపార పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు డ్రైపోర్టు హబ్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. RRR చుట్టూ అంతర్జాతీయ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసే పద్ధతిలో రీజనల్ రింగ్ రోడ్డు చుట్టూ అంతర్జాతీయ షాపింగ్ అనుభావాలను కల్పించడం, కొనుగోలుదార్లకు ఆకర్షణీయమైన ఆఫర్లతో షాపింగ్ పండుగను ఏడాది పొడవున నిర్వహించే కార్యక్రమం చేసే ప్రయత్నం జరుగుతుంది.

అలాగే పిపిపి విధానంలో, భూమి లభ్యతను బట్టి ఓఆర్ఆర్ ఎగ్జిట్ పాయింట్లలో మెగా రిటేల్ మాల్స్‌ను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే రివర్ ఫెస్టివల్స్‌కు సంబంధించి జట్టీలు, ల్యాండ్ స్టేషన్లు, జలక్రీడలు, హౌస్ బోట్లను అభివృద్ధి చేయడం ద్వారా గోదావరి, కృష్ణా నది పర్యాటకాన్ని అభివృద్ధి చేసి రివర్ ఫెస్టివల్‌ను ప్రారంభించడం, అడ్వంచర్ కార్యకలాపాలను, చెరువులో వాటర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌ను కూడా తొందరలోనే మీ ముందుకు రాబోతున్నాయి.

అలాగే, ప్రత్యేక టూరిజం ప్రాంతాల్లో హెలికాప్టర్ దిగే ఏర్పాట్లు, గోల్ఫ్ పర్యాటకాన్ని కూడా ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నావము. చాలా ప్రాంతాల్లో చాలా అనుకూలమైన వాతావరణం ఉంది. వెడ్డింగ్ డెస్టినేషన్స్ కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి విదేశాలకు పోతుంటాము. గోవా, దుబాయ్ వంటి ప్రాంతాలకు వెళ్తుంటారు. అంతకు మించిన వనరులు మన రాష్ట్రంలో ఉన్నాయి. దురదృష్టం ఎంటంటే ఈ యొక్క సెక్టార్‌ను టోటల్‌గా నెగ్లెక్ట్ చేసిన కారణంగా మనకు ఇన్ని అనుకూలమైన వాతావరణాలున్నా మనం ఉపయోగించుకోలేదు. దాన్ని ఈ కొత్త పాలసీ ద్వారా ఈ కొత్త ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఇవన్నీ చేస్తున్నాము.

అలాగే, ఏడాది పొడవున బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు నాగార్జున సాగర్ బుద్ధవనంలో వెల్‌నెస్ మరియు మెడిటేషన్ సెంటర్స్, వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే, వారసత్వ పర్యాటకానికి సంబంధించి, వరంగల్ కోట పరిసరాల్లోని దేవాలయాలు, పాకాల సరస్సు, గూడూర్ అభయారణ్యం, నల్గొండకు సంబంధించి పానగల్ దేవాలయ సమూహం, దేవరకొండ కోట, పాలకుర్తికి సంబంధించి పాలకుర్తి దేవాలయం, బమ్మెర పోతన గ్రామం, పెంబర్తి హస్త కళలు, చేర్యాల పెయింటింగ్స్, వల్మిడి జఫర్ గఢ్, కరీంనగర్‌కు సంబంధించి ఎలగందల్ కోట, ఫిలిగ్రీ, మంథని దేవాలయాలు, రామగిరి కోట, చార్మినార్ క్లస్టర్‌కు సంబంధించి గౌరవ అక్బరుద్దీన్ గారు ప్రస్తావించారు. చార్మినార్, మక్కామసీద్, లాడ్ బజార్, సాలార్‌జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియం, చౌమహల్లా ప్యాలెస్ వంటివి చాలా ఉన్నాయి.

హైదరాబాద్, రంగారెడ్డికి సంబంధించి మెడ్చల్ క్లస్టర్, గొల్కొండకోట, కుతుబ్‌షాహీ సమాధులు, తారామతి బరాదరి వంటివి ఉన్నాయి. తారావంతి బరాదరి గురించి ప్రస్తావించినప్పుడు, దాని వాల్యూ అనేది asset value తీసుకుంటే ఈ రోజున it will not be less than Rs. 500 crs, but the revenue it is generating is hardly 70 lakhs per annum, అంటే 500 కోట్ల విలువైన ప్రాపర్టీకి వస్తున్న ఆదాయం కేవలం కోటి రూపాయలు కూడా లేదు. ఇటువంటి కోట్ల రూపాయల విలువైన సంస్థలు, ప్రాపర్టీలు చాలా ఉన్నాయి. అంటే నిరర్ధక ఆస్తులుగా ఇవి మిగిలిపోయాయి. వీటి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. వీటన్నింటినీ కూడా వాటి విలువను బట్టి, ఏ విధంగానైతే ప్రైవేట్ రంగంలో ప్రైవేట్ వ్యాపారులు లాభార్జన చేస్తారో, అదే పద్ధతిలో అంతే స్థాయిలో రాష్ట్రంలో టూరిజం ప్రమోషన్ చేయాలంటే ఇన్వెస్ట్‌మెంట్ కావాలి.

7.40 రా. అదే పద్ధతిలో, అదే స్థాయిలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలంటే పెట్టుబడి కావాలి. పెట్టుబడి కావాలంటే రాష్ట్రం అప్పుల కుప్పగా ఉంది. రాష్ట్ర ఖజానా నుంచి ఇచ్చే పరిస్థితి లేదు. వాటి లెక్కలు కూడా చెబుతాను. అందుకోసమే పిపి కొత్త పాలసీ ద్వారా ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యంతో పెట్టుబడులను రప్పించే కార్యక్రమాన్ని చేసి వారికి రకరకాల ప్రోత్సాహకాలను ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఆ ప్రోత్సహకాలను ఇచ్చే కార్యక్రమం దాని ద్వారా చేస్తున్నాము.

అట్లాగే గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, తారామతి బారాదారి, Redevelopment of Budha purnima, కీసర గుట్ట, net zero city, ఎకో పార్కు, షామీర్‌పేట్ సరస్సు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు ఇవన్నీ చేస్తున్నాము. అట్లాగే ఎకో వెల్‌నెస్ టూరిజం, సిద్ధిపేట రంగనాయక్ సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్, గొల్లభామ హస్తకళలు, వర్గల్ రాక్ ఆర్ట్స్, నల్లమల సర్క్యూట్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, ఫరహాబాద్, సలేశ్వరం, మల్లెలతీర్థం, మన్ననూరు, ఉమామహేశ్వరం, నాగస్వామి ఆలయం, ఆంజనేయ ఆలయం, సోమశిల సర్క్యూట్ ఇవన్నీ కూడా ఇందులో భాగం. శ్రీరామ్ సాగర్ రిజర్వాయర్ బాక్ వాటర్ ప్రాంతం. గౌరవ సభ్యుల నుంచి చాలా వినతులు వచ్చాయి. జిన్నారం, కడెం, కవ్వాల్ టైగర్ రిజర్వ్, సప్త గుండాల జలపాతం, ట్రైబల్ క్లస్టర్, జోడేఘాట్, ఉట్నూర్, ఉషేగాం, కేస్లాపూర్, కాగజ్‌నగర్, టైగర్ ల్యాండ్ స్కేప్.. అట్లాగే నాగార్జునసాగర్, బుద్దిస్ట్ హెరిటేజ్, అట్లాగే బ్యాక్ వాటర్ ప్రాంతాలకు సంబంధించి అభివృద్ధి.

వికారాబాద్, అనంతగిరి హిల్స్, అనంతపద్మనాభ స్వామి దేవాలయం, కోర్‌పల్లి, పరిగి, దామగుండం.. మహబూబ్‌నగర్‌కు సంబంధించి కోయిల్‌సాగర్, పిల్లలమర్రి, మణ్యంకొండ ఇట్లా రకరకాల ప్రాంతాలు వీటితోబాటు 27 స్పెషల్ టూరిజం ఏరియాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. అందులో యాదగిరిగుట్ట.. ఆధ్యాత్మిక పర్యాటకానికి సంబంధించి స్పిర్చువల్ టూరిజం. యాదగిరిగుట్ట, భువనగిరి కోట, బస్వాపూర్, కొలనుపాక, మహదేవ్‌పురం, భద్రాచలం..

(కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకుల నుంచి అంతరాయం)

అన్నీ వస్తాయి. కొద్దిగా ఓపికతో ఉండాలి. భద్రాచలం ఆలయం, పర్ణశాల, కిన్నెరసాని డ్యాం, శాంచ్యూరీ, కనకగిరిహిల్స్, గౌరవసభ్యులు బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం గురించి కూడా అడిగారు. వ్యాస మహర్షి దేవాలయం, పరిసర ప్రాంతాలు. గౌరవ సభ్యులు చాలాసార్లు అడిగారు. వేములవాడ దేవాలయం, కొండగట్టు దేవాలయం, కోటి లింగాలు, ధర్మపురి, అలంపూర్, సోమశిల సర్క్యూట్, అలంపూర్ శక్తి పీఠం, బిచ్‌పల్లి, జడప్రోలు, కొల్హాపూర్, సోమశిల బ్యాక్‌వాటర్.. రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, లక్నవరం సరస్సు, మేడారం,భోగత జలపాతం, ఏటూరు నాగారం, అభయారణ్యం, పాండవుల గుట్ట, ఘన్‌పూర్ దేవాలయం.. చాలామంది గౌరవ సభ్యులు వీటికి సంబంధించిన అభివృద్ధి పనుల గురించి అడగడం జరిగింది.

కాళేశ్వరం దేవాలయం, గాంధారి కోట, శివరాం అభయారణ్యం, మెదక్ చర్చి, కోట, పోచారం రిజర్వాయర్, వైల్డ్ లైఫ్, ఏడుపాయల దేవాలయం, నర్సాపూర్ అటవీ ప్రాంతం, మంజీర అభయారణ్యం, సింగూర్ డ్యాం వీటన్నింటి అభివృద్ధి చేయడం వలన జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం మూలాన క్యాచ్ ఏవైతే ఉన్నాయో.. పోచంపల్లి కావచ్చు, నారాయణ పేట, గద్వాల్, కొత్తకోట కావచ్చు ఎవరైతే చిన్న చిన్న వారు వాళ్ల భుక్తి కోసం వాళ్లకు.. డిమాండ్ కల్పించడం కోసం ఈ పర్యాటక కేంద్రాలు ఉపయోగపడతాయి. వాటర్ ఫాల్స్ సర్క్యూట్– కొంరాటికల్, కుంటాల జలపాతం, పోచర్ల, గాయత్రి జలపాతాలు. బుద్దిస్ట్ సర్క్యూట్ – కొండాపూర్, ధూళికట్ట, కోరుకొండ, నేలకొండ పల్లి, బుద్ధవనం, ఫనిగిరి, గాజులపంట బౌద్ధ క్షేత్రాలు.

పెట్టుబడులను బట్టి ప్రాజెక్టుల కేటగిరిలను డిసైడ్ చేశాము. ఐకానిక్ ప్రాజెక్టులంటే రూ.500 కోట్లు అంతకంటే ఎక్కువ పెట్టుబడి, 2,000 మందికంటే ఎక్కువ మందికి ప్రత్యక్ష ఉపాధి.. దీన్ని ఐకానిక్ ప్రాజెక్టు అంటాము. మెగా ప్రాజెక్టులంటే పెట్టుబడి రూ.100 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఉండి, 500 మంది నుంచి 2,000 మంది వరకు ప్రత్యక్ష ఉపాధి.. పెద్ద ప్రాజెక్టులంటే రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు పెట్టుబడి, మధ్యస్త ప్రాజెక్టులంటే రూ.10 ఓట్ల నుంచి రూ.50 కోట్లు, సూక్ష్మ చిన్న ప్రాజెక్టులంటే రూ.10 కోట్ల వరకు.. ఈ విధంగా విభజించి ఎవరైతే వివిధ రకాల స్థాయిలను బట్టి పర్యాటకులను ఆకర్షించే కార్యక్రమాలను చూస్తూ వాళ్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము.

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ అంటే హైదరాబాద్ నగరం అవుటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం. తెలంగాణ సెమీ అర్బన్ రీజియన్ అంటే అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ప్రాంతం. గ్రామీణ తెలంగాణ రీజియన్ అంటే ట్రిబుల్ ఆర్ వెలుపలి ప్రాంతం, గ్రామీణ రింగ్ రోడ్డు. అట్లాగే ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు రావాలంటే పెట్టుబడి పెట్టాలి. అడ్వెంచర్ టూరిజం ప్రాజెక్టులకు కనీస పెట్టుబడి మొత్తం రూ.25 లక్షలుగా నిర్ధారించడం జరిగింది. దీనికి ఈబీసీపై సబ్సిడీ 25 శాతంగా ఖరారు చేయడం జరిగింది. కారవాన్ పార్కు ప్రాజెక్టులు కనీస పెట్టుబడి రూ.20 లక్షలు, సబ్సిడీ 25 శాతం. టూర్ ఆపరేటర్ల కేరవాన్ కనీస పెట్టుబడి రూ.25 లక్షలు, సబ్సిడీ 25 శాతం. హౌసింగ్ బోర్ట్స్ కనీస పెట్టుబడి ఒక కోటి రూపాయలు, ఈపీ సబ్సిడీ 25 శాతం. వేసైడ్ అమినిటీస్‌కు కనీస పెట్టుబడి రూ.2 కోట్లు, సబ్సిడీ 10 శాతం. వాస్తవంగా చెప్పాలంటే ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉంది, ఏ పర్యాటక ప్రాంతం ఎక్కడ ఉన్నాయని కనీసం సైన్ బోర్డులు కూడా లేవు. ఎక్కడైనా బుక్ చేసుకోవాలంటే ఎవరిని అడగాలో కూడా తెలియదు. వాటన్నింటికి సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో ఉండే విధంగా వెబ్ సైట్‌ను మనం లాంచ్ చేయడం జరిగింది. ఎవరు ఎవ్వరిని అడగాల్సిన అవసరం లేకుండా

వెబ్‌సైట్ ఓపెన్ చేసుకోవచ్చు, దానికి వైడ్ పబ్లిసిటీ ఇస్తాము. పర్యాటక ప్రాంతాలు ఎక్కడున్నాయో తెలుస్తాయి, ఎట్లా వెళ్లాలో బోటు రిజర్వ్ చేసుకోవచ్చు, బస్సు రిజర్వేషన్ చేసుకోవచ్చు, హోటల్స్ రిజర్వు చేసుకోవచ్చు వీటన్నింటిని చేసుకోడానికి ఏర్పాటు చేస్తాము. పర్యాటక ప్రోత్సాహక మండలికి సంబంధించి ఈ పాలసీలో (STPB-State level promotion board) ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు అధ్యక్షత వహిస్తారు, సంబంధిత శాఖ మంత్రులు సభ్యులుగా ఉంటారు. అట్లాగే యువత, అడ్వెంచర్ టూరిజం అండ్ కల్చర్ విభాగ ముఖ్య కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

పర్యాటక విధానానికి సంబంధించి వ్యూహాత్మక ప్రాజెక్టులుగా ముఖ్యమైన నిర్ణయాలను STPB తీసుకుంటుంది. వీటితోబాటుగా రకరకాల ఫిల్మ్ టూరిజం పాలసీ. పర్యాటక శాఖ మొదటిసారిగా విస్తృతమైన ప్రత్యేకమైన తెలంగాణ ఫిల్మ్ టూరిజం పాలసీని రూపొందించడానికి ప్రతిపాదిస్తున్నాము. దీని ముఖ్య ఉద్దేశాలు – తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో చిత్రీకరణ కోసం ఎక్కువ మంది సినీ దర్శకులు నిర్మాతలను ఆకర్షించడం కోసం ఈ విధంగా ఒక ప్రయత్నం చేస్తున్నాము. ఇందులో ప్రోత్సాహకాలు స్థానిక యువత.. అమ్మాయిలు కావచ్చు, అబ్బాయిలు కావచ్చు వారికి అవకాశాలు. సినిమా షూటింగ్ ప్రాంతంలో స్థానిక యువత సేవలను ఉపయోగించుకోవడం. గ్రామీణ జీవన శైలి, స్థానిక వంటకాలు, కళారూపాలు, హస్త కళలు, సాంప్రదాయాలను ప్రదర్శించడం. తెలంగాణ ఆకర్షలను హైలెట్ చేసే చిత్రాలకు రాయితీలు ఇవ్వడం. రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాలు, ప్రకృతి సౌందర్యం, అటవీ ప్రదేశాలు, జలపాతాలు మొదలైన విశిష్ట గమ్యస్థానాలు ప్రదర్శించడం కోసం సినిమాలకు ప్రోత్సాహకాలు. ఆ ప్రదేశాలను తెరపై కనీసం కొన్ని సెకన్లపాటు ప్రదర్శించేలా సూచనలు ఇచ్చే కార్యక్రమం. జాతరలు, ఉత్సవాలను చిత్రీకరించే సినిమాలకు ప్రత్యేక రాయితీలు అంటే ప్రమోట్ చేయడంలో భాగంగా తెలంగాణ ప్రత్యేకత అయిన మేడారం జాతర, పుష్కరాలు, స్థానిక జాతరలు, గ్రామ ఉత్సవాలు వంటి సాంప్రదాయాలను కథనాలలోకి చేర్చి సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. భారతదేశంతోబాటు అంతర్జాతీయ ఇండస్ట్రీస్‌ను ఆకర్షించే ప్రయత్నం. భారతదేశం మాత్రమే కాదు హాలివుడ్ ఇండస్ట్రీస్‌ను కూడా తెలంగాణ వైపు తిప్పే ప్రయత్నంలో భాగము. ఇటీవల దక్షిణాది సినిమాలకు గ్లోబల్ వేదికపై గుర్తింపు పెరుగుతున్న నేపథ్యంలో RRR సినిమా వచ్చి విజయవంతమైంది. తెలంగాణలో ఇలాంటి సంప్రాదాయపరమైన కథ, కథనాలను ప్రోత్సహించేటటువంటి కార్యక్రమం చేస్తున్నాము. అదేవిధంగా తెలంగాణ ఫిల్మ్ టూరిజం పాలసీ లక్ష్యాలు. వినోద పరిశ్రమలను అభివృద్ధి చేయడం,ప్రోత్సహించడం, రాయితీలు ఇవ్వడం ఆడియోవిజువల్ ఎఫెక్ట్స్,గేమింగ్ ఎకో–సిస్టమ్ వంటి విభాగాలకు ప్రత్యేకించి విభాగాలను రూపొందించడం. ప్రపంచ స్థాయిలో ఉత్తమ చిత్రాలను తెలంగాణ రాష్ట్రం నిర్మించేలా అత్యాధునిక సినిమా మౌళిక వసతులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేయడం....

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

చాలా మంది సభ్యులు వారి వారి నియోజకవర్గాలకు సంబంధించి పర్యాటక శాఖకు సంబంధించి కోరుతున్నారు. కొందరు ఆషామాషీ, తమాషా అనుకుంటున్నారు. రాష్ట్రం ఈ రోజు ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితి నుండి బయటపడాలంటే, రాష్ట్రఆదాయం పెరగాలంటే... ఇది కూడా మనం చూస్తున్నాము... అది కూడా చెబుతాను. అంటే ఎన్ని దేశాలలో ఈ రోజున వాస్తవంగా ....

7.50 రా. అధ్యక్షా, ఇప్పుడు దుబాయ్‌లో ఏముందీ? థాయ్‌లాండ్‌లో ఏముందీ? అట్లాగే చాలా దేశాలున్నాయి. వాటికి సంబంధించి కూడా చెబుతాను. అటువంటి ఏమీ లేనటువంటి దేశాల్లోనే అన్నీ ఉన్నప్పుడు, అన్నీ ఉన్నటువంటి మనకేమి రోగం. ఈరోజున ఎందుకు కాలేదు. అధ్యక్షా, ఎంత నిర్లక్ష్యం జరిగిందంటే. గత ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో రూ.243కోట్లు మంజూరు చేస్తే, అందులో సిద్దిపేటలోనే రూ.51కోట్లు. ఈ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో భాగంగా రూ.120కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇవన్నీ కూడా వివిధ దశలలో ఉన్నాయి. పర్యాటక అభివృద్ధి కోసం ఈ బడ్జెట్లో

ప్రభుత్వం రూ. 775 కోట్లు ప్రతిపాదించింది. గత ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల్లో రూ. 2,000 కోట్లు మంజూరు చేయగా, కేవలం రూ. 40 కోట్లు, రూ. 50 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది.

అధ్యక్షా, టూరిజం ఆధ్వర్యంలో మొత్తం 43 హోటల్స్, 32 రెస్టారెంట్స్ ఉన్నాయి. ఇందులో 23 హోటల్స్, 1 రెస్టారెంట్‌ని టూరిజం కార్పొరేషన్ నిర్వహిస్తుంది. 16 హోటల్స్, 17 రెస్టారెంట్స్ ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతోంది. అయితే, ఇందులో సుమారుగా 20 నుండి 30 వరకు totalగా de-funct అయి ఉన్నాయి. Even Haritha Hotels కూడా. అంటే, వాటిని గాలికి వదిలేయడం జరిగింది. అటువంటి వాటిని కూడా మళ్లీ ఏవిధంగా activate చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. టూరిజంని ప్రమోట్ చేయాలంటే, వాస్తవంగా మనం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ పాలసీ తీసుకోవడం జరిగింది. ఇన్‌సెంటీవ్స్ ఇస్తున్నాము.

గతంలో ఆంజనేయ రెడ్డి గారు టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు, టూరిజం డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ఆస్తుల్ని బ్యాంకుల్లో మార్ట్‌గేజ్ చేసి లోన్ తీసుకొని వాటిద్వారా హరిత హోటల్స్ నిర్మాణం చేసి మళ్లీ వాటిని రీపేమెంట్ కూడా చేసి మళ్లీ ప్రాపర్టీస్‌ని బ్యాక్ రిలీజ్ చేసుకోవడం జరిగింది. అంటే Investment చేయాలంటే, ఆ profits అనేటివి ప్రైవేట్ వాళ్లకు దక్కకుండా కార్పొరేషన్‌కే దక్కాలంటే ఏమి చేయాలనే విధంగా కూడా మేము ప్రయత్నం చేస్తున్నాము. property value ఎంతైతే ఉందో, అవి నిరర్థక ఆస్తిగా మిగలకుండా, అది ప్రైవేట్‌లో ఏ proportionలో రెవెన్యూ జనరేట్ అవుతుందో, అదే proportionలో ప్రభుత్వ ఆస్తుల్లో కూడా రెవెన్యూ జనరేట్ అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, నేను మిమ్మల్ని ఒక సలహా అడుగుతున్నాను. నేను ఒక ప్రతిపాదన గురించి చెబుతున్నాను, డెసిషన్ కాదు. ఇప్పుడు రవీంద్ర భారతీ ఉంది. I am just putting before. మంచిదా, చెడుదా మీరు చెప్పాలి. రవీంద్ర భారతీ మూడు ఎకరాల పైన ల్యాండ్‌లో ఉంది. దాని వ్యాల్యూ ఎంతుంటుందో ఇక్కడున్నటువంటి సభ్యులందరికీ తెలుసు. Actualగా దాని కెపాసిటీ ఎంతుందీ అక్కడ. I think the seating capacity is less than a thousand. వాల్యూ ఎంతుంటుందీ అంటే, దగ్గర దగ్గరగా రూ.250కోట్లు గానీ, రూ.300కోట్లు గానీ ఉంటుంది. మన దగ్గర వివిధ రకాల కళలున్నాయి. వాళ్లకి రెంటు కట్టి చేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు దానిని గనుక multi-storiedగా గనుక convert చేస్తే, మన టూరిజం డిపార్ట్‌మెంట్ యొక్క రెవెన్యూతోపాటుగా వివిధ కళలకు, వివిధ కళా రూపాలకు ఇప్పుడున్నటువంటి 500 మంది కెపాసిటీని, 5000 మంది కెపాసిటీగా కన్వర్ట్ చేయవచ్చు.

అట్లాగే ఆర్.టి.సి. క్రాస్ రోడ్డు దగ్గర ఉంది. అలాగే వివిధ ప్రాంతాల్లో మన డిపార్ట్‌మెంట్ ఆస్తులు నిరర్థకంగా ఉన్నాయి. అలాంటివి అన్యాక్రాంతం కాకుండా, వాటిని టూరిజం ప్రమోషన్‌కు, కల్చరల్ ప్రమోషన్‌కు ఉపయోగించాలనే పద్ధతిలో ఆలోచన చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. అట్లాగే SASCI ద్వారా Nallamala Tourism Circuitకు రూ. 68 కోట్లు, Ramappa Tourism circuitకు రూ. 73 కోట్లు ఇలా రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి వీటన్నింటికీ సంబంధించి.

అట్లాగే, మూసీ పునరుజ్జీవనం అంటున్నాము. మూసీకి సంబంధించి కూడా, మూసీ నదీ పరివాహక ప్రాంతాల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా మూసీ పునరుజ్జీవనం జరుగుతోంది. అక్కడ కూడా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బాపు ఘాట్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాము. ఎట్లయితే London Eye తరహాలో. Giant Observation Wheel ఏర్పాటు ఎట్లయితే ఉందో. అంటే, tallest అనేది దుబాయ్‌లో ఉంది. అటువంటివి మన రాష్ట్రానికి కూడా తేవడం మూలానా టూరిజం అనేది ప్రమోట్ అవుతుంది. రెవెన్యూ జనరేట్ అయ్యే కార్యక్రమం జరుగుతుంది.

అట్లాగే Future Cityలో కూడా Golf Course ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎందుకంటే, Golf Course ద్వారా టూరిజం పెద్దఎత్తున ప్రమోట్ అవుతుంది. అంతార్జాతీయ సమావేశాల నిర్వహణకు 20,000 మంది సామర్థ్యంతో

కూడిన ముంబయ్‌లోని Jio World Convention Centre తరహాలో ఒక వేదికను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. గతంలో హైటెక్ సిటీలో అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించుకోవడానికై దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి చాలామంది వస్తుండేడివారు. కానీ, ఇప్పుడు రిలయన్స్ వాళ్లు బాంబేలో ఒక వేదిక నిర్మించారు. దాంతో మన దగ్గరికి రావడం తగ్గిపోయి, ఇప్పుడు బాంబేకు వెళ్తున్నారు ఎక్కువమంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కుంభమేళాకు సంబంధించి అక్కడి ప్రభుత్వం ఏడెనిమిది వేల కోట్లు ఖర్చు చేయగా, వారికి దాదాపు లక్ష కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. అట్లాగే Rio Carnival లాంటి తరహాలో, Hyderabad Carnivalను కూడా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. మొత్తం ప్రపంచానికి తెలంగాణ, హైదరాబాద్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాము.

ఈమధ్య Miss World 2025 Programme కూడా జరుగుతుంది. దానిపైన కూడా రూ.250కోట్లు అవసరమా? రూ.300కోట్లు అవసరమా? అని రక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి.

(గౌరవ సభ్యులు శ్రీ కె.టి. రామారావు గారి నుండి అంతరాయం)

గౌరవ సభ్యులు, బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ కె.టి. రామారావు గారికి వాస్తవాలు చెప్పేటువంటి ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె.తారక రామారావు (మైక్ లేకుండా):- అందాల పోటీలు పెట్టే బదులు, తులం బంగారం ఇవ్వండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నేను మాట్లాడేది మీరు మొత్తం వింటే మీకు అర్థం అవుతుంది. దానిపైన మీరు మాట్లాడండి. నేను మాట్లాడిన తరువాత మీరు లేచి మాట్లాడితే నేను సమాధానం చెబుతాను. అధ్యక్షా, ఈ మిస్ వరల్డ్ అనే కార్యక్రమం మనం చూసేటువంటి కోణాన్ని బట్టి అర్థం అవుతుంది. అందాల పోటీ ఉద్దేశం. అలాగే మిస్ వరల్డ్ కార్యక్రమానికి ప్రపంచంలోని 120 నుండి 140 దేశాల ప్రతినిధులు వస్తారు. వాళ్లతోపాటుగా వారి ప్రతినిధులు వస్తారు. వారితోపాటుగా 3,500 మంది అంతర్జాతీయ జర్నలిస్ట్‌లు వస్తారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా ఈ మధ్య కాలంలో నేను లండన్ పోయినప్పుడు గానీ, అమెరికా పోయినప్పుడు గానీ తెలంగాణ నుండి అంటే. Where is that Telangana? అని అంటున్నారు. ఒక తెలంగాణ రాష్ట్రం ఉన్న సంగతి ప్రపంచంలోని చాలా దేశాలకు తెలియదు. కాబట్టి, ఈయొక్క మిస్ వరల్డ్ కార్యక్రమాన్ని అవకాశంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రాముఖ్యతను, కల్చర్‌ను, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పి ప్రపంచ టూరిస్ట్‌లను ఆకర్షించడం కోసం చేసేటువంటి కార్యక్రమం. మనం ఆ కోణంలో చూస్తే పాజిటీవ్ కనిపిస్తుంది. పొలిటికల్ యాంగిల్‌లో చూస్తే మరోటి కనబడుతుంది. కానీ, పర్పస్ అనేది ఎవరి కోసం. నిరుద్యోగ యువతీ, యువలకు కోసం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని. భారతదేశ టూరిజం ప్రపంచ పటంలో ఎక్కడుంది? భారతదేశంలో తెలంగాణ టూరిజం ఎక్కడుంది? ఎక్కడో చివరలో ఉన్నాం. కాబట్టి, దేశంలో తెలంగాణను ఒకటి, రెండు, మూడు స్థానాల్లోని స్థాయికి తీసుకువెళ్లాలనే ప్రయత్నంలో భాగంగా ఇది చేస్తున్నాము. వారు ఏమన్నారు అధ్యక్షా? రూ. 200 కోట్లు, రూ. 300 కోట్లు అని అన్నారు. వాస్తవంగా ఏమిటంటే, మొత్తంగా ఈయొక్క కార్యక్రమానికి రూ. 54 కోట్లు ఖర్చు అవుతుంది.

8.00 రా. టోటల్‌గా ఈయొక్క కార్యక్రమానికి ఖర్చయ్యేది రూ. 54 కోట్లు. ఈ రూ. 54 కోట్లలో మిస్‌వరల్డ్ ఆర్గనైజర్స్ 50 శాతం అంటే రూ. 27 కోట్లు వాళ్ళే పెడుతున్నారు. మిగిలిన రూ. 27 కోట్లు టూరిజం కార్పొరేషన్ ద్వారా... అందులో రూ. 5 కోట్లు మాత్రమే చెల్లించడం జరిగింది. మిగిలిన డబ్బు కూడా టూరిజం కార్పొరేషన్ చెల్లించనవసరం లేకుండా, అంతకు రెండు, మూడింతలు స్పాన్సర్‌షిప్ ద్వారానే డబ్బులు టూరిజం కార్పొరేషన్‌కు రాబోతున్నాయి. అంటే ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా మన తెలంగాణ యొక్క ప్రాముఖ్యతను, మన టూరిజం ప్లేసెస్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం వల్ల వచ్చే నష్టమేంది?

గతంలో బొంబాయిలో జరిగింది. వాళ్ళు దాన్ని అవకాశంగా తీసుకున్నారు. ఇతర దేశాలలో కూడా దీన్ని

మాదేశంలో పెట్టండి మాదేశంలో పెట్టండి అన్నటువంటి పోటీ ఉంది. మన దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా దీని కోసం పోటీ పడుతున్నాయి. వాస్తవం ఇదైతే, వాళ్ళు ఇంకొకటి మాట్లాడుతున్నారు. అందాల పోటీల బదులు బంగారం ఇవ్వమని వారు మాట్లాడుతున్నారు. అర్థంపర్థం లేకుండా మాట్లాడితే ఎలా? బాధ్యత ఉన్నవాళ్ళు మాట్లాడే మాటలు కావివి. అరే, ఒక మంచి పనిని చేస్తుంటే, రాష్ట్రం యొక్క ఆదాయం పెరగాలి, పేదవాళ్ళకు మేలు జరగాలి, అనెంప్లాయ్‌మెంట్ సాల్వ్ కావాలనే ప్రయత్నం మేము చేస్తుంటే, ఇటువంటి తప్పుడు ప్రచారం చేసేటువంటి కార్యక్రమాలు వాళ్ళు చేస్తున్నారు. అది వాస్తవం కాదు.

కల్చర్. అధ్యక్షా, కల్చర్ మినిస్టరంటే, చాలామంది ఆటపాటల మంత్రి అనుకుంటారు. అధ్యక్షా, కల్చర్ అంటే, సంస్కృతి. సంస్కృతి అంటే జీవనవిధానం. జీవనవిధానం అనేది అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు, అన్ని స్థాయిలవారికి, అందరికీ వర్తిస్తుంది. ఈ జీవనవిధానం అనేది ధ్వంసమయ్యింది కాబట్టే, ఈనాటి సమాజంలోని చాలా రుగ్మతలకు, ఈ దుస్థితికి ప్రధాన కారణం. అంటే, ఆలోచనా విధానం. అంటే, మన ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసినా కూడా మార్పు కొట్టొచ్చినట్టుగా ఎందుకు కనబడడం లేదు? అంటే, ఈ కల్చర్. ఒకవైపున తాతముత్తాతలు కష్టం చేసిన్రు, తండ్రులు చేసిన్రు, వాళ్ళూ చేస్తున్నారు..., మరొకవైపున ప్రభుత్వం తరపున సంక్షేమ కార్యక్రమాలనీ, పెట్టుబడులనీ... ఇవన్నీ చేస్తున్నాం. ఈరోజున వాళ్ళకు వచ్చే ఆదాయం అంతా కూడా, చదువుల పేరుమీద లక్షలు ఖర్చు పెడుతున్నారు, ఆరోగ్యం పేరుమీద లక్షలు ఖర్చుపెడుతూ, ఆస్తులమ్ముకుంటున్నారు, పుస్తెలు అమ్ముకుంటున్నారు. అంటే ఆలోచనావిధానంలో కూడా... ఒకనాటి పరిస్థితికి మళ్ళీ తీసుకురావలసిన అవసరముంది. కల్చర్ అంటే, ఆటపాటలు, డ్యాన్సులు ఒక్కటే కాదు.

మన భారతదేశానికి అత్యంత ప్రాచీన సంస్కృతి, చరిత్ర ఉంది. క్రీస్తు పూర్వం 6వ శతాబ్దంలో షోడశ మహాజానపదాలలో తెలంగాణలో అస్మక రాజ్యం, అంటే శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు, నిజాంల పరిపాలన.. అంటే వైవిధ్యభరితమైనటువంటి సాంస్కృతిక వారసత్వం తెలంగాణలో ఉంది. అట్లాగే ఇది ఉత్తరాది సంస్కృతికి, దక్షిణాది సంస్కృతికి వారధిగా ఉంది. ఇంకొకటి, ఈరోజు పేపర్లలో కొన్ని కొన్ని వార్తలు చూడాలంటే భయమనిపిస్తోంది. టీవీలలో కూడా చూడడానికి, వినడానికి కూడా భరించే పరిస్థితి లేనటువంటి వార్తలుంటున్నాయి. క్వాలిటీ ఎడ్యుకేషన్, ఆలోచనావిధానం లేకపోవడం దీనికి కారణం. ఇవన్నీ కూడా సంస్కృతి ద్వారా వస్తాయి. ఈరోజు మార్కులు రాకపోతే, ఫెయిల్ అయితే... ఆత్మహత్యలు, ప్రేమించిన అమ్మాయి పెళ్ళి చేసుకోకపోతే... ఆత్మహత్యలు, అంటే ప్రజల యొక్క ఆలోచనా విధానాన్ని మార్చడం కూడా సంస్కృతిలో భాగం, ఈ శాఖ యొక్క బాధ్యత కూడా. అందుకే చెప్పాల్సి వస్తోంది. ఒక గంట మనది కాదనుకుంటే, నిండు నూరేళ్ళ జీవితం మనదే. ఒక వ్యక్తితో కానిది సంఘటిత శక్తితో అవుతుంది.

ఈరోజు విద్యాపరంగా, ఆరోగ్యపరంగా లక్షలు ఖర్చు పెడుతున్నారు, ఆస్తులు అమ్ముకుంటున్నారు. అందుకే కల్చర్ పరంగా ఈరోజున అన్ని వర్గాలకు చెందినవాళ్ళను చైతన్యం చేయాలి. మహిళా సంఘాలను చైతన్యం చేయాలి. రైతు సంఘాలున్నాయి, యువజన సంఘాలున్నాయి. వీటన్నింటినీ కూడా గ్రామాలలో ఆర్గనైజ్ చేయాలి. ఒక్కొక్క గ్రామం నుండి లక్షల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. గ్రామంలో అందరూ అనుకుంటే, ఈ అనవసరమైనటువంటి ఖర్చు మొత్తాన్ని కూడా తగ్గించి, అంతకంటే గొప్పగా గ్రామాన్ని యూనిట్‌గా చేసే అవకాశముంది. దురదృష్టవశాత్తూ, ఆ దిశగా ఎవ్వరూ ఆలోచన చేయడం లేదు. రాజకీయాలకు అతీతంగా మాట్లాడవలసిన, చేయవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఆడంబరాలు, ఖర్చులు, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్, యువత మత్తుపదార్థాలకు అలవాటు పడడం, డిజిటల్ అడిక్షన్.... లైఫ్ ఈజ్ టూ షార్ట్, లైఫ్ ఈజ్ ప్రీషియస్. పునర్జన్మ ఉందో లేదో తెలియదు. అందుకే సమాజంలో ఆలోచన రావాలి, చైతన్యం రావాలి. అలా చేసే బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనదే. మనం గాలికి వదిలేస్తున్నాం కాబట్టే, ఇటువంటి మానసిక సమస్యలను కొనితెచ్చుకుంటున్నాం.

స్వామి వివేకానంద ఏమన్నారు? ఉక్కు నరాలు, దృఢ సంకల్పం గల యువతతోనే ప్రపంచం మారుతుంది అన్నారు.

ఇవాళ అలాంటి పరిస్థితి ఉందా? ఇలాంటి తరుణంలో సమాజంలో చైతన్యం, ప్రజల ఆలోచన జీవనవిధానంలో మార్పులు తేవడానికే ఈ సంస్కృతి, కళలు, సాహిత్యం చక్కని సాధనాలు. అందుకే,త్వరలో మేధావులతో, కవులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి, మన కళాకారుల ద్వారా ఒక ఆలోచన చేసి, పెద్ద ఎత్తున ఒక ఉద్యమ రూపం తీసుకోస్తే, తెలంగాణ కొత్త రాష్ట్రం కాబట్టి, భారతదేశానికి ఆదర్శంగా ఉండాలంటే, మన పథకాలతోపాటుగా ఈ మార్పులు కూడా అవసరమనేటువంటి వాస్తవాలను తెలుసుకోవాలి. అందుకు మన కళాకారులను కూడా మనం ఉపయోగించుకోవాలి.

గ్రామాలలో చైతన్యం తేవడంతోపాటుగా, జానపద గ్రామీణ వృత్తి కళారూపాలు, రకరకాలైన కథల వంటివున్నాయి. వాటికి సంబంధించిన వాళ్ళందరికీ కూడా మనం కొత్తగా పెన్షన్లు ఇవ్వవలసిన అవసరముంది. మేము కొత్తగా వెయ్యి, పదిహేనువందల మంది కళాకారులను తీసుకునే ప్రయత్నం కూడా చేస్తున్నాం. అదేవిధంగా టూరిజం ప్రమోషన్‌లో భాగంగా, టూరిజం ప్రదేశంలో ఎవరైతే కళాకారులున్నారో, వాళ్ళలో బీదరికం, పేదరికం చాలా ఉంది. వాళ్ళ పొట్టపోసుకోవడం కోసం, ఈ టూరిజం ప్రదేశాలలో వాళ్ళ కళలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేసి, వాళ్ళ ఆదాయాన్ని కూడా పెంచేటువంటి కార్యక్రమాలను చేస్తున్నాం.

అలాగే మిగతా రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఒక కళ ఉన్నట్లు మన తెలంగాణ రాష్ట్రానికి పేరిణి అనే కళ ఉంది. ఆ కళకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అందుకే, ఈ కళాకారులకు, సంగీత నాట్య అకాడమీలకు రూ. 4 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రగతిపథంలో ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము. 80 పాటలను ప్రత్యేకంగా ఒక పుస్తకంగా ప్రచురించడం జరిగింది. పేద వృద్ధ కళాకారులకు నెలకు రూ. 3016/-ల పింఛన్ ఇస్తున్నాం. కొత్తగా 1200ల మంది వృద్ధ కళాకారులకు కొత్తగా పింఛన్లు ఇచ్చేందుకు మేము సన్నాహాలు చేస్తున్నాం. అట్లాగే, కళాకారులను కల్చరల్ శాఖాద్వారా సన్మానించే కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాం. నెలకు రూ. 10 వేలు మనం ఇప్పటికే పావలా శ్యామల అనే సినీ కళాకారిణికి ఇస్తున్నాం. వారు చాలా పేదరికంలో ఉన్నారు. అలాగే, దర్శనం మొగిలయ్య, కిన్నెర కళాకారుడు, బలగం కొమురయ్య వీరందరికీ కూడా కోటి రూపాయల నగదుతోపాటుగా గృహ నిర్మాణం కోసం 600 గజాల నివాస స్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది.

8.10 రా. పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు సత్కారం కూడా చేసుకోవడం జరిగింది. ఒకొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఆరు మందికి గడ్డం సమ్మయ్య, కొండప్ప.. ఇలా ఆరు మందికి ఇచ్చుకోవడం జరిగింది. పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు గడ్డం సమ్మయ్యగారికి, దాసరి కొండప్పగారికి నెలకు రూ.25 వేలు చొప్పున పింఛను కూడా మంజూరు చేసే కార్యక్రమం చేయడం జరిగింది. సాహిత్య పురస్కారాలు ఇస్తా ఉన్నాం. కాళోజీ నారాయణరావు పురస్కారం, దాశరథ అవార్డు ఇస్తా ఉన్నాం. 9 మంది తెలంగాణ ప్రముఖులకు కోటి రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ద్వారా ఒకొక్కరికి కోటి రూపాయల చొప్పున బండి యాదగిరి, కీ.శే.గూడ అంజయ్యగారు, కీ.శే.గద్దర్‌గారికి, అందెశ్రీగారికి, గోరెటి వెంకన్నగారికి, సుద్దాల అశోక్ తేజగారికి, గొవిశాల జైరాజుగారికి, పాశ్యం యాదగిరి గారికి, ఎక్కా యాదగిరి రావు వంటి 9 మంది ప్రముఖులకు ఒకొక్కరికి కోటి రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. అంటే, తెలంగాణ ఉద్యమంలో వారు ప్రముఖ పాత్ర వహించారు. అంతేకాకుండా, ఈ సమాజంలో ఈ రుగ్మతులు పోగొట్టాలంటే, చైతన్యం తేవాలంటే, ఇటువంటి వాళ్ళను మనం గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి ఇవన్నీ చేస్తున్నాం.

పండుగలకు సంబంధించి బతుకమ్మ, బోనాలు పండుగలను రాష్ట్రపండుగలుగా అధికారికంగా నిర్వహిస్తున్నాం. గిరిజన, పురజన జాతరలు, ఉత్సవాలు నిర్వహిస్తా ఉన్నాం. యాదవుల సదరు సమ్మేల పనులను మొదటిసారిగా మనం ప్రకటించినాం. సమ్మక్క, సారాలమ్మ జాతర, ఏడుపాయల జాతర, నాగోబా జాతర వంటి గిరిజన జాతర్లు, కొమురవెల్లి, అయినవోలు, కొరి వీరభద్రస్వామి జాతర, ఇలా రకరకాల కార్యక్రమాలు చేస్తా ఉన్నాం.

Education syllabusలో కూడా సమాజంలో యువత పెడదారి పట్టకుండా ఉండాలంటే, కొత్తగా కొన్ని పాఠ్యాంశాలు

కూడా అందులో చేర్చాల్సిన అవసరముంది. దానికి సపరేటుగా సంబంధిత అధికార్లను పిలిచి మాట్లాడి ఒక సమీక్ష పెట్టే కార్యక్రమం చేసి, ఆ ప్రయత్నం చేసే కార్యక్రమం చేస్తా ఉన్నాం. తెలంగాణ వైతాలకుల జయంతి ఉత్సవం నిర్వహిస్తా ఉన్నాం. కాళోజి, దాశరథి సురవరం ప్రతాపరెడ్డిగారు, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. బసవేశ్వర జయంతి, ఈశ్వరీబాయి జయంతి, ఇవన్నీ రకరకాలు ఏర్పాటు చేస్తా ఉన్నాం. కళా భవనాలు.. ప్రజా కవి కాళోజి నారాయణ రావుగారి పేరిట హన్మకొండలో ఈ మధ్యనే ఆ కళాక్షేత్రాన్ని ప్రారంభించు కున్నాం. జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.సి.నారాయణ రెడ్డిగారి జ్ఞాపకార్థం బంజారా హిల్స్‌లో 3050 చ.అల విస్తీర్ణంలో సినారె సారస్వతిక సదన్ నిర్మాణానికి భూమి కేటాయింపులు చేయడం జరిగింది. పేరిణీ నాట్య కళా కేంద్రం కూడా ఏర్పరిచే ప్రయత్నం చేస్తా ఉన్నాం.

తారామతి బారాదరి పక్కన నటరాజ రామకృష్ణాగారి సమాధి స్థలంలో పేరిణీ నాట్య కళా కేంద్ర నిర్మాణానికి కూడా ఈ సంవత్సరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అంటే, ఒకవైపున టూరిజం ప్రమోషన్, మరొక వైపు కల్చర్‌ను వీటన్నింటినీ కూడా ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేసి అంతిమంగా లక్ష్యం అనేది తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాల్ని, కళలని, కళాకారులను కాపాడుకుంటూ రాష్ట్రం యొక్క ఆదాయాన్ని పెంచుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రయత్నంలో భాగంగా ఇవన్నీ చేస్తా ఉన్నాం.

గౌరవ సభ్యులు అడిగిన... majority సభ్యులందరూ కూడా బోట్లు కావాలి, tourism development కావాలి, homes, cottages వంటి రకరకాలు అడుగుతా ఉన్నారు. తప్పకుండా, రెండు, మూడు పద్ధతుల ద్వారా ఒకటి, రాష్ట్రంలో పి.పి.పి. మోడల్ ద్వారా ప్రైవేటు పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రయత్నం చేస్తూ, వాళ్ళ ద్వారా చేసేది ఒకటి చేస్తాం. రెండవది, టూరిజం శాఖకు సంబంధించి నిరర్థక ఆస్తులేవైతే ఉన్నాయో, వాటిని బ్యాంక్స్ ద్వారా ఫైనాన్స్ రెయిజ్ చేసి, ఏదైతే గతంలో చేశారో, వాటి ద్వారా ఈ వసతులు కల్పించే ఏర్పాటు చేస్తాం. కనీస అవసరాలు కూడా లేవు. రేపు అంతర్జాతీయ టూరిస్టులు ఎవరు రావాలన్నా, బాత్రూములు లేవు, ... minimum facilities లేవు. వీటన్నింటిని కూడా పెద్దయెత్తున ఈ శాఖ ద్వారా వాటన్నింటిని ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేసి, ఖచ్చితంగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా, వారి ఆకాంక్షల మేరకు తప్పకుండా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాం. Thank you Sir.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేటీఆర్‌గారూ..మీరు సూటిగా అడగండి ప్లీజ్..

శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల):- సూటిగానే అడుగుతాను సార్. కాకపోతే మంత్రిగారు సుదీర్ఘంగా చెప్పారు. మేము కూడా రెండు, మూడు విషయాలు వారికి చెప్పాలి. ఎందుకంటే, వారు గతంలో కూడా టీఆర్ఎస్ ప్రభుత్వంలో 2014 నుంచి 2018 దాకా వారు ఇదే పర్యాటక శాఖామంత్రిగా వారున్నారు. కాబట్టి, వారు చెప్పిన కొన్ని విషయాలు మేము గుర్తు చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో మనందరం పాల్గొన్నాం అందులో ముఖ్యమైన భాగం cultural renaissance అంటే సాంస్కృతిక పునరుజ్జీవనం. భాషకు, యాసకు, తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేయాలనే ఒక కసితో, commitmentతో అందరం కూడా ఎక్కడివారం అక్కడ మన సంస్కృతి మరుగునపడిపోతుందని ఆందోళన చెంది, మనందరం ఆనాడు కొట్లాడినాం. Ultimateగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా 550 మంది కళాకార్లకు తెలంగాణ సంస్కృతిని అద్భుతంగా దేశానికి తెలియజెప్పే విధంగా పెట్టాలనే ఉద్దేశ్యంతోనే సాంస్కృతిక సారథి అని కొత్త బృందాన్ని పెట్టి 550 మందికి ప్రభుత్వ ఉద్యోగులుగా, ప్రభుత్వ పేస్కేల్‌తో ఉద్యోగాలిచ్చింది, ఆనాటి కేసీఆర్‌గారి ప్రభుత్వమని వారికి నేను గుర్తు చేస్తున్నాను.

తెలంగాణ భాష, యాస, సంస్కృతి ఏదైతే గతంలో అణచివేయబడిందని మనం ఫీలైనామో, దానికి ప్రాణప్రతిష్ఠ తిరిగి పోసే ప్రయత్నం కూడా చేయడం జరిగింది.

మీకు తెలుసు, మీ జిల్లాలో రామప్ప దేవాలయం, చాలా గొప్ప దేవాలయం. ములుగు ప్రాంతంలో లక్షలాది మంది

భక్తులు పోయే ప్రాంతం, ఆ రామప్ప దేవాలయానికి కూడా మా ప్రభుత్వం ఉన్నప్పుడే కేంద్రప్రభుత్వంతో అదే విధంగా మేము విపరీతమైన ప్రయత్నం చేసి చివరికి UNESCO గుర్తింపు కూడా ఇప్పించాం. అది మన రాష్ట్రంలో మొట్టమొదటి హెరిటేజ్ సైట్. UNESCO Heritage గుర్తింపు తెచ్చింది కూడా ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వమని మంత్రిగారు మరచిపోకూడదని నేను గుర్తు చేస్తున్నాను.

మీరు పదేండ్లు ఏమీ చేయలేదన్నట్లు మంత్రిగారు చెబుతా ఉన్నారు. హైదరాబాదులో కులీ కుతుబ్‌షా టూంబ్స్ వాటి రిస్టోరేషన్‌లో ప్రభుత్వం తోబాటు, ఆఘాఖాన్ ఫౌండేషన్ సహకారం తీసుకొని టూంబ్స్ అన్నింటినీ రెస్టోర్ చేసింది ఆనాటి కేసీఆర్‌గారి ప్రభుత్వం.

వారు యాదగిరిగుట్ట టెంపుల్ టూరిజం గురించి చెప్పారు. యాదాద్రి టెంపుల్ కట్టించిందైతే కేసీఆర్‌గారి ప్రభుత్వమే కదా? Temple tourism, religious tourism అంటే, వాటిని ఇవాళ ముందుకు తీసుకుపోండి, కానీ, ఏమీ చేయలేదనడం తప్పు.

ఇంకొక్క మాట.. హైదరాబాదుకు సంబంధించి కూడా వారన్నారు. టూంబ్స్ ఒక్కటే కాదు మేము చేసింది. మన అసెంబ్లీ పక్కనే మోజంజాహీ మార్కెట్.. చిన్నప్పటి నుంచి నేను ఇక్కడే చదువుకున్నాను ఆబిడ్స్‌లో ఆ పక్కన కూడా ఉండేవాన్ని.. ఆ మోజంజాహీ మార్కెట్‌ని చాలా అద్భుతంగా, బ్రహ్మాండంగా తీర్చి దిద్దింది HMDA ఆధ్వర్యంలో, Quli Qutub Shah Urban Development Authority ఆధ్వర్యంలో మా ప్రభుత్వం. ఒక మోజంజాహీ మార్కెటే కాదు, అక్కడే ముర్గీ చౌక్, మీరాలం ట్యాంక్‌ను ఒక్కటి కాదు old city లో చాలా వారసత్వ సంపదను రెస్టోర్ చేసింది మా ప్రభుత్వం.

టూరిజంలో చాలా రకాలుంటాయి, మంత్రిగారు చెప్పారు. Religious tourism, spiritual tourism, eco-tourism, medical tourism, adventure tourism ఇవన్నింటిలో మా ప్రభుత్వం ప్రయత్నం చేసింది. రంగనాయక్ సాగర్ అన్నారు, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ఇవన్నీ కడితేనే కదా అక్కడ మీకు టూరిజంకు స్కోపు ఉంది. అవన్నీ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కట్టడం జరిగింది. సాగర్ల నిర్మాణాలు, జలాశయాల నిర్మాణాలు చేయడమే కాకుండా అక్కడ టూరిజం కోసం డబ్బులు కూడా కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వం కాదా వారిని చెప్పమనండి.

సంస్కృతి గురించి వారు చాలా విస్తారంగా చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలు భారత రాష్ట్రపతిగారితో సహా భారతదేశ ప్రముఖులందరినీ ఆహ్వానించి, ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించిన ఘనత కూడా కేసీఆర్‌గారి ప్రభుత్వానిదని వారికి గుర్తు చేస్తా ఉన్నాను.

మహాసభలే కాదు, Global Enterprenuership Summit ఆనాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీగారు, ఇవాంక, ట్రంప్‌గారు వారందరూ 2017లో వచ్చినప్పుడు ఆనాడు ఇక్కడి మంత్రిగారు అక్కడ మంత్రిగారిగా మాతోబాటు ఉన్నారు. అప్పుడు Global Enterprenuership Summit కూడా నిర్వహించడం జరిగింది.

బుద్ధవనం. నాగార్జున సాగర్‌లో జానా రెడ్డిగారు ప్రారంభిస్తే, దానిని మేము పూర్తి చేసి, inaugurate చేసి ఇవాళ జాతికి అంకితం చేసి 200 ఎకరాల పైచిలుకు, spiritual tourismలో భాగంగా బుద్ధవనాన్ని కూడా పూర్తి చేసింది కేసీఆర్‌గారి ప్రభుత్వం.

మంత్రిగారి స్వంత నియోజకవర్గం కొల్లాపూర్. ఆయన ఎంతసేపు సిరిసిల్ల, సిద్దిపేట అంటున్నారు. కొల్లాపూర్‌లో కూడా సోమశిలలో నేనూ మంత్రిగారు స్వయంగా పోయి ఆనాడు ప్రారంభోత్సవం చేసినాం. అక్కడ టూరిజం కోసం బ్రహ్మాండంగా రిసార్టులు కట్టించి, వాటర్ ఫ్రంట్‌లో బ్రహ్మాండమైన కాటేజీలు కట్టించి, వాటిని కూడా కేసీఆర్‌గారి ప్రభుత్వం పూర్తి చేసింది.

వరంగల్‌లో కాళోజి కళా క్షేత్రం. మంత్రిగారు పూర్తి చేశామని చెప్పారు. 95 శాతం మేము పూర్తి చేశాం, ఒక 5 శాతం మాత్రం... మరి పప్పంతా ఉడికినాక ఉప్పు వారు వేశారు, గెంటతో కలిపేశారు.. మేము చేసినామని చెప్పుకుంటున్నారు. సంతోషం..

(అంతరాయం)

నేను మంత్రిగారిని సూటిగా, స్పష్టంగా ఒక్కటే అడుగుతున్నాను. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే అతి పెద్దదైన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం, 125 అడుగుల విగ్రహాన్ని పెట్టాం. మరెందుకు అది టూరిజం సర్క్యూట్‌లో పెట్టడం లేదు? ఎందుకు అక్కడ తాళాలు పెట్టి ఆయనను బందీగా పెడుతున్నారు? ఏప్రిల్ 14 కన్నా కనీసం తెరుస్తారా? వివిధ రాష్ట్రాల నుంచి అంబేద్కరైట్స్ వస్తుంటారు, వాళ్ళందరికీ అదొక పర్యాటక కేంద్రంగా మారింది, ఎందుకు డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌గారి విగ్రహాన్ని బందీగా సంకెళ్ళలో పెడుతున్నారో మంత్రిగారు చెప్పాలి.

8.20 రా. అదే విధంగా తెలంగాణ అమరజ్యోతి. తెలంగాణ అమర వీరులకు చిహ్నంగా మనం పెట్టుకున్నాము. దాన్ని కూడా ఇంతవరకు డెవలప్ చేయట్లేదు. దాన్ని కూడా దయచేసి మంచిగా చేయండి.

అధ్యక్షా, తెలంగాణ కవులు, కళాకారులు. గోరేటి వెంకన్న గారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రజాకవి. అదేవిధంగా శ్రీనివాస్ గారు, రసమయి బాలకిషన్ గారు వీళ్ళందరినీ చట్టసభలకు తీసుకువచ్చింది కేసీఆర్‌గారు కాదా అధ్యక్షా. నేను మంత్రిగారిని స్పష్టంగా క్లారిఫికేషన్ అడుగుతున్నాను. టూరిజం పాలసీ తెచ్చామని మీరు చెప్పారు. ఓ.ఆర్.ఆర్‌ని టి.ఓ.టి పద్ధతుల్లో 33 సంవత్సరాలకు ఇస్తే అది ఘోరమైన తప్పిదం అన్నారు. చాలా పెద్ద స్కాం అన్నారు. మరి నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు టూరిజం పాలసీనో ఏదో చెప్తున్నారు. 99 ఏండ్లకు ప్రైవేటు వ్యక్తులకు లీజు ఇస్తామని మీ టూరిజం పాలసీలో పెట్టారు. మరి ఇది కరెక్టేనా? ఇది చేయవచ్చునా? అంటే 33 ఏళ్లకు ఓఆర్ఆర్ ఇస్తే అది పెద్దస్కాం అయితది. 99 ఏళ్ళు ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు.. 99 ఏళ్ళు అంటే ఏంటి అధ్యక్షా? ఒక జీవిత కాలం. ఒక మనిషి జీవిత కాలం ఓఆర్ఆర్ వాళ్ళకి రాసిచ్చినట్టే. మరి అదెట్లా కరెక్టు అయితదో చెప్పాలి మంత్రిగారే.

చివరిగా నేనొక్కమాట చెప్తున్నాను అధ్యక్షా. మంత్రిగారు చెప్పింది వింటే నాకు నవ్వాలో, ఏడవాలో తెలియట్లేదు. ఒకవైపు రాష్ట్రంలో 485 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తున్నారు. పీక్ సమ్మర్. నీళ్ళు లేవు. త్రాగునీరు లేక గొంతు ఎండి ఏడుస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, మే నెలలో.. నిజంగా చెప్తున్నా అధ్యక్షా, నాకు వేరే అభిప్రాయం ఏమీ లేదు. కానీ మిస్ వరల్డ్, మిస్ యూనివర్స్ అనేది ఎప్పుడో పోయింది. గతంలో ఉండేది. ఇపుడు పూర్తిగాపోయింది. కానీ అదేదో పెద్దగా సాధించుకొచ్చినట్లు. అదేదో అంతర్జాతీయ ఈవెంట్, అది ఇక్కడ జరిగితే రాష్ట్రానికి ఏదో మేలు వస్తదని.. (బెల్)

సార్, రెండు నిమిషాలు. నేనేమీ సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు. వారు చెప్పిన మాటనే. ఏమన్నారు సార్ వారు. ఈ మిస్ వరల్డ్ పోటీల వల్ల రాష్ట్రానికి ఆదాయం వస్తుంది, కొలువులు వస్తాయి అన్నారు. ఎట్ల వస్తాయి? ఏడికెల్లి వస్తాయి మంత్రిగారు చెప్పాలి. ఇది నెం.1. నెం. 2 అధ్యక్షా, మిస్ వరల్డ్ పోటీకి 54 కోట్లు ఖర్చు పెడితే తప్పా అంటున్నారు? మరి ఫార్ములా-ఇ లో 46 కోట్లు ఖర్చు పెడితే దాన్ని ఏకపక్షంగా కేబినెట్ సమ్మతి లేకుండా రద్దు చేసి, అంతపెద్ద ఈవెంటుని రద్దు చేసిన వాళ్ళు, మరి ఇక్కడేమో ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టడం కరెక్టు ఎలా అవుతది అధ్యక్షా?

చివరిగా నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈరోజు టెస్లా అనే ఒక కంపెనీ, ఎలక్ట్రిక్ వాహనాల కంపెని. భారతదేశంలో యూనిట్ పెట్టాలని ఎదురు చూస్తున్నారు. ఫార్ములా-ఇ రద్దు చేసి, అప్రతిష్టను మూటకట్టుకుని ఈరోజు 700 కోట్లు మొదటి ఫేజ్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తే ఆ ఈవెంటును మూర్ఖంగా రద్దుచేయడమే కాకుండా మళ్ళీ ఈరోజు ఇంకో ఈవెంటుకు 56 కోట్లు ఖర్చుపెడుతున్నాం, తప్పేట్లా అయితది అని మంత్రిగారు అంటున్నారు. ఇది మీ డబుల్ స్టాండర్డ్స్ కాదా అని నేను అడుగుతున్నాను. ఇది హిపోక్రసీ కాదా? ఫార్ములా-ఇ ద్వారా మేము ఆశించింది ఏంటి? తెలంగాణ మొబిలిటీ వాల్యూ.. మీ దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీలు తెచ్చాము. స్పీకర్ గారి నియోజకవర్గంలో 1200 ఎకరాలలో అక్కడ మొబిలిటీ వ్యాలీ పెడుతున్నాం. జహీరాబాద్‌లో మ్యానుఫ్యాక్చరింగ్. ఇన్ని చేసిన ప్రభుత్వాన్ని బదనాం చేసి,

ఈరోజు మిస్ వరల్డ్ ఈవెంటు పెడితే కొలువులు వస్తాయి, రాష్ట్రానికి ఆదాయం వస్తది అంటే. ఎవరిని మోసం చేస్తున్నారని మంత్రిగారిని నేను అడుగుతున్నాను. క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నేను ఏమన్నాను? ఏమీ చెయ్యలేదు అనే మాట నేను మాట్లాడలేదు. ఎంత చెయ్యాలో పది సంవత్సరాల కాలం, ధనిక రాష్ట్రం, లక్షల కోట్ల అప్పు, లక్షలాదిమంది యువతీయువకులు, వేలాది మంది కాదు లక్షలాది మంది కళాకారులు ఏ స్థాయిలో ఉండాలి అధ్యక్షా? ఏ స్థాయిలో ఉండాలి? ఇది మీ నిర్లక్ష్యం కాదా? మీరేదైతే అన్నారు 550 మంది కళాకారులకు.. సరే నెలకు రెండు కోట్లో, మూడు కోట్లో నెల కూడా కాదనుకుంటా.. అంటే అది గొప్ప విషయమా అధ్యక్షా. అదేమన్నా ప్రాజెక్టా? వాళ్ళు ఉద్యోగాలు లేకపోయినా రకరకాల శిక్షలకు, రకరకాల కేసులను భరించి వారు తెలంగాణ ఉద్యమంలో సమాజాన్ని చైతన్యం చేయడానికి సంఘటితం చేసినపుడు అది మన బాధ్యత కాదా? 550 మందికి కేవలం నెలకు ఒక కోటి రూపాయలో లేదా రెండు కోట్ల రూపాయలో ఇచ్చినంత మాత్రాన.. నేను చేయలేదు అనలే. మీరు చెయ్యలేదు అనలేదు. వంద శాతం చేశారు. నేను కాదనడం లేదు. అట్లాకాదు.

అధ్యక్షా, టోంబ్స్‌కి సంబంధించి పునరుద్ధరించారు. ఒక ఎన్.జి.ఒ చేసింది. ఎన్.జి.ఒ ఆర్గనైజేషన్ చేసింది. అయితే మెజాంజాహీ మాత్రం చేసి ఉండొచ్చు. ప్రపంచ తెలుగు మహాసభలను పెట్టి ఉండొచ్చు. నేను కాదంటలేను. మీరు చెయ్యలేదు అనే మాట నేను మాట్లాడలేదు. బుద్ధవనాన్ని కూడా చేశారు. రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి చేశారు. నేను కాదనలేదు. కొల్లాపూర్ కూడా చేశారు. అంటే టూరిజం ప్యాకేజీ ద్వారా చేశారు. నేను అనే పాయింట్ ఏంది? ఎన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులు టూరిజం డిపార్టుమెంటుకు ఉన్నాయి. హరిత హోటళ్ళు ఎన్ని సంవత్సరాల నుంచి ఉన్నాయి. ఎన్ని సంవత్సరాల నుంచి తారామతి బారామతి.. దాని వ్యాల్యూ 500 కోట్ల రూపాయలు. దానికి కోట్లకి కోట్లు ఆదాయం ఏమీ రాలేదు. అంటే ఇటువంటివి వందలు ఉన్నాయి. అంటే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది.. ఏ స్థాయిలో తెలంగాణ ఉద్యమం జరిగిందో, ఏ స్థాయిలో వందలాది మంది ప్రాణత్యాగం చేశారో.. వాళ్ళు ఏమి ఆశించారు? అంటే పరిపాలన కూడా అదే స్థాయిలో ఉండాలి. పారదర్శకంగా ఉండాలి అని ఆశించారు. చేసినదానికి, చెయ్యాల్సిన దానికి జమీన్, అస్మా ఫరక్ ఉంది అధ్యక్షా. మీరు చెయ్యలేదు అనే మాట మాట్లాడలేదు. అంబేద్కర్‌కి సంబంధించి కూడా అక్కడొక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. అమర వీరుల స్థూపం, అమరజ్యోతిని కూడా టూరిజం ప్రమోషన్లో భాగంగా ఏర్పాటు చేస్తాం. కానీ మీరు గొప్పగా చెప్పారు.

అధ్యక్షా, నేను గౌరవ కేటీఆర్ గారిని ఒకటే ప్రశ్నిస్తున్నాను. అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్-3 వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆనాడు కేసీఆర్ గారు చెప్పారు. అది కూడా అంబేద్కర్ గారు రాజ్యాంగంలో ఆ క్లాజుని పొందుపరిచే సందర్భంలో, రాజ్యాంగం ఏదైతే కమిటీ ఉందో, వాళ్ళు ఒప్పుకోకపోతే పోస్టుపోన్ చేయించి, ఆ తరువాత మళ్ళీ టైం తీసుకుని, ఆ క్లాజులో పొందుపరిచిన కారణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి అవకాశం అయిందని కేసీఆర్ గారే చెప్పారు. నేను కాదంటలేను. అంటే అంత మహనీయుడి విగ్రహం పెట్టడానికి పది సంవత్సరాలు పడుతుందా అధ్యక్షా? మీరు అంబేద్కర్ గురించి మాట్లాడతారు. సరే పది సంవత్సరాలకు పెట్టారు. ఎన్ని సంవత్సరాలకు పెట్టారు? అసలు ఎప్పుడు పెట్టేదుండే?

ఇంకో విషయం అధ్యక్షా, నిజంగా వారికి అంబేద్కర్ గారి మీద ప్రేమ ఉండి ఉంటే, లేదా వారికి చిత్తశుద్ధి ఉంటే ఎందుకు పది సంవత్సరాలు ఒక్క దండ కూడా వేయలేదు. వాళ్ళ మాటలకు చేతలకు జమీన్ అస్మాన్ ఫరక్ ఉంది. అమరజ్యోతి గురించి కానీ, అంబేద్కర్ గురించి కానీ తప్పకుండా స్వాగతిస్తాం, టూరిజం ప్రమోషన్లో దాన్ని తప్పకుండా వాడుకుంటాం. మీరు కట్టినవి మేము పక్కన పెట్టము. అంటే ఆ మాత్రం ఇంగిత జ్ఞానం ఉంది మాకు. మేమంత చిన్నగా ఆలోచన చెయ్యం. నేను చెప్పింది ఏంటంటే, ఇంత పెద్ద ఉద్యమం జరిగి, ఇంత మంది ప్రాణత్యాగం జరిగిన తర్వాత ఏ నిష్పత్తిలో, ఏ స్థాయిలో

ఉండాల్స్నే ఆ స్థాయిలో జరగలేదు. ఏ స్థాయిలో ఆస్తులు ఉన్నాయి? ఏ స్థాయిలో అప్పులైనాయి? ఏ స్థాయిలో నిరుద్యోగం ఉంది? లక్షలాది కళాకారులు ఏ స్థాయిలో ఉన్నారు? అది కూడా పది సంవత్సరాల కాలంలో అధ్యక్షా.

మనం ఇప్పుడు చూస్తున్న పాశ్చాత్యదేశాలు.. పురోగతి జరిగి ఎన్ని దేశాలు ఈనాడు ఈ స్థాయిలో ఉన్నాయి. ఇంతకుముందు మీకు పేర్లు కూడా చెప్పాను. అంటే సింగపూర్ కావచ్చు, నార్వే కావచ్చు, సౌత్ కొరియా, ఖతార్, కువైట్, డెన్మార్క్, ఫిన్లాండ్ కావచ్చు. ఎన్ని సంవత్సరాలు పట్టింది అధ్యక్షా వాళ్లకు. ఇంత టెక్నాలజీ పెట్టుకుని. మీరు వాస్తవాలు ఒప్పుకోండి. మీరు ఏమీ చేయలేదు అనే మాట నేను అనలేదు. అనను కూడా. నాకు ఇంగిత జ్ఞానం ఉంది. ఆ ప్రపోర్షన్‌లో.. నేను ఒక్కటే అడుగుతా. పది సంవత్సరాల కాలం అయింది. తారామతి బారామతి ఏడు ఎకరాలు. దాని వాల్యూ ఎంత ఉంది? ఎందుకు ఇది కాలేదు. అది ప్రిడక్షన్ కాదా? ఇటువంటివి ఎన్ని ఉన్నాయి? అదే మన సొంత ఆస్తి ఉంటే, అలాగే నిర్లక్ష్యంగా పెడతామా అధ్యక్షా? వందల ఆస్తులు ఉన్నాయి, వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఎవరికోసం. నిరుద్యోగుల కోసం ఖర్చు చేయాలి కదా? అది చేయలేదనే నా బాధ. అంతే తప్ప మీరు మాట్లాడతారు, మీరు మా వెంబడి లేరని. డెఫినెట్‌గా వచ్చాను. ఎందుకొచ్చినా? ఎందుకొచ్చానో నాకు తెలుసు. అది ఇప్పుడు మాట్లాడటం అప్రస్తుతం. నేను కేసీఆర్ గారిని కించపరచి మాట్లాడలేదు. నేను మాట్లాడను కూడా. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఉంది. ప్రభుత్వ పాత్ర ఉంది. At the same time ఉద్యమం నడిపించారు, నేను కాదనడం లేదు.

8.30 రా. 1969లో 360 మంది తుపాకి తూటాలకి బలైనా తెలంగాణ రాలేదు. రాజకీయ కోణంలో. అలాగే బీజేపి పరిపాలనలో కూడా ఆనాడు ఉత్తరాఖండ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు వచ్చాయి. తెలంగాణ ఎందుకు రాలేదు? రాజకీయ కోణంలో రాలేదు. ఇప్పుడు ఎందుకొచ్చింది? సోనియా గాంధీగారు వందలాది మంది బిడ్డలు ప్రాణత్యాగం చేస్తుంటే, ఒక తల్లిగా చలించి, రాజకీయంగా పార్లమెంటులో ఆంధ్రాలో 25 పార్లమెంటు సీట్లు కోల్పోతామని తెలిసి కూడా, మానవతా దృక్పథంతో మాతృమూర్తిగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. మీ పాత్ర ఏమీ లేదు. నేను మిమ్మల్ని కించపరిచే మాట మాట్లాడలేదు. ఎంత చెయ్యాలో అందులో పది శాతం కూడా చెయ్యలేదు అని అంటున్నా.

డా. పాల్వాయి హరీష్‌బాబు (సిర్పూర్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఎక్సైజ్ పద్దుపై క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం కల్పించిన ప్యానల్ స్పీకర్‌గారికి ధన్యవాదాలు. ఇవ్వాళ మంత్రిగారు జూపల్లి కృష్ణారావు గారు full form లో ఉన్నారు అధ్యక్షా. రెండు గంటల సేపు మాట్లాడారు. ఈ రోజు he is very good at his speech. మా భావజాలాన్ని కూడా, సంఘటిత శక్తి గురించి ఇవ్వాళ వారు వినిపించారు. స్వామి వివేకానంద గారిని ఉటంకించారు. కాబట్టి వారికి ప్రత్యేక ధన్యవాదాలు. మద్యం అమ్మకాల ద్వారా 25,600 కోట్ల రూపాయల నుండి 27,623 కోట్లు చేరుకున్న రాష్ట్రప్రభుత్వం ఇవ్వాళ మద్యం అమ్మకాల మీద ఆధారపడడం లేదు అంటే మనం నమ్మాల్సిన అవసరం లేదు. మంత్రిగారు మరి అనుకున్నంత ఆదాయం రాలేదనా, లేక ఆదాయం తగ్గింద ని చెప్పడంలో ఉద్దేశమేమిటో మాకింకా అర్థం కాలేదు. కాని ఈ సంవత్సరం మీకు పండగే ఎందుకంటే లిక్కర్ షాపుల వేలం ఉన్నది, ఈ సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లో, గతంలో రెండు సంవత్సరాల క్రితం లిక్కర్ షాపులు వేలం వేస్తే నాలుగువేల కోట్ల రూపాయలు, మరి ఈ సంవత్సరం ఆదయం ఐదువేల కోట్ల రూపాయలు, అదనంగా లైసెన్సు ఫీ ఉంటుంది. తప్పకుండా వారికి ఇది అడ్వాంటేజే. కాని బిఆర్ఎస్ వారు తయారుచేసిన పాలసీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని నా ప్రధాన అభియోగం అధ్యక్షా. Same direction లో నడుస్తున్నారు. పూర్తిగా ప్రతి కిరాణా షాపు రాష్ట్రంలో బెల్ట్ షాపు అయి కూర్చుంది. ఇది కాదనలేని సత్యం ఇవ్వాళ. ఎక్కడ చూసినా తాగుబోతుల రాష్ట్రమనే అపప్రథ మన రాష్ట్రానికి మూటగట్టుకున్నాము. ఎందుకంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఇవ్వాళ మహిళలకి ఎంత ఇబ్బందిగా ఉందంటే, సాయంత్రమైతే ఇంట్లో గోల, వాళ్లని కొట్టడం, హింసించడం,

చిన్న పిల్లల మీద కూడా రకరకాల హింసలు, వీటన్నిటికి కారణం ఈ బెల్ట్ షాపులే. బెల్ట్ షాపుల ద్వారా ప్రధానమైన సమస్య ఏమిటంటే ఆ బెల్ట్ షాపు యజమాని మన ఇంటి ముందట ఉంటాడు. వాడు మనకి పరిచయస్థుడు. వాడు మనకి క్రెడిట్ ఇస్తాడు. వైన్ షాపు వాడు మనకి క్రెడిట్ ఇవ్వడు. వీడు మాత్రం నిరంతరం మనకి క్రెడిట్ ఇస్తాడు. ఇవ్వాళ పైసలు లేకున్నా మనం ఫుల్లుగా తాగొచ్చు. రెపెల్లుండి మన పింఛనో లేక మరో పైసలో వచ్చినా లేక పంట డబ్బులు చేతికి వచ్చినా రేపు వాడు వసూలు చేసుకుంటాడనే నమ్మకంతో వాడు మనకి క్రెడిట్ ఇచ్చి, ఫుల్లుగా తాగిస్తాడు. ఇవ్వాళ ఎంత అన్యాయం అంటే రాష్ట్రం పూర్తిగా ఈ విషయంలో అప్రతిష్ట మూటగట్టుకున్నది. నిన్న రాత్రి నేను అసెంబ్లీ నుండి పాత రిట్జ్ హోటల్ మీదుగా ఆదర్శనగర్‌లో ఉన్న మా ఇంటికి పోతున్నా. ఒక వ్యక్తి అక్కడ పడి ఉన్నాడు, బట్టలు లేవు. ఎటువంటి దయనీయమైన పరిస్థితి అంటే చాలా అన్యాయం.

అధ్యక్షా, ఒకటే నిమిషంలో ముగిస్తాను. ఇవన్నీ పక్కన పెడితే, నా ఆరోపణలకి Yes or No నా అని మంత్రిగారు చెప్పాలి. ఒకవైపు ఆదాయం మీద మాకు దృష్టిలేదు, మేము ప్రజల్ని మద్యానికి బానిసలు కానివ్వము అని ఢంకా బజాయించి చెబుతుంటే, ఆంధ్రజ్యోతి మార్చి 21నాడు వచ్చిన దినపత్రికలో, రాష్ట్రంలో కొత్తగా వచ్చిన 75 బార్లు, ఈ ఫిబ్రవరిలోనే నోటిఫికేషన్ ఇస్తాము అని అన్నారు. కొత్తగా ఎలైట్ బార్స్ అట. మైక్రో బ్రూవరీస్. ఇవన్నీ ఎక్కడెక్కడినుండి తయారవుతున్నాయి? రాష్ట్రంలో ఇదివరకే 1171 బార్లు ఉండగా, ఇంకా కొత్తగా 89 ఎలైట్ బార్లు, 55 పబ్బులు ఉండగా, ఇంకా కొత్త వాటికి అవకాశం ఇద్దామని చూస్తున్నారు, ఎందుకంటే రెగ్యులర్ లైసెన్స్ ఫీజు 25 శాతం మనం చార్జ్ చేసే అవకాశం ఉంటది. ఒకవేళ సాధారణ లైసెన్సు ఫీజు రూ.40 లక్షలుంటే, ఈ ఎలైట్ బార్లకి రూ.50 లక్షలు వసూలు చేయవచ్చు. అట్లనే మైక్రో బ్రూవరీస్ షాపులను కూడా 50 కి పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నది. నేను ఒక్కటే categorical గా మంత్రిగారిని అడగదలచుకున్నాను. ఒక వేళ మీకు ఆదాయం మీద మీకు దృష్టి లేదు, మద్యపాన వ్యసనాన్ని తగ్గించాలనుకుంటే దయచేసి దీనికి నో అని చెప్పే ప్రయత్నం చెయ్యండి. సభకు ఒక assurance ఇవ్వమని కోరుతున్నాను. అట్లనే ఎక్సైజ్ పద్దుతో పాటు, టూరిజం, ఆర్ట్ అండ్ కల్చర్ గురించి మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. 550 మంది తెలంగాణ ఉద్యమ కళాకారులకు సాంస్కృతికసారథి ద్వారా వాళ్లకు నెలవారీ భృతి ఇస్తున్నామని చెప్పడం జరిగింది. చాలా సంతోషకరమైన విషయం. ఆ రోజు మూడువేల అప్లికేషన్లు వచ్చాయి. ఆ టైంలో కొంత అవినీతికి ఆస్కారం ఏర్పడింది. ఆశ్రిత పక్షపాతానికి అక్కడ అవకాశం ఏర్పడింది. కాబట్టి ఆ మూడువేల మంది కళాకారులు ఇవ్వాళ రాష్ట్ర కమిటీగా ఏర్పడి, నాకు ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చారు, అది నేను మంత్రిగారికి పంపిస్తా. దయచేసి సానుకూలంగా పరిశీలించండి. ఎందుకంటే తెలంగాణ ఉద్యమంలో వీరి పాత్ర మనం కాదనలేనిది. ధూం ధాం కళాకారుల ద్వారానే ఇవ్వాళ రాష్ట్ర ప్రజలు ఒక బెటాలియన్‌గా ఏర్పడి చైతన్య కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి, తప్పకుండా ఈ కళాకారుల సంఘానికి న్యాయం చేయాలి, వారికి కూడా నెలవారీ భృతి కల్పించాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

8.40 రా. **SRI MIR ZULFEQAR ALI (CHARMINAR)**:- Hon'ble Speaker Sir, I am thankful to you that you have given me this opportunity. I just want to ask the Hon'ble Minister who has given a detailed reply by taking more than two and a half hours, but he has left a few points which our Floor Leader, Janab Akbaruddin Owaisi saheb had raised during his speech. Temples, Dargahs, Gurudwaras, Curches etc. are required to be taken up under the Tourism Policy. This is one thing. The other thing is about Laad Bazar façade and the present High Court building is required to be converted into Nizam's Jewellery Museum. Our Nizam's jewellery which belongs to our Hyderabad and Telangana, is presently there in New Delhi. The said jewellery is required to be brought here. As the High Court building is being constructed at a different place, our Floor Leader had suggested that the present High Court building may be used for exhibiting the Nizam's jewellery. On the one side of Nayapul Bridge, there is Salarjung Museum and on the

other side Nizam's Jewellery Museum can be established.

Similarly, our Floor Leader had requested for a Sky Cable at Qutub Shahi Tombs, Golconda. An open land which belongs to the Nizam's Trust is existing near Golconda Fort. Our Floor Leader along with Janab Kausar Mohiuddin held discussions with the Nizam's Trust Officials who have agreed to give that land for establishment of another Laad Bazar there.

The work of parking lot at Charminar has not yet started. Earlier, Charminar Bus Stand was located there. The work needs to be started soon Sir. Pension Payment Office is situated opposite to Chowmohalla Palace at Khilwat. One parking lot is also required there.

Our Floor Leader had also requested to impose a total ban on liquor in Telangana but the Hon'ble Minister has not said anything about it. Our Floor Leader had also said about the issue of poor hawkers and businessmen. Yesterday also, we had a detailed discussion on that and the Hon'ble Minister, Mr.D.Sridhar Babu saheb had also given answer for that at that time also. Sir, these are some of the points which the Hon'ble Minister has left. I request the Hon'ble Minister to kindly pay attention to these issues and throw some light on it.

SRI JUPALLY KRISHNA RAO:- Sir, Janab Mir Zulfeqar Ali saheb has said about Temples, Dargahs, Gurudwaras etc. to be taken up under the Tourism Policy. Under the new Tourism Policy, in Public Private Partnership mode, we will call open tenders and try to do the works by giving incentives. In addition to this, you have also said about the establishment of Nizam's Jewellery Museum in the existing High Court building as the High Court is being shifted from there. We will try our best to get back the Nizam's jewellery from New Delhi to Hyderabad. With regard to the ropeway at Qutub Shahi Tombs, Golconda, we will try our level best for the same. Earlier, on account of lack of investments and non-availability of a Tourism Policy, nothing moved ahead and no work could be taken up. In the past, the level of work and the expenditure which was required, was not initiated as a result of which works did not move ahead. Whatever the issues that have been raised by you and Janab Akbaruddin Owaisi saheb, we will definitely move forward during this Congress regime and whatever the issues you have raised would be resolved.

MR.SPEAKER:- Now, I request the Minister for Environment and Forests on behalf of the Chief Minister to give a reply on the Demands for Grants – Sports and Youth Services.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- ఎక్సైజ్ లేదా ఇతరత్రా డిమాండ్స్‌కు సంబంధించి ఇచ్చిన కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌కు సహకరించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- పర్యాటక రంగంపై చర్చ జరుగుతున్న సందర్భంలో కేటీఆర్‌గారు క్లారిఫికేషన్స్ పేరిట రాజకీయ కోణంలో మాట్లాడుతున్న వాటికి నేను జవాబు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్న క్రమంలో మీ అనుమతిని కోరగా మీరు అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. మిస్ వరల్డ్ పోటీల గురించి వారు మాట్లాడిన తీరు వారికి ఎందుకు ఇబ్బంది వచ్చిందో మాకు అర్థం కాలేదు. మిస్ వరల్డ్ మిస్ అవుతున్న బాధ ఉందేమో, మిస్ వరల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల తెలంగాణ రాష్ట్రం పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమ్రోగుతుంది. గత 70 సంవత్సరాల చరిత్రలో మిస్ వరల్డ్ పోటీలను దేశంలోని ముంబాయిలోనే నిర్వహించే వారు ఇప్పుడు హైదరాబాదుకు అవకాశం వచ్చింది. 3 వేల అంతర్జాతీయ టీవీ ఛానల్స్ వారు తెలంగాణకు రావడానికి ప్రయత్నం చేసి వస్తున్నాయి. హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణలోని పర్యాటక కేంద్రాలలో ఈ మిస్ వరల్డ్ పోటీలు జరగడం వల్ల హోటల్ రంగానికి ఒక ఊపువచ్చి వందల కోట్ల రూపాయల ఆదాయం రావడానికి అవకాశం ఏర్పడి, తద్వారా రాష్ట్రానికి కూడా ఆదాయం వస్తుంది. ఇలాంటి కార్యక్రమం వస్తుంటే మా హయాంలో రాలేదని, మిస్ అయ్యిందని బాధ పడ్డారా అనే విషయం అర్థం కానీ సందర్భం ఏర్పడింది.

బీఆర్ఎస్ పార్టీ హయంలో మిస్ వరల్డ్ పోటీలు జరిగితే వారి హడావుడి ఆకాశానికి అంటుతుండేది. అందాల పోటీలను హైదాబాదుకు తీసుకొస్తే ధీరుడిగా కీర్తించుకునేవారు. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు తీసుకొచ్చిరన్న ఈర్ష్యతో

మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదని, ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను.

వారు ఓఆర్ఆర్‌ను 33 సంవత్సరాలకు లీజుకిచ్చి, మీరు పర్యాటక రంగానికి ల్యాండ్ లీజుకు ఏ విధంగా ఇచ్చారనే మాటను అన్నారు. ల్యాండ్ లీజుకివ్వడానికి, రోజూ ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను లీజుకివ్వడానికి తేడా లేదా అధ్యక్షా.

బంగారు బాతు కథలో బాతు ప్రతిరోజూ ఒక బంగారు కోడిగుడ్డును పెడుతుంటే ఒకేరోజు తీసుకుందామని అత్యాశకు పోయి దానిని చంపడం ద్వారా వచ్చిన ఇబ్బందుల్లాగా, అలాంటి బంగారు బాతుగుడ్డును పెట్టే బాతును ఈరోజు చంపుకొని తిన్నట్లుగా ఓఆర్ఆర్‌ను తీసుకొచ్చారని మేము అనేక సందర్భాలలో అన్నాము. వారు దానిని తప్పు పట్టే విధానం కరెక్ట్ కాదని, మిస్ వరల్డ్ పోటీలు ఈ తెలంగాణలో రావడం వల్ల పర్యాటక రంగానికి ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాల నుండి తెలంగాణ రావడానికి అవకాశం ఉంటే దానిని స్వాగతించాల్సిందిపోయి విమర్శించి తప్పు పడుతున్నారు.

MR.SPEAKER:- Now, I request the Minister for Forests & Environment and Endowments to give a reply to the Demands for Grants – Forests, Science, Technology and Environment and also the Demands for Grants - Administration of Religious Endowments. మంత్రిగారు రెండూ కలిపి చెప్పండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- 95 సంవత్సరాల లీజు అనే అంశం అవాస్తం, అది ఆ పాలసీలో లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మేడమ్‌గారూ, రెండు డిమాండ్స్ చదివాను, రెండూ చెప్పండి.

శ్రీమతి కొండా సురేఖ (గౌరవ పర్యావరణం మరియు అడవులు, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా 25, 26 మరియు 28 డిమాండ్స్‌కు సంబంధించి, ఈసారి బడ్జెట్‌లో డిమాండ్ నెం.25 స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్‌కి రూ. 536 కోట్ల 83 లక్షల 20 వేలు, డిమాండ్ నెం. 26 అడ్మినిస్ట్రేషన్ రిలీజియస్ అండ్ ఎండోమెంట్ శాఖకు రూ. 241 కోట్ల 6 లక్షల 25 వేలు, డిమాండ్ నెం. 28 ఫారెస్ట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌కు రూ. 1022 కోట్ల 83 లక్షల 91 వేలు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేస్తూ, నేను దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి దేవాలయాల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేస్తూ, గతంలో దేవాలయాల ఆదాయం ఎంత ఉందో గానీ, మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 43 కోట్ల 56 లక్షల 26వేల 338 రూపాయల అదనపు ఆదాయాన్ని పొందామని గర్వంగా చెబుతున్నాము.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన మొత్తం రూ. 241 కోట్ల 6 లక్షల 25 వేలు కాగా, నిర్వహణ పద్దు క్రింద రూ. 51 కోట్ల 37 లక్షల 50 వేలు, పథకాల అమలు కోసం రూ. 189 కోట్ల 68 లక్షల 75 వేలను ధూప దీప నైవేద్యాల కోసం, గ్రాంట్ ఇన్ ఎయిడ్, కామన్ గుడ్ ఫండ్, బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత దేవాలయాల అభివృద్ధి కోసం ఎన్నో రకాల చర్యలను, ప్రణాళికలను చేపట్టడం జరిగింది.

8.50 రా. అధ్యక్షా, ఈ ఆలయాల అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలు కూడా చేపట్టడం జరిగింది. వాటి వివరాల్లోకి వెళ్ళినట్లైతే చాలా ఉన్నాయి. అందుకే నేను హెడ్‌లైన్స్ మాత్రమే టచ్ చేస్తున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు సమక్క, సారలమ్మ జాతరకు రూ. 120 కోట్లను కేటాయించి, అన్ని ఏర్పాట్లు చేయించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది. బోనాల పండుగకు రూ.25 కోట్లు కేటాయించి, బోనాల పండుగను అద్భుతంగా జరుపుకోవడం జరిగింది. గతంలో బోనాల పండుగ జరుపుకునేటప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడేవి. కానీ, ఈసారి ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా మంచి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బోనాల పండుగను పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది.

ముఖ్యంగా మన ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే, ఇక్కడ పర్యాటక రంగం అభివృద్ధి చెందాలని, ఇకో టూరిజం, టెంపుల్ టూరిజం, టూరిజం ఈ

మూడింటిని ముందుకు తీసుకెళ్ళాలనే ఆలోచనతో వీటికి అప్రూవల్ ఇవ్వడం జరిగింది. మేము ఇకో టూరిజంను కూడా అభివృద్ధి చేయడం జరిగింది. దీనిని త్వరలోనే క్యాబినెట్‌లో పెట్టి బిల్లు తీసుకురావడం జరిగుతుంది. అదే విధంగా, టెంపుల్ టూరిజానికి గైడ్‌లైన్స్ ప్రిపేర్ చేసి ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము. ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటి నుండి పెద్దఎత్తున మహిళలు ఆలయాలకు వెళ్ళడం వలన ఆలయాల ఆదాయం పెరిగిందని తెలుపుతున్నాను. ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకునే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో సామూహిక కార్తిక దీపోత్సవం అనేది లేదు. మేము అధికారంలోకి వచ్చాక దానిని ప్రవేశపెట్టి ముత్తైదువులకు పసుపు, కుంకుమ ఇవ్వడమే కాకుండా వారి ద్వారా దీపోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరిగింది.

అదేవిధంగా, ధూప, దీప నైవేద్యం క్రింద అర్చకులకు దాదాపు రూ. 10 వేల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఎక్కడైతే ధూప, దీప నైవేద్యం క్రింద అర్చకులకు రూ. 10 వేల రావడం లేదో వారిని మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడం జరిగింది. ఈ విధంగా దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఇవ్వడం జరుగుతుంది.

అదేవిధంగా, మేము సీజీఎఫ్ నిధికి 5% గుళ్ళలో నుండి సేకరించడం జరుగుతుంది. దానిద్వారా రూ.178 కోట్లు రావడం జరుగుతోంది. 2,413 పనులు పునర్నిర్మాణం, పునరుద్ధరణ, బలహీన వర్గాల కాలనీ నిర్మాణాల కోసం రూ.591 కోట్లు సీజీఎఫ్ నిధులు మంజూరు చేయబడ్డాయి. అందులో 969 పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఇంకా రూ.214 కోట్ల విలువతో మంజూరు చేయబడిన 554 పనుల పురోగతిలో ఉన్నాయని తెలుపుతున్నాను.

అదేవిధంగా, గ్రాంట్-ఇన్-ఎయిడ్ ద్వారా వచ్చే నిధులను అర్చకులకు జీతాలివ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాల నుండి పెండింగులో పెట్టిన అర్చకుల ప్రమోషన్లు గానీ, అడ్మినిస్ట్రేషన్ సెక్షన్‌కు సంబంధించిన ప్రమోషన్లు గానీ మేము అధికారంలోకి వచ్చాక ఇవ్వడం జరిగింది. వారు ప్రమోషన్ల కొరకు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న కోరికను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీర్చడం జరిగింది. గత సంవత్సరం బడ్జెట్ గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు రూ.151 కోట్లు కేటాయించడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎస్‌డీఎఫ్ నుండి కొన్ని, ఎంఏయుడి నుండి కొన్ని తీసుకొని వివిధ దేవాలయాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, దాదాపు 23 దేవాలయాలను చేపట్టడం జరుగుతుంది.

అదేవిధంగా, ఒకటి, రెండు సంవత్సరాల్లో సమక్క జాతర, గోదావరి, కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయి. పుష్కర ఘాట్‌లున్న చోట అభివృద్ధి కోసం ఎస్టిమేషన్ వేయాలని, ఇప్పుడే మేము అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. అదేవిధంగా కృష్ణా పుష్కరాలకు రూ.11.36 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. తుంగభద్ర పుష్కరాల కోసం ప్రత్యేక నిధుల క్రింద రెండున్నర కోట్ల రూపాయలు, గోదావరి పుష్కరాలకు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ మరియు వరంగల్ పుష్కర ఘాట్‌లు పునరుద్ధరింపబడ్డాయి. 2016-17లో కృష్ణా పుష్కరాలు నల్గొండ జిల్లాలోని 28 ఘాట్‌లలో, మహబూబ్‌నగర్ జిల్లాలో 27 ఘాట్‌లలో పనులు పూర్తి చేయడం జరిగింది. గతంలో తుంగభద్ర పుష్కరాలు జోగులాంబ గద్వాల్‌లో 4 ఘాట్‌లలో పూర్తి చేయబడింది. ఈ సంవత్సరం అవసరమున్న అన్ని చోట్ల పుష్కరాలు జరిగే ఏరియాలో గుళ్ళతోపాటు పుష్కరఘాట్‌లను కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. వాటికి సంబంధించి బడ్జెట్ అంచనాలను తయారు చేసి పుష్కర సమయంలో అభివృద్ధి పనులు చేయకుండా 6 నెలల ముందే పూర్తి చేసి భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా చేయాలని ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

ఈ విధంగా దేవాలయాల అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను దేవాదాయ శాఖ తీసుకోవడం జరుగుతోంది. దేవాలయాల్లో ఉత్సవాలు జరిగినప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఆలయానికి వచ్చే భక్తులకు ప్రశాంతతతోపాటు, వారిలో భక్తి ఇమిడి చాలా సంతోషంగా ఉంటారు. అలాగే, జాతరలు, పుష్కరాలు జరిగిన చోట ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తూ,

ముందుకెళ్ళడం జరుగుతోంది. దాదాపు రూ.91 కోట్ల 79 లక్షలతో సీజీఎఫ్ పనులకు మంజూరు చేయడం జరిగింది.

అదేవిధంగా, వీకర్ సెక్షన్ హౌజింగ్ బోర్డు కాలనీల క్రింద రూ. 15, 044 లక్షలు అయ్యాయి. మొత్తం రూ. 10,723 లక్షలతో పనులు నడుస్తున్నాయి. ఇంకా మొదలుపెట్టని వాటిని ఆపేయడం జరిగిందని, మిగతా పనులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ముఖ్యంగా దేవాదాయ శాఖలో పెద్దఎత్తున లక్ష్మి నారసింహస్వామి యాదగిరిగుట్ట ఆలయానికి రూ. 43.79 కోట్లతో విమాన గోపురం, 17 ఎకరాల 35 గుంటల్లో వేద పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. 63 కిలోలతో బంగారు తాపడం చేయించాము. వసతి గృహాల ఏర్పాటుకు 101 ఎకరాల భూమిని సేకరించాము. కొండపై భక్తుల వసతికై డార్మిటరి హాల్‌ను ఏర్పాటు చేశాము. వేములవాడ ఆలయానికి రూ.76 కోట్లు మంజూరు చేసి రూ. 35.25 కోట్లు విడుదల చేయడం జరిగింది.

అదేవిధంగా, భద్రాచల ఆలయానికి రూ.60.20 కోట్లు భూసేకరణ కోసం విడుదల చేయడం జరిగింది. భద్రకాళి అమ్మవారి మాడ వీధుల కోసం రూ.30 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసి పనులు చేపట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎందుకంటే, అక్కడ వాటర్ డీసిల్టింగ్ చేయడానికి వాటర్ తీసేశాము. అది పూర్తి చేసిన తరువాత ఆ కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుంది.

అదే విధంగా కొడవటంచ లక్ష్మి నారసింహస్వామి దేవాలయానికి రూ.12 కోట్లు, మహబూబ్‌నగర్‌లో కురుమూర్తి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.110 కోట్లు, లక్ష్మిపురం వైర రామలింగేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 కోట్లు, మారుతి మందిర్ సలాబత్‌పూర్ కామారెడ్డి రూ.70 కోట్లు, మహబూబాబాద్‌లో నరసింహులపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా సీజీఎఫ్ క్రింద రూ.10.37 కోట్ల అంచనాలతో 25 పనులు మంజూరు చేసినవి ఉన్నాయి. ఈ విధంగా దేవాలయాల విషయంలో కాంప్రమైజ్ కాకుండా అన్ని దేవాలయాలను భవిష్యత్తులో బాసరా గానీ, రాజరాజేశ్వరి ఆలయం గానీ, వంటి వాటిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆలోచన చేస్తున్నాము. టీటీడీ పాలసీ పాలక మండలి పద్ధతిలోనే వైటీడీ అని బిల్ పాస్ చేసుకోవడం జరిగింది. ఇక నుంచి వంద కోట్ల ఇన్‌కమ్ దాటిన ప్రతి గుడికి కూడా పాలక మండలిని ఏర్పాటు చేసుకోవడానికి ఈ యాక్ట్ క్రిందకి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గుళ్ళకు సంబంధించిన వివరాలను ఈ విధంగా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది.

9.00 రా. అలాగే అటవీ శాఖాకు సంబంధించి, 66.64 లక్షల ఎకరాల్లో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. రాష్ట్ర భౌగోళిక ప్రాంతంలో 24%గా ఉంది. 'హరిత తెలంగాణ'గా తెలంగాణను మార్చడమే తెలంగాణ ప్రభుత్వం యొక్క లక్ష్యం. దీనిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమైన 'వన మహోత్సవం'ని ప్రారంభించింది. ఇది అడవుల్లో మరియు బయట పెద్ద స్థాయిలో మొక్కలను నాటడం, అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణ, వాటి నిర్వహణ ఈ శాఖ యొక్క ప్రధాన కర్తవ్యంగా ఉంది.

నగర ప్రాంతాల్లో, చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లోని అడవిని బ్లాకులు చేసి అర్బన్ ఫారెస్టరీని కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇవి నగర జనాభాను ప్రకృతికి సమీపంగా చేయడమే కాకుండా మరి స్థానిక జీవ వైవిధ్యాన్ని కాపాడడం, రక్షించడం జరుగుతుంది. ప్రజలకు కూడా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది.

'వన మహోత్సవం' కార్యక్రమంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మరి నేను వివరాల జోలికి వెళ్ళడం లేదు. అటవీ అభివృద్ధికి 150కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. CAMPA పథకం క్రింద పరిహార అటవీ పెంపక భూముల్లో క్షీణించిన అటవీ ప్రాంతాల పునరుద్ధరణ, మొక్కల పెంపకం ఇతర పర్యావరణ పునరుద్ధరణ పనులను పెంపొందించడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో క్షీణించిన అడవిని సక్రమంగా మెరుగుపరచడంతోపాటు, చిట్ట చివరి గ్రామాల్లోని గిరిజన ఇతర ప్రజలకు ఏడాది పొడవున అధిక ప్రమాణంతో వేతన ఉపాధిని కల్పిస్తున్నాము.

ప్రధాన రక్షిత ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించి వారిని అడవుల వెలుపల సమీప గ్రామంలో

స్వచ్ఛందంగా పునరావాసం కల్పించే చర్యలను కూడా తీసుకుంటున్నాము. CAMPA పథకం క్రింద 254.43 కోట్ల రూపాయలు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రెండు టైగర్ రిజర్వ్‌లు, ఏటీఆర్ మరియు కేటీఆర్ అని ఉన్నాయి. ఫేజ్-4లో పులుల పర్యవేక్షణ ప్రకారం రెండు టైగర్ రిజర్వ్‌లలో 2018 నుంచి పులుల సంఖ్య 26 నుండి 30కి పెరగడం జరిగింది.

అదే విధంగా, ప్రాజెక్ట్ టైగర్‌కు 11.82 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఎక్కడైతే మనకు ఫైరింగ్ వంటి అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయో, అప్పుడు అక్కడ ఉన్న సిబ్బంది రిస్క్ చేసి వెళ్ళి ఫైర్ సేఫ్టీ మెథడ్స్ ప్రకారం వాటి మంటలు ఆర్పడమే కాకుండా, వారికి కావాల్సిన డ్రెస్సెస్, బ్లోయర్స్, రేకులు వంటి సామాగ్రిని కొనుగోలు చేయడానికి 11.82 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది.

అదే విధంగా, నెహ్రూ జూలాజికల్ పార్కు కూడా ముప్పై లక్షల మందికి పైగా సందర్శకులను ఆకర్షిస్తోంది. భారతదేశంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మొదటి ఐదు పార్కుల్లో మన జూ పార్కు కూడా ఒకటి. అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ దీన్ని వేరే చోటుకి మారుస్తామనే మాట ముఖ్యమంత్రి గారు చెప్పారనే మాట చెప్పారు. ఇప్పట్లో అటువంటి ఆలోచన ఏది లేదని ఈ సభ ద్వారా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అభయారణ్యాలు రక్షిత ప్రాంతాల్లో పౌర పనుల పథకం క్రింద సదుపాయాల కల్పన కోసం 12కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

అదే విధంగా, పౌర నిర్మాణాల కోసం 60.95కోట్లు, అంటే నగర వయోజన క్రింద సంబంధిత మున్సిపాలిటీల ద్వారా వివిధ యుఎల్‌బిలలో మొత్తం 44 నగర వాటికలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. వివిధ జిల్లాల్లో అటవీ శాఖ ద్వారా 16 నగరవాసులను అభివృద్ధి చేయబడుతున్నది. వీటి ద్వారా రోడ్ల వెంట మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంచడం మరియు అందాన్ని పెంచడం కోసమని ఈ 60.95 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

క్రీడా అభివృద్ధి విషయానికి వస్తే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడల మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, క్రీడా బడ్జెట్‌ను 2024-25 సంవత్సరానికంటే నాలుగు రెట్లు పెంచి 2025-26కు 465 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. క్రీడా కారులకు నిజంగా ఇది మంచి శుభవార్త అని చెప్పాల్సిన అవసరమున్నది. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టిన బడ్జెట్ యావరేజ్‌లో 1/4 వంతు మేము ఈ రోజు బడ్జెట్ పెట్టడం జరిగింది. అంటే గతంలో కంటే 29% పెంచడం చేయడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో, ముఖ్యమంత్రి గారు 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ' మరియు 'యంగ్ ఇండియా అకాడమి'ని కూడా స్థాపించేందుకు ముందుకు వెళ్తున్నాము. ఈ క్రీడా విశ్వవిద్యాలయంలో తెలంగాణను క్రీడా కేంద్రంగా మార్చి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ అందించేందుకు దోహద పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి అథ్లెట్‌లను ప్రోత్సహించేందుకు మరియు ఆధునిక క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సమగ్ర క్రీడా విధానాన్ని రూపొందిస్తున్నాము.

గత ఎనిమిది నెలల్లో అనేక క్రీడా టోర్నమెంట్లను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. 57 సంవత్సరాల తరువాత 78వ సంతోష్ట్రోఫి నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ మరియు 24 సంవత్సరాల తరువాత ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్ చేయడం జరిగింది. రాబోయే ఒలింపిక్స్‌ను కూడా ఇక్కడే చేయాలనే ఆలోచన కూడా ఉన్నది. అది కూడా సక్సెస్ అయితే ప్రపంచ పటంలో గతంలో ఏషియన్ గేమ్స్ కండక్ట్ చేసినట్లుగా ఈ సారి ఒలింపిక్స్‌ను కూడా మనం చేసుకునే అవకాశముంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2025-26 వేసవి శిక్షణా శిబిరాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలు, మండలాలు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లో నిర్వహించేందుకు క్రీడా అభివృద్ధి సంస్థ సిద్ధమవుతోంది. పది సంవత్సరాల విరామం తరువాత అన్ని క్రీడా సంస్థలకు క్రీడా సామాగ్రిని కూడా పంపిణీ చేస్తున్నాము. 2023 'సియం కప్'కు సంబంధించి 34లక్షలు విడుదల

చేయడం జరిగింది. ప్రతిభావంతులైన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం క్రింద 94.60 లక్షలు ఇవ్వడం జరిగింది.

అలాగే, 2022వ సంవత్సరంలో గుజరాత్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌కు 1.42 కోట్ల రూపాయలు, 2023వ సంవత్సరంలో గోవాలో జరిగిన 37 నేషనల్ గేమ్స్‌కు 1.07 కోట్ల రూపాయలు మొత్తం కలిపి 150 కోట్ల పెండింగ్ బకాయిలను గత ప్రభుత్వం పెట్టిపోతే మేము చెల్లించడం జరిగింది. 2024 ముఖ్యమంత్రి కప్‌ను కూడా మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించి, అవి చాలా వివరాలు ఉన్నాయి, చెప్పదలచుకోలేదు. అందులో అందరూ ఎమ్మెల్యేలు కూడా పెద్దఎత్తున్న పాల్గొని చాలామంది క్రీడాకారులను బయటకు తీసుకురావడం జరిగింది. వాళ్ళలో ఉన్న ప్రతిభను గుర్తించడం జరిగింది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పెంపొందిస్తూ, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం, లైవ్ మ్యాచ్ వీడియోలు, లైవ్ మ్యాచ్ డిజిటల్ స్కోరింగ్ ద్వారా గేమ్స్ మెనేజ్‌మెంట్ సిస్టమ్‌ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఇది క్రీడా పోటీలకు పారదర్శకత, న్యాయం సమగ్రతను నిర్ధారిస్తుంది. క్రీడా పురస్కారాలు వచ్చిన వారందరీ వివరాలు కూడా ఉన్నాయి. అవన్నీ ఈ సభ ద్వారా గౌరవ సభ్యుల ముందు పెడ్తామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే చాలా కాలాతీతమైంది. నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు.

తెలంగాణకు మూడు స్వర్ణ పతకాలు, మూడు రజిత పతకాలు మరియు పన్నెండు కాంస్య పతకాలు రావడం జరిగింది. 1962 ఏషియన్ గేమ్స్ స్వర్ణ పతక విజేత డియంకే అఫ్జల్ భారత క్రీడా చరిత్రలో గొప్ప ఫుట్‌బాల్ ఆటగాడు. అతనికి మూడు లక్షల రూపాయలు ఇచ్చినట్లుగా రికార్డ్స్ ఉన్నాయి.

ఇకపోతే సభ్యులు చాలామంది మాట్లాడడం జరిగింది. మొదట అశ్వరావుపేట గౌరవ సభ్యులు ఆదినారాయణ గారు మాట్లాడుతూ వారు గ్రామాల్లో ఉన్న క్రీడా స్థలాలను మరియు గ్రామీణ మంత్రిత్వశాఖ, తెలంగాణ ప్రాంగణాలను గుర్తించి వీటిని మళ్ళీ 'మహాత్మా గాంధీ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటి యాక్ట్' అంటే MNREGA పథకం ద్వారా అభివృద్ధి చేసి గ్రామీణ క్రీడాకారులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాము. క్రీడాకారులు ఎక్కువగా అర్బన్ కంటే రూరల్ నుంచే ఎక్కువగా వచ్చే వారు ఉంటారు కాబట్టి, అటువంటి క్రీడా స్థలాలను తప్పకుండా గుర్తించి మళ్ళీ వాటి ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

9.10 రా. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా ప్రోగ్రామ్‌లు పటిష్టంగా అమలుచేయాలని గౌరవ సభ్యులు దన్‌పాల్ సూర్యనారాయణ గారు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పథకాలను పటిష్టంగా ఇప్పటికే అమలు చేస్తున్నది. రాష్ట్రంలోని 33జిల్లాలలో ఖేలో ఇండియా సెంటర్లను నిర్వహిస్తున్నది. ఇవికాకుండా హకీమ్‌పేటలో తెలంగాణ క్రీడా పాఠశాలలో రోయింగ్, రెజ్లిలింగ్, ఫెన్సింగ్‌లలో ఖేలో ఇండియా సెంటర్స్ ఆఫ్‌ఎక్సలెన్స్‌ని నిర్వహిస్తున్నది. ప్రతి జిల్లా కేంద్రంలో స్టేడియంను నిర్మించాలని వారు కోరారు. ములుగు, పెద్దపల్లి, మహబూబాబాద్ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కూడా స్టేడియంలను నిర్మించడం జరిగింది. ములుగు, పెద్దపల్లి, మహబూబాబాద్ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో స్టేడియంల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగింది. నిర్మాణపనులు త్వరలోనే మొదలుపెట్టడం జరుగుతుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్టేడియం నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి, త్వరలోనే అవి పూర్తి అవుతాయి. నిజామాబాద్‌లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు నిక్కత్ జరీన్, హుసాముద్దీన్ మరియు సౌందర్యలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాకు పూర్తి కాలంగా కోచ్‌లను నియమించాలి, నిజామాబాద్‌లో క్రీడాప్రాధికార సంస్థలలో ఇద్దరు కోచ్‌లు, కబడ్డీ మరియు ఇతర క్రీడా అంశాలలో క్రీడాకారులకు ఇప్పటికే శిక్షణ ఇస్తున్నారని తెలియజేస్తున్నాను. పాతకలెక్టరేట్ ప్రాంగణం పక్కన ఖాళీ స్థలంలో మినీ స్టేడియం నిర్మించాలని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన స్థలం నందు ఇన్‌డోర్ స్టేడియం, శ్రీరాజారామ్‌మెమోరియర్ ఆటస్థలాన్ని అన్ని వసతులతో క్రికెట్ గ్రౌండ్‌గా మార్చాలని కోరడం జరిగింది.

వారు ప్రతిపాదించినట్లుగా వీటిని పరిశీలించి తప్పకుండా ప్రభుత్వం చేయగలిగింది ఏమైనా ఉంటే చేస్తామని తెలియజేస్తున్నాను.

వేముల ప్రశాంత్‌రెడ్డిగారు... క్రీడాశాఖ అంటే ముఖ్యమంత్రిగారికి ఆసక్తిగా ఉన్నా.. అంటే నిన్న వారు ఏదో మాట్లాడారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం ముందుకు పోతున్నది. రాష్ట్ర స్థాయి వరకు 2.96లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో పాదర్శకత ఉండాలని ఇంటర్‌నెట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఇప్పుడే చెప్పాను. క్రీడల విషయంలో ప్రభుత్వం ఎక్కడ కూడా కాంప్రమైజ్ అవడం లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. చాంద్రాయణగుట్ట .. అక్బరుద్దీన్ ఓవైసీగారు చెప్పినట్లుగా ..

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి (మైకులేకుండా):- నిజామాబాద్ స్టేడియంకు కాంపౌండ్ వాల్ కావాలని అడిగాము.

శ్రీమతి కొండా సురేఖ :- సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొని తప్పకుండా మంజూరు చేస్తాము.

(కొంతమంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అక్కడ వాళ్లు నోట్ చేసుకుంటారు. దానికి కొంత ప్రాసెస్ ఉంటుంది కదా. మీరు ఒక లెటర్ పంపించండి. మంజూరు చేస్తాము. సిఎమ్ కప్ నిర్వహించినందుకు ఇక్కడ క్రీడా విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసినందుకు వారు అభినందనలు తెలియజేసినందుకు వారికి ధన్యవాదాలు. బండ్లగూడ, ఫలక్‌నామాలోని స్టేడియాల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. తప్పకుండా జిహెచ్ఎంసి అధికారులను నిర్మాణాలను పూర్తి చేయాలని అభ్యర్థిస్తాము. 23అసెంబ్లీ నియోజకవర్గాలలో స్టేడియం నిర్మాణాలు మొదలుపెట్టారా అని అడిగారు. మీరు చెప్పిన 23 నియోజకవర్గాలలోని స్టేడియం నిర్మాణాలు అక్కడ భూమి లభించిన వెంటనే చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కోరం కనకయ్యగారు మొత్తం 25జిల్లాలలో 230735మందికి .. అంటే ఇవి మూడింటికి సంబంధించినవి. ఇది ఫారెస్ట్‌కు సంబంధించింది.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగింది. మొత్తం 6,69,676ఎకరాలకు పట్టాలు ఇవ్వమని కోరడం జరిగింది. ఇది పరిశీలించి ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివెళుతాము. వంశపార్యపరంగా ఆర్ఓఎఫ్ పట్టాలు వాళ్ల కుటుంబాల సభ్యులు ఫలసాయం పొందవచ్చా అని అడిగారు. అందులో ఎక్కడ కూడా ప్రాబ్లమ్ లేదు. వంశపారంపర్యంగా వాళ్లు పట్టాలు ఎవరైతే ఉన్నారో దాంట్లో వాళ్లు వాడుకోవడానికి అవకాశం ఉంది. ఆర్ఓఎఫ్ పట్టాలలో .. ఎలక్ట్రిక్ కనెక్షన్ గురించి అడిగారు. రైతులు ఎవరైతే ఎలక్ట్రిక్ లేదా సోలార్ కమ్యూనికేషన్ కొరకు అప్లై చేస్తారో వాటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అభ్యంతరం వ్యక్తం చేయడం లేదు. తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

అదేవిధంగా ప్రశాంత్‌రెడ్డిగారు అడిగారు. 2023-24 డిసెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ప్లాంటేషన్ కంప్లీట్ అయింది. 18.42 కోట్ల ప్లాంటేషన్స్ పూర్తి అయ్యాయి. 2024-25లో ఇప్పటివరకు 19.03 కోట్ల మొక్కలు నాటడం జరిగింది. అర్బన్‌ఫారెస్ట్ పార్కులు కొత్తగా 109లో 73 ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం కాలంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత16 కొత్త నగరవాస యోజన .. మేము శాంక్షన్ తీసుకోవడం జరిగింది. గతంలో రెండు మాత్రమే అయ్యాయి. 16 పార్కులకు దాదాపు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లో 31 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జూపార్కు గురించి ఇప్పుడే చెప్పాను. అక్బరుద్దీన్ ఓవైసీగారు అడిగినట్లుగా మాకు మార్చే ఉద్దేశం లేదని చెప్పాను. దన్‌పాల్‌సూర్యనారాయణ గారు ముత్యాలమ్మ అమ్మవారి గురించి చెప్పారు. కుమ్మరిగూడ, సికింద్రాబాద్, హనుమాన్ దేవాలయం, ఎయిర్‌పోర్ట్ కాలనీ, దేవాలయాలను అల్లరుమూకలు కూలగొట్టడం గురించి వారు అడిగారు. ముత్యాలమ్మ అమ్మవారిని కుమ్మరిగూడ సికింద్రాబాద్ దేవాలయాన్ని దాదాపు 15 లక్షల రూపాయలతో దేవాదాయ శాఖ పునరుద్ధరించి పునఃప్రతిష్టించి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది. హనుమాన్ దేవాలయం ఎయిర్‌పోర్ట్ కాలనీ శంషాబాద్ దేవాలయంలోని నవగ్రహమండపాన్ని అల్లరు మూకలు కూల్చివేస్తే స్థానికులు సదరు నవగ్రహ మండపాన్ని

వాళ్లు పునరుద్ధించడం జరిగింది. ల్యాండ్స్ విషయానికి వచ్చినప్పుడు రాష్ట్రంలోని దేవాలయాలకు సంబంధించిన భూములు 1146 ఎకరాల భూమి కబ్జాకు గురయింది. దేవాదాయశాఖలోని వివిధ దేవాలయాలకు సంబంధించిన మొత్తం భూమి వివరాలు 910827.30గుంటల భూమి దేవాదాయశాఖ భూమి ఉంది. ఇది అర్చకుల స్వాధీనంలో ఉన్న భూమి 18902ఎకరాలు ఉన్నది.దేవాలయాల పరిసరాల్లో 3178.38ఎకరాలు ఉన్నది. లీజుకి ఇచ్చిన అగ్రికల్చరల్ ల్యాండ్ ఏదైతే ఉందో 26868.10 గుంటలు ఇవ్వడం జరిగింది. దేవాలయాలకు సంబంధించి ఇప్పుడున్న వేకెంట్ ల్యాండ్ 1075.09 గుంటలు ఉన్నది..... ఇది అగ్రికల్చర్ ల్యాండ్.. ఉత్తి వేకెంట్ ల్యాండ్ 10190 ఎకరాలు ఉన్నది. అగ్రికల్చర్ చేసుకొనేది 1075.09 గుంటలు, వేకెంట్ అగ్రికల్చర్ ల్యాండ్స్ ఇంకా 9115 గుంటలు ఆక్రమణలలో గల దేవాలయ భూములలో తొలగించుటకు వివిధ కోర్టు కేసుల్లో ఉండడం జరిగింది. ఎండోమెంట్ ట్రిబ్యూనల్ క్రింద 1064 కేసులు ఉన్నాయి. హైకోర్టులో 666 కేసులు ఉన్నాయి. సుప్రీమ్‌కోర్టులో ఎనిమిది కేసులు ఉన్నాయి. ఈ విధంగా కేసులు వేయడం జరిగింది. పైకేసులు మొత్తం కలిపి 9507ఎకరాల భూమి కోర్టు కేసుల్లో ఉంది. దేవాలయ భూములు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుంది.జాయింట్ సర్వేను మేము నిర్వహిస్తున్నాము. రెవెన్యూ మరియు ఎండోమెంట్ వాళ్లతో సర్వే చేయించి ఎక్కడైనా ల్యాండ్ ఆక్రమించుకున్నా హద్దులు పెట్టించి వాటికి ఫెన్సింగ్ పెట్టాలనే ఒక నిర్ణయం మేము తీసుకోవడం జరిగింది. దాదాపు అన్ని జిల్లాలలో ఆ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. దాదాపు 231.05 ఎకరాల దేవాలయ భూముల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

9.20 రా. ఇక బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అంటే, వివేకనంద విదేశీ విద్యా పథకం కింద ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు, పిల్లలు వెనక్కి వస్తున్నారనే మాట మాట్లాడటం జరిగింది. కానీ, ఎవరూ వెనక్కి రాలేదు. ఎవరికైనా డబ్బులు అందకుండా ఉండవచ్చు. కానీ, వెనక్కి ఎవరూ రాలేదు. ఏవరైనా అటువంటి పిల్లలు సభ్యుల దృష్టికి వస్తే, అటువంటి వారి వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ప్రభుత్వం వారికి సహకారం అందిస్తుంది. అధ్యక్షా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 12.50 కోట్లు మొదటి క్వార్టర్‌లో భాగంగా పి.డి. అకౌంట్‌లో జమ అయింది. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు వెంటనే వీటిని విడుదల చేయమని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇదే ఆర్థిక సంవత్సరానికి గానూ, రెండవ క్వార్టర్‌కి సంబంధించి రూ.12.50కోట్లు బి.ఆర్.ఓ. మరియు జి.ఓ. విడుదల అయి గవర్నమెంట్ దగ్గర పెండింగ్ ఉంది. అవి కూడా రాగానే, వాటన్నింటినీ కూడా వారికి డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా, వివేకనంద విద్యా పథకం కింద ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి గానూ 288 విద్యార్థులకు రూ. 12.05 కోట్లను మొదటి దఫా కింద విడుదల చేయడానికై ఫైల్‌ను సిద్ధం చేయడం జరిగింది.

అలాగే, గౌరవ సభ్యులు శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు మాట్లాడుతూ, భద్రాద్రి భూములు ఎటుపోయాయి? ఫోకస్ పెట్టాలి. 400మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ తాత్కాలిక ఎంప్లాయిస్ ఉన్నారు వారి పరిస్థితి ఏంటని వారు అడిగారు. శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం, భద్రాచలంకు సంబంధించిన భూములు పురుషోత్తం పట్నంలో 889 ఎకరాల భూమి ఉన్నది. PIL No.169/2022, WP No.4533/2022 లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నాలుగు నెలల్లో, నాలుగు దేవాలయాలకు సంబంధించిన భూములను సర్వే చేసి దేవస్థానానికి అందజేయాలని సంబంధిత 14 శాఖల వారికి కూడా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కానీ, నేటివరకు PIL ఉత్తర్వులు అమలు కానందున దేవస్థానం వారు Contempt of the Court కూడా గౌరవ కోర్టులో ఫైల్ చేయడం జరిగింది. ప్రస్తుతం Contempt పెండింగ్‌లో ఉందని తెలియజేస్తున్నాను.

ప్రస్తుతానికి దేవాలయంలో సుమారు 200 మంది పొరుగు సేవలను వివిధ విభాగాల్లో ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈ పొరుగు సేవలు 3 ఏజెన్సీల ద్వారా టెండర్ ద్వారా వారి సేవలు వినియోగించుకోవడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. గత సంవత్సరం బడ్జెట్ కంటే కూడా

ఈసారి మాకు బడ్జెట్ అధికంగా వచ్చిందనే విషయాన్ని సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఎస్టాబ్లిష్‌మెంట్ కొరకు రూ. 47.38 లక్షలు, స్కీమ్స్ కొరకు రూ. 108.75 కోట్లు మొత్తంగా రూ. 237.07 కోట్లు బడ్జెట్ శాంక్షన్ అయింది. SDF releases గత ప్రభుత్వం కేవలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, యాదగిరి గుట్టకు మాత్రమే విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలోని మిగతా దేవాలయాలన్నింటినీ కూడా నిర్లక్ష్యానికి గురి చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు కూడా తగిన విధంగా నిధులు మంజూరు చేస్తూ దేవాలయాల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నాము.

రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, వేములవాడ అభివృద్ధి కోసం రూ. 76 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు చెప్పినట్లుగా భద్రాచలం దేవస్థానానికి రూ.60కోట్లు మంజూరు చేయడం జరిగింది. సిజిఎఫ్ కింద మంజూరైన వివరాలు అన్ని కూడా చెప్పడం జరిగింది. ఈవిధంగా దేవస్థానాలు అభివృద్ధి చేయడం జరుగుతోంది. దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకుల జీతాలు పెంచమని సూచించారు. శాఖకు సంబంధించినటువంటి భూములు, సర్వీసులు, ఇనాముల వివరాలు. అలాగే చాంద్రాయణ గుట్ట దేవాలయం దర్శించు భక్తులకు సరైన సౌకర్యాలు కలుగజేయుట గురించి కూడా అక్బరుద్దీన్ ఓవైసి గారు అడిగారు. వారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ప్రస్తుత దేవాదాయ శాఖలో 12,642 దేవాలయాలు పబ్లికేషన్ మరియు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. వాటిలో 646 దేవాలయాలు రెండు లక్షల రూపాయలకు పైగా ఆదాయం కలిగి ఉన్నాయి. ఈ 646 దేవాలయాల్లో పని చేయుచున్న అర్చకులకు Grant-in-Aid ద్వారా జీతాలు చెల్లించబడుతున్నాయి. వాటితోపాటు 6,271 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద నెలకు రూ.10,000/-లు ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతోంది. చాంద్రాయణ గుట్టలోని శ్రీ చెన్నకేశ్వర దేవాలయం 6C category కింద ఉన్నది. 2023-24నకు సంబంధించి దేవాలయ ఆదాయం రూ. 4,84,347/- వచ్చిందని తెలియజేస్తున్నాను. మెరుగైన సౌకర్యాలు కలుగజేయడం కొరకు తగు చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాను. అందులో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్ల మార్గాన్ని కూడా రిపేరు చేస్తామని ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను.

క్రీడా శాఖకు సంబంధించి కూడా ఇంతకుముందే అన్ని విషయాలు చెప్పడం జరిగింది. క్రీడల విషయంలో ప్రభుత్వం ఎక్కడ కూడా వెనక్కి తగ్గడం లేదు. క్రీడలకు సంబంధించి సభ్యులడిగిన ప్రశ్నలన్నింటికీ నేను సమాధానమివ్వడం జరిగింది. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక స్టేడియం నిర్మాణం గురించి కూడా తెలియజేయడం జరిగింది. మొత్తం 119 నియోజకవర్గాలకు సంబంధించి పూర్తయిన స్టేడియాలు 56, అండర్ ప్రోగ్రెస్‌లో 23 ఉన్నాయి. ఇంకా ప్రారంభించాల్సినవి 17 ఉన్నాయి. ల్యాండ్ లేకపోవడం వల్ల 23కి శాంక్షన్ ఇవ్వలేదు. పూర్తయిన వాటి లిస్ట్ మొత్తం నాదగ్గర ఉంది. సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పినానని అనుకొంటూ, నిజంగా ఈ సంవత్సరం మాకు బడ్జెట్ అనుకున్న స్థాయిలో మా చేతికి అందినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో ఆలయాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకువెళుతూ, వచ్చేటువంటి పర్యాటకుల ద్వారా రెవెన్యూని పెంచడమే లక్ష్యంగా ఈరోజు మేము ముందుకు పోతున్నాము. దాంట్లో భాగంగా ఇకో టూరిజం గానీ, టెంపుల్ టూరీజం గానీ, ఆర్కియాలజీకి సంబంధించిన టెంపుల్స్‌ని కూడా కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ప్రసాద్ పథకం ద్వారా అభివృద్ధి చెందించాలనే ఆలోచనతో మేము ఉన్నాము. కాబట్టి, వీటన్నింటిపైన మేము చర్యలు తీసుకొంటూ ముందుకు నడుస్తామని తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్ :- అధ్యక్షా, ఈ ఇంటర్‌మీడియెట్ రింగురోడ్డు గతంలో ఓఆర్ఆర్ రానప్పుడు హైదరాబాద్ చుట్టూ ఇంటర్‌మీడియేట్ రింగ్‌రోడ్డులో భాగంగా మియాపూర్ బాచుపల్లి నుండి గండి మైసమ్మ వరకు. బహదూర్‌పల్లి నుండి కొంపల్లి వరకు చేసే పనుల గురించి గతంలోనే రెండు, మూడు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసుకొని పనులు ప్రారంభించుకోవడం జరిగింది. అందులో భాగంగా కొంత స్థలం అటవీ ప్రాంతంగా ఉండడంతో చాలా కాలంగా పర్స్యూ

చేయగా మొన్న 16th November, 2024 లో Principal Chief Conservator of Forests వాళ్లు క్లియరెన్స్ ఇచ్చి Principal Secretary to Government, Forest Department కు సంబంధించినటువంటి గౌరవ మంత్రి గారి యొక్క సెక్రటరీ దగ్గరికి రావడం జరిగింది. ఈ అంశాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురాగా, మీరు పంపించండి చేస్తానని చెప్పడం జరిగింది. ఇది చాలా ప్రధానమైనటువంటి పని అధ్యక్షా. ఒకసారి అటవీ శాఖ వాళ్లు క్లియరెన్స్ ఇస్తే మూడు నెలల్లో పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి, ఈ లెటర్ మీద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. అట్లాగే హెచ్.ఎం.డి.ఏ.కి సంబంధించి మల్లంపేటలో కూడా చిన్న పని ఉంది. ఆ పని కూడా మంత్రివర్యులకు ఐడియా ఉంది. హెచ్.ఎం.డి.ఏ. పరిధిలో ఉన్నటువంటి పనులు ఈ అటవీ అనుమతుల దృష్ట్యా పెండింగ్ పడ్డాయి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారం, సూరారం పనుల గురించి తెలియజేయాలని అనుకుంటున్నాను. అప్పుడు పెద్దలు కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదారాబాద్ చుట్టూ ఉన్నటువంటి ఫారెస్ట్ బ్లాక్స్ అన్ని కూడా ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని చెప్పి Urban Lung Spaces అని నామకరణం చేసి, దగ్గర దగ్గరగా 108 Urban Lung Spaces ని ఏర్పాటు చేయడం జరిగింది. దానిద్వారా ప్రజలందరికీ సౌకర్యార్థం వాకింగ్ చేయడం కొరకు, ఎట్లాగైతే జూబ్లీహిల్స్‌లో కెబిఆర్ పార్క్ ఉందో, అలాంటివే కాకుండా అంతకన్నా మెరుగైన వసతులతో Urban Lung Spaces పార్క్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 108 పార్క్స్‌లో భాగంగా మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు నాలుగైదు పార్కులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా గాజుల రామారం దగ్గర ప్రాణవాయువు అర్బన్ పార్కు అని దగ్గర దగ్గరగా రెండు, మూడు వందల ఎకరాల్లో ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. దానికి boundary fixing దగ్గర అటవీ శాఖ అధికారులు, జి.హెచ్.ఎం.సి. అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ముగ్గురు కలసి పాయింట్స్ సెట్స్ చేద్దామని చెప్పి ఫారెస్ట్ సర్వేకు వస్తే అటవీ అధికారులు వస్తున్నారు. కానీ, సంతకం పెట్టడం లేదు. ఆ పాయింట్స్ సెట్ చేయడానికి రెవెన్యూ, జిహెచ్ఎంసీ అధికారులు వస్తున్నారు. ఇప్పటికే చాలా సందర్భాల్లో మేము కో-ఆర్డినేట్ చేశాం. కానీ, అటవీ అధికారులు సంతకం పెట్టకుండా వారు వెళ్లిపోతున్నారు. కాబట్టి, ఈ మూడు డిపార్ట్‌మెంట్స్ అధికారులను సమన్వయపరచి దానిని ఫిక్స్ చేసి ఫెన్సింగ్ వేస్తే అయిపోతుంది. వేలమంది ఈయొక్క పార్కును వినియోగించుకుంటారు కాబట్టి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

9.30 రా. **శ్రీ పాడి కౌశిక్ రెడ్డి** :- అధ్యక్షా, ఈ అంశాన్ని గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న జీరో అవర్‌లో గౌరవ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. జీరో అవర్‌లో రిప్లై వస్తుందో, రాదో అని మరొక్కసారి పద్దు వచ్చినప్పుడు మాట్లాడుతున్నాను. మన రాష్ట్రం నుండి త్రిష మరియు ధృతి అనే ఇద్దరు క్రికెటర్స్ మన రాష్ట్రం నుండి ఇండియాకు రిప్రజెంట్ చేశారు. మొన్న అండర్ 19లో ఇండియా వరల్డ్ కప్ గెలిచారు. గెలిచిన తరువాత ప్రభుత్వం త్రిషకి కోటి రూపాయలు అందజేసి సపోర్ట్ చేయడం జరిగింది. కానీ, ధృతికి కేవలం పది లక్షలు మాత్రమే ఇచ్చారు. అలా ఉండదు. ప్లేయింగ్ లెవల్‌లో ఉన్నా, 15 మెంబర్స్ స్క్వాడ్‌లో ఉన్నా, టీమ్‌లో ఉన్న అందరు 15 మందికి equal distribution ఉంటుంది. ఎందుకంటే అది వరల్డ్ కప్ విన్నింగ్ టీం. జనరల్‌గా ఏమౌతుందీ అంటే, Prize Money వచ్చినా కూడా వాటిని, it is being distributed equally among all the 15 cricketers.......So, వాళ్ళిద్దరున్నారు. అది discrimination అవుతుంది. కాబట్టి, దయచేసి త్రిషకు కోటి రూపాయలు ఇచ్చారు కాబట్టి, ధృతికి కూడా కోటి రూపాయలు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తాను పేద కుటుంబం నుండి వచ్చారు, ఆమె అద్భుతమైన క్రికెటర్. ఆమెకు అవకాశం రాలేదు. ఎందుకంటే అది misinterpret అవుతుంది.

అధ్యక్షా, నా హుజురాబాద్ నియోజకవర్గంలో రూ. 10 కోట్లతో SDFలో వర్క్ శాంక్షన్ అయింది, 20 శాతం పనులు

కూడా పూర్తయ్యాయి. కానీ, అంతలోనే మధ్యలో దాని పనుల ఆపేశారు. మీకు దండం పెట్టి చెబుతున్నాను. దయచేసి ఆ స్పోర్ట్స్ గ్రౌండ్ పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కౌశిక్ రెడ్డి అని కోపం తీసుకోకండి. నామీద ఏమైనా కోపం ఉంటే నామీద తీసుకోండి. కానీ, అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందు సభ్యులు రాజ్‌ఠాకూర్ గారు మాట్లాడుతూ, ఒలంపిక్స్ తెలంగాణలో చేపట్టాలని అద్భుతమైన ఐడియా ఇచ్చారు. దానికి నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీ పార్టీకి 8 మంది ఎం.పి.లను, కాంగ్రెస్ పార్టీకి 8 మంది ఎం.పి.లను ఇచ్చారు. కాబట్టి, రాష్ట్రం నుండి లక్షా యాభై వేల కోట్లు, కేంద్రం నుండి లక్షా యాభై వేల కోట్లు తీసుకువచ్చి, మూడు లక్షల కోట్లతోని హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాలని కోరుతున్నాను. అందాల పోటీలు కాదు, ఒలింపిక్స్ చేస్తే ప్రపంచం మొత్తం కూడా అద్భుతంగా చూస్తుందని తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ రామ్‌రావ్ పవార్ (ముథోల్):- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. దేవాదాయ శాఖపై ఒక రెండు నిమిషాలు మాట్లాడుతాను. దేవాదాయ శాఖకు సంబంధించి వందల ఎకరాల భూములు భూకబ్జాకు గురి అయ్యాయి. ఉతార్‌నాలో స్వయంభూ హనుమాన్ దేవాలయం, బాలాపూర్ గ్రామంలోని దాదాపు 30 ఎకరాల భూమి కబ్జాకు గురి అయింది. శాలిబండలోని, జగన్నాథ స్వామి దేవాలయం కింద 5000 స్క్వేర్ యార్డ్స్ కబ్జాకు గురి అయింది. మామిడిపల్లి గ్రామంలోని, బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం యొక్క స్థలంలో దాదాపు 30 ఎకరాల భూమిని ల్యాండ్ గ్రాబర్స్ తీసుకొని ప్లాట్లు చేయడం జరిగింది. బంగల్‌గుంట మండల్‌లోని, కాళికామాత టెంపుల్ కింద ఉన్నటువంటి భూమిని శ్రీ సారా నర్సింహారెడ్డి గారు 8 ఎకరాల భూమిని కబ్జా చేసి ప్లాటింగ్ చేయడం జరిగింది. ఆదిలాబాద్‌లో వేంకటేశ్వర స్వామి దేవాలయం, గోపాల కృష్ణ స్వామి దేవాలయం భూముల్లో దాదాపు 250 ఎకరాల ల్యాండ్ కబ్జాకు గురి అయింది. శ్రీరామచంద్ర స్వామి దేవాలయం కింద కూడా దాదాపు వేయి ఎకరాల భూమి కబ్జాకు గురి అయింది. బోధన్‌లోని మారుతీ దేవాలయం కింద 1.5 ఎకరాల భూమి కబ్జాకు గురి అయింది. శ్రీరామ స్వామి దేవాలయం కింద దాదాపు 30ఎకరాల భూమి కబ్జాకు గురి అయింది. మహబూబాబాద్ జిల్లాలోని మహా గాయత్రి దేవాలయం కింద కొంత భూమి భూ కబ్జాకు గురి అయింది. వీటన్నింటిపై ప్రభుత్వం తప్పకుండా చర్యలు చేపట్టి కబ్జాకు గురి అయినటువంటి భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా దక్షిణ భారతదేశంలోని ఒకే ఒక్క సరస్వతీమాత దేవాలయం, నా నియోజకవర్గంలోని బాసరలో వెలసినటువంటి జ్ఞాన సరస్వతీమాత దేవాలయం. ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికై పాత ప్రభుత్వం ఎస్.డి.ఎఫ్. కింద శాంక్షన్ ఇచ్చినప్పటికీ ఆ నిధులు రిటర్న్ అయిపోయాయి. వచ్చే జూన్, 2027లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. కాబట్టి, దయచేసి జ్ఞాన సరస్వతీ దేవాలయానికి తగిన నిధులు కేటాయించి, దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

ఆర్థిక శాఖ మంత్రి గారు మొన్ననే గంగా హారతిని గోదావరిలో కొత్తగా ప్రారంభించడం జరిగిందని చెప్పారు. వాస్తవంగా ఇది కొత్తగా ఏమీ లేదు. పది సంవత్సరాల నుండీ వారంలో ఒకసారి ప్రతి బుధవారం గంగాహారతి అక్కడా అవుతుంది. కరోనా వచ్చినా కూడా ఎనిమిది సంవత్సరాల నుండి ప్రతిరోజూ వేదభారతీ విద్యాపీఠం గంగాహారతి నిర్వహిస్తోంది. కాబట్టి, కొత్తగా గంగాహారతిని ప్రారంభించామనేది తప్పు మాట అని మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఫారెస్ట్ ల్యాండ్స్ గురించి. గిరిజన తాండాలో కౌలు భూములున్నాయి. ఆ భూములు మావంటే మావి అని గిరిజనులు మరియు అటవీ అధికారులు అంటున్నారు. దానిపై joint inspection చేసి, ఆ భూములు ఎవిరివి అయితే వారికి అప్పగించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా అటవీ భూముల్లో కొన్ని బి.టి. రోడ్స్ ఉన్నాయి. వాటి విషయంలో అటవీ అధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం ఆ బి.టి. రోడ్స్‌కి క్లియరెన్స్ ఇప్పించాలని కోరుతూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI MIR ZULFEQAR ALI:- Sir, I thank you for giving me this opportunity. Just now, my friend has told about the encroachments on the Endowment lands admeasuring 5,000 sq.yds. at Shalibanda. As far as the said land is concerned, nobody has encroached the said land. That land comes under Charminar Assembly Constituency. The Priest has unnecessary misled the people. There is no encroachment whatsoever. The said land is very much under their possession. I would like to tell you that there is no encroachment. People are being unnecessarily misled about that Roop Lal Bazar land. Thank you Sir.

శ్రీమతి కొండా సురేఖ (గౌరవ పర్యావరణం మరియు అడవులు, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రామ్‌రావ్ పవార్‌గారు, కౌశిక్‌రెడ్డిగారు, వివేక్‌గారు, ఎం.ఐ.ఎం. సభ్యులు కూడా మాట్లాడటం జరిగింది. గాజుల రామారాం అర్బన్ పార్కు విషయంలో త్వరలోనే జాయింట్ సర్వే చేపట్టి మావాళ్లు కూడా అందులో సిగ్నేచర్ పెట్టేవిధంగా తప్పకుండా ఆదేశాలు ఇస్తానని తెలియజేస్తున్నాను. బహదూర్ పల్లి, కొంపల్లి రోడ్డు గురించి కూడా చెప్పారు. అది ఫారెస్ట్ డైవర్షన్ పెండింగ్ ఉంది. దానిని త్వరలోనే క్లియర్ చేసి రోడ్డు వేసుకునే అవకాశం కల్పిస్తాము. సభ్యులు రామ్‌రావ్ పవార్ గారు మాట్లాడుతూ, చాలా దేవాలయాల లిస్ట్ చెప్పడం జరిగింది. ఆ లిస్ట్ ఒకసారి నాకు పంపించాలని కోరుతున్నాను. దేవుడికి సంబంధించిన ఒక్క గజం భూమిని ఎవరు కబ్జాకు గురిచేసినా కూడా వాటిపై ప్రభుత్వం సర్వే చేపించి కబ్జాకు గురి అయిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. వారు లిస్ట్ పంపించగానే ఆ లిస్ట్‌ను పరిశీలించి కబ్జాకు గురి అయిన భూమిని తప్పకుండా ప్రభుత్వం హ్యాండోవర్ చేసుకుంటుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, దేవుడి మాన్యాలు అనేటువంటివి, దేవుడికి మాత్రమే ఉపయోగపడాలి. అన్యాక్రాంతమైతే ప్రభుత్వం ఊరుకునేది లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా అటవీ శాఖ భూమి సర్వే గురించి కూడా తెలియజేశారు. ఆ భూమి రెవెన్యూ శాఖ మరియు మా శాఖకు సంబంధించి కలిసి ఉంది, ఇరువురూ కూడా మాదంటే మాదని అంటున్నారని చెప్పారు. వారు చెప్పిన ప్రాంతానికి అధికారులు వెళ్లి ఆ భూమిని సర్వే చేసి హద్దులు కూడా ఫిక్స్ చేస్తారని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సభ్యులు బి.టి. రోడ్డు క్లియరెన్స్ గురించి ప్రస్తావించడం జరిగింది. అది కూడా ఏ స్టేజ్‌లో ఉందో చూడాలి. ఆ బి.టి. రోడ్లు వేసిన ప్రాంతం రాష్ట్రప్రభుత్వానిదా, రెండవ స్టేజా, కేంద్ర ప్రభుత్వానిదా అనేది మొదట పరిశీలించాలి. కేంద్ర ప్రభుత్వానిదైతే, మొన్న కేంద్ర మంత్రిగారిని కలిసినప్పుడు క్లియరెన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఒకవేళ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి పెండింగ్ ఏమైనా ఉంటే, మేమే క్లియరెన్స్ ఇస్తాము. ఒకవేళ సెంకండ్ స్టేజీలో ఉంటే, దానిని చెన్నైలో పరిశీలించాల్సి ఉంటుంది. ఆ ఫైల్ అక్కడినుండి క్లియర్ చేపించుకొని ఆ రోడ్డుకు క్లియరెన్స్ ఇస్తామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎం.ఐ.ఎం. సభ్యులు మాట్లాడుతూ, ఆ భూమి ఎంక్రోచ్‌మెంట్ కాలేదని చెప్పారు. ఆ డిటేల్స్ నోట్ చేసుకోవడం జరిగింది. అదేవిధంగా కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ, క్రికెటర్స్ త్రిషకి కోటి రూపాయలిచ్చి, ధృతికి కేవలం పది లక్షలే ఇచ్చారని చెప్పారు. తప్పకుండా ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి, ఆ అమ్మాయికి కూడా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎవరైనా సభ్యులు కట్‌మోషన్స్ ఇచ్చి ఉంటే, దయచేసి వాటిని ఉపసంహరించుకొని ప్రతిపాదించినటువంటి పద్దులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సభ్యులు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

9.40 రా. సభ్యులు కౌశిక్ రెడ్డిగారు చెప్పినట్లు హుజూరాబాద్ స్టేడియం విషయంలో కూడా తప్పకుండా సహకరిస్తాం, పూర్తి చేస్తాం. ఎందుకంటే, మాకు ఇలాంటి దాన్లో పార్టీ భేషజాలు లేవు. టెంపుల్‌గానీ, స్పోర్ట్స్ గానీ ఇవన్నీ ప్రజలకు ఉపయోగపడేటివి, నా దగ్గరున్న శాఖలన్నీ కూడా ప్రజలకు ఉపయోకుడేటివే, ఎక్కడా కూడా పార్టీ విభేదాలు లేవు. 100 శాతం చేస్తాం.

MR. SPEAKER:- I request the Minister for Roads and Buildings to give reply to the Demands for grants. Roads and Buildings.. Minister garu.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- గౌరవ మంత్రివర్యులు టూరిజం మినిస్టర్‌గారు డీటైల్‌గా దాదాపు రెండు గంటల పాటు టూరిజం పాలసీ మీద, కల్చర్ మీద అన్నింటి మీద చెప్పడం జరిగింది. దానితోపాటు ఎన్విరాన్‌మెంట్ మరియు ఫారెస్ట్ మినిస్టర్‌గారు కూడా చెప్పడం జరిగింది. మీకు వినడానికి ఓపిక ఉందంటే మేము కూడా 3 గంటలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

(సభలో నవ్వులు)

ఎందుకంటే, వాళ్ళదే అలా ఉన్నప్పుడు, నాదీ R&B, Civil Aviation.

కొత్తగా మా ప్రభుత్వంలో వరంగల్‌లో మామునూరు ఎయిర్‌పోర్ట్ శాంక్షన్ చేయించుకున్నాం. మనం పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. అందులో మీ పాత్ర ఉంది, మా పాత్ర కొద్దిగ ఎక్కువ ఉంది, ఎందుకంటే, సోనియా గాంధీగారు తెలంగాణ పిల్లల మరణాలు చూసి, ఆంధ్రాలో పార్టీ పోయినా సరేనని ఆ రోజు ఇందిరాగాంధీ చేయలేని ధైర్యం చేసి తెలంగాణ ఇప్పించారు. సరే ప్రభుత్వంలో ఉండే అవకాశం మీకొచ్చింది. మీరు కొన్ని మంచి కార్యక్రమాలు చేశారు. తెలిసి తెలువక కొన్ని తప్పులు చేశారు. కొన్ని సగం చేసి వదిలిపెట్టారు. అవన్నీ మా మీద పడ్డాయి, మూడవసారి మాకు అవకాశమిచ్చారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాబట్టి కాంగ్రెస్ పార్టీకి రెండు సార్లు ఖచ్చితంగా అవకాశమిస్తారు ప్రజలు.

మా సీనియర్ సభ్యులు మాజీ R&B శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డిగారు, కూనంనేని సాంబశివరావుగారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు, మహేశ్వర్ రెడ్డిగారు, మా పార్టీ సభ్యులు దాదాపు 17 మంది మాట్లాడడం జరిగింది. మా డిమాండ్‌కు సంబంధించి మాట్లాడుతూ, మీ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు, డిసెంబరు 7, 2023 మా ప్రభుత్వం వచ్చినాక చేసినవి డిమాండ్స్‌లో అన్నీ ఇవ్వడం జరిగింది.

ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 17-19 కి.మీ. రోడ్లు, 52 బ్రిడ్జిలను రూ.6,377 కోట్లతో శాంక్షన్ చేసుకొని, టెండర్లు వేసుకొని దాదాపు కొన్ని 25 శాతం, కొన్ని 30-40 శాతం పనులు పూర్తి చేసుకొని, కొన్ని కేవలం అగ్రిమెంట్ చేసుకొని ప్రారంభం కానివి కూడా ఉన్నాయి. కేవలం 15 నెలల కాలంలోనే రూ.6,377 కోట్ల రాష్ట్రబడ్జెటుతో మరియు మీ ప్రభుత్వంలో చేసినవి అన్నీ ఇచ్చాం. 2014 నుంచి 2018 వరకు ఈ టర్మ్‌లో R&B శాఖను కొద్దిగా మెరుగ్గా పట్టించుకున్నారు. రూ.6,109 కోట్లతోని బ్రిడ్జిలు కూడా 91 పూర్తి చేసి దాదాపు రూ.7 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు ప్రశాంత్ రెడ్డిగారు దానిలో nationalized కూడా యాడ్ చేసుకొని చెప్పడం జరిగింది. కేవలం రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ చెబుతున్నాం. 2018 నుంచి 2023 వరకు మీరు R & Bని పూర్తిగా మరిచిపోయారు. 469.5 కి.మీ. బ్రిడ్జెస్ 67 మొదలు పెట్టి స్లాబ్ వేసుకొని, అప్రోచ్ లేకుండా దాదాపు 43 బ్రిడ్జెస్.. ఈ వివరాలు with photos ఉన్నాయి. (ఫోటో చూపుతూ) ఇదొక approach road towards Khammampadu side, Dendukuru, Chilkuru Road. రూ. 150 కోట్లతో మీరు కట్టించిన బ్రిడ్జ్. Approach road లేక 42,43.. క్లియర్‌గా లేదని.. నేను R & B శాఖాధికార్లతో ప్రతి వర్క్ మీద డీటైల్‌గా వారానికి మూడు రోజుల టైం ఇస్తూ మా అధికార్లతో ఇవన్నీ పరిశీలించడం జరిగింది. అప్పుడు నాకు కొంత బాధనిపించింది. రూ.150 కోట్లు ఖర్చు పెట్టినప్పుడు ఇంకొక్క రూ. 10 కోట్లు ఖర్చుపెడితే...

శ్రీ కె.తారక రామారావు:- (మైక్ లేకుండా) ఫారెస్ట్ ప్రాబ్లం అయి ఉంటది.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- లేదు, లేదు..42.. ఎక్కడా ఫారెస్ట్ ప్రాబ్లం లేదు.. ఫారెస్ట్ ప్రాబ్లం ఉన్నవి మా సోదరుడు చెప్పారు HMDA కి ఉన్నాయని, నేను కూడా HMDA వాళ్ళతో మాట్లాడాను. గాజులరామారం రోడ్డు చాలా important. Moinabad National Highway ఫారెస్ట్ ప్రాబ్లం ఉండి

ఆగిపోయింది. మేము ప్రయత్నం చేశాం. గడ్కారీగారు 2021లో ప్రయత్నం చేశారు. దానికి దాదాపు పది సార్లు మీటింగ్ పెట్టుకొని ఫారెస్ట్ అధికార్లతో కూడా క్లియరెన్స్ తీసుకొని ఆ కాంట్రాక్టర్‌కు చెప్పి mobilization చేసిన తరువాత అతను లేట్ కావడం లేదని బ్యాక్ పోయాడు, అది బాగా ట్రాఫిక్ రోడ్, యాక్సిడెంట్స్ ఎక్కువవుతున్నాయి. ఇది ఆఫీసర్స్ అలసత్వం, దీనికి సంబంధించిన మంత్రి దీని మీద దృష్టి పెట్టడం జరిగింది కాబట్టి దీని విమర్శల జోలికి పోదలచుకోలేదు. మేము చేసినవి మాత్రం చెప్పాలి కాబట్టి ఎక్కువ సమయం తీసుకోను 15 నిముషాలు మాత్రమే చెబుతాను.

RTC నుంచి దాదాపు రూ.4,160 కోట్లు లోన్ తీసుకోవడం జరిగింది. దాంతోబాటు మీరు చేసిన బిల్డింగ్స్‌కానీ కట్టిన సెక్రటేరియట్ దాదాపు రూ.617 కోట్లు, అంతా జనరల్‌గా చెబుతున్నాను. In general రూ.617.5 కోట్లకి మీరు అగ్రిమెంట్ చేసుకోగ, ఫైనల్ బిల్ Rs.1,128 crores అయింది. దాదాపు రూ. 500 కోట్లు excess payment అయింది. సెక్రటేరియట్ మంచిగ కట్టారు. ఆ కట్టిన కాంట్రాక్టర్ రోజూ నా దగ్గరకి, డెప్యూటీ సీయంగారి దగ్గరకి, శ్రీధర్ బాబుగారి దగ్గరికి పోతుంటే, ఏం చెప్పాలి మేము?

టిమ్స్ ఆసుపత్రి మొదలు పెట్టారు మంచి కార్యక్రమమే, ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాదులో నాలుగు, వరంగల్‌లో ఒకటి. అవి ఎందుకంటే, హాస్పిటల్స్ any Government, primary education, primary health ఈ రెండింటి తరువాతనే ఏవైనా, రోడ్లైనా, డ్యాంలైనా. ఆ విషయంలో మీరు హాస్పిటల్ కట్టినప్పుడు, ఎవరెవరికో చెప్పి ఎల్.బి.నగర్‌లో 24 ఫ్లోర్‌లతో అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇప్పటి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌పై, 24 ఫ్లోర్‌లతో వరంగల్‌లో లాగా చేయండని చెబితే L&T అని పెద్ద కంపెనీ, ఫౌండేషన్ వేసి దాదాపు 5,6 స్లాబులు వేశారు. నేను పర్సనల్‌గా విజిట్ చేసి, as per the Supreme Court guidelines, అంత హైట్ పోకూడదు, ఆపమని ఆపించి, మళ్ళీ పనులు వేగవంతం చేశారు, ఆ ల్యాండ్‌కు NOC లేకుండే, అయినా లోన్ తీసుకోవాలి. మనం కేవలం మ్యాచింగ్ గ్రాంట్ బ్యాంకులకు ఇస్తాం. అది కూడా మా ప్రభుత్వం వచ్చిన తరువాత రిలీజ్ చేశాం. దానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా కలక్టర్‌తోని రెగులర్‌గా మాట్లాడుతూ, అదీ అల్వాల్ NOC ఇవ్వమంటే, ఇది డిఫెన్స్ ల్యాండ్, NOC ఇవ్వలేమని ఆ కాంట్రాక్టర్ ఆపేశారు. వారితో కూడా మాట్లాడి పరిష్కరించినాం. దానికొక డేట్ ఇచ్చాం. సనత్‌నగర టిమ్స్ ఆసుపత్రి కూడా జూన్ 2 వరకు పూర్తి చేయాలని చెప్పినాం. దాన్ని ప్రతి వారం మానిటర్ చేసుకుంటూ మెడికల్ ఎక్విప్‌మెంట్ కూడా తెప్పించుకునే కార్యక్రమం చేసుకుంటూ, దాన్ని ప్రారంభించడానికి ఒక డేట్ ఇచ్చాం. ఆగస్టులో అల్వాల్, వచ్చే ఏడాది మార్చిలో పంజాగుట్ట నిమ్స్, మార్చి లేదా మే, 2026లోపు.. ఇవి పూర్తి చేసుకుంటూ నూతనంగా ఉస్మానియా ఆసుపత్రికి కూడా త్వరలో టెండర్లకు పోతున్నాం, గోషామహల్ కూడా తిరిగాం. ఇన్ని కార్యక్రమాలు మేము చేశాం. మీరు కూడా చేశారు, కానీ అర్థాంతరంగా మీరు ఆపేసిన సందర్భంలో కొద్దిగ బాధపడి రాజకీయంగా..మనందరం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ బాగుండాలని కోరుకునే వాళ్ళం. కానీ, ఈరోజు ప్రతి దానికి విమర్శలు చేసుకుంటూ పోతే.. మీరు పది సంవత్సరాలు పాలించారు. మాకు ఒక పది సంవత్సరాలు అవకాశం ఇవ్వండి. మంచి సలహాలివ్వండి.

శ్రీ కె. తారక రామారావు:- (మైక్ లేకుండా) 50 ఏండ్లు ఉన్నారు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- ఉమ్మడి ఆంధ్రలో అన్యాయం జరిగిందనే కదా, తెలంగాణ తెచ్చుకుంది. మంత్రిగా కూడా అరెస్ట్ అయ్యాం, హరీష్‌రావుగారు, కేటీఆర్‌గారు, ఈటెల గారు..దీక్షకు పోయి వచ్చారు. అందరం కలిసి కొట్లాడితేనే కదా తెలంగాణ తెచ్చుకున్నాం. Ultimateగా ఇచ్చిందైతే సోనియాగాంధీనే కదా.. అందుకే మీరు పది సంవత్సరాలు, మేము 10 సంవత్సరాలు.. ఆ తరువాత నువు ఎట్లాగో ముఖ్యమంత్రివి అవుతావు. అప్పటి దాకా ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ సలహాలివ్వండి మాకు.. ప్రతిసారి.. మా కేటీఆర్‌గారు, సోదరుడు ఇచ్చే స్టేట్‌మెంట్ చూస్తే, మీరు త్వరలో మా ప్రభుత్వం వస్తుంది, విదేశాలలో

ఉన్నా పట్టుకు వస్తాం అంటే, విదేశాలలో ఎవరున్నారో చెప్పండి?

9.50 రా. మీరు పది సంవత్సరాలు పాలించారు. మాకో పది సంవత్సరాలు అవకాశం ఇవ్వండి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్యాయం జరిగిందనే కదా తెలంగాణ రాష్ట్రాని తెచ్చుకున్నది. ఆరోజు మా సోదరుడు కేటీఆర్ గారు, హరీష్ రావు గారు, ఈటెల రాజేందర్‌గారు వచ్చారు. దీక్షకు కూడా వచ్చారు. అందరం కలిసి కొట్లాడే తెలంగాణ తెచ్చుకున్నాము. మరి ఇచ్చిందే సోనియాగాంధీగారు కదా! అందుకే మీరు పది సంవత్సరాలు, మేము పది సంవత్సరాలు. ఆ తర్వాత నువ్వు ఎట్లాగో ముఖ్యమంత్రివి అవుతావు (గౌరవ సభ్యులు శ్రీ కేటీఆర్‌ని ఉద్దేశించి). అప్పటిదాకా ప్రతిపక్షం పాత్ర పోషిస్తూ సలహాలు ఇవ్వండి మాకు. ఎందుకంటే మా కేటీ ఆర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే, త్వరలో మాగవర్నమెంటు వస్తుంది, విదేశాల నుంచి కూడా పట్టుకొస్తామంటే, విదేశాలల్లో ఎవరున్నారో చెప్పాలి. ఇంకా మూడున్నర సంవత్సరాలు ఉంది. చివరి ఆరు నెలలో, మూడు నెలలో మీరు విమర్శించండి. మేము కూడా చెప్తాము. డిశంబరు 9 నాడు మేము చార్జ్ తీసుకున్నాము. ఇగ తెల్లారికల్లా మీ గవర్నమెంటు ఉండదు. అంటే నేను కాజువల్‌గా చెప్తున్నాను. ఈ ప్రజాస్వామ్యంలో ఐదేళ్ళకొకసారి ఎన్నికలు వస్తుంటాయి. ఎన్నికల్లో ఒకసారి గెలుస్తుంటాము, ఒకసారి ఓడిపోతుంటాము. అదొక ప్రక్రియ డెమొక్రసీలో. కేసీఆర్ గారు కూడా మాకు సలహాలు ఇస్తూ ఇట్లా కాదు, అట్లా చేయండి అంటే మేము తప్పకుండా స్వీకరిస్తాము. మీరు ఇప్పుడు కూడా చెప్పండి. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి వరంగల్ ఎయిర్‌పోర్టు చెప్పారు సంతోషం. ఆదిలాబాద్, నిజామాబాద్ ఫీజబులిటీ కూడా ఫేవర్ గానే వచ్చింది. పాల్వంచ, ఇంకొకటి పెద్దపల్లిలో అడిగాము. మొన్ననే కేంద్ర మంత్రి రామ్మోహన్ రావు మన తెలుగువారే ఎర్రన్నాయుడు కుమారుడు. ఆయన కూడా నా ముందరే ఎయిర్‌పోర్ట్ అథారిటీ, ఛైర్మన్‌తో మాట్లాడారు. ఈ రెండు కూడా జి.ఎం.ఆర్ వాళ్ళు కూడా మాకు అభ్యంతరం లేదు ఎన్.ఒ.సి ఇస్తామన్నారు. అది కూడా సర్వే చేయమని మేము ఆదేశాలు ఇచ్చాము. దేవరకద్ర మాత్రం ఫీజబులిటీ లేదు. ఎందుకంటే జి.ఎం.ఆర్ వాళ్ళు ఎన్.ఒ.సి ఇవ్వరు. ఆ విధంగా అన్ని రంగాలలో ప్రయత్నం చేసుకుంటూ ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలి. ప్రాజెక్టులివ్వాలని..

రోడ్ల విషయంలో, రోడ్లు అనేవి చాల ముఖ్యం అధ్యక్షా. రోడ్లను చూసి తెలంగాణ రైట్ డైరెక్షన్‌లో పోతుంది అని అనుకునే విధంగా ఒక కొత్త మిశ్రమ ఆర్థిక విధానం. HAM (Hybrid Annuity Model) దీన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 2016లో స్టార్ట్ చేసింది. ఇప్పటికీ మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, కేరళ అండ్ ఒరిస్సా. ఎనిమిది రాష్ట్రాలల్లో ఈ మోడల్లోనే పనులు తీసుకుని అన్నీ కూడా సక్రమంగా నడుస్తున్నాయి. మా అధికారులు, మా సెక్రటరీగారు మహారాష్ట్రకు వెళ్ళి, దాన్ని స్టడీ చేశారు. ఆరునెలల నుంచీ ఈ ప్రాసెస్ నడుస్తుంది. ఈరోజు ఎందుకు చెప్తున్నానంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి మీకు తెలిసిందే.

మీరు బిల్డింగులు కట్టారు, రోడ్లు వేశారు ఆ పదివేల బకాయిలు మామీద పెట్టిపోయారు. అవన్నీ మేము తీర్చాలి కదా! అవి చేసుకుంటూ, మావంతు కార్యక్రమాలు హైకోర్టు కానీ.. నూతన హైకోర్టు, నూతన ఉస్మానియా ఆసుపత్రి., మీరు మెడికల్ కాలేజీ మొదలు పెట్టారు, సగం కంప్లీటు చేశారు, మిగిలినది మేము చేస్తున్నాము. అందుకనే హామ్ మోడల్‌తోని ఇదొక మంచి ప్లాన్ ఉంది అధ్యక్షా. ఏ ఎం.ఎల్.ఏ కూడా మాదగ్గరకు వచ్చి ఇంక రోడ్ల గురించి అడిగే పని ఉండదు. దీనికి కన్సల్టెంట్ రెడీగా ఉన్నారు. ఏప్రిల్ నెల చివరి నాటికి ఒక మోడల్‌గా తీసుకొచ్చి మా శాఖ ద్వారా 12 వేల కిలోమీటర్లు, పంచాయితీరాజ్ ద్వారా దాదాపు 17,300 కిలోమీటర్లను హామ్ రోడ్లతోని తీసుకువస్తున్నాము. ఇది ఏప్రిల్ ఎండింగ్ నుంచి మే, జూన్, జూలై చివరి వరకు దీని టెండర్ ప్రాసెస్ మొదలుపెట్టి జిల్లా యూనిట్‌గా మండలం నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు డబల్ రోడ్డు వేస్తున్నాము. ట్రాఫిక్‌ని బట్టి ఉన్న సింగిల్ రోడ్డుని మళ్ళీ సెంటరింగ్ చేసుకుంటూ 40-60 రేషియోలో దాదాపు 12 వేల కిలోమీటర్లని ఫేజ్ వైజ్‌గా తీసుకుని మా ఆర్ అండ్ బి శాఖ వారు చేయబోతున్నారు. మొదటి దశలో 4600 కిలోమీటర్లు, రెండవ దశలో 4600 కిలోమీటర్లు, తరువాత బ్యాలెన్సు పోర్షన్

కూడా ఈ రెండున్నర సంవత్సరాలలోపులే 20 నుంచి 30 నెలల కాల వ్యవధి పెట్టుకుని ముందుకుపోతున్నాము.

గతంలో మీరు కాళేశ్వరం కార్పోరేషన్, మిషన్ భగీరథ కార్పోరేషన్ పేరుమీద ఏ విధంగా తీసుకున్నారో ఈ 40 -60 లో స్టేట్ గవర్నమెంట్ నాలుగు ఇన్స్టాల్మెంట్లు 40 శాతం చెల్లిస్తూ, మిగిలిన 60 శాతం 15 సంవత్సరాల గడువు పెట్టుకున్నాము. అది కాంట్రాక్టర్ల నిర్వహణ సంస్థకు చెల్లించే విధంగా, ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలలో ఉన్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా నేషనల్ హైవేలను తెస్తున్నది. ప్రతీ రోడ్డు డబుల్లైన్ రోడ్డు. ఇవన్నీ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నేషనల్ హైవేలకు సంబంధించి.. ఎందుకంటే ఇది చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా. జాతీయ రహదారులు. 2014 నుంచి 2019 సంవత్సరం వరకు 890 కిలోమీటర్లు మీరు పూర్తిచేశారు. అంటే ఇది నేషనల్ ఫండింగే. కానీ మనం ల్యాండు ఎక్విజిషన్ కానీ మిగిలినవన్నీ మన అధికారులు చూసుకోవాలి. 2018 నుంచి 2023 సంవత్సరం వరకు 944 కిలోమీటర్లు. 2023 నుంచి 2025వ సంవత్సరం వరకు అంటే ఈ 15 నెలలలో 410 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగింది. ల్యాండు ఎక్విజిషన్ చాలా ఇంపార్టెంటు. అవన్నీ సాల్వ్ చేసుకుంటూ.. ఉదాహరణ చెప్తున్నాను.. ఖమ్మం బైపాస్ రోడ్డు ఆగిపోయింది. మహబూబ్నగర్ బైపాస్ రోడ్డు. అది రాజకీయ కోణంలో ఆపేశారు. ఇలాంటి కొన్ని గ్రామాలల్లో స్యూటబుల్ పర్మిషన్లు తీసుకుంటూ 15 నెలల్లోనే 410 కిలోమీటర్లు పూర్తిచేయడం జరిగింది.

గౌరవ ప్రశాంత్ రెడ్డిగారు చెప్పినట్లు ఉప్పల్ దగ్గర దాదాపు 2018లో మొదలు పెట్టారు. అప్పటికీ 20 శాతం కూడా కాలేదు. ఆ కాంట్రాక్టు రద్దుతో ఆగిపోయింది. దాని మీద రెండు మూడు సార్లు ప్రత్యేక రెవ్యూ పెట్టుకుని కేంద్రమంత్రి గడ్కర్ గారితో మాట్లాడి మొన్న ఇదే నెల 11వ తారీఖున దానికొక ఫైనల్ హియరింగ్ తీసుకువచ్చి, వేరే కాంట్రాక్టరుతోని మాట్లాడి పనులు స్పీడప్ చేశాము. 40 శాతం పనులు పూర్తయ్యాయి. మూడు స్లాబులు వెయ్యాలని పెట్టుకున్నాము. 2026 అక్టోబరు లోపల పూర్తి చేయాలి. ఆ రోడ్డు భువనగిరి జిల్లా వైపు వెళుతుంది. జనగామ పోతుంది. వరంగల్ హైదరాబాదు తర్వాత పెద్దసిటీ. మధ్యలో యాదగిరి గుట్ట. యాదగిరి గుట్టను యాదాద్రి పేరుతో మీరు బాగా చేశారు. అందులో 360 కోట్లు డ్యూస్ ఉన్నాయి. అవి మేము చెల్లించాలి. తప్పకుండా అవికూడా చెల్లిస్తాము. మంచి కార్యక్రమం చేశారు. నేను ఎం.పిగా ఉన్నప్పుడు రెగ్యులర్గా వెళ్ళేవాడిని. అప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు నేను ప్రతీ విజిట్లో కూడా నేను వెళ్ళడం జరిగేది. ఆ ప్రాంతాలకు పోయే రోడ్డు దాదాపు ఐదు సంవత్సరాలు ఆలశ్యం అయిందంటే, దాని క్రింద ఉన్న రోడ్డు కూడా పోయి ఒక వైఫ్ అండ్ హజ్బెండ్ స్కూటరు మీద వెళ్తూ ఆ రోడ్లమీద వున్న గుంటలో పడి చనిపోయారు. అది క్లోజ్ చేసి కొత్త టెండర్లు పిలవాలంటే ఒక సంవత్సరం పడుతుంది అధ్యక్షా. ఆఖరుకి గడ్కరీ గారి దగ్గరకు మా సెక్రటరీగారిని తీసుకుని వెళ్ళి కూర్చుని మొన్న సాల్వ్ చేశాము. ఇపుడు స్పీడప్ చేస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే సంవత్సరం అక్టోబరు నాటికి దాన్ని ఓపెన్ చేస్తాము. ప్రశాంత్ రెడ్డిగారు ఉన్నప్పుడు మొదలు పెట్టారు కానీ కాంట్రాక్టర్ల మూలంగా ఆగిపోయింది.

దానితోపాటూ ఇంకా ముఖ్యమైన విషయాలు అధ్యక్షా. హామీకి సంబంధించి మీరు వస్తారంటే తప్పకుండా అందరం కూడా ఆల్ పార్టీ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రంలో అన్ని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాము.

రెండవది హాస్పిటల్స్ని అభివృద్ధి చేయాలని పెట్టుకున్నాము. మూడవది ఎయిర్పోర్టు కూడా రెండు సంవత్సరాలల్లో వరంగల్లో పెద్ద ఎయిర్ క్రాఫ్ట్ దిగేవిధంగా 205 కోట్లకు ల్యాండ్ అక్విజిషన్ కూడా చేయడం జరిగింది. అక్కడ అందరు గ్రామస్థులను ఒప్పించి రెండు సంవత్సరాలలోనే విమానాలు అక్కడ ల్యాండు అయ్యేలా చేస్తామని కేంద్రమంత్రి గారు నాకు, నాతోపాటూ వచ్చిన మా పార్లమెంటు సభ్యులకు వారు హామీ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని పెట్టుకున్నాము. ఎందుకంటే మనకు హైదరాబాదులో తప్ప ఎక్కడా విమానాశ్రయం లేదు. ఒక్కొక్క రాష్ట్రంలో ఐదారు విమానాశ్రయాలు ఉన్నాయి. ఆ తరువాత ఆదిలాబాద్, నిజామాబాద్.. అక్కడ ఏమీ ఇబ్బంది లేదు. ఫీజబులిటీ కూడా ఫేవర్గా వచ్చింది. ఈ రెండేమో ఫీజబులిటీ హార్డ్గా ఇచ్చారు.

అది ఫేవర్‌గా వస్తదో రాదో తెలవదు. దానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము.

భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిగారు కూడా నన్ను అడుగుతున్నారు. అన్నా నేను ఎం.పిగా ఉన్నప్పుడు అక్కడకెల్లి తీసుకురావచ్చుగా అని? అప్పుడు ప్రయత్నించాను. కానీ కాలేదు. భువనగిరి, యాదగిరిగుట్ట, నల్గొండ టౌన్ హనుమాన్ హిల్స్ మధ్యన ఒకటి, రామగిరికోట గౌరవ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారి నియోజకవర్గం మంథనిలో శాస్త్రోక్తంగా కట్టిన టెంపుల్ అది. అక్కడ కొలను ఉంటది. ఈరోప్ వేలు ఇన్‌ప్రిన్సిపుల్ కాదు. ఇవి శాంక్షన్స్. మహేశ్వర రెడ్డి గారు కాదు, ఎవరేమన్నా గడ్కరీ గారు అన్నారు.

10.00 రా.

గడ్కరీగారు చెప్పారు. వారు కేటీఆర్‌గారి లాగా కాదు. నల్గొండ రోడ్ల గురించి చెప్పాలంటె పెద్ద స్టోరీ ఉంది. పదేళ్లలో మీరు నల్గొండ నియోజక వర్గానికి, నా మీద కోపంతోటి కేవలం రూ.150 కోట్లు పెట్టారు. ఇప్పుడు మేము పెట్టింది లెక్క చెబితే, ఆర్ అండ్ బి మినిస్టర్‌గా మీరు పెట్టుకున్నారని అంటారని నేను లెక్క చెప్పడం లేదు. మీరు ఖర్చుపెట్టకుండా, నా మీద పడ్డారు. నేను ప్రత్యేకించి ఒక నియోజక వర్గం గురించి చెప్పడం లేదు. తెలంగాణ మొత్తం ఏ విధంగా, అన్ని రంగాల్లో ముందుకు పోవడం గురించి ఆలోచించాలి. అలాగే ట్రిబుల్ ఆర్ విషయంలో మాత్రం వాళ్ల ఫాల్ట్ ఉన్నది. తప్పు ఉంటే తప్పు అని చెప్పాలి. కావాలంటే నేను మీకు ప్రూఫ్ ఇస్తాను. నేషనల్ హైవేస్ కమిటీ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌గారు ఉన్నారు. తెలంగాణ ఛీఫ్ సెక్రటరీ అప్పుడు, ఇప్పుడు ఒకరే ఉన్నారు. ఆ నాడు అంటే 2017లో N.H. No. 161 AA, ఈ ఆర్డర్ కాపీ కూడా తమరి ద్వారా వారికి పంపిస్తాను. రెండవది ఈ జీ.ఓ. ఇచ్చుకుంటూ వాళ్లు ఏం చేశారంటే ట్రిబుల్ ఆర్‌ను ప్రపంచపటంలో చూడాలని చెప్పి, అప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, ఆలోచన చేసి, ఇచ్చారు. మీరు దాన్ని ఎంత నెగ్లెక్ట్ చేశారంటే MOU లో Land Acquisition cost కూడా ఈక్వల్‌గా పెట్టుకోవాలి. యుటిలిటి చార్జీలు తెలంగాణ ప్రభుత్వం పెట్టుకోవాలి. ఈ విధంగా సంతకాలు పెట్టి, మీరు ఏం చేశారు, చీఫ్ సెక్రటరీగారి ద్వారా లెటర్ రాయించారు– మేము utility charges కట్టం అని చెప్పి. అప్పుడు నేషనల్ హైవేస్ ఛైర్మన్‌గారు తెలంగాణ ప్రభుత్వానికి లెటర్ ఏమని రాశారంటే Telangana Government does not share the Utility Charges on N.H.A .I. will not be able to take up the Project. సెప్టెంబర్ 2023లో వాళ్లు ఈ విధంగా రాశారు. ఆ తరువాత డిసెంబర్ 7న మేము ప్రమాణ స్వీకారం చేశాము. డిసెంబర్ 11న మేము గడ్కరీగారిని కలిశాము. మొదట మర్యాదపూర్వకంగా కలిసి, ఈ విషయం కూడా మాట్లాడాము. యుటిలిటీ చార్జీలు మేమే కడతామని వారికి చెప్పాము. శాంతికుమారి మేడం గారు అప్పుడు కూడా చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. వారితో మరొక లెటర్ రాయించాము. మేము యుటిలిటీ చార్జీల కట్టడానికి సిద్ధంగా ఉన్నామని లెటర్ రాశాము. తదుపరి సమావేశంలో గడ్కరీగారిని నేను కోరాను. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు, ఈ యుటిలిటీ చార్జీల గురించి మరొక మారు పరిశీలించండి అని కోరితే, వారు తమ అధికారులకి చెప్పి, మంచి మనసుతో వారు ఈ యుటిలిటీ చార్జీలను తొలగించమని చెప్పి, దాన్ని వాళ్లే పెట్టు,కుంటామని చెప్పారు. అక్కడినుండి ఆ స్టోరి స్టార్టయింది. ఇప్పుడు 88 శాతం భూసేకరణ పనులు పూర్తయినాయి. దీనికి తుది ఆమోదం Project Approval Committee నుండి ఆమోదం రాగానే తుది ఉత్తర్వులు ఇస్తామని గడ్కరీగారు చెప్పడం జరిగింది. దీని వెనుక ఇంత ప్రాసెస్ ఉంది. ఆరు స్టేజీలు ఉన్నాయి. రెండు మాసాల్లో ఇవన్నీ చేయిస్తాను, మీరు రెడీగా ఉండండి, 88 పర్సెంట్ కాన్సెంట్ ఇచ్చారంటే మీరు అర్థం చేసుకోండి. దాదాపు 90 శాతం పూర్తయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, మేము అందరం కూడా ఆలోచించి కోర్టులో కేసులు వేసినా, ప్రజలని ఇబ్బంది పెట్టి భూసేకరణ చేయవద్దని, suitable compensation ఇస్తున్నాము. అందరి దగ్గర అంగీకారం తీసుకుంటున్నాము. భువనగిరి దగ్గర కొంత ప్రాబ్లం ఉంది, వాళ్లకు కూడా మంచి రేటు వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుని, ముందుకుపోతున్నాము. ఈ ట్రిబుల్ ఆర్‌లో సదరన్ పార్ట్ కూడా ఉంది. అలైన్‌మెంట్ పనిని కన్సల్టెంట్‌కి అప్పగించాము. దాన్ని కేంద్రానికి పంపుతూ, దాన్ని కూడా simultaneous గా చేస్తున్నాము . దానికి ప్రత్యేకించి నెంబర్ ఎందుకు అని మేము అడిగితే, దానికి గడ్కరీ గారు కూడా

ఒప్పుకున్నారు. దీనికి సంబంధించి మూడు నాలుగు నెలల్లో టెండర్లు ఓపెన్ చేసి, పనులు ప్రారంభించాలని మా ప్లాన్. దానికి మీరు అందరూ సహకరించాలని, ముఖ్యంగా కొడంగల్ విషయంలో చేసినట్లుగా చేయవద్దని కోరుతున్నాను. మీ అందరికీ ఒకటే చెబుతున్నాను. ఎందుకంటే హైదరాబాద్ కన్జెస్టెడ్‌గా మారింది. ఎక్కడికిపోయినా గాని మధ్యతరగతి ప్రజలు ప్లాటు కొనుక్కునే పరిస్థితి లేదు. ప్రభుత్వ భూమి ఆక్షన్ పెడితే ఎకరం రూ.106 కోట్లకి పోయింది. అర్బనైజేషన్ పెరగాలి, సౌకర్యాలు పెరగాలి. నల్గొండ నుండి గంటలో రాగలిగే విధంగా రోడ్లను అభివృద్ధి చేసుకోవాలి. కాని ఇప్పుడు రెండు, మూడు గంటలు పడుతున్నది. Six Lane లేక. ట్రాఫిక్ పెరిగింది. రెండు రాష్ట్రాల మధ్యన ఉంది. అలాగే నిజామాబాద్‌గాని, వరంగల్ గాని, కరీంనగర్ గాని. ఈ జిల్లాల ప్రజలందరూ ఇక్కడికి వచ్చిపోతుంటారు. అందరూ ఒకటే ఆలోచించాలి. ఈ రీజినల్ రింగ్‌రోడ్ ప్రాజెక్టు క్రింద తెలంగాణ ప్రాంతం 60 పర్సెంట్ కవరవుతుంది. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు కాబట్టి ఒక మూడు సంవత్సరాల కాలంలోనే దీన్ని పూర్తి చేయాలని ప్లాన్‌తో మేము ముందుకుపోతున్నాం. గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. గౌరవ సభ్యులు అనిరుద్‌గారు జడ్చర్ల బైపాస్ గురించి చెప్పారు. అలాగే భూపాలపల్లి బైపాస్ గురించి కూడా నేషనల్ హైవేస్ వాళ్లతో చర్చిస్తున్నాము. అలాగే జుక్కల్ ఎమ్మెల్యేగారు కూడా కొన్ని చెప్పడం జరిగింది. అలాగే అక్బరుద్దీన్‌గారు, సాంబశివరావు గారు చెప్పారు. నిజామాబాద్, సిద్దిపేటలో న్యాక్ సెంటర్ల గురించి అడిగారు. ఈ విషయంలో తగు చర్యలు ఇప్పటికే ప్రారంభించాము. త్వరలో పూర్తవుతాయి. అలాగే అచ్చంపేట, కోదాడ, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కూడా వీటిని శాంక్షన్ చేసుకుంటున్నాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని స్టార్ట్ చేశాము. Not started వి క్యాన్సిల్ చేశాము. ఉదాహరణకి దుర్గం చెరువు మీద మంచి కేబుల్ బ్రిడ్జి కట్టారు మీరు. ఖమ్మంలో ఎలక్షన్ ముందు మీరు టెండరు పిలిచారు. జూన్, జూలై, ఆగస్టులో దాదాపు రెండువేల కోట్ల టెండర్ పిలిచారు. మేము రెవ్యూ చేసుకున్నప్పుడు ఖమ్మం కూడా పెద్ద టౌన్ కాబట్టి, అక్కడ కేబుల్ బ్రిడ్జి దాన్ని ఉంచి, కొన్ని క్యాన్సిల్ చేయడం జరిగింది. అది కూడా యాభై శాతం పూర్తి చేశాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత అగ్రిమెంట్ పూర్తి చేయించి, దానిని పూర్తి చేయిస్తాము, ఇప్పటికే యాభై శాతం పని పూర్తయింది. మీరు ఎలక్షన్ ముందు ప్రకటించి, టెండర్ కానివి మాత్రం కేన్సిల్ చేశాము. ఇప్పుడు స్కిల్ యూనివర్శిటీ పెట్టి, మా ప్లాన్ అంతా వేరే ఉంది. అవన్నీ చెప్పాలంటే, మళ్లీ బుక్ తియ్యాల్సి ఉంటుంది. ఒకసారి కేటీఆర్‌గారిని మా నల్గొండ నియోజకవర్గానికి తీసుకుపోతాను. ఆ ఐటిఐ సెంటర్ వారు చూడాలి. శ్రీధర్‌బాబుగారు, నేను, వారు, ముగ్గురం కలిసి పోదాం. దానికి రూ. 75 కోట్లు పెట్టాము. టాటా వాళ్లు ఆ ఐటిఐని వొకేషనల్, పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్‌గా చేస్తూ, 70 శాతం పనులు పూర్తయినాయి. మా శ్రీధర్‌బాబు గారిని వాళ్లు డేట్స్ అడిగారు. అక్కడ ట్రైనింగ్ ఇవ్వడమే కాదు, ఉపాధి కూడా లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. మీరందరూ కూడా వచ్చి, చూడాలి దాన్ని. అంత మోడర్న్‌గా, నేను దగ్గరుండి చేయించుకున్నాను, వెంటబడి. మొత్తం 65 ఐటిఐలు, సంవత్సరానికి దాదాపు పది వేలమందిని ట్రెయిన్ చెయ్యాలి. మొత్తం ఆరు లక్షల మంది శిక్షణ పొందుతారు. దానితోపాటు ఇక్కడ ఫోర్త్ సిటీ. ఆనంద్‌మహేంద్రగారి గురించి మనందరికి తెలుసు. వారిని ఒప్పించి, ఇందులో వారికి భాగస్వామ్యం కల్పించాము.

10.10 రా. ప్రతిపక్ష సభ్యులు కాబట్టి, మీరు ఎట్లాగు మెచ్చుకోరు. మీరు విమర్శించినా మాకు ఏం కాదు, తప్పకుండా మేము చేసేది చేసుకుంటూ పోతాము. ఎందుకంటే ఈ ఏటిసీ సెంటర్లు ద్వారా టాటా కంపెనీ వారే ఆ ఉద్యోగాలను కూడా ఇస్తారు. ఆ విధంగా ప్రతి ఐటిఐని కూడా మోడల్‌గా చేస్తున్నాము. తగినన్ని నిధులు ఉండడం వల్ల విదేశీ మరియు స్వదేశీ విద్యార్థులకు NAAC ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాము. ఇల్లీగల్ ఎక్విప్‌మెంట్..., కలకత్తా కంపెనీ ఒక 5 ఎకరాలు లీజుకు తీసుకొని బ్యాంకులో మార్ట్‌గేజ్ చేస్తే, మేము రివ్యూ చేసినప్పుడు ఆ విషయం బయటపడిన వెంటనే ఆయనకి నోటీసు ఇచ్చి, టేకోవర్ చేసుకొని అతని మీద క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది. అంటే ప్రతి డిపార్ట్‌మెంట్ గురించి మేము లోతుగా ఆలోచన చేస్తాము. అంత విలువైన భూమిని లీజుకు తీసుకునేరైటును ఆయనకి ఎవరు ఇచ్చారు. అప్పుడు రివ్యూ చేసుకోవాలి. కనీసం హైటెక్స్ వారు కూడా మాకు రెంటల్

అగ్రిమెంట్స్ చూపించడం లేదు. దీనిలో ఎవరు ఉన్నా, మా షేర్ ప్రకారం రాష్ట్రప్రభుత్వానికివాటా రావాలని నేను క్లియర్‌గా చెప్పాను. ఆ విధంగా చిన్నదానిని, పెద్దదానిని ఏదీ వదిలిపెట్టకుండా చేస్తున్నాము. సివిలైజేషన్ కూడా ఆర్ అండ్ బి శాఖ క్రిందకే వస్తుంది. రైల్వే కూడా ఈ శాఖకే సంబంధించినదేనని తెలియజేస్తున్నాను.

1996 నుండి షాంగైలోని బీజింగ్‌కు మూడు సార్లు వెళ్లాను. అప్పటకి అక్కడ రీఫామ్స్ జరగనందున మొదట్లో అన్నీ సైకిల్స్ ఉండేవి. 2001లో సిఎం చంద్రబాబు నాయుడు గారు అప్పటి ఎమ్మెల్యేలందరినీ సౌత్ కొరియా, చైనాకి పంపించారు. ఆ తరువాత 2005లో వెళ్ళినప్పుడు, షాంగై నుండి బీజింగుకు 1200 కిలోమీటర్లు ట్రైన్ వర్క్ నడుస్తుంది ఇప్పుడు పూర్తి అయింది. షాంగై నుండి బీజింగుకు ట్రైన్‌లో 4 గంటల్లో వెళతాము. అంటే ఆ విధంగా కనెక్టివిటి వస్తేనే మన దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి అవుతుందనే ఒక మంచి ఆలోచనతో మా ముఖ్యమంత్రిగారు మేము ఎప్పుడూ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తూ ఉంటావము. మా ముఖ్యమంత్రిగారు 40 సార్లు వెళ్లారని, 39వ సారి, 40వ సారి, 41వ సారి అని కేటీఆర్ గారు కౌంట్ చేస్తూనే ఉంటారు. కేంద్రం దగ్గర నుండి ఫండ్స్ తెచ్చుకోవాలంటే వెళ్లాలి కదా ! మనం వారికి 1 రూపాయి ఇస్తే వారు మనకు 42 పైసలు ఇస్తున్నారు.

ఉత్తరప్రదేశ్, బీహార్ వాళ్లకి మూడు రూపాయలు, ఏడు రూపాయలు ఇస్తున్నారు. మనమెందుకు తీసుకోవద్దు. మంచిగా ఉంటాము, అవసరం ఉంటేపొట్లాడుతాము, మాకు ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులున్నారు. ఎం.పిగా నాకున్న అనుభవంతో, పరిచయాలతోబాటు తప్పకుండా కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నాము. మా పార్టీ హెడ్‌క్వార్టర్ అక్కడుంటే, మీ పార్టీ హెడ్ క్వార్టర్ ఫామ్‌హౌజ్‌లో ఉంది. ఎట్లైతే మీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌ను కలవాలంటే మీరు గజ్వేల్ ఫామ్‌హౌజ్‌కు వెళ్తారో, మరి మా హెడ్ క్వార్టర్ అక్కడ ఉంది కాబట్టి, మేము అక్కడికి వెళ్లి పార్టీ పని కూడా చూసుకుంటాము. అందుకని మీరు ఆ విమర్శలను మానుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కేంద్రం నుండి నిధులు తెచ్చుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు. కొత్తగా వచ్చిన మేము సర్ప్లస్ రేటును కాళేశ్వరం కార్పొరేషన్ పేరు మీద, భగీరథ కార్పొరేషన్ పేరు మీద లోన్లు తీసుకుంటే వాటి ఇన్‌స్టాల్‌మెంట్స్ ఒరిజినల్ రీ పేమెంట్స్ అన్ని చేసుకుంటూ 1వ తేదీకి ఉద్యోగ, రిటైర్డ్ ఉద్యోగుల జీతాలను చూసుకుంటూ కొన్ని పథకాలను ప్రారంభించడం జరిగింది. ఇంకా కొన్ని చేసేవి ఉన్నాయి. మొత్తం చేసామని చెప్పడం లేదు. పదిహేను నెలల్లో అన్ని అవుతాయా అధ్యక్షా? 15 నెలల్లో 3 నెలలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉంది. తరువాత ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉంది. 12 నెలల్లోనే అన్ని కావాలని మీరు ఎక్స్‌పెక్ట్ చేయడం, రోజూ మమ్మల్ని తిట్టడం బంద్ చేయండి. మీరు నాలుగున్నర ఏండ్లు చూడండి, నాలుగున్నర సంవత్సరాలలో ఎలక్షన్స్ ముందు 6 నెలల ముందు వరకు చూడండి. మా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్, మా ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్ ఏ విధంగా రోడ్లు వేస్తాము..,

(అంతరాయం)

అందుకనే నేను బుక్ జోలికి పోవడం లేదు, బుక్ చూసి చెప్పడం లేదు. మంచి పనులను, చెడ్డ పనులను చెబుతున్నాను. తెలంగాణ కోసం పోరాటం చేసింది చెప్పాను. ఈ రోజు ఉదయం అన్ని విషయాలు మాట్లాడుదామని అనుకున్నా గానీ, ఆ విషయాల జోలికి పోకుండా మాట్లాడుతున్నాను.

హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి విషయానికి వస్తే, దానికోసం నేను ఎంపీగా ఉన్నప్పటి నుండి వెంట పడుతున్నాను. జీఎంఆర్ సంస్థ అప్పుడు టెండర్లో పార్టిసిపేట్ చేసి టోల్ రోడ్స్ విధానంలో తీసుకుంది. జీఎంఆర్ ఎయిర్‌పోర్టు వాళ్లు ఆ నేషనల్ హైవేని తీసుకొని, ఎప్పుడైతే స్టేట్ డివైడ్ అయినదో వారికి లాస్ వస్తుందని ఆలోచించి, రూ. 1600 కోట్లు ఇవ్వాలని ఆర్బిట్రేషన్ కోర్టుకు వెళ్లి, రివర్స్‌లో ఎన్‌హెచ్ఏఐకు కట్టవలసిన రూ. 900 కోట్లను బ్యాంకులో ఎస్క్రో అకౌంటులో వేశారు. ఆర్బిట్రేషన్ కోర్టులో ఫైట్ చేస్తే కోట్లు వస్తాయని వెళ్ళాడు.

నేను ఆర్ అండ్ బీ మినిస్టర్ అయిన తరువాత జీఎంఆర్ సంస్థను తొలగించి నేషనల్ హైవేనే టోల్ కలెక్ట్ చేసుకునే విధంగా

చేయించాను. ఈరోజు 6 లైన్ ఉన్న రోడ్డు కోసం ఆరోజు 2009లో మంత్రిగా ఉన్నప్పుడు ల్యాండ్ అక్విజిషన్ చేసి పెట్టాము. అప్పుడు మా జిల్లా కేంద్రం నుండి నేను ఒక్కడినే మినిస్టర్‌గా ఉన్నాను. ఇప్పుడు ట్రాఫిక్ ఎట్ల పెరిగిందంటే, బంపర్ టూ బంపర్ ఉన్నా కూడా నిన్న సాయంత్రం రెవ్యూ చేసుకోని రావడానికి రెండున్నర గంటల సమయం పట్టింది. సింగిల్ రోడ్ ఉన్నప్పుడు ఎంత సమయం పట్టేదో అంత సమయం ఇప్పుడు పడుతుంది. అందుకని ఈరోజు నేషనల్ హైవే హైదరాబాద్, విజయవాడ కోదాడ వరకు మన రాష్ట్ర ప్రభుత్వం క్రిందకే వస్తుంది. మొదట డీపీఆర్‌కు టెండర్ పిలిచి దానికి 6 నెలల సమయం పడితే, మొన్న మేము వెళ్లి నితిన్ గడ్కరీ గారిని కలిసి అడిగితే వారు వెంటనే ఆరు లైన్ల రోడ్డుకు రెండు నెలల్లోనే టెండర్ పూర్తై, లాంచ్ అవ్వాలని ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మొయినాబాద్ మరియు రాష్ట్రంలో నేషనల్ హైవేకు సంబంధించిన వర్క్స్ ఉన్నాయని, వాటిని ఖచ్చితంగా మూడు నెలల్లోనే ఒక షేపుకు తీసుకొస్తామని మీద్వారా తెలంగాణ ప్రజలతోపాటు, గౌరవసభ్యులకు ముఖ్యంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా రోప్‌వేస్ గురించి చాలా మంది సభ్యులు అడిగారు. మీరు రోప్ వేస్ గురించి ఎక్స్‌పెక్ట్ చేశారా చెప్పండి. ఏ స్టేట్‌కైనా 5 రోప్‌వేస్ ఉంటాయి. మేము దాని వెంట పడి బోనగిరిలోని యాదగిరి గుట్ట కూడా రోప్‌వే చేశాము. సింహాద్రిలోని సత్యనారాయణ స్వామి దేవాలయాన్ని ఉన్నప్పుడు మన యాదగిరి గుట్టకు ఎందుకు ఉండవద్దని పెట్టించడం జరిగింది. వీటన్నింటికి 2 నెలల్లోనే డీపీఆర్ సబ్‌మిట్ చేసి టెండర్లు పిలిచి ఈ ఐదు రోప్‌వేలు కూడా మన రాష్ట్రానికి రావడం జరిగింది. దానిని కూడా పూర్తి చేస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటూ, గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, మన బడ్జెట్‌కు సంబంధించి దాదాపు అన్ని అంశాలను చెప్పాననుకుంటున్నాను.

చివరిగా, సిఆర్‌ఎఫ్‌కు సంబంధించి ప్రశాంత్‌రెడ్డిగారూ, 850 కోట్ల రూపాయలకు టెండర్లు పిలిచాము. మీరు పది సంవత్సరాల్లో తీసుకువచ్చింది నేను ఒక్క సంవత్సరంలోనే తెచ్చాను. వీటన్నింటికి రికార్డులు ఉన్నాయి. రూ.6,375 కోట్లకు సంబంధించిన రోడ్ల వివరాలు నా దగ్గర ఉన్నాయి. అవన్నీ చదవాలంటే నాకు మూడు గంటల సమయం పడుతుంది. బుక్‌లెట్‌ను కూడా రాత్రి 1.00గం.లకు ప్రింట్ చేయించి పెట్టాము. గౌరవ సభ్యులందురూ దానిని ఒక్కసారి పరిశీలించి ఒక్క అక్షరంలో కానీ, ఒక్క విషయంలో గానీ, మీకు మేము ఏమైనా దాచిపెట్టినట్లుగా ఏమైనా డౌట్స్ ఉంటే మనందరం కూర్చొని మాట్లాడుకుందామని మరొకసారి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ మా శాఖకు సంబంధించి గౌరవ శాసనసభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రతిపాదించిన పద్దును, డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరించవల్సిందిగా కోరుతున్నాను. మరొకసారి మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఆర్‌అండ్‌బి శాఖను ఒక మంచి స్టేజ్‌కి తీసుకురావడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని మా మంత్రివర్యులకు, ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తూ, ముఖ్యంగా మనం విమర్శలు తగ్గించుకుందామని కేటీఆర్ గారిని రిక్వెస్ట్ చేస్తూ, మనం మూడు సంవత్సరాలు కలిసి బాగా పని చెద్దామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- వేముల ప్రశాంత్‌రెడ్డిగారు ఒక్కటే నిమిషం మాట్లాడండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నల్గొండ జిల్లాకు దాదాపు రూ. 150 కోట్లు ఇచ్చి అప్పుడు మేము పని చేసామని గౌరవ మంత్రిగారు ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు వారికి ధన్యవాదాలు. అదేవిధంగా, బకాయి చెల్లింపుల విషయంలో మేము చేసిన పనుల గురించి వారు చెల్లిస్తున్నామని చెప్పారు. ఇది గవర్నమెంట్ నిరంతర ప్రక్రియ, చెల్లించాల్సిందే. రేపు మీ తరువాత మేము వచ్చినా గానీ, మీరు చేసిన వాటికి మేము ఇవ్వవలసిందే. ఇది జరుగుతూ ఉంటుంది. దాని కోసం ప్రత్యేకంగా శాసన సభలో ఎన్‌హెచ్ విషయం, మామునూర్ విషయాలు కావచ్చు అట్ల చెప్పవలసిన అవసరం లేదు. గత ప్రభుత్వాలు కూడా రెగ్యులర్‌గా ప్రయత్నాలు చేశాయి.

10.20 రా. వాటిన్నింటి సారాంశం ఏంటంటే, ఏదో ఒక దగ్గర పరిపక్వత వస్తుంది. ఆ పరిపక్వత వచ్చే సమయంలో

మీరు అధికారంలోకి వచ్చారు. మీరు ఉన్నప్పుడు అవి మెటీరియలైజ్ అయినందుకు సంతోషం. మామునూరు విషయంలో కేసీఆర్ గారు ఎప్పుడెప్పుడు అన్ని కలిశారనే వివరాలన్నీ ఉన్నాయి. కానీ, నేను అన్ని తేదీల వారీగా చెప్పదలచుకోలేదు. తను కూడా అట్లనే అన్నారు, నేను కూడా చెప్పదలచుకోలేదు. కానీ, ఇది నేషనల్ హైవేల విషయంలో కేసీఆర్ గారు మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో, మా జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్ట్ విషయంలో, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో సర్వేలు చేయించాము, కొన్నింటికీ వయబులిటీలు వచ్చాయి.

శ్రీమతి కొండా సురేఖ:- (మైకు లేకుండా) మామునూరు రాలేదు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- వచ్చినాయమ్మ. నా దగ్గర మొత్తం ఉన్నాయమ్మ. వచ్చాయి తల్లి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి టీం వచ్చి, పని చేసింది. ఆ ప్రాసెస్‌లో మెటీరియలైజ్ అయ్యాయి. ఇంకొకటి, హ్యామ్‌లో తీసుకొని అభివృద్ధి చేస్తామని అంటున్నందుకు సంతోషం. కానీ, నేను ఒక ఒకే ప్రశ్న అడిగాను సార్. ఇప్పుడు సపోజ్ ఒక కిలోమీటర్ డబుల్ రోడ్ వేయడానికి కోటిన్నర రూపాయలు ఖర్చు అయితే, రేపు హ్యామ్ మోడల్‌లో ఆ రోడ్ కోటిన్నర రూపాయలకే అవుతుందా, ఎక్కువ అవుతుందా అనే విషయాన్ని చెప్పమన్నాను. ఎక్కువ కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజలపై భారం వేయకూడదని కోరాము. ఇప్పుడు ఏ ఏ ఖర్చులు అవుతున్నాయో హ్యామ్ మోడల్‌లో కూడా అంతే ఖర్చు అవుతుందా అన్నది నా ప్రశ్న. అంతే ఖర్చు కావాలి కాని, ఎక్కువ ఖర్చు కాకూడదని నేను ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

మా నియోజకవర్గం మోర్తాల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శాంక్షన్ అయ్యి టెండర్ కూడా అయ్యింది. మేము కొబ్బరికాయ కూడా కొట్టాము. టెండర్ అయిన వీటిని క్యాన్సిల్ చేశారు. మంత్రి గారు మోర్తాల్‌లో పరిశీలిస్తామన్నారు. పరిశీలించడం కాదు సార్, నార్త్ తెలంగాణలో గల్ఫ్‌కు వెళ్ళి బ్రతుకుతున్నారు తప్పకుండా ఇవ్వాలని నేను కోరుతున్నాను. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వారికి పెయింటింగ్, ఎలక్ట్రీషియన్ వంటివి ట్రైనింగ్ ఇవ్వడం వల్ల వారు ఆ పనులు చేసుకుంటే వారికి ఎక్కువ డబ్బులు వస్తాయి. సిరిసిల్ల, సూర్యాపేట, మోర్తాల్ ఈ మూడింటిలో చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే, ఆన్ గోయింగ్ వర్క్స్‌కు బిల్స్ ఇవ్వక ఎక్కడికక్కడ ఆగిపోయాయి. మొదటి ఫేజ్‌లో అవి పూర్తి చేయాలని కోరుతున్నాను. మేము శాంక్షన్ చేసి, మొదలుకాని వర్క్స్ క్యాన్సిల్ చేశామని చెప్పారు. పర్వాలేదు కాని, ఆ ఊరిలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 2 సంవత్సరాలలోనైనా వాటిని తీసుకోవాలని కోరుతున్నాను. మాకు శాంక్షన్ అయ్యాయి కదా అవుతాయిలే అనే ఆశ ఉంది. కాబట్టి వాటిని వదిలివేయకుండా రెండు మూడు సంవత్సరాల్లో స్టేజ్‌వైజ్‌గా వాటన్నింటిని తీసుకోవాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మేము 80%కు త్రీ డీ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత RRR వాళ్లు పనులు ప్రారంభించారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతలో దాదాపు 70 శాతం మేము చేశాము. త్రిడీ నోటిఫికేషన్ తరువాత చేయాల్సిన అవార్డు, భూ సేకరణ చేస్తున్నారు. అంటే దాదాపు 30 శాతం స్టేట్ గవర్నమెంట్ పనులు వారు చేస్తున్నారు. వాళ్లు చేస్తున్నారు, చేయడం లేదని మేము అనడం లేదు కానీ, మేము కూడా చేశామని చెప్పడానికే ఈ మాట చెప్పాను. థాంక్యూ సార్.

శ్రీ బి.మనోహర్ రెడ్డి :- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మొదటగా తమరికి ధన్యవాదాలు. గత సమావేశంలో వికారాబాద్-తాండూరు రోడ్డు అడిగిన వెంటనే ఇచ్చి, మీరు, ఆర్ అండ్ బి మినిస్టర్ గారు వచ్చి శంకుస్థాపన చేసినందుకు తమరి ద్వారా మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ముఖ్యంగా మహబూబ్‌నగర్ చించోలి నేషనల్ హైవే రోడ్డు తాండూర్‌లో చాలా నత్తనడకన నడుస్తుందనే విషయాన్ని దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలుపుతున్నాను. వికారాబాద్‌లో బైపాస్ రోడ్డు కూడా మనకు చాలా అవసరం ఉన్నది. మీరు కూడా ఇంతకుముందు చెప్పారు. మీరు చెప్పలేరు కాబట్టి, మీ తరఫున కూడా గౌరవ మంత్రి గారికి చెప్పడం జరుగుతుంది. అంతేగాకుండా, వికారాబాద్ నుండి

తాండూరు, తాండూరు నుండి జహీరాబాద్ నేషనల్ హైవే రోడ్డు చేయాలని మీరు కూడా మంత్రి గారితో వెళ్ళి నితిన్ గడ్కరీ గారిని కలిశారు. నేను కూడా గౌరవ మంత్రి గారితో నితిన్ గడ్కరీ గారి దగ్గరికి వెళ్ళడం జరిగింది. ఈ రోడ్డును కూడా కేంద్ర ప్రభుత్వంతో చెప్పి ఇప్పించాలని కోరుతున్నాను. తాండూరులో బైపాస్ రోడ్డు మొదలై చాలా రోజులైంది. మీరు మంత్రిగా ఉన్నప్పుడు స్టార్ట్ చేయడం జరిగింది. ఇప్పటికీ కూడా పూర్తి కాలేదు. దయచేసి గౌరవ మంత్రి గారి ద్వారా అధికారులు త్వరగా స్పందించే విధంగా చేయాలని తెలుపుతూ, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు.

శ్రీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యంగా ఈ రోజు ఆర్ అండ్ బికి సంబంధించిన ఈ డిమాండ్స్‌పై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. గత 10 ఏండ్లుగా భువనగిరి ప్రాంతంలోని రోడ్లు, బ్రిడ్జిలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ముఖ్యంగా ఒక విషయం అర్థం కాలేదు. అంతకుముందు మేము 9, 10 ఏండ్లు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న తరుణంలో అక్కడి ప్రాంత ప్రజలు అనేక సందర్భాల్లో ఒక్కొక్క రోడ్డుకు ఫండ్స్ శాంక్షన్ అయ్యాయని చెప్పి 2, 3 సార్లు కొబ్బరికాయలు కొట్టి పనులు మొదలు పెట్టి, తరువాత ఆ పనులు ఎక్కడిక్కడ ఆగిపోయిన పరిస్థితి ఉండేది.

ఆ ప్రాంత ప్రజలు దానికి సంబంధించి ధర్నాలు చేశారు. వానలు పడ్డప్పుడు రోడ్లన్నీ బురదమయం అయితే నాట్లు కూడా పెట్టారు. అందులో మేము కూడా పాలుపంచుకున్నాము. రోడ్లు ఆ విధంగా ఉంటే, ముఖ్యంగా కొన్ని చెప్పాల్సి వస్తే, దేశ్‌ముఖ్ పిల్లాయిపల్లి రోడ్డు, పెద్దగోడం జూలురు రోడ్డు పదేళ్ళ నుండి పూర్తి కాలేదు.

రోడ్లు మాత్రమే కాకుండా ముఖ్యంగా మా ప్రాంతం గుండా మూసీనది రెండు భాగాలుగా భువనగిరి ప్రాంతాన్ని విభజిస్తూ, ప్రవహిస్తుంది. మూసీ మీద హైలెవల్ బ్రిడ్జి శాంక్షన్ అయినప్పటికీ ఇప్పటికి కాలేదు. జూలురు బ్రిడ్జ్ 10 ఏండ్ల క్రితం శాంక్షన్ చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఐదారు పిల్లర్లు అయ్యాయి తప్ప, ముందుకు మాత్రం తీసుకెళ్ళలేని పరిస్థితి. ఇంద్రియాల దగ్గర 3 సార్లు కొబ్బరికాయలు కొట్టారు కానీ, ఆ బ్రిడ్జ్ ఇప్పటి వరకు స్టార్ట్ కాలేదు. ఇంద్రియాల, జంపల్లి బ్రిడ్జ్ కూడా స్టార్ట్ కాలేదు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతం భువనగిరి జిల్లా కేంద్రానికి రావాలంటే, బ్రిడ్జిలేని కారణంగా కనీసం 10, 12 కిలోమీటర్లు ఎక్కువ పడుతుంది. లో లెవల్ కాజ్‌వేస్, లో లెవల్ బ్రిడ్జిలున్నాయి. ఆ లో లెవల్ బ్రిడ్జిల వద్ద హైదరాబాద్ ప్రాంతంలో వానలు ఎక్కువ పడినప్పుడు రాకపోకలు బంద్ అవుతున్నాయి. చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. మాకు అర్థం కానిది ఏమిటంటే, పదేళ్ళ కాలంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ అని మాట్లాడారు తప్ప, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధి మాట్లాడలేదా? ఆనాటి ప్రభుత్వం స్పందించలేదా? ఎక్కడి రోడ్లు అక్కడే ఉన్నాయి, ఎక్కడి బ్రిడ్జిలు అక్కడే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితి దాపురించింది. ఆ మూసీ మీద కనీసం నాలుగైదు బ్రిడ్జిలు కావలసిన అవసరం ఉంది. మాకు జూలురు బ్రిడ్జి కావలసిన అవసరం ఉంది, శివారెడ్డి గూడెం సూరెపల్లి బ్రిడ్జి కావలసిన అవసరం ఉంది, జంపెల్లి ఇంద్రియాల బ్రిడ్జి కావలసిన అవసరం ఉందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మా ప్రాంతానికి మూసీ మీదుగా పాదయాత్రకు వచ్చినప్పుడు మూసీ ప్రక్షాళన కోసం తనే స్వయంగా వచ్చినప్పుడు సంఘెం దగ్గర పాదయాత్ర చేసినప్పుడు మూసీనదిపై బ్రిడ్జి శాంక్షన్ చేయడం జరిగింది. గౌరవ మంత్రి వెంకట్ రెడ్డి గారు ఆ బ్రిడ్జిని టేకప్ చేస్తామని చెప్పారు. సంఘెం ప్రాంత వాసులు బ్రిడ్జి కావాలని ధర్నాలు చేసారు. సంఘెం బ్రిడ్జి కూడా శాంక్షన్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, స్వయంగా ఆర్ అండ్ బి శాఖా మంత్రి మా నల్గొండ జిల్లావాసి, మా ప్రియతమ నాయకులు. అంతేగాకుండా మా ప్రాంతానికి సంబంధించి భువనగిరి నుండి ఎంపీగా ప్రాతినిథ్యం వహించానని వెంకట్ రెడ్డి గారు ఇంతకుముందే చెప్పారు. భువనగిరి ఫోర్ట్‌కు కూడా గొప్పగా రోడ్లు తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నారు. 2014-15లో భువనగిరి నుండి చిట్యాలకు వెళ్ళే రోడ్డు మీద తుమ్మలగూడెం దగ్గర ఒక పెద్ద బస్ యాక్సిడెంట్ అయ్యి

చాలా మంది చనిపోయారు. అప్పటి ప్రభుత్వం ఆ రోడ్డును ఫోర్‌లైన్ చేస్తామని చెప్పడం జరిగింది. కానీ, చేయలేదు. ఈ రోజు మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. మీరు ఎంపీగా ప్రాతినిథ్యం వహించారు. మీరు శ్రద్ధ వహించాలి. పదేళ్ళు అన్యాయం జరిగింది. పెండింగ్‌లో ఉన్న రోడ్లు పూర్తి కావాలని, మూసీ మీదుగా 4, 5 హైలెవల్ బ్రిడ్జిలు, సంఘెం, బ్రిడ్జిలు చేయించాలని కోరుతున్నాను. మీరు ఇంతకుముందు చెప్పినట్లుగా భువనగిరి ఫోర్ట్ రోప్‌వే పెద్దగా శాంక్షన్ చేసి భువనగిరిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని కోరుతూ, భువనగిరి, చిట్యాల రోడ్డును ఫోర్‌వేగా చేయాలని, మూసీ మీద బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది కాబట్టి, భువనగిరి మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారు స్పందించాలని ఈ సందర్భంగా కోరుతూ ధన్యవాదాలు అధ్యక్షా.

10.30 రా. **శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఒకటి, ప్రభుత్వం వచ్చిన కొత్తలో మహబూబ్‌నగర్‌లో బహిరంగ సభ సమయంలో నేషనల్ ఎకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తరుపున స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు పది కోట్లు నిధులిస్తామని వారు వాగ్దానం చేశారు. వారు ఈ విషయాన్ని ఈ రోజు కూడా చెప్పారు. వాటిని త్వరితగతిన శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్య చాలా ఉంది. ఒక ప్రక్కన బైపాస్ రోడ్డు అయింది కానీ, రెండవ ప్రక్కన అవ్వలేదు. కాబట్టి మొన్న వారి అనుమతితో మా గౌరవ ఎంపీ డి.కె అరుణ గారు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి గారు ఢిల్లీలో నితిన్ గడ్కరి గారిని ప్రైమరీ ఎస్టిమేట్స్‌తో కలవడం జరిగింది. దాన్ని చూసిన తరువాత తప్పకుండా దాన్ని శాంక్షన్ చేస్తామని వారు చెప్పి, దాని ఎండార్స్‌మెంట్ కూడా చేశారు. మా గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారికి ఒకటే కోరుకుంటున్నాను. వారు ఏదైనా తలచుకొని పట్టుపడితే వదలరు. మహాభారతంలో ఒక కథ విన్నాము. కౌరవులకు, పాండవులకు ద్రోణాచార్యుడు శిక్షణనిస్తూ, పక్షిని చూపించి బాణం వేయమంటారు. అర్జునుడికి పక్షి కన్నే కనబడుతుంది. మా వెంకట్ రెడ్డి గారు కూడా ఏదైనా పని పట్టుకుంటే ఆ అర్జునుడికి పక్షి కన్ను కనబడినట్లుగా కనబడుతుంది, మా మహబూబ్‌నగర్ బైపాస్ కూడా ఆ పక్షి కన్నులాగానే ఉంటుంది కాబట్టి, అర్జునుడిగా కీర్తింపబడుతున్న వెంకన్న దాన్ని ఖచ్చితంగా ఫాలో అప్ చేసి గడ్కరి గారిని ఒప్పించి, మెప్పించి శాంక్షన్ తీసుకొచ్చి, నిధులు తీసుకొచ్చి, టెండర్ వేయించి త్వరగా పూర్తి చేస్తారని కోరుకుంటూ, సభా ముఖంగా ఆ పని త్వరగా చేయాలని విన్నవించుకుంటున్నాను.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్ (గవర్నమెంట్ విప్): అధ్యక్షా, గత ప్రభుత్వంలో వారి ఎమ్మెల్యేలని జూలై నుండి ఆగస్టు వరకు హరిత హారం పేరు మీద, సెప్టెంబర్ మరియు అక్టోబర్‌లో బతుకమ్మ చీరలతో, నవంబర్ మరియు డిసెంబర్ 'పట్టణ ప్రగతి – పల్లె ప్రగతి' అనే కార్యక్రమంతో...,

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమి చెబుతున్నారు..

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

అయితే చివరిలో.., నేను నిజం చెబుతున్నాను. నిజం చెబితే వారు జీర్ణించుకోలేరు.

క్లారిఫికేషన్ అడగండి.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- కంక్లూడ్ చేస్తా అధ్యక్షా. చివరిలో దశాబ్ది ఉత్సవాలని చెప్పి ఒక్కొక్క నియోజకవర్గానికి దాదాపు 300 నుండి 500 కోట్ల రూపాయల వర్క్స్ ఫైనాన్షియల్ క్లియరెన్స్ కాకుండా కూడా శాంక్షన్ చేశారు. మా మంత్రి గారు వచ్చిన తరువాత కొన్ని ఆగాయి. అందులో ముఖ్యంగా మా డోర్నకల్‌లో ఉల్లేపల్లి నుండి జయారం బ్రిడ్జ్, అదే విధంగా మొన్న వరదల్లో కూడా మూడు బ్రిడ్జ్‌లు కొట్టుకుపోయాయి. మొత్తం పైన గడ్డర్స్ అన్ని లేచిపోయాయి. మంత్రి గారికి ఆ ఫోటోలను ఇవ్వడం జరిగింది.

అదే విధంగా, వరంగల్ టూ ఖమ్మం హైవే నేషనల్ హైవే ఆథారిటీకి సంబంధించింది. కొంచెం మా వెంకన్న గారు వరంగల్ మీద కూడా కన్ను పెట్టాలి. అది మనం కొత్తగా ఏర్పాటు చేసుకున్న ఏయిర్‌పోర్ట్‌కు వెళ్ళే దారి. అలాగే ట్రాఫిక్ బాగా పెరిగింది. యాక్సిడెంట్స్ చాలా ఎక్కువ అవుతున్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతుకులుగా మారి చాలామంది ప్రాణాలు పోయాయి. దాని మీద ప్రత్యేక దృష్టి పెట్టి, మా డొర్నకల్‌లో ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్స్, నేషనల్ హైవే మీద కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, ఆర్ అండ్ డి శాఖామాత్యులు పెద్దన్న వెంకట్ రెడ్డి గారికి ఈ సందర్భంగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మా నియోజకవర్గంలోని కోనిరావుపేటకు నాలుగు బ్రిడ్జిలకు 52 కోట్ల రూపాయలు అవసరమున్నది. మామిడిపల్లి టూ నిజామాబాద్, బావుసాయిపేట టూ వెంకట్‌రావు పేట, వట్టిమాడి నుండి నిజామాబాద్, కొండాపూర్ దగ్గర హైలెవల్ వంతెనలు మూలవాగు పైన పెంటివాగు పైన వెంటనే ఇవ్వవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా, 27 బ్రిడ్జీలు మీద వర్షా కాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటికి 67 కోట్ల రూపాయలు అవుతుంది. గత ప్రభుత్వ హయాంలో ఇవ్వలేని సందర్భంలో ఇవ్వికూడా ఇవ్వాలని కోరుతున్నాను. వర్షాకాలంలో ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయి కాబట్టి 27ప్రాంతాలకు 67 కోట్ల రూపాయలు ఇది జెన్యూన్‌గా ఉంది కాబట్టి దయచేసి ఇది వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, మోత్‌కావుపేట నుంచి చందుర్తి రోడ్డు చేస్తే ఖానాపూర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే వారికి దాదాపు 25 కి.మీలు తగ్గుతుంది. అప్పుడు అటవీ శాఖ అనుమతి లేక పది సంవత్సరాల నుంచి పడావ్ పడ్డ రోడ్డుకు అటవీ శాఖ అనుమతులు మనం తెప్పించుకోగలిగాము. అక్కడ 7కోట్ల 50లక్షల నిధులున్నాయి. అందులో 2కోట్ల 20 లక్షలు అటవీ శాఖకు బదలాయించి 5 కోట్ల రూపాయలతో బ్రిడ్జ్ నిర్మాణం చేయించాలని, మిగతా నిధులకు ప్రపోజల్ పెట్టాను. వెంటనే రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నాను.

తక్కలపల్లి దగ్గర కత్లాపూర్ మండల్‌లో నిధులున్నాయి కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు జరగడం లేదు. వెంటనే కాంట్రాక్ట్‌ను రద్దు చేశారు. కానీ అదే కాంట్రాక్టర్ మళ్ళీ చేస్తానంటే అవకాశమిచ్చారు, కానీ మళ్ళీ చేయడం లేదు. ఈ విషయాన్ని అధికారులతో పదే పదే చెబుతున్నాను. దయచేసి తక్కలపల్లి మరియు సిరికొండ మధ్యలోని ఆ పనులను పూర్తి చేయించాలని కోరుతున్నాను.

అదేవిధంగా, కోరుట్ల నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు నాలుగు వరసల రోడ్డు చేస్తామన్నారు. కోరుట్ల, కత్లాపూర్, రుద్రంగి, చందుర్తి మీదిగా వేములవాడ మీద నుంచి సిరిసిల్ల వెళ్ళే పోయే దారికి నాలుగు రోడ్ల ప్రతిపాదనను కూడా నేను ఇవ్వడం జరిగింది. దాన్ని కూడా మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అలాగే, మమ్మాజిపేట నుంచి మర్రిమట్ల వరకు రెండు లైన్లు, కొరలపుడి క్రాసింగ్ మర్రిమట్ల వరకు జిల్లా కేంద్రానికి వచ్చే రెండు వరసల రోడ్డు కూడా మా వద్ద పెండింగ్ ఉంది. అదేవిధంగా, వేములవాడ నుండి జగిత్యాల పోయే శాస్త్రాయ పల్లి, వట్టిమల్ల ఫాజుల్ నగర్ కూడా డబుల్ రోడ్డు పెండింగ్‌లో ఉంది. కరీంనగర్ నుండి కామారెడ్డి నాలుగు లైన్ల రోడ్డులో నా నియోజకవర్గంలో కేవలం ఎనిమిది కిలోమీటర్ల మేర నాలుగు లైన్లు కాలేదు. అక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ కాలనీలు వచ్చాయి. ఆరపల్లి, సంకెపల్లి, రుద్రవరం, అనుపురం, నాంపల్లి, శాబాద్‌పల్లి, కొడిముంజ వంటి గ్రామాలు రోడ్డుకు ఇరువైపుల రూపాంతరం చెంది వచ్చాయి. రోడ్లు దాటేటప్పుడు యాక్సిడెంట్లు జరిగి కాళ్ళు, చేతులు విరగడం, అనేక మరణాలు కూడా జరుగుతున్నాయి కాబట్టి కేవలం అక్కడున్న ఎనిమిది కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్డు వేయడానికి 50కోట్ల అవసరమవుతాయి. తమరి హయాంలోనైనా ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు ఇప్పించి రోడ్ల మరమత్తులు పూర్తి చేయించి, కొత్త రోడ్లకు నిధులు వెంటనే యుద్ధప్రాతిపదికన ఇవ్వాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రాందాస్ మాలోత్:- అధ్యక్షా ధన్యవాదాలు, వైరా నియోజకవర్గం మీదిగా ఖమ్మం నుంచి వైరా, రాజమండ్రి మరియు ఖమ్మం నుంచి వైరా, కొత్తగూడెం, భద్రాచలం వెళ్ళే రోడ్డు దగ్గర తల్లాడ ఇవతల బ్రిడ్జీ దగ్గర ఎన్నో సందర్భాల్లో వందల లారీలు, ట్రాఫిక్ ఆగిపోయింది. అక్కడ తప్పకుండా బ్రిడ్జ్ ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అదేవిధంగా, అది పూర్తిగా ఏజన్సీ ప్రాంతం. దాదాపు 25సంవత్సరాల క్రితం కట్టిన బ్రిడ్జీలు మా గిరిజన ప్రాంతంలో ఉన్నాయి. అన్ని చిన్న చిన్న మోరీలు ఉంటాయి. దయచేసి చిన్న చిన్న మోరీలన్నీ కట్టించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రి గారు ఇంత సేపు కేంద్రం నుంచి వచ్చే నిధులేమో నేను తెచ్చాను అంటారు. కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చినప్పుడు ఎప్పుడూ ధన్యవాదాలు చెప్పలేదు. మరి మా శ్రీధర్ బాబు గారు కూడా ఎప్పుడూ ఏమి తెస్తావ్, ఏమి తెస్తావ్ అని అంటారు. మరి కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా డబ్బులు ఇస్తుందో ఒకసారి మంత్రి గారిని అడగండి. వారిని అడిగితే అర్థమవుతుంది.

ఈ రోజు సిఆర్ఎఫ్ క్రింద రూరల్‌లో మొన్న 850 కోట్ల రూపాయలతో మేము వర్క్సు పూర్తి చేశామని చెప్పారు కదా. మళ్ళీ 1250కోట్ల రూపాయలు వచ్చినట్లుగా నిన్ననే వారు చెప్పారు. సిఆర్ఎఫ్‌లో వచ్చిన డబ్బులను భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలకు అత్యధికంగా ఇవ్వాలి. డబ్బులు మేమే ఇస్తున్నాం కానీ, మాకే ఇవ్వకుండా మమ్మల్నే తిప్పుకుంటున్నారు.

అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం రోప్‌వేస్ కూడా ఇచ్చారని చెప్పారు. ముఖ్యంగా RRR అంశంలో నేను రెండు అంశాలను వారిని సూటిగా మీ ద్వారా అడుగుతున్నాను. వారు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోనగిరి దగ్గర కానివ్వండి, ఎమ్మెల్యే అనీల్ రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. వారు అక్కడున్న రైతులకు ఒక ప్రామిస్ చేశారు. వారు మాట్లాడిన స్పీచ్ కూడా మీరు అనుమతిస్తే నా దగ్గర వీడియో కూడా ఉన్నదని తెలియజేస్తున్నాను. వారు ఇక్కడ నుంచి alignment ఛేంజ్ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. RRR alignmentను నార్త్ సైడ్‌లో 40 కిలోమీటర్లు, సౌత్ సైడ్‌లో 25 -28 కిలోమీటర్ల మధ్య తీసుకోవడం వల్ల మున్సిపాలిటీ లిమిట్స్ మధ్యలో నుంచి పోయి రెండు మూడు మున్సిపాలీటీలు రెండు వైపుల డివైడ్ అవ్వడం వల్ల అక్కడ రైతుల ఇబ్బంది పడడమే కాకుండా భూముల ధరలకు కూడా ఇబ్బంది అవుతుందని వారు అనేక సార్లు చెప్పారు. స్వయంగా ప్రియాంకా గాంధీ గారు కూడా దీని మీద ఎన్నికల సందర్భంలో మాట్లాడిన వీడియోలు కూడా మీరు చూసి ఉంటారు. అయితే ప్రియాంకా గాంధీ గారు మాట్లాడిన అంశం కానివ్వండి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు వారి జిల్లాలోనే వారి రైతులకు అనేక సార్లు ఇదేమి ఉంది ఇటు తిప్పేస్తా, నా చేతిలో పని అని చెప్పి వారు వాగ్దానం చేశారు. మరి వారు చెప్పిన అంశాన్ని గుర్తు చేస్తున్నాను. 2013 చట్టం ప్రకారం అన్న మార్కెట్ వాల్యూకు రూ. 300 ఇవ్వడం లేదు.

10.40 రా. ఎందుకంటే భూసేకరణకు కేంద్రం వారికి డబ్బులు ఇస్తున్నది,ఇచ్చినప్పుడు రైతులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. రైతులకు మీరు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి విలువ లేనటువంటి భూములను తీసుకున్నా బాగుంటుంది లేకపోతే మార్కెట్ వాల్యుకు 2013 ప్రకారం రెండింతలు కట్టించినా బాగుంటుంది. కానీ ఈ రకంగా అన్యాయం చేయవద్దు. ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని రైతుల పక్షాన నేను మీద్వారా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా ఇంకొక విషయం గోషామహల్ దగ్గర కడుతామన్నటువంటి ఉస్మానియా హాస్పటల్‌ను.. మీరు అదే స్థలంలో కడితే బాగుంటుంది. ఆ ఆసుపత్రిని గోషామహల్ దగ్గరికి తీసుకురావడం వల్ల స్టేడియంకి ఇబ్బంది అవుతుందని ఇటీవల రాజాసింగ్ గారు కూడా మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా మున్సిపల్‌కు రెండు వైపుల RRR రోడ్డు పోవడం వల్ల రెండు భాగాలుగా డివైడ్ అవ్వడం చాలా బాధాకరం. అవన్నీ కూడా చాలా విలువైన భూములు కాబట్టి రీకన్‌స్ట్రక్ట్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

SRI MIR ZULFEQAR ALI :- Hon'ble Speaker Sir, I am thankful to you for giving me this opportunity. I just want the Hon'ble Minister to clarify regarding the Camp Offices for the MLAs of Hyderabad City.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా, మీరు ఒక మాట అన్నారు నాకు బాధ అనిపించింది. మా ప్రాంతంలో రోడ్ల విషయంలో ..

మిస్టర్ స్పీకర్:- నేన మీతోమాట్లాడాలనుకుంటున్నాను. నేను ఇంటర్వీన్ అవుతున్నాను. మొట్టమొదటిగా మీకు చెప్పాల్సిందేమంటే, అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఉన్న రోడ్డు చాలా ఏండ్ల నుండి పెండింగ్ ఉంది. అక్కడ చాలా ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోతున్నారు. కాబట్టి వెంటనే ఆ రోడ్డు స్టార్ట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. రెండవది, నేను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరయ్యగారు ఇద్దరం

కలిసి కేంద్ర మంత్రి గడ్కరీ గారిని కలిసి నాలుగు రోడ్లకు ప్రపోజల్ ఇచ్చేసి వచ్చాము. దాని ఫీజిబిలిటి తీసుకొని నాకు పంపమని చెప్పడం జరిగింది. ఆ నాలుగు రోడ్ల ఫీజిబిలిటి తీసుకొని మన రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి గారి ఆఫీసు నుండి మీకు ప్రపోజల్స్ వచ్చాయి. అవి మాకు అందజేస్తే మేము ఢిల్లీకి తీసుకుపోయి ఆ రోడ్లను తీసుకవచ్చే ప్రయత్నం చేస్తాము. అవి చాలా ముఖ్యమైన రోడ్లు.. దగ్గర దగ్గర 10 వేల రోడ్లు ఉన్నాయి. కాబట్టి మీరు ఆ ప్రపోజల్స్ మాకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. థాంక్యూ.

శ్రీ రామ్‌రావు పవార్ :- అధ్యక్షా మా ముధోల్ నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో చాలా పెద్ద సమస్య ఉన్నది. ఉదయ్ టు అర్లీ రోడ్డు ఉంది. ఆ అర్లీ బ్రిడ్జ్ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 56కోట్ల రూపాయలు శాంక్షన్ చేసిన తర్వాత ఈ ప్రభుత్వం దాన్ని క్యాన్సిల్ చేసింది. దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను. లోకేశ్వరం మండల్, ముధోల్ మండల్, బాసర్ మండల్, బైంసా పార్ట్‌లీ ఈ మండలాల నుంచి నిజామాబాద్ పోవడానికి ఈ రహదారి పెద్ద ఎత్తున ఉంటుంది. మంత్రిగారు ఫస్ట్‌ఫేజ్‌లో హ్యామ్‌లో పెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో బురెత్‌పల్లి బ్రిడ్జ్ కొలాప్స్ అయిపోయింది. అది కూడా హ్యామ్‌లో పెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇప్పుడు ఆర్ అండ్‌బి శాఖ గురించి చర్చ జరగుతున్నది. పంచాయతీరాజ్ శాఖ గురించి వచ్చినప్పుడు అప్పుడు చెప్పండి.

శ్రీ రామ్‌రావు పవార్:- జ్ఞాన సరస్వతి మాత దేవాలయం, రేణుకామాత దేవాలయం మా దగ్గర నుండి 60,70 కిలోమీటర్లు దూరంలో ఉంది. ఆ టెంపుల్‌కు మాదగ్గర నుండి రహదారి పోతుంది కాబట్టి దయచేసి దీనికి నేషనల్ హైవేలో కన్వర్ట్ చేసి గవర్నమెంట్ ద్వారా ప్రపోజల్ పంపాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే నేను గడ్కరీ గారిని ఢిల్లీలో కలిసిన తరువాత ... ఆప్ స్టేట్ గవర్నమెంట్ సే ప్రపోజల్ లావో, హమ్ జరూర్ శాంక్షన్ కరెంగే అని చెప్పడం జరిగింది. స్టేట్ గవర్నమెంట్‌లో వెంకన్న గారి పేరు చెప్పడం జరిగింది. వెంకన్న గారు చాలా మంచి వ్యక్తి, ఆయన దగ్గరకు వెళ్లి ప్రపోజ్ చేయమని చెప్పడం జరిగింది. దయచేసి ఈ ప్రపోజల్ పంపించాలని వెంకన్న గారిని మరొక్క సారి కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా నేను ముందే అనుకున్నాను. మూడు గంటల సమయం తీసుకుందామని, ఎందుకంటే మా డిపార్ట్‌మెంట్‌కు అంత డిమాండు ఉంది. గౌరవ స్పీకర్ గారు మీరు మొన్న ఒక మాటన్నారు. మా వికారాబాద్ నియోజకవర్గానికి ఎవరు పిల్లను ఇవ్వడం లేదు రోడ్లు బాగాలేక అన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడకు స్పెషల్ ఇంట్రెస్ట్ పెట్టాము, భూసేకరణ చేశాము. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ట్రాన్స్‌లొకేట్ చేయాలని 963.. టాక్స్‌కి సంబంధించి దానిని కూడా చేశాము. కాంట్రాక్ట్ మొబిలైజ్ చేసి మళ్లీ రిటర్న్ తీసుకువచ్చాము. ఎందుకంటే 2021లోనే శాంక్షన్ అయ్యింది. ఆయన రేట్ వర్కౌట్ కాక.. దాన్ని పర్స్యూ చేస్తున్నాము. తప్పకుండా.. ఎందుకంటే అది చాలా ముఖ్యమైనది. అక్కడ కాలేజీలు గానీ, రిసార్ట్స్ ఉన్నాయి, అక్కడ ట్రాఫిక్ పెరిగి ఆల్టర్‌నేట్ డే యాక్సిడెంట్స్ అవుతున్నాయి. దాన్ని తప్పకుండా టేకప్ చేస్తాము. మీ ఆలోచన ప్రకారం.. మీ వికారాబాద్ నియోజకవర్గంలో హ్యామ్ మోడల్‌లో అన్ని రోడ్లు కవర్ అయ్యేవిధంగా మొదటి ఫేజ్‌లోనే టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ ప్రశాంత్ రెడ్డిగారు టోల్ రోడ్డు గురించి చెప్పారు. ఇది టోల్ కాదు, పిపిపి రోడ్డు కాదు, ప్రజల మీద భారం పడదు. మేము కూడా 1.5 కిలో మీటరుకు లెక్కన యావరేజ్ పెట్టుకొని 12 వేల కిలోమీటర్లకు 15 వేల కోట్ల రూపాయలు పెట్టుకున్నాము. ఇందులో 40 శాతం కంట్రాక్టర్లు చేయాలి, 60శాతం లోన్ పేమెంట్ తెచ్చుకొని రీపేమెంట్ చేసే విధంగా చేస్తాము. ప్రజల మీద ఎట్టి పరిస్థితులలో భారం పడదు. అవి టోల్‌రోడ్లు కానే కావు మేము రేట్లు కూడా కాంపిటేటివ్ రేట్స్ మీరే చూస్తారు.. మీరు కూడా ఆర్ అండ్ బి మంత్రిగా పని చేశారు కాబట్టి ఎలా ఎస్టిమేట్ చేస్తారో మీకు తెలుసు. అది ఓపెన్ టెండర్ అందులో ఎట్టి పరిస్థితులలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తి లేదు. క్వాలిటీ దగ్గర కాంప్రమైజ్ అయ్యేది లేదు. 15

సంవత్సరాలు ఉండాలి, మధ్యన మేము యాన్యువల్ మెయిన్‌టేనెన్స్ కింద ఇస్తుంటాము. అందులో నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్‌లు డిసైడ్ చేశాము. అవన్నీ కూడా వచ్చే నెల వరకు గ్రౌండ్ చేయమని చెబుతూ, గౌరవ సభ్యులు చాలా మంది చాలా విషయాలు అడిగారు. బీర్ల అయిలయ్య గారు అడిగిన కొలనుపాకకు సంబంధించి మీ అందరికి తెలుసు.. ఎంతోమంది విజిటర్స్ వస్తుంటారు, ఆ ఊరికి పోవడానికి ఒక బ్రిడ్జ్ ఉంది, నేను ఎంపీగా ఉన్నప్పుడు.. చిన్న వర్షం వచ్చినప్పుడు ఇద్దరు కొట్టుకొనిపోయి చనిపోయారు. ఆయన సర్పంచ్ గా ఉన్నప్పటి నుండి రోజు అడుగుతారు. కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గారు.. ఆయన ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికి ప్రజా సమస్యల మీద అడుగుతుంటారు, అక్కడ చాలా బ్రిడ్జ్‌లు ఉన్నాయి. 42 బ్రిడ్జ్‌లలో భువనగిరి నియోజకవర్గంలోనే దాదాపు 4 బ్రిడ్జ్‌లున్నాయి. సరియైన అప్రోచ్ లేకకొన్ని బ్రిడ్జ్‌లు స్లాబ్‌లు వేసి ఆగిపోయాయి. సంగెం బ్రిడ్జ్ లోలెవల్ ఉంది. హైద్రాబాద్ నుండి రెగ్యులర్‌గా మూసీ నీళ్లు వస్తాయి. అక్కడ శివుడు టెంపుల్ ఉంటుంది. సీఎం గారి పుట్టిన రోజు సందర్భంగా అక్కడికి పోయినప్పుడు శివుడి టెంపుల్ డెవలప్ చేస్తూ హైలెవల్ బ్రిడ్జ్ 45 కోట్ల రూపాయలతో ఎస్టిమేట్ వేశాము. ఇది స్పెషల్ ఫండ్ కింద చేయాలని నిర్ణయించుకున్నాము. దానితోబాటు జూలురుపాడు కానీ, దేశ్‌ముఖ్, పిలాయిపల్లి ఇవన్నీ నేను ఎంపీగా ఉన్నప్పుడు తిరిగిన ఏరియాలు.. గత 20 సంవత్సరాలుగా అనుబంధమున్న ఏరియాలు కాబట్టి ఇవన్నీ కూడా చేసే కార్యక్రమం చేపడుతాము.

అదేవిధంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు నాతో కలిసి గడ్కరీ గారి దగ్గర రెండు గంటలు కూర్చున్నారు. వారికి జహీరాబాద్ రోడ్డులో ప్రపోజల్‌లో 16 న్యూ హైవేలున్నాయి. ఎక్కువగా RRR మీద కాన్‌సన్‌ట్రేషన్ పెట్టాము. హైద్రాబాద్, విజయవాడతోబాటు అప్పా జంక్షన్ .. ఇవి ఒకసారి డౌన్ అయిన తరువాత కొత్త రోడ్ల కోసం ప్రైమ్ మినిస్టర్ ఆమోదం కోసం పంపుదామని గడ్కరీ గారు హామీ ఇవ్వడం జరిగింది. తప్పకుండా శాసనసభ్యులు మనోహర్ రెడ్డి గారు, ముథోల్ శాసన సభ్యులు చెప్పారు అది ఆల్రెడీ స్టార్ట్ చేశాము. స్కిల్ యూనివర్సిటి.. మా దగ్గర న్యాక్‌లో అమౌంట్‌కు ఉన్నది, అమౌంట్‌కు ఇబ్బంది ఏమీ లేదు. ఐటిఐలకు ఏటిఎమ్ సెంటర్లు ఇచ్చాము కాబట్టి లేట్ అయింది. అవి కావాలంటే.. పది కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఇబ్బంది లేదు. న్యాక్ సెంటర్ కూడా ఇవ్వడం జరుగుతుంది. అనిల్ కూమార్ రెడ్డితో బాటు .. మోర్తాడ్ మీ ఐటిఐ కాలేజీ తప్పకుండా పరిశీలన చేస్తాము దానికి ఫండ్స్ ఇబ్బంది లేదు. టాటా కంపెనీ వాళ్లు 65 యే కాదు ఇంకా ఏమైనా ఉంటే చెప్పండి ఇంకా 500 కోట్ల రూపాయలు ఉంటే సీఎస్ఆర్ ఫండ్స్ పెడుతామని అంటున్నారు. న్యాక్ ద్వారా ట్రెయినింగ్ చేసే వాళ్లు ఎంతమంది ఉన్నారంటే.. దాదాపు ట్రెయినింగ్‌ను ఈ మధ్యలో చాలా పెంచాము. తప్పకుండా దీన్ని పరిశీలించి న్యాక్ కింద సాంక్షన్ చేస్తాము. రెండవది బీజేపి ఫ్లోర్ లీడర్ సోదరుడు మహేశ్వర్ రెడ్డి గారు.. మా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. యూపీ, బీహార్ రాష్ట్రానికి ఇచ్చినట్టు మాకు ఫండ్స్ ఇప్పించు తప్పకుండా మేము ధన్యవాదాలు చెబుతాము. తెలంగాణ నుండి ఎంత తీసుకుంటున్నారు, మీరు ఎంత ఇస్తున్నారు.. మా రామన్న ఎప్పుడూ లెక్కలు చెబుతూ ఉంటారు. మా పైసలన్నీ తీసుకుపోతున్నారు, మీ పైసలు ఇస్తాలేరని చెబుతుంటారు అది కరెక్టు మాట. గడ్కరీ గారు.. రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి, ఆయన ఇస్తున్నాడు తప్ప.. మొన్న కూడా సేతబంధు కింద వెయ్యి కోట్ల రూపాయలు నేను అడగానే సాంక్షన్ చేశారు. ఒకవారం రోజులలో సాంక్షన్ చేయిస్తున్నాని ఆ లెటర్ హెడ్ మీద రాయడమే కాదు వాళ్ల ఆఫీసు నుండి ఫోన్ వచ్చింది. తప్పకుండా మీరు కూడా రాష్ట్రాలకు అన్యాయం చేయవద్దు, అన్ని రాష్ట్రాల సముదాయమే కేంద్రం. కేంద్రానికి వచ్చే ఆదాయం ఏమీ లేదు.

10.50 రా. అధ్యక్షా, అన్ని రాష్ట్రాల సముదాయమే కేంద్రం. ప్రత్యేకంగా కేంద్రానికి వచ్చే ఆదాయం ఏమి లేదు. మేము కట్టిన పన్నులు మాకు ఇవ్వకుండా, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు రూపాయికి ఏడు రూపాయలు ఇస్తూ మనకేమో 0.40 పైసలు వాపస్ ఇస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చినట్లు రూపాయికి ఏడు రూపాయలు ఇప్పించండి తప్పకుండా మేమే కాదు, మా ముఖ్యమంత్రి గారు కూడా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తారు.

(శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి .. point of Order Sir... Sir, on point of Order Sir.... అని అన్నారు.)

సార్, నేను క్రిటిసైజ్ చేయడం లేదు, అయిపోనివ్వండి. శ్రీ రామారావ్ పాటిల్ గారు చెప్పారు.

Sri Akbaruddin Owaisi saheb has told about construction of Camp Offices cum Residence Complexes for the MLAs which has been taken up in 104 Assembly Constituencies across the State during the BRS regime and all these works are completed. However, the work of these Camp Offices cum Residence Complexes are not taken up in 15 Assembly Constituencies in Hyderabad District, since sites are not finalized Sir. Therefore, I am to inform Sri Akbaruddin Owaisi that we are not getting the land for the same in Hyderabad. If any vacant land is there in your Constituency, kindly indicate the same. We will sanction it immediately and will call for the Tenders within one week. There is no problem in it. We will try to complete the construction work of the same within 3 years. ఉస్మానియా ఆసుపత్రి గురించి మాట్లాడారు. Heritage structure ను మనం కాపాడుకోవాలి. దానిని కూలగొట్టి అక్కడే కట్టాలంటే, దానిని డిమాలిష్ చేయాలంటేనే దాదాపు సంవత్సరం పడుతుంది. కాబట్టి, మెయింటనెన్స్ చేసేందుకు టెండర్ పిలిచి, దానిని అలాగే ఉంచి Old Cityని original Cityగా ఉంచాలని, దానిని కూలగొట్టవద్దనేదే మా ఆలోచన. కూలగొట్టి మళ్లీ కట్టాలంటే సమయం పడుతుంది. గోషామహల్ స్టేడియంలో విశాలంగా కట్టాలనే ఆలోచనతోనే తప్ప, మరోటి కాదు.

అలాగే ఆది శ్రీనివాస్ గారు వేములవాడ దేవస్థానం గురించి ప్రస్తావించారు. వేములవాడ పవిత్రమైన స్థలం తప్పకుండా పరిశీలనలో ఉంది. ఫస్ట్ పేజీలో తీసుకుంటాం. ఇంకా మా రాంచందర్ నాయక్ గారు చెప్పారు, అందరు సభ్యులు చెప్పారు. మావోళ్లు, మీవోళ్లు అని లేరు. హ్యామ్‌లో అందరు మనోళ్లే. మీరు మాకు ఇచ్చేటువంటి రిప్రజెంటేషన్ ఇవ్వండి. మంత్రులకు, ఎమ్మెల్యేలకు తేడా ఏమి లేదు. ఇప్పటినుండి అందరికీ సమానంగా వస్తాయి. అన్ని పార్టీలకు వస్తాయి. ఇది మాత్రం నేను ప్రామిస్ చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు నేను ఒక చిన్న విషయం చెప్పాలని మరచిపోయాను. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ దాకా రెండు వందల, మూడు వందల ఏళ్లనుండి మర్రిచెట్లు ఉన్నాయి. ఆ మర్రిచెట్లు 90 శాతం అయిపోయాయి, 10 శాతం ఆగాయి. అవి ఎవరిమీద పడ్డా చనిపోతారు. ఆ మిగిలిపోయిన 10 శాతం చెట్లను వెంటనే తొలగించాలని చెప్పి మీ శాఖాధికారులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా, దానిమీదనే మా అధికారులతో చాలా చర్చించడం జరిగింది. మా స్పెషల్ సి.ఎస్. గారితో, అటవీ శాఖ అధికారులతో చాలా వరకు చర్చించడం జరిగింది. ఆ పాత చెట్లను translocate చేయాలంటే చేయలేము. వాళ్ల అనుమతి కావాలని వాళ్లకు కూడా లేఖ వ్రాయడం జరిగింది. మీరు చెప్పినట్లు ఆ రోడ్డుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత ఆ చెట్ల విషయంలో అటవీ శాఖ అధికారులతో వర్లీ ఒకసారి సమావేశమై మీ సలహా తీసుకొని ముందుకుపోతామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అలాగే, వికారాబాద్ బైపాస్ రోడ్డు అంశం మీదగ్గరనే పెండింగ్ ఉంది. దానిని కూడా పరిశీలించండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా, తప్పకుండా మీ నియోజకవర్గం మోడల్‌గా చేసే బాధ్యత నాది, గౌరవ ముఖ్యమంత్రి గారిది. మీకు చేయనప్పుడు రోడ్లు, భవనాల శాఖామాత్యులుగా మిగతా రాష్ట్రానికి ఏమి చేస్తాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- గౌరవ ముఖ్యమంత్రి గారు మీ జిల్లానుండే వారి నియోజకవర్గానికి వెళ్తారు. అలాగే మిమ్మల్ని అందరు కూడా అజాత శత్రువు అంటారు. తప్పకుండా మీ నియోజకవర్గాన్ని, తాండూరు నియోజకవర్గం కూడా చాలా వెనకబడిన ప్రాంతం. జహీరాబాద్ నుండి అటు జాతీయ రహదారి వేయాలని ప్రతిపాదన ఉన్నది. ఈసారి ఢిల్లీకి వెళ్లినప్పుడు నాతోపాటు ముఖ్యమంత్రి గారు, మీరు కూడా రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు అధ్యక్షా.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

48. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

Siddipet నియోజకవర్గంలో గత 15 నెలలుగా వివిధ రోడ్ల పనులకు నిధులు విడుదల కాకపోవడం పనులు పూర్తిగా నిలిచిపోవడం గురించి.

49 . Sri Prashanth Reddy Vemula :- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం నిర్మాణకోసం భూసేకరణ కోసం నిధులు చెల్లించకపోవడం.

50 . Sri Kunammeni Sambasiva Rao:- Speaker Sir, I beg to Move

To reduce the allotment of Rs. 5903,95,38,000/- for Roads and Buildings by Rs. 100/-

హైదరాబాదు నగరంలోని మణికొండ నందు సినీ కార్మికుల ఇండ్ల నిర్మాణార్థము ఏర్పాటు చేయబడిన చిత్రపురి కాలనీలో అన్యుల ప్రవేశం, అర్హులైన వారికి ఇండ్లను కేటాయించకపోవడం, సంస్థలోని బయటి ప్రతినిధుల అవకతవకలు, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

51. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

MOMB School Bills చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోవడం.

52. Sri Kalvakuntla Sanjay :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

మెట్ పల్లి ఉర్దూ మీడియం స్కూల్ పనులలో జాప్యం.

53. Sri Kalvakuntla Sanjay : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

మెట్ పల్లి ప్రభుత్వ హై స్కూల్ శిధిలావస్థలో ఉన్నందున.

54. Dr. Palvai Harish Babu :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

Construction of 58 yound India integrated residential schools will need Rs. 11.600 crores whereas only Rs. 2,900 crores are allocated.

55. Sei Kunamneni Sambasiva Rao : Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 19341,23,34,000/- for School Education by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, బాలబాలికలకు విడివిడిగా మూత్రశాలలు ఏర్పాటు చేయకపోవడం, గ్రంథాలయాలు, లైబ్రరీ సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

56. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31000/- for Higher Education by Rs. 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వనందుకు.

57. Smt. Vakiti Sunitha laxma Reddy:- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31,000/- for Higher Education by Rs. 100/-

నర్సాపూర్‌లో PG College building మంజూరు చేయకపోవడం వల్ల private buildings లో నడుస్తున్నందుకు.

58. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 3061,17,31,000/- for Higher Education by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల, విద్యార్థులకు సక్రమంగా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనందుకు నిరసనగా.

59. To reduce the allotment of Rs. 3061,17,31,000/- for Higher Education by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, కాంట్రాక్టు, మినిమం టైం స్కేలు శాలరి లెక్చరర్లకు కనీస వేతన చట్టం అమలుపరిచి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.

60. To reduce the allotment of Rs. 3061,17,31,000/- for Higher Education by Rs. 100/-

బకాయిలతో సహా, వన్ టైం ఫీజు రీయింబర్సమెంట్ మొత్తాన్ని చెల్లించనందులకు నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

61. Smt. Patlolla Sabttha Indra Reddy :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 582,29,75,000/- for Technical Education by Rs. 100/-

Maheshwaram నియోజకవర్గంలో మంజూరైన Polytechnic Building పనులు మొదలు పెట్టకపోవడం గురించి.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

62. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

రాష్ట్రంలో కల్లు Depots మీద excise అధికారుల దాడులు, వేధింపులు, గౌడన్నల Arrest లకు నిరసనగా.

63. To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

Belt Shop లు మూయకుండా, Budget లో Rs. 12,000 కోట్లు అదనపు ఆదాయం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ.

64. To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

బెల్టుషాపు లు మూసివేస్తామన్న మాట నిలుపుకోనందుకు మరియు బడ్జెట్‌లో ఎక్సైజ్ శాఖలో Rs. 12,000 కోట్ల అదనపు ఆదాయం కోసం ప్రతిపాదించడం.

65. To reduce the allotment of Rs. 471,23,89,000/- for Excise Administration by Rs. 100/-

The Excise receipts of Rs. 27,623 crores show that the state govt is extremely dependent on Excise sales which is detrimental for public health at large.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

66. Sri Thanneeru Harish Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 873,97,45,000/- for Tourism, Art and Culture by Rs. 100/-

Siddipet లోనిర్మిస్తున్న Shilparamam పనులు ఆగిపోవడం పై.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

67. Dr. Palvai Harish Babu :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 1022,83,91,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

The allocation of Rs. 1023 crores is lesser than last year's allocation of Rs. 1064 crores. This needs to be corrected.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

68. Dr. Palvai Harish Babu :- Speaker Sir, I beg to Move.

To reduce the allotment of Rs. 241,06,25,000/- for Administration of religious Endowments by Rs. 100/-

The allocation of Rs. 190 crores is insufficient for administration of religious endowments and needs to be increased approximately.

69. Sri Kunamneni Sambasiva Rao :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 241,06,25,000/- for Administration of religious Endowments by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలో ధూప దీప నైవేద్యాలకు ఇస్తున్న మొత్తాన్ని పెంచడం, అర్చకులకు కనీస వేతనాలు కల్పించడం లాంటి చర్యలు చేపట్టనందులకు.

DEMAND NO. XV - SPORTA AND YOUTH SERVICES

70. Smt. Patlolla Sabttha Indra Reddy :- Speaker Sir, Ibeg to Move.

To reduce the allotment of Rs. 536,83,20,000/- for Sports and Youth Services by Rs. 100/-

Maheshwaram లోని Tukkuguda Municipality లో SDF లో మంజూరైన playground పనులు మొదలు పెట్టనందుకు.

MR. SPEAKER:- Thank you.

The Question is:

That the Cut Motion Nos. 48 to 70 are before the House.

Those who are for the Cut Motions.

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Cut Motions are lost.

I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rupees 19,341 Crores 23 Lakhs 34 Thousands under Demand No.12 – School Education.

That the Government be granted a sum not exceeding Rupees 3,061 Crores 17 Lakhs 31 Thousands under Demand No.13 – Higher Education.

That the Government be granted a sum not exceeding Rupees 582 Crores 29 Lakhs 75 Thousands under Demand No.14 – Technical Education.

That the Government be granted a sum not exceeding Rupees 368 Crores 55 lakhs 34 Thousands under Demand No.7 – Commercial Taxes Administration.

That the Government be granted a sum not exceeding Rupees 471 Crores 23 Lakhs 89 thousands under Demand No.6 – Excise Administration.

That the Government be granted a sum not exceeding Rupees 873 Crores 97 Lakhs 45 Thousands under Demand No.37 – Tourism, Art and Culture.

That the Government be granted a sum not exceeding Rupees 536 Crores 83 Lakhs 20 Thousands under Demand No.15 – Sports and Youth Services.

That the Government be granted a sum not exceeding Rupees 1,022 Crores 83 Lakhs 91 Thousands under Demand No.29 – Forest, Science, Technology and Environment.

That the Government be granted a sum not exceeding Rupees 241 Crores 6 Lakhs 25 Thousands under Demand No.26 – Administration of Religious Endowments.

That the Government be granted a sum not exceeding Rupees 5,903 Crores 95 Lakhs 38 Thousands under Demand No.11 – Roads and Buildings."

Are before the House

Those who are for the Motions,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motions are carried and demands are granted.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet again at 10:00 A.M. on Wednesday the 26th March, 2025.

(The House, then adjourned at 10:57 P.M. to meet again at 10-00 A.M. on Wednesday, the 26th March, 2025.)

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."